# ఆణిముత్యాలు - 1

(భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన
38 ఉపన్యాసములు లోని ముఖ్యాంశములు)



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఆణిముత్యాలు - 1

ఎడిటర్: పి. సీతారాముడు

శ్రీ పార్థివ నామ సంవత్సరం,
జ్యేష్ఠ శు. దశమి, శుక్రవారం,
గాయత్రీ జయంతి
17.6.05

వెల: రూ. 150.00

ప్రతులకు:
పి. సీతారాముడు,
ఇంద్ర సర్వీసెస్,
7-7-4/1, కుముదవల్లి రోడ్,
రైల్వే గేటు దగ్గర,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. 08816 - 309719


పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.

# విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | అర్జున విషాదయోగము | 4 |
| 4. | సాంఖ్య యోగము | 13 |
| 11. | కర్మ యోగము | 34 |
| 22. | జ్ఞాన యోగము | 67 |

## గత 4 సంవత్సరాలుగా మాస్టరుగారి సాహిత్యం వెలువడటానికి రెగ్యులర్‌గా సహకరిస్తూ ఈ పుస్తకం వెలువడటంలో భాగస్వాములైన సభ్యులు



| | | | |
|---|---|---|---|
| 1. | AP 3-2-1/9 | శ్రీ ఐ. అవతారంరాజు | విశాఖపట్నం |
| 2. | AP 3-2-2/10 | శ్రీ జి. సాయి కిషోర్‌బాబు | విశాఖపట్నం |
| 3. | AP 5-3-1/15 | డా॥ కె. సుబ్బరామయ్య | భీమవరం |
| 4. | AP 5-3-2/16 | శ్రీ కె. సత్యనారాయణరాజు | పాలకోడేరు |
| 5. | AP 5-3-3/17 | శ్రీ ఎ. యుగంధరరాజు | భీమవరం |
| 6. | AP 5-3-4/18 | శ్రీ ఎస్. సత్యనారాయణరాజు | భీమవరం |
| 7. | AP 5-3-5/19 | ప్రొ॥ ఎమ్.వి.జి.ఎస్. శర్మ | భీమవరం |
| 8. | AP 7-5-2/22 | శ్రీమతి ఎమ్. నాగలిపి | విజయవాడ |
| 9. | AP 7-6-1/25 | శ్రీ పి. వెంకటరావు | గుంటూరు |
| 10. | AP 7-7-1/27 | శ్రీ వి. సుబ్బారావు | చీరాల |
| 11. | AP 8-7-3/33 | శ్రీమతి కె. గీతాసాయి | ఒంగోలు |
| 12. | AP 10-5-1/39 | శ్రీమతి ఎమ్. విజయావిశ్వనాథ్ | హైదరాబాద్ |
| 13. | AP 10-5-2/40 | శ్రీమతి టి. రామలక్ష్మి | హైదరాబాద్ |
| 14. | AP 10-5-3/41 | శ్రీమతి కె. భానుమతి | హైదరాబాద్ |
| 15. | AP 10-5-4/42 | శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| 16. | AP 10-5-5/43 | శ్రీ పి. వేణుగోపాలరావు | హైదరాబాద్ |
| 17. | AP 10-5-6/44 | డా॥ ఎస్. భారతి | హైదరాబాద్ |
| 18. | AP 10-5-7/45 | శ్రీమతి కె. ఉషారాణి | హైదరాబాద్ |
| 19. | AP 10-5-8/46 | శ్రీ పి.ఎన్. సురేష్‌కుమార్ | హైదరాబాద్ |
| 20. | AP 10-5-9/47 | శ్రీమతి కె. తేజశ్రీ | హైదరాబాద్ |
| 21. | AP 10-5-11/49 | శ్రీమతి ఎ. సామ్రాజ్యం | హైదరాబాద్ |
| 22. | AP 10-5-12/50 | శ్రీ ఎమ్. ఇంద్రసేనారెడ్డి | హైదరాబాద్ |
| 23. | AP 10-5-13/51 | శ్రీమతి ఎ. శోభ | హైదరాబాద్ |
| 24. | AP 10-5-17/55 | శ్రీ ఎస్.పి. సురేష్‌కుమార్ | హైదరాబాద్ |
| 25. | AP 10-5-18/56 | శ్రీమతి ఆర్. లక్ష్మి | హైదరాబాద్ |
| 26. | AP 10-5-19/57 | శ్రీ పి. గోవిందరాజులు | హైదరాబాద్ |
| 27. | AP 10-5-20/58 | శ్రీ డి. వెంకటరత్నం | హైదరాబాద్ |
| 28. | AP 10-5-21/59 | శ్రీ ఆర్. గోపాలరావు | హైదరాబాద్ |
| 29. | AP 11-7-1/69 | శ్రీ పి. శ్రీసాయిరామ్ | పుట్టపర్తి |
| 30. | IN 5-5-1/71 | శ్రీ ఎమ్.ఎన్.రాజు | జంషెడ్‌పూర్ |
| 31. | IN 10-6-1/77 | శ్రీమతి ఎన్. గౌరీ రాజగోపాలన్ | ముంబాయి |
| 32. | IN 10-6-2/78 | శ్రీమతి ఎ. శ్రీలక్ష్మి | ముంబాయి |

mission RK
SSS-Hyderabad.
Phone: 23834474

# భగవద్గీత ఉపన్యాసాలు - 1

## అర్జున విషాదయోగము

1998, అక్టోబరు 11, 12 తారీఖులలో సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసములు నుండి



- భగవద్గీతలోని 18 అధ్యాయాలూ యోగవిద్యలే
- సాధకుడికి యోగికి ఉన్న తేడా
- ధర్మక్షేత్రము - కురుక్షేత్రము
- శరీరంలో జరిగే మూడు రకాల యుద్ధాలు
- ఆయన వరించాలి, మనం కాదు
- ధృతరాష్ట్రుడు అంటే యోగసాధకులం అయిన మనమే
- అపౌరుషేయం అయివుండి, అందరికీ ఒకేలా ఉండేదే ధర్మం
- ధర్మక్షేత్రంలో ఏర్పడిన గుడ్డితనాలు
- భౌతికజగత్తులో కూడా మనం గుడ్డివాళ్ళమే
- విషాదానికి కారణం ఆ గుడ్డితనమే

---

యోగవిద్యాపరంగా చదువుకుంటున్నప్పుడు భగవద్గీతలో ఉన్న 18 అధ్యాయాలూ కూడా యోగవిద్యలే.

అర్జున విషాద యోగము, సాంఖ్య యోగము, కర్మ యోగము, జ్ఞాన యోగము, విజ్ఞానయోగము, చివరికి మోక్ష సన్యాస యోగము. అన్నీ యోగాలే!

భౌతిక శరీరధారిని ఎవర్నీ కూడా మీరు గురువుగా స్వీకరించకండి. ఈ కలికాలంలో ఆ మాట అనటానికి కావలసినటువంటి కారణాలు ఉన్నాయి.

సడన్‌గా ఒక విచిత్రమైన ట్రాన్స్‌ఫర్మేషన్ వల్ల జంతుస్థాయిలో ఉన్న మనం మానవస్థాయిలోకి వచ్చాం. ఈ మార్పు మన చేతిలో లేదు.

అది గురువు అనుగ్రహమే. మానవశరీరం మీకు లభించిందే, అది మీ గురువు యొక్క అనుగ్రహమే.

మీకు ఆల్‌రెడీ గురువు ఉన్నాడు. లేకపోతే మీకు భౌతిక శరీరం రాదు. ఆ గురువు యొక్క అనుగ్రహం వల్లే ఈనాడు మీరు ఈ స్థితిలో ఉన్నారు.

⊕ ◇ ⊕

❋ సాయి అనుగ్రహం వల్ల మీకు కష్టాలు పోవు, కష్టాలు వస్తాయి. గుర్తుంచుకోండి, నిజంగా గురువు అనుగ్రహం మీ మీద ఉంటే మీకు కష్టాలే ఉంటాయి.

-- కానీ మీకు కష్టాలు ఇవ్వాలా, ఇవ్వకూడదా అన్నది కూడా ఆ గురువే నిర్ణయిస్తాడు. మీ చేతిలో ఏం లేదది.

⊕ ◇ ⊕

♣ భగవద్గీతను మీరు అర్థం చేసుకోవాలంటే, మొట్ట మొదట మీరు నేర్చుకోవలసింది ఏమిటంటే,

మీరేం చేయరు.

✤ మీరు ఏమీ చేయకుండా, మీ హృదయం లోపల ఉన్న ఆ గురువు ఏమి నిర్దేశన చేస్తాడో అదే చేస్తారు.

⊕ ◇ ⊕

ధృతరాష్ట్ర ఉవాచ - రాష్ట్రము అంటే దేహము. ధృత అంటే కలిగివున్నవాడు. దేహాన్ని కలిగివున్న వాడు. ఎవరు దేహాన్ని కలిగివున్న వాళ్ళు? మనమందరము.

ధర్మక్షేత్రే కురుక్షేత్రే - ఇది ధర్మము అని మనకు తెలుసు. ఆ విధమైన ధర్మాన్ని కురుక్షేత్రే, ఆచరణలో పెడితే కొంపలంటుకుపోతాయని కూడా మనకి తెలుసు.

ఈ రెండిటి మధ్య ఎప్పుడూ యుద్ధం వస్తుంది.

సమవేతా యుయుత్సవః - యుద్ధం కోసం జేరారు.

❋ ఆ యుద్ధం మీ శరీరాల్లో 3 రకాలుగా జరుగుతుంది.

✧ శరీరం యొక్క కోరికలు తెలియవు.
యోగి ఎలా ఉపయోగించుకోవాలో తెలియదు.

✧ కామమయ శరీరం యొక్క కోరికలు తెలియవు. యోగి యొక్క కోరికలు తెలియవు.

✧ మనోమయం యొక్క ఆలోచనలు తెలియవు. యోగి యొక్క ఆలోచనలు తెలియవు.

అటువంటి గుడ్డివాడు ఎవర్ని అడుగుతున్నాడు?

సంజయా - దివ్యదృష్టి కలిగిన మహాత్ముడ్ని. వాళ్ళు మనకి చెప్పగలరు. మిగతా వాళ్ళు చెప్పలేరు.

⊕ ◇ ⊕

⊕ ◇ ⊕

❋ యోగము అనేది సాధన చేసేది కాదు. ఆ విశ్వ రూపాన్ని ఏ విధమైన నీ ప్రయత్నాల వల్ల చూడలేవు.

మీ సాధనలతో ఆ భగవంతుని పొందుతాము అనుకుంటే, వెంట్రుకని కట్టి కొండని లాగినట్టే.

దివ్యం దదామి తే చక్షుః - నీకు కావలసినటువంటి ఆ దివ్యమైనటువంటి చక్షువు నేను ఇస్తాను.

❋ ఆయన ఇవ్వకపోతే మీరు చూడలేరు. ఇవ్వవలసింది ఆయన. చేయవలసింది ఆయన.

ఉపనిషత్తుల్లో కూడా ఈ మాట చాలా స్పష్టంగా చెప్పబడుతుంది. ఆయన వరించాలి. మనం కాదు.

⊕ ◇ ⊕

"మరి ఈ సాధనలన్నీ వేస్టేనా మాస్టారు?"

✧ వేస్ట్ కాదు. దానికి అనుకూలమైన మానసిక, శారీరక, ఆలోచనాత్మకమైన పరిస్థితి ఏర్పరుస్తుంది.

⊕ ◇ ⊕

✧ ఆధ్యాత్మిక సాధనలో మానవీయ చేతనత్వం యొక్క పరాకాష్ట యోగము.

అంత ఈజీగా రాదది.

కానీ అసంభవమా? అసంభవమేమీ కాదు. ఆ కిటుకు తెలియాలంతే. తెలిస్తే సులభమే.

⊕ ◇ ⊕

❋ యోగవిద్యకు మీకు కావలసింది ఒకటే,
దూకే సాహసం కావాలి. దూకేయగలగాలి.

***దూకేశాక ఏం జరుగుతుంది?***

అప్పుడు ఇంక చేసేదేదో ఆయనే చేసుకుంటాడు.

✧ ఇది చాలా గొప్పదని తెలిసినా దూకలేకపోతున్నామనే ఆ బాధ ఉందే, అదే అర్జున విషాద యోగము.

ఇది కూడా యోగమే.

❀ మనమందరం అనేక జన్మల బట్టి ఆ మెట్టు మీదే ఉన్నాం. ఆ మెట్టు నుంచి దూకలేకపోతున్నాం.

⊕ ◇ ⊕

◈ ◇ ◈

ఫలానా ఆయన మా గురువు అని చెప్తూవుంటారు కదా. వాళ్ళందరూ అబద్ధాల కోరులే. ఎందువల్ల?

మీకు నచ్చకపోతే గురువు చెప్పినమాట వినరు.

✪ అంటే అసలు గురువు ఎవరు? మనస్సు.

◈ ◇ ◈

**ధర్మము అనేది అపౌరుషేయం అయివుండాలి.**

మనిషి ద్వారా ఆపాదించబడినది కాకూడదు.

**అది అందరికీ ఒకేలాగ ఉండాలి.**

ఒకేలాగ లేకపోతే అది ధర్మమే కాదు.

మానవ నిర్మితమైన ఈనాటి ధర్మాలకు విలువ లేదు.

◈ ◇ ◈

మనం గురువుల్ని ఫాలో అవుతున్నాం.

నిజంగా గురువుల్ని ఫాలో అవుతున్నామా?

✧ మరి రామభక్తుడు ఇంకొక రాముడు ఎందుకు అవలేకపోతున్నాడు? కృష్ణభక్తుడు ఇంకొక కృష్ణుడు ఎందుకు అవలేక పోతున్నాడు? అరవిందో సొసైటీ నుంచి ఇంకొక అరవిందో ఎందుకు రాలేదు?

శ్రీ ధర్మక్షేత్రే - ఈ ప్రశ్న మీకు రావటం మొదలెడితే, యోగసాధనలో మీరు అడుగు పెట్టినట్టే.

◈ ◇ ◈

✪ మన దృష్టికోణం ఏమిటంటే, ఇంత అద్భుతమైన శక్తి సంపన్నమైనటువంటి గురువులు,

మన కూతురికి పెళ్ళి చేయించటానికి,

మనకి ఉద్యోగం ఇప్పించటానికి,

మన అప్పులు తీర్చటానికి,

మనం ఇళ్ళు కట్టుకుంటూ వచ్చే అడ్డంకులు తొలగించటానికి వచ్చారు అని.

ఇంకొక ధృతరాష్ట్రత్వము.

ముందు అది కరెక్ట్ చేసుకోండి.

◈ ◇ ◈

◈ ◇ ◈

☺ మనలో చాలామంది పడక కుర్చీ వేదాంతులే. ఒక పూట భోజనం లేకపోతే వేదాంతం ఎగిరిపోతుంది.

◈ ◇ ◈

✧ మనకి ఇంకొక గుడ్డితనం ఉంది, కురుక్షేత్రే. అక్కడ కూడా నువ్వు గుడ్డివాడివే!

అనంతమైన ఈ కాలంలో నీకు కాస్త అనుభవించాలి, తెలియాలి అనే ఏజ్ ఓ 20 ఏళ్ళకో, 25 ఏళ్ళకో వస్తుంది. కాస్త సంపాదించుకుని నిలదొక్కుకోగలిగే సరికి 40 ఏళ్ళు వస్తాయి. ఇంక వృద్ధాప్యం స్టార్ట్. మోకాళ్ళ నొప్పులు, కళ్ళ జోళ్ళు, దగ్గులు, ఆయాసాలు, అన్నీ స్టార్ట్.

✺ ఇంతకీ నువ్వు సంపాదించుకున్నది ఎవరి కోసం అని? కురుక్షేత్రంలో కూడా నువ్వు గుడ్డివాడివే.

◈ ◇ ◈

మన జీవితాలలో మృత్యువు కచ్చితంగా మనకు ఎప్పుడో అప్పుడు వస్తుంది. ఇవాళ కాకపోతే రేపు. రేపు కాకపోతే 20 ఏళ్ళ తరువాత. 20 ఏళ్ళ తరవాత కాకపోతే ఒక 70 ఏళ్ళ తరువాత గ్యారంటీ అన్నప్పుడు ఏ పనికి మనం ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి?

✧ దేనికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి అనేటటువంటి ఒక నిరంతర మథన మీలో స్టార్ట్ అయితే, దాన్ని అర్జున విషాదయోగం అంటాం.

◇ ◈ ◈ ◈ ◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 2

## అర్జున విషాదయోగము

1998, అక్టోబరు 13 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఆధ్యాత్మిక జీవితంలోని 18 సోపానాలు
- ప్రారబ్ధకర్మని దాటించగలిగే విద్య భగవద్గీత
- పారాయణ కాదు, గీతను అభ్యసించాలి
- గీతాభ్యాసంతో పరమ గురువుల స్థాయి
- భగవద్గీత యొక్క ఆధ్యాత్మిక శక్తి సంపన్నత
- శాశ్వతమైనది, సనతనమైనది, నిత్యనూతనమైనదే ధర్మం
- మహత్తరమైనది భగవద్గీతా యజ్ఞం
- భగవద్గీతలోని 18 మెట్లు 18 దీక్షలు
- చేరుకున్న ఆ స్థితిని నిలబెట్టుకునే బాధ్యత మీది
- నిద్ర యొక్క అనంతమైన స్థితి మృత్యువు

---

*✧*

ఆధ్యాత్మిక జీవితంలో 18 నిముషాలలో, 18 గంటలలో, 18 రోజులలో, 18 పక్షాలలో, 18 నెలలలో, లేకపోతే 18 సంవత్సరాలలో మొత్తం భగవద్గీత చెప్పేటటువంటి 18 సోపానాలు పూర్తిచేసేయవచ్చు. అది మీ యొక్క సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది.

- 18 నిముషాలు చాలు మీరు ఆ స్థితికి వెళ్ళిపోవటానికి. కొంతమందికైతే 18 నిముషాలు కూడా అక్కర్లేదు. 18 సెకండ్లలో ఆ స్థితికి వెళ్ళిపోవచ్చు.

అది ఒక స్థితి మాత్రమే. అంతకంటే ఇంకేంలేదక్కడ.

*✧*

*✧*

- కానీ ఆ స్థితిని నిలబెట్టుకోవటం కోసం సాధన కావాలి. ఈ మానసిక స్థితిని నిలబెట్టుకోవటం కోసం సాధన తప్ప, సాధనల వల్ల మానసిక స్థితి రాదు.

*✧*

- మనకి వచ్చేటటువంటి బాధలలో నూటికి 99.99 బాధలు కేవలము ప్రక్కవాళ్ళు మన గురించి ఏమను కుంటున్నారు అనే ఉంటాయి. అంతే మన బాధ.
- ఇప్పుడున్న పరిస్థితిని గమనిస్తే, ప్రక్కవాళ్ళు అడక్క పోతే మనకి బాధ ఉండదేమో అని నా డౌటు.

*✧*

❋✧❋

ప్రారబ్ధాన్ని నమ్మను అనే వ్యక్తిని గురుదేవులు "సరే, ఒక కాలు ఎత్తు నాయనా!" అనేవారు. అతను ఎడం కాలు ఎత్తాడనుకుందాం. "ఇప్పుడు కుడి కాలు ఎత్తు నాయనా!" అనేవారు. ఏమవుతాడు? కచ్చితంగా పడతాడు.

✧ అంటే కాలు ఎత్తటం అనే ఒక చిన్న దాంట్లోనే నువ్వు ఇది వరకు చేసిన కర్మకి బద్ధుడవైపోయావు.

❋ ఈ విధమైన ప్రారబ్ధకర్మని దాటటానికి ఉపయోగపడే విద్య గీత. గీతాభ్యాసం చేసిన వాడు ఎడంకాలుతో పాటు కుడికాలూ ఎత్తేసినా వాడు పడడు.

❋ నేను ఉత్తినే ఉదాహరణకి చెప్పటం లేదు. గీతాభ్యాసం చేసిన వాడు గ్యారంటీగా చేయగలడు.

❋✧❋

అపి చేత్సుదురాచారో - దురాచారి అంటే వెధవ పనులు చేసేవాడు. దాని ముందు ఒక విశేషణం పెట్టాడు జగద్గురువు, సుదురాచారో. అంటే ఏమిటి, వెధవ పనులు చేసేటటువంటి వాళ్ళల్లో చాలా గొప్ప స్థితిలో నువ్వు ఉన్నప్పటికీ కూడా బాధపడకు.

భజతే మామనన్యభాక్ - ఈ గీతాభ్యాసం చేయటానికి నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అనే భావన ఉంటే,

సాధురేవ స మన్తవ్య - వాడిని మీరు సాధువే, మహర్షి అనే లెక్క పెట్టేసుకోండి. ఎంచేత, సమ్యగ్వ్యవసితో హి సః - కచ్చితంగా కరెక్ట్ ప్లేస్‌లో వాడు అడుగుపెట్టాడు.

❋✧❋

✣ భగవద్గీత యొక్క చాలా అద్భుతమైన విశేషణం ఏమిటంటే, పృథ్విలో ఉన్నటువంటి ప్రతీ జీవికి ఈ సాధకుడి యొక్క ఫలితం వస్తుంది.

❋✧❋

గీతాభ్యాసరతస్సదా - గీతా పారాయణ అనలేదు. మీరు ఆ మాటలను జాగ్రత్తగా అర్థం చేసుకోండి. గీతను అభ్యసించటానికి ప్రయత్నం చేయండి.

పుట్ ఇట్ ఇన్టూ ప్రాక్టీస్.

❋✧❋

❋✧❋

ఈ గీత యొక్క భావనలో నేను నిరంతరం ఉండదల్చుకున్నాను అనేవాడు, వాడు ఎలాంటి వాడైనా సరే, వాడు చేస్తున్నటువంటి కర్మలు వాడిని బాధించవు.

శ్రీ ఇక్కడ మీరొకటి గుర్తుంచుకోండి, నేను గీతను వింటున్నానుకదా అని పాపం చేశారనుకోండి, మీరు గీతాభ్యాసం చేయటంలేదనేగా!

ఇది వరకు ఉన్నటువంటి అలవాట్ల ప్రకోపం వల్ల చేస్తే ఆ పాపం నిన్ను అంటదు.

✹ అది మీ ఆత్మసాక్షికి తెలియాలి. అది ఎవ్వరూ చెప్పలేరు, మీరు నిర్ణయించుకోవాలి.

❋✧❋

✡ మిమ్మల్ని ఎలాగ జీవించాలి అని 18 అధ్యాయాల్లో భగవద్గీత చెప్తోందో, అది చేస్తే మీరు పరమ గురువుల స్థాయికి వెళ్ళిపోతారు.

❋✧❋

❋ భగవద్గీత యొక్క ఆ ఆధ్యాత్మిక శక్తి సంపన్నత ఎంత గొప్పది అంటే, అధ్యాయంలోని 4వ భాగాన్ని ఆచరించినా, ఈ మన్వంతర కాలమంతా మీరు మానవ జన్మని పొందుతూ, ఋషుల స్థాయితోనే జీవిస్తారు.

భగవద్గీతలోని 18 అధ్యాయాలలోని పది శ్లోకాలు మిమ్మల్ని అంత స్థితికి తీసుకెళ్ళిపోతాయి. అందులో ఎటువంటి సందేహం లేదు.

❋✧❋

ధర్మము అంటే అది శాశ్వతంగా ఉండాలి.

సనాతనంగా ఉండాలి.

మళ్ళీ నిత్యనూతనంగా ఉండాలి.

మనిషి భోజనము చేస్తాడు. అది ధర్మమే.

ఎవరి ధర్మం? ప్రతీ జంతువు ధర్మం. ఆహారం ప్రతీ జీవికీ కావాలి. కొన్ని లక్షల సంవత్సరాల క్రిందట పుట్టిన జీవికీ భోజనం కావాలి. సనాతనం. తరవాత పుట్టబోయే వాళ్ళకు కూడా ఆహారం కావాలి.

❋✧❋

✻✧✻

"భగవద్గీతలో అంత శక్తి ఉందని, అది ప్రారబ్ధాన్ని దాటించేస్తుందని నన్ను ఎలా నమ్మమంటారు! ప్రారబ్ధాన్ని దాటలేమని కదా ఋషులు చెప్పున్నారు!"

ఎలా దాటతారో కోర్టుకెళితే అర్థమవుతుంది.

భగవద్గీతని ముట్టుకుని చెప్తే అబద్ధం నిజమైపోతే, అసలు దాన్ని ఆచరణ చేస్తే ఏమవుతుంది?

✻ సాధారణమైన పుస్తకం కాదది. అలాంటి పుస్తకం మరి ఎప్పుడూ భూమి మీద వ్రాయబడదు. వ్రాయలేరు.

✻✧✻

♣ భగవద్గీతా యజ్ఞంలో మీరు వేసే ఆహుతుల యొక్క ఆ భావ తరంగాలు కచ్చితంగా పైలోకాలకు వెళ్తాయి.

✧ సాధారణ స్థాయి యజ్ఞము కానే కాదిది అసలు. ఈ విధమైన భావనతో అర్థం చేసుకుని చేసే యజ్ఞాలు ప్రపంచంలో ఎక్కడా జరగలేదు.

✻✧✻

✧ అర్జున విషాద యోగము నుంచి స్టార్ట్ అయి మోక్ష సన్యాస యోగము, అంటే మోక్షము కూడా నాకు అక్కర్లేదు అనే స్థాయికి మనం ఈ 18 మెట్లలో వస్తాం.

-- ఈ 18 మెట్లనే 18 దీక్షలు అన్నారు.

✻✧✻

ధర్మక్షేత్రంలో ఆ కుళ్ళుని, ఆ అంధకారాన్ని మనం పోగొట్టుకోవాలి.

✻ ఇంకొకళ్ళకి మనం పోగొట్టక్కర్లేదు. మనకి పోతే మనల్ని చూసి ప్రక్కవాళ్ళు కూడా చేసేస్తారు.

✻✧✻

'శం' అంటే శాంతి.

'ఖం' అంటే ఆకాశము.

✻ శాంతియుతమైనటువంటి ఆకాశము చుట్టూరా ఉంటే, అంటే మీ మనస్సులో కనుక శాంతి ఉంటే బాహ్య పరిస్థితులు మిమ్మల్ని ఏమీ చేయలేవు.

✻✧✻

✻✧✻

✻ ఇక్కడ ఒకొక్క అధ్యాయం పూర్తవుతూవుంటే, నేను మీకొక గ్యారంటీ ఇస్తున్నాను,
మిమ్మల్ని ఆ స్థితికి నేను తీసుకెళ్ళిపోతాను.

శ్రీ ఆ క్షణంలో మీరు గ్యారంటీగా వెళ్ళిపోతారు. అందులో నాకేం అనుమానం లేదు. ఐ కెన్ డు ఇట్. మీరు దాన్ని నిలబెట్టుకుంటారా, లేదా? అది మీ బాధ్యత.

✻✧✻

శ్రీకృష్ణుడు మృత్యువు గురించి చెప్పినటువంటి ఒక అద్భుతమైనటువంటి వర్డ్ ఏమిటంటే,

✤ మృత్యువుని ఒక అప్సరసతో, ఒక అందమైనటువంటి స్త్రీతో పోలుస్తాడు. పోల్చటంకాదు, అది ఫ్యాక్ట్ కూడా.

మీరు కనుక మృత్యువులో ఉన్న ఆ భయాన్ని, ఆ విషాదాన్ని తీసేసి చూస్తే ఆ ఫ్యాక్ట్ అర్థమవుతుంది.

✻ మృత్యువు అంటే చావు అనే కాదు, మీరు కోరుకున్నది జరగక్కపోవటం కూడా ఆ విషయం యొక్క చావే.

✻✧✻

మృత్యువు అంటే అన్ని బాధలకీ సూపర్ ఫుల్‌స్టాప్.

✻ ఆ ఫుల్‌స్టాప్‌ని ప్రకృతి ప్రతీ రోజూ ఇస్తూవుంటే, ఆ నిద్రని మీరు ఉపయోగించుకోలేకపోతే ఎలా?


✻ ఆ నిద్ర యొక్క ఆ ఆనందాన్ని మీరు అర్థం చేసుకోండి. మృత్యువు ఈ నిద్ర యొక్క అనంతమైనటువంటి స్థితి అనే భావాన్ని మీరు అర్థం చేసుకోండి.

✧✻✻✻✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 3
## అర్జున విషాదయోగము

1998, అక్టోబరు 14 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- సకల సంకటహారిణి ఆ జీవన్ముక్త స్థితి
- మన జీవితాలు ఎక్కడా మన చేతుల్లో లేవు
- మనంతట మనం ఏ కర్మనూ మొదలెట్టము
- వైభవము - ఐశ్వర్యము
- భగవంతుడి వైపు తీసుకెళ్ళే అసలైన విషాదము
- పాంచజన్యపు జీవితంలో దేవదత్తపు జీవితం
- ఉన్న పరిస్థితులలోనే పెద్ద పెద్ద కార్యక్రమాలు
- భగవత్ప్రదత్తమైన పనిని ఏ శక్తీ ఆపలేదు
- విజయం అనేది తక్షణమే రావచ్చు, అనంత కాలంలో రావచ్చు
- ఆ వేరు వేరు శంఖారావాలే విషాదానికి కారణం

---

❖

బాహ్యపరిస్థితులకు మీరు రియాక్ట్ కాకుండా ఉండగలిగే మానసికస్థితే జీవన్ముక్త స్థితి.

ఆ జీవన్ముక్త మానసికస్థితిలో సర్వరోగాలూ నివారింపబడతాయి. సర్వ బాధలూ నివారింపబడతాయి. సకల సమస్యలూ నివారింపబడతాయి.

❖

☆ ఆ జీవన్ముక్త మానసికస్థితిని భగవద్గీత యొక్క 18 అధ్యాయాలూ పూర్తయ్యే లోపల మనం అందరం గ్యారంటీగా సాధించగలం.

❖

గాలిలో ఎండుటాకు ఎగురుతోంది. మనకి ఏం అన్పిస్తోంది, అది గాలిలో చాలా ఎత్తున, చాలా దూరం ఎగురుతోంది అని.

కానీ, అది ఎగరటం లేదు. గాలి వాటము దాన్ని ఎటు వైపు కొట్టేస్తోందో, అటు పోతోందది.

మన జీవితాలు కూడా అంతే.

మన జీవితాలు ఎక్కడా మన చేతుల్లో లేవు.

మన జీవితాలు మన చేతుల్లో ఉన్నాయి అనుకుంటున్నామే, అదీ నిజమైనటువంటి మాయ.

❖

✣✧✣

మనం అలా అయిపోవాలి, ఇలా అయిపోవాలి అని ఎంత ఆవేదన చెందుతామో!

శ్రీ మీరు ఏమీ అవ్వక్కర్లేదు.
మీరు ఎక్కడున్నారో, అక్కడ ఉండండి.
భగవద్గీత మీకు అందించే మొట్ట మొదటి పాఠము, చివరి పాఠము కూడా ఇదే.

✣✧✣

అర్జున విషాదయోగంలో మనం ప్రాక్టీస్ చేయవలసినటువంటి మొదటి స్టెప్ ఏమిటంటే,

మనంతట మనం ఏ కర్మనూ మొదలెట్టము!

✣✧✣

**మొత్తము భగవద్గీతని మనం**

సాధకుడు, సాధకుడి యొక్క శరీరము, సాధకుడి యొక్క మనస్సు, సాధకుడిలో ఉన్న అంతరాత్మ లేకపోతే అధిరథుడు, వీటి మధ్య జరిగే ఒక డైలాగ్ క్రింద అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయాలి.

✣✧✣

✧ భౌతిక జగత్తులో, ఆధ్యాత్మిక జగత్తులో రెండు రకాలైనటువంటి శక్తులు పనిచేస్తూవుంటాయి అని యోగ సాంప్రదాయం తెలుపుతూవుంటుంది.

ఒకటి, "వైభవము".
ఇంకొకటి. "ఐశ్వర్యము".

వైభవము అనేది రాక్షసీశక్తి.
ఐశ్వర్యము అనేది దేవతాశక్తి.

✣✧✣

భౌతిక జగత్తుకు సంబంధించిన వైభవము ఐదు రకాలుగా ఉంటుంది. బలము, బలము నుంచి బుద్ధి, బుద్ధి నుంచి కౌశలము, కౌశలము నుంచి యశస్సు, యశస్సు నుంచి ప్రతిష్ట.

✡ యోగవిద్యా సాధకుడు ఇంకొక మార్గాన్ని అనుసరిస్తాడు. ఋషి, మహర్షి, రాజర్షి, బ్రహర్షి, దేవర్షి.

✣✧✣

✣✧✣

⇨ మోక్షం అంటే ముక్తికదా! మీరు ఆత్మ అయితే, ఆత్మకి ముక్తి అక్కర్లేదు. ఆత్మ ఎప్పుడూ ముక్తమే.

➡ మీరు శరీరం అయితే, మీకు ముక్తి అవసరం లేదు. మీరు గ్యారంటీగా ముక్తి పొందుతారు.

ఇప్పుడు కాకపోతే ఇంకో పదేళ్ళ తరవాత. ఒక పదేళ్ళ తరవాత కాకపోతే ఇంకో 70 ఏళ్ళ తరవాత.

✣✧✣

విశ్వములో దేర్ ఈజ్ ఒన్ కాన్సియస్‌నెస్. అది అనేకం అవ్వాలి అనుకుంది, సంపూర్ణ సృష్టి వచ్చింది అని ఉపనిషత్తులు చెప్తున్నాయి.

నిజమే, మరి ఆ అనుభూతి ఏది నాకు?

అది అసలైన అర్జున విషాదయోగం.

✣✧✣

పాఞ్చజన్యం హృషీకేశో - పాఞ్చజన్యం, పంచతత్వాలతో ఏర్పడిన ఈ సృష్టిని ఎవడు సృష్టించాడు?
హృషీకేశో, ఆ చేతనత్వమే సృష్టించింది.

ఆ చేతనత్వమే సృష్టించినప్పుడు మీకు బాధెందుకు? మీరు ఎక్కడుంటే అదే రైట్.

మీరు అనుకున్నది జరిగినా రైట్.
జరక్కపోయినా రైట్.

✣✧✣

దేవదత్తం ధనంజయః - సాధకుడు ఏమనుకోవాలి, ఇది దేవదత్తం. భగవంతుడు నాకు ఇంతే ఇచ్చాడు.

✧ సాధకుడు పూరించాల్సిన శంఖారావాలు రెండు. ఒక వైపు పాంచజన్యం, ఇంకొక వైపు దేవదత్తం.

✣✧✣

భీమకర్మా వృకోదరః - భయంకరమైనటువంటి పనులు, పెద్ద పెద్ద పనులు చేయగలిగే భావం తెచ్చుకోవాలి.

✧ పెద్ద పనులు చేయటానికి ఆలోచనలు కాదు, భావన ఉండాలి.

✣✧✣

✣✧✣

- మొదటిది, సృష్టి అంతా పాంచజన్యమే.
- రెండవది, మీరు ఎక్కడున్నారో అది దేవదత్తం.
- మూడవది, భీమ కర్మా వృకోదరః మామూలు పనులు చేయకండి. పెద్ద పెద్ద పనులు చేయండి.

✣✧✣

అనన్తవిజయం – సాధకుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి, విజయం అనేది తక్షణమే రావచ్చు, అనంత కాలంలో రావచ్చు. తను మాత్రం సాధన మొదలు పెట్టేయాలి.

✣✧✣

⇨ నిద్రలో మీరు ఏం చేస్తున్నారు? ఇక్కడ నిద్ర పోయి, ఇదే శరీరంలో మీరు లేస్తారు.

➡ మృత్యువులో ఇంకొక శరీరంలో లేస్తారు.
ఆ శరీరం పెద్దదవటానికి టైమ్ పడుతుంది, అది వేరే విషయం.

✣✧✣

- ఈ ప్రపంచము "పాంచజన్యము".
నా బ్రతుకు "దేవదత్తము".
నేను చేసేటటువంటి పనులు "భీమకర్మ".
ఈ జన్మలో పూర్తిచేయలేకపోతే, "అనన్తవిజయం".

✣✧✣

- మనం భారతదేశంలో పుట్టివుండవచ్చు, ఇతర దేశాలలో పుట్టుండొచ్చు. ఎక్కడ పుట్టినా మనకు ఏ కులమూ లేదు. నకులః
- ఉన్నది ఒకటే కులము. ఏ కులం? భగవంతుడు యొక్క మార్గంలో వెళ్ళేటటువంటి వాళ్ళ కులం.

✣✧✣

- భగవంతుడి యొక్క మార్గంలో వెళ్ళే వాళ్ళ కులము మనదైనప్పుడు అలాంటి వ్యక్తులందరు,

సహదేవశ్చ – కలసి పని చేయాలి. దేవ అనే పదానికి అర్థం ఏమిటంటే, టు గివ్, ఇవ్వటం.

✣✧✣

✧ నకుల సహదేవులు మూలాధారానికి, స్వాధిష్ఠాన చక్రాలకు సంబంధించిన వాళ్ళు.
✧ అర్జునుడు మణిపూరక చక్రం.
✧ భీముడు అనాహత చక్రం.
✧ యుధిష్ఠిరుడు విశుద్ధి చక్రం.
✧ శ్రీకృష్ణుడు ఆజ్ఞా చక్రం లేక కూటస్థచైతన్యం.

✣✧✣

✣ మన శరీరంలో ఉన్న చక్రాల వరకు అవి కలిసే పని చేస్తాయి. చక్రాల నుంచి వచ్చే అనుభూతిలో మనం వేరయిపోయాం.

-- మన జీవితంలో ఈ శంఖారావాలు వేరు వేరుగా ఉంటాయి. అందువల్ల విషాదం ఏర్పడుతుంది.

✣✧✣

శ్రీ ఈ సిగరెట్టు, త్రాగుడు వల్ల ఆధ్యాత్మిక జగత్తులో అనేక ఉచ్ఛస్థాయిలకి మనం వెళ్ళలేం.

✣✧✣

*మన విషాదానికి కారణం ఏమిటంటే,*

మనలో ఉన్నటువంటి "మార్గదర్శకుడు",
మనలో ఉన్నటువంటి "గురువు",
మనలో ఉన్నటువంటి "స్నేహితుడు",
మనలో ఉన్నటువంటి "బంధువు"ని వదిలేసి,
ఎక్కడెక్కడో మనం తిరుగుతాం.

అదే విషాదానికి కారణము.

✧✣✣✣✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 4
## సాంఖ్య యోగము

1998, అక్టోబరు 15 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- భారతీయ ధర్మము మన ముందు ఉంచుతోన్న ఆదర్శం
- సాధకుల శరీరంలో ఉండే రకరకాల అడ్డంకులు
- పృథ్వీ వాతావరణంలో అమృతత్త్వపు బీజాలు
- భగవంతుడి మీద ఆ యావ ఏది?
- జీవితపు విశేష గమ్యం - ఆత్మ సాక్షాత్కారం
- ఏ విధంగా మనం హిరణ్యకశిపుల కంటే తక్కువ?
- మనిషి రెండు రకాల దౌర్భాగ్యుడే
- మొత్తం యోగసాధన చావుని ఎలా ఎదుర్కోవాలో చెప్తుంది
- కష్టసుఖాలు మానసికస్థితులు మాత్రమే
- చేయవలసిన పనిని తక్షణమే చేయండి

☆✧☆

❋ దేన్నయినా మనం సాధించదల్చుకుంటే, అది ఆ భగవంతుడే అనేటటువంటి ఒక ఆదర్శాన్ని భారతీయ ధర్మము మన ముందు ఉంచుతోంది.

**ఉంచటమే కాకుండా భారతీయ ధర్మము ఏం చెప్తోంది?**

*నీవు అదే. నీవు ఆ విశాలమైనటువంటి ఆత్మ యొక్క స్వరూపానివే.*

✧ దాన్ని వదిలేసి నువ్వు ఎప్పుడైతే మిగతా బాహ్య జగత్తులో ఉన్న విషయాల గురించి పట్టించుకోవటం మొదలెట్టావో, నీకు బాధలు వస్తున్నాయి.

☆✧☆

☆✧☆

❋ ప్రపంచానికే మార్గదర్శకంగా ఉండవలసినటువంటి భారతీయ సంస్కృతి ఏ స్థితికి దిగజారింది అంటే, భావావేశానికి లోనై, ఎందుకూ పనికిరాని ఆదర్శాలతో మేము చాలా గొప్పవాళ్ళం అనుకుంటూ జీవిస్తున్నారు.

☆✧☆

♣ 3 లక్షణాలతో జీవించకపోతే, మీరు ఏం నిర్ణయించుకున్నా అది తప్పే. సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత మీలోకి రావాలి. ఈ మూడూ ఉన్నప్పుడే మీరు తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ అవుతాయి.

☆✧☆

☆✧☆

❀ మనం వాడేటటువంటి మాటలు తెలిసి వాడుతున్నామా, తెలియక వాడుతున్నామా?

"నాకేం అవసరంలేదు మాస్టారు! కానీ ......"

నీకేం అవసరం లేదుకదా, ఈ కానీ... ఎవరికని?

※ అక్కడ విషాదం స్టార్ట్ అవుతోంది.
అంచేత ప్రతీ సాధకుడు తను ఎక్కడున్నాడో అక్కడ పరిపూర్ణంగా తనని తాను అంచనా వేసుకోవాలి.

☆✧☆

నిజంగా యోగపుంగవులం మనమే అసలు.

ఋషులే పాపం మాయలో పడిపోయి ఇదంతా చెప్పుకొచ్చారు, మనమేం పట్టించుకోం కదా అని నాకెందుకో చాలాసార్లు అనుమానం వస్తూవుంటుంది.

☆✧☆

80 మంది ఉద్యోగానికి వచ్చారు, వాళ్ళకందరికి ఉద్యోగం రాకూడదు, నాకు ఒక్కడికే ఉద్యోగం రావాలి!

※ మిగతావాళ్ళకి వచ్చినా, రాకపోయినా నాకు రావాలి అనే వాళ్ళకి యోగసాధన, భగవద్గీత అనవసరం.

☆✧☆

☆ మొట్టమొదటి బంధుత్వము శరీరం. శరీరమే లేకపోతే మిగతా బంధుత్వాలేం ఉండవుకదా!
తరవాత బంధుత్వం శరీరములో ఉన్న ఇంద్రియాలు.
ఈ ఏ ఇంద్రియము కూడా మనం చెప్పినట్టు వినవు.
అది అర్జునుడి యొక్క విషాదము.

☆✧☆

మనకి ఎదురు తిరిగేటటువంటి భీష్ముడు,
మనకి ఎదురు తిరిగేటటువంటి ద్రోణుడు,
మనకి ఎదురు తిరిగేటటువంటి జయద్రధుడు.

❂ ఇవన్నీ కూడా సాధకుడి శరీరాలలో ఉన్నటువంటి అనేకానేక శారీరకమైన, మానసికమైన, భావనాత్మకమైనటువంటి అడ్డంకులు.

☆✧☆

✧ ఇది వరకటి జన్మలలో మీరు అర్జున విషాదాన్ని దాటారు. సాంఖ్యయోగాన్ని దాటారు.
కానీ దాన్ని మర్చిపోయారు.

☆✧☆

***మనకి పూర్వజన్మలు ఎందుకు గుర్తుండవు అంటే,***

గుర్తుండటానికి కావల్సిన ప్రముఖమైన సంఘటన ఏదీ అప్పుడు జరగలేదు కనుక మన పూర్వజన్మలు గుర్తు లేవు. జరిగివుంటే అవి కచ్చితంగా గుర్తుండేవి.

☆✧☆

✣ ఈ ఆవేదన్ని సాధకుడు తనంతట తను దాటివేయలేడు. అసంభవం! సాధకుడి చేతిలో లేదది.

✺ కానీ ఆవేదన అంటూ అతడు ఉంచుకోగలిగితే, ఆ టైమ్ వచ్చినప్పుడు కచ్చితంగా దాటించేస్తాడు.

"మరి టైమ్ వచ్చినప్పుడు భగవంతుడే దాటించేస్తాడుకదా, నేను ఎందుకు ప్రయత్నించాలి?"

✺ ఎందుకు ప్రయత్నించాలి అంటే, టైమ్ వచ్చినప్పుడు నువ్వు కళ్ళు మూసుకుని కూర్చుంటే, మళ్ళీ ఆ కాలము కొన్ని వేల సంవత్సరాల వరకు రాదు.

☆✧☆

♠ అమృతత్వాన్ని భూమి యొక్క కణకణాలలో జేర్చుకోవటానికి కావలసినటువంటి శక్తి ఇంకా సాధకులలో రాలేదు కనుక అది అక్కడ ఆకాశంలో, పృథ్వి యొక్క వాతావరణంలో వ్రేళ్ళాడుతూ ఉంది.

☆✧☆

"నాకు ఉద్యోగం కావాలి! నాకు ఆరోగ్యం కావాలి!"

ఏంటిట ఆరోగ్యం, ఉద్యోగం లేకపోతే?
ఏంటిట రోడ్డు మీద అడుక్కుతింటే?

*భగవంతుడి మీద ఆ యావ ఏది?*

కానీ అసలు మీకు అడుక్కోవాల్సిన అవసరం కూడా లేదు. మీరు మీ ఉద్యోగాలు చేస్తూ చేసుకోవచ్చు.

☆✧☆

☆✧☆

శ్రీ మీ జీవితానికి చాలా పెద్ద గమ్యాన్ని ఏర్పర్చుకోండి. అందులో ఒక గమ్యం ఆత్మ సాక్షాత్కారం.

ఇది మామూలు గమ్యం కాదు. ఎంచేత? ఒక జన్మలో పూర్తయ్యేది కాదు ఈ సాధన. కానీ మనం ఎన్నుకున్న గురువులు అందించిన యోగము ద్వారా

ఈ స్థాయి మీకు తక్షణమే లభిస్తుంది.

☆✧☆

ఏ విధంగా మనం హిరణ్యకశిపులు కంటే తక్కువ?

❂ ఏ తల్లితండ్రులు వాళ్ళ పిల్లవాడికి భగవద్భక్తి బోధించి, కరెక్ట్ మార్గంలో ఉన్నాడని అనుకోగలుగుతున్నారు?

భగవంతుడి భక్తి ప్రపంచానికే దారి చూపించగలదని మనకు తెలిసినా, ఈ బోడి చదువులు చదువుకోకపోతే "మావాడు ఏమైపోతాడో!" అనే వాళ్ళే తప్ప,

శ్రీ భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు, నిరంతరము ఆ భగవంతుడి సన్నిధానంలో జీవించు అని బోధించగలిగే తల్లితండ్రులు ఎంత మంది ఉన్నారు?

☆✧☆

*మన హృదయానికి ఉన్న దౌర్బల్యం ఏమిటంటే,*

ప్రకృతి మీద నమ్మకం ఉండదు.

✳ 84 లక్షల జీవరాశులు భూమి మీద జీవిస్తున్నాయి. మనిషికి తప్ప ఎవరికీ కృషి, గోరక్షణ, వాణిజ్యం, అగ్రికల్చర్ లేదు, బ్యాంకింగ్ సిస్టమ్ లేదు.

❁ ఆ జంతువులు అన్నీ ఆకలి చావులు చస్తున్నాయి అని నేనెక్కడా చదవలేదు.

☆✧☆

మనిషి రెండు రకాలా దౌర్భాగ్యుడే.

ఒకటి, వాడి జీవితవిధానం ప్రకృతికి అనుగుణ్యంగా లేదు. ప్రకృతికి విరుద్ధంగా వాడు ఎన్ని పిచ్చి పిచ్చి పనులు చేయగలడో, అన్నీ చేస్తాడు.

రెండవది, ప్రకృతి మీద వాడికి నమ్మకం లేదు.

☆✧☆

☆✧☆

☺ ఊరు వెళ్ళాలంటే వర్షం ఆపదు, భగవద్గీత క్లాసుకి రావటానికి మాత్రం వర్షం గ్యారంటీగా అపుతుంది.

-- అంటే మనం దేనికి ప్రాముఖ్యత ఇస్తున్నామో, దాన్ని బట్టే తెలుస్తోందికదా!

☆✧☆

మృత్యువు అనేది ఉంది అనేది మీ భ్రమ.

ఆ భ్రమ పోవాలంటే మీరు దాన్ని ఫేస్ చెయ్యాలి.

❋ మొత్తం యోగసాధన చావుని ఎలా ఫేస్ చేయాలో చెప్తుంది. అది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

☆✧☆

✳ నిద్రలోకి వెళుతోన్నప్పుడు శ్వాసలో ఏవిధమైన మార్పు వస్తే మీకు నిద్ర వస్తోందో పట్టుకోగలిగితే, మీరు కావాలంటే నిద్రపోవచ్చు, లేదంటే మెలకువగా ఉండొచ్చు.

❂ మెలకువగా ఉన్నప్పుడు కూడా నిద్రపోతున్నప్పుడు పీల్చినట్టు మీరు శ్వాస పీల్చుకోగలిగితే, మీకు మృత్యువురాదు.

☆✧☆

శ్రీ అన్నీ కరెక్ట్‌గా మిగతా వాళ్ళకంటే చాలా బాగా మీరు చెయ్యాలి. భౌతికమైన కోరికలు ఉన్నవాళ్ళకంటే ఎక్కువ ఆవేదన పడుతూ చేస్తున్నారా అన్పించాలి.

*ఎంచేతంటే, మనం ఇంకొక ఫార్ములా కూడా చెప్పకున్నాం,*


ఏదైనా ఒక పని చేయవలసి ఉంటే
ఆ పనిని తక్షణమే చేయాలి.

✧☆☆☆✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 5
# సాంఖ్య యోగము

1998, అక్టోబరు 16 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఆ స్థాయిని నిలబెట్టుకోవడం మీకు కష్టమవుతోంది
- భగవంతుడు సర్వజ్ఞుడు అని తెలిశాక ఇంక మీకు విషాదం ఎందుకు?
- భగవంతుని మీద ఆ మాత్రం విశ్వాసం ఉండాలి
- ఒక్క భారతీయ ఋషులలోనే ఆ ధైర్యం ఉంది
- అనుభవం లేని వ్యక్తుల పుస్తకాలతో జాగ్రత్త!
- తపస్సు, భక్తి లేనివాళ్లకి గీతాజ్ఞానాన్ని తెలపకండి
- గురువు మాట్లాడేక ఇంక సంశయాలు ఉండవు
- శరీరాన్ని ప్రక్కన పెట్టిన అనుభూతి
- స్వయంగా గురువే మీ దగ్గరకి వస్తాడు
- ఆకాశతత్వాన్ని కూడా అధిగమించిన స్థితి

---

✡✧✡

ఏ చేతనత్వంలో అయితే శిరిడీసాయి ఉన్నాడో, మీరు ఆ చేతనత్వంలోకి ఏ క్షణంలో అయినా వెళ్ళిపోవచ్చు. దాన్ని నిలబెట్టుకోవటం మీకు కష్టమవుతోంది.

✧ ఆ స్థాయి పెద్ద కష్టమేం కాదది, చాలా సహజమైన స్థాయి. ఇంకా నిజం చెప్పాలి అంటే, ఆ స్థాయి మీ జన్మహక్కు.

✡✧✡

మంచి, చెడు అనే బేరీజు మీరు ఎంత వరకు వేసుకుంటారో, అంత వరకు మీకు దుఃఖాలు తప్పవు.

✡✧✡

✧ ఎన్ని సార్లు చెప్పుకున్నా మనం ఆ సర్వవ్యాపకత్వము అనే అనుభూతిని తెచ్చుకుని ఆ ప్రజ్ఞను స్థిరం చేసుకోలేకపోతున్నాం. ఆ ప్రజ్ఞను స్థిరం చేసుకోవటానికి కావలసినటువంటి మానసికస్థితే, సాంఖ్యయోగం.

✡✧✡

☆ భగవంతుడు సర్వజ్ఞుడు అని నీకు తెలిసినప్పుడు, నీ యొక్క బాధల్ని ఎప్పుడు తీసివెయ్యాలి అన్న సంగతి భగవంతుడికి తెలుస్తుందా, తెలియదా?

తెలిశాక ఇంక విషాదంలో ఉండాల్సిన పనిలేదుకదా!

✡✧✡

✡◇✡

✳ అఘటనఘటనా సమర్థుడు అలాంటి పరిస్థితుల్లో మిమ్మల్ని ఉంచాడు అంటే, అంతకంటే మీకు అనుకూలమైనటువంటి పరిస్థితి లేదు అని అర్థం.

అతని యొక్క శక్తి మీద, అతని యొక్క సామర్థ్యం మీద మనకి ఆ విశ్వాసం ఉండాలి.

♣ సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అయిన భగవంతుడు మనల్ని ఎక్కడ ఉంచుతాడో, అదే రైట్.

✡◇✡

✡ వేదము అంటే ఏవో పుస్తకాలు కావు. వేదము అంటే టూ నో, టూ అండర్‌స్టాండ్, టూ డీల్.

ఒక విషయాన్ని సమగ్రముగా అవగాహన చేసుకోవటాన్ని వేదము అంటాం.

-- వేదాంతము అంటే ఇంక అంతకంటే నువ్వు తెలుసుకోవలసినది, భవిష్యత్తులో నువ్వు తెలుసుకోగలిగేది ఏమీ ఉండదు.

✡◇✡

"తన లోంచే ఉద్భవించి, మళ్ళా తనలోనే లీనమైపోయే ఈ సృష్టి యొక్క కారణము ఏమిటి?"

◇ దీనికి జవాబు చెప్పటానికి చాలా ధైర్యం కావాలి. ఆ ధైర్యం ఒక్క భారతీయ ఋషులలోనే ఉంది తప్ప, మిగతా ఎవరిలోనూ ఆ ధైర్యం లేదు.

***ఏమిటా జవాబు అంటే,***

మాకు తెలియదు. వుయ్ డోన్ట్ నో.

✡◇✡

ఋషుల దగ్గర ఒక దానికి జవాబు ఉంది.

✪ తనను తాను మర్చిపోయినటువంటి, తనను తాను కించపర్చుకొంటున్నటువంటి, తనను తాను చాలా అల్పజ్ఞుడు అనుకుంటోన్నటువంటి ఈ చేతనత్వము పరిశ్రమిస్తే, సాధన చేయదల్చుకుంటే, సాధించదల్చుకుంటే, కచ్చితంగా ఆ స్థితికి వెళ్ళగలదు.

<u>ఆ మార్గాన్ని మేము తెలుపుతున్నాము.</u>

✡◇✡

✡◇✡

ఎందుకో కాలు జారింది, నువ్వు క్రిందపడ్డావు. "ఎందుకు కాలు జారింది, ఎందుకు క్రింద పడ్డాను?" అని అడుగుతూ కూర్చుంటే ఏం లాభం?

జారావు, లే!

◇ ఎందుకు క్రిందపడ్డావో ఆలోచించాల్సిన అవసరం నీకు లేదని భారతీయ తత్వదర్శనం అంటుంది.

✡◇✡

ఒకతను నన్ను అడిగాడు, "మాస్టారు! ఆత్మ జీవాత్మ, పరమాత్మ అంటారుకదా, ఈ మూడింటికీ తేడా ఏమిటి?" అన్నాడు. నాకు తెలియదు అన్నాను.

అసలు ఆత్మ అంటేనే ఏమిటో నాకు తెలియనప్పుడు, జీవాత్మ, పరమాత్మ అంటే నేనెక్కడ చెప్పేది?

"మరి పుస్తకాల్లో ఉందికదా!"

శ్రీ ఉంది పుస్తకాల్లో. అవన్నీ కూడా అనుభవం లేనటువంటి వ్యక్తులు వ్రాసినటువంటి పుస్తకాలు.

చాలా జాగ్రత్తగా ఉండండి!

✡◇✡

శ్రీ తపస్సు చేయని వాళ్ళకి, భక్తి లేనివాళ్ళకీ ఈ గీతా జ్ఞానాన్ని తెలపవద్దని చాలా స్పష్టంగా చెప్తాడు.

***ఎందుకు తెలపవద్దన్నాడు అంటే,***

♠ ఈ శ్లోకాల్ని ఇష్టం వచ్చినట్టు అన్వయించుకుని చివరికి భారతదేశము యొక్క అతి ఉచ్ఛ సంస్కృతిని ఎందుకూ పనికిరాని సంస్కృతిగా మనవాళ్ళే చిత్రీకరించుకుంటున్నారు.

✡◇✡

మన లోపల ఉన్నటువంటి శ్రీకృష్ణుడు, లోపల ఉన్నటువంటి గురువు ఎప్పుడు మనతో మాట్లాడతాడు?

మనం ముందు నోరుమూసుకుని ఊరుకుంటే.

❀ ముందు మన యొక్క కోరికలుకాని, మన యొక్క నిర్ణయాలుకాని, మన యొక్క సంశయాలు కానీ మధ్యన అడ్డు రాకూడదు.

✡◇✡

✡✧✡

*మీతో గురువు మాట్లాడేదా లేదా అనేది ఎలా తెలుస్తుంది?*

ఆ వాక్కులే తెలుపుతాయి.

ఆ వాక్కులో ఉన్నటువంటి ఆ రుచి ఉందే, అది మీకు చాలా స్పష్టంగా అర్థమవుతుంది.

❁ గురువు మాట్లాడేక ఇంక సంశయాలు ఉండవు. గురువు మాట్లాడేక ఒకే ఒక మాట ఉంటుంది. ఆ మాట ఏమిటంటే,

కరిష్యే వచనం తవ.

✡✧✡

శ్రీ కానీ నాకు నచ్చిందంతా నేను చేసుకుంటూపోతూ, అది ఆయన చెప్పాడంటే కుదరదు.

అసలది తప్పు అని నీకు తెలిశాక చేసి, అది గురువు చేయించాడు అంటే ఎలా?

✡✧✡

ఋషులు వాళ్ళు ఏ విధంగా అయితే వాళ్ళ శరీరాన్ని అలా వదిలేసి ప్రక్కకు వెళ్ళిపోతున్నారో, మీరు కూడా ఆ పని చాలా సార్లు ఈ జీవితంలోనే చేశారు. కానీ ఆ అనుభూతి మీకు జ్ఞప్తికి రావటం లేదు.

✡✧✡

మొత్తము సాంఖ్యయోగంలో ఒకే ఒక విషయం చెప్పదల్చుకున్నాడు.

ఈ ప్రకృతిలో జరిగేదంతా కూడా
భగవన్నిర్ణయానుసారమే జరుగుచున్నది.

✡✧✡

☆ ఆధ్యాత్మిక జీవితంలోని ఒక అద్భుతం ఏమిటంటే,
మీరు గురువు దగ్గరకి వెళ్ళక్కర్లేదు.
మీరు గురువుకి ఏమీ ఇవ్వక్కర్లేదు.

స్వయంగా గురువే మీ దగ్గరకి వస్తాడు.

❁ ఆధ్యాత్మిక జగత్తులో గురువుకి ఫీజు ఇవ్వాల్సిన పరిస్థితి ఇంత వరకు ఎప్పుడూ ఏ శిష్యుడికీ రాలేదు.

✡✧✡

✡✧✡

*శిష్యుడు చివరికి ఏం ఇస్తాడు,*

తనని తాను అర్పించేసుకుంటాడు చివర్లో.

❂ కానీ అది గురువు అడగటం వల్ల కాదు, గురువు మీద ఉన్నటువంటి ప్రేమతో, గురువు ఇచ్చిన వర దానాలు యొక్క పులకింతకి రియాక్షన్‌గా తనని తాను సమర్పించుకుంటాడు.

✡✧✡

❂ ఆజ్ఞాచక్రంలో ఉండటం అంటే, మీ మనస్సుని, మీ కళ్ళని అక్కడ పెట్టక్కర్లేదు. మీ మనస్సుని ఆ విశుద్ధి చక్రం కంటే పైనున్నటువంటి ఇంద్రియాతీతమైనటు వంటి స్థితిలో ఉంచుకోవాలి.

✡✧✡

శ్రీ ఒకరోజులో అర్థమయ్యేవి కావివి. అర్థమయినట్టు అనిపిస్తాయి మీకు. వాటిలో ఉన్నటువంటి లోతు మెల్లిమెల్లిగా మీకు తెలుస్తుంది.

✡✧✡

❃ మీకు ఒక విషయం నచ్చి, ఇంకొక విషయం నచ్చటం లేదు అనేటటువంటిది వస్తే, మీరు ఆ మానసిక స్థితిలో లేరు అని అర్థం.

✧✡✡✡✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 6
# సాంఖ్య యోగము

1998, అక్టోబరు 17 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ గీతాభ్యాసంతో ప్రారబ్ధకర్మను దాటడమే కాకుండా జగద్గురువు సారథ్యం కూడా లభిస్తుంది
- ✧ మీరు యోగులే, మెచ్యూర్ అవ్వాలంతే
- ✧ ప్రతి ఓటమీ విజయానికి ఒక మెట్టు
- ✧ బాధ్యతల బరువులే గుణాతీత స్థితికి సోపానాలు
- ✧ సుఖదుఃఖాలు మీకు సంబంధించినవి కాదు
- ✧ ఆ యోగస్థితిలో ఉండి అన్ని పనులూ చేయండి
- ✧ దేవత విగ్రహంలో లేదు, సాధకుడి భావాల్లో ఉంది
- ✧ పనిచేయండి తప్ప, ఫలితాలకు అతుక్కుపోకండి
- ✧ స్థితప్రజ్ఞుడి లక్షణాలు
- ✧ చేయదలచినది - చేయవలసినవి

---

❀✧❀

భగవద్గీతను అర్థం చేసుకోవటానికి కొన్ని విషయాలను మనం నిరంతరము గుర్తుంచుకోవాలి.

- **మొట్టమొదటిది ఏమిటంటే,**
  గీతలో చెప్పిన విధి విధానాలను నిత్య జీవితంలో ఉపయోగించుకోవటం వల్ల ప్రారబ్ధ కర్మలు మనల్ని ఏమీ చెయ్యవు.
- **రెండవ విషయం మనకి ఏం అర్థమవుతుంది అంటే,**
  మన జీవితాలను స్వయంగా శ్రీకృష్ణ పరమాత్మ చేతుల్లోకి అందజేయొచ్చు.

❀✧❀

❀✧❀

త్యక్త్వోత్తిష్ఠ పరన్తప - నువ్వు లే, నువ్వు కేవలం అక్కడ నించో! మిగతావంతా నేను చేసుకుంటాను.

- ✧ ఆ అద్భుతమైన ఆ ఆశావాదాన్ని, ఆ ఉత్సాహాన్ని మీరు గమనించుకోండి.

❀✧❀

- ✥ చేయలేకపోతున్నామని కంగారేం పడక్కర్లేదు.
  చేయటానికి మీరు ప్రయత్నిస్తే, ఆ ప్రయత్నమే మిమ్మల్ని ఆ జగద్గురువు యొక్క రక్షణా కవచంలోకి తీసుకెళ్ళిపోతుంది.

❀✧❀

❀✧❀

రెండవ అధ్యాయమే భగవద్గీతకి హృదయమని అనేక మంది మహాత్ములు చెప్తారు. ఈ రెండవ అధ్యాయం అర్థమైపోతే మీరు యోగులే. మెచ్యూర్ అవ్వాలంటే.

❀✧❀

ఆ యోగస్థితిని పొందటానికి విత్తనాలు నాటుకునే రోజు దీపావళి. సంవత్సరానికి ఒకసారే వస్తుందది.

❀✧❀

వినాలనేం ఉండదు, చాలాసార్లు పాపం వస్తుందేమో నని వింటాం. జాగ్రత్తగా మనల్ని మనం అనాలసిస్ చేసుకోమని శ్రీకృష్ణుడు చెప్తున్నాడు. పాపం వస్తుందని మీరు వినక్కర్లేదు. అర్థం చేసుకోవటానికి వినండి.

❀✧❀

ఇంత అర్థమయినా, ఇంత తెలిసినా, ఇన్ని రకాలుగా మనం చెప్పుకుంటోన్నప్పటికీ కూడా మళ్ళా మనం తిరిగి మనస్సుకి లొంగిపోతూవుంటాం.

*మరి అప్పుడేం చేయాలి?*

శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా - మెల్లిమెల్లిగా బుద్ధిని ఉపయోగించుకుని వెనక్కి తెచ్చుకుందాం.

ఈచ్ ఫెయిల్యూర్ ఈజ్ ఏ స్టెప్పింగ్ స్టోన్ ఫర్ సక్సెస్. ప్రతీ ఓటమీ విజయానికి ఒక మెట్టు.

❀✧❀

వేదాంతం అంటే ప్రపంచం నుంచి, బాధ్యతలు నుంచి పారిపోవటం అని భారతదేశంలో చాలా మందికి చాలా పిచ్చి పిచ్చి ఊహలు ఉన్నాయి.

*భగవద్గీతను ఎక్కడ చెప్పాన్నాడు?*

బాధ్యతల నుంచి పారిపోతున్న వాడికి చెప్తున్నాడు.

❀✧❀

ఎంత విపరీతమైన, బరువైనటువంటి బాధ్యత నెత్తి మీద ఉంటుందో, అంత ఎక్కువగా మనం గుణాతీత స్థితికి వెళ్ళగలుగుతామేమో!

❀✧❀

❀✧❀

నిర్ద్వన్ద్వో - నిజంగా ఒక్క మాటలో చెప్పాలంటే, యోగసాధనని ఈ ఒక్క పదంతో చెప్పేసుకోవచ్చు.

ద్వంద్వాలు లేకుండా ఉండాలి.

సుఖమూ వద్దు, దుఃఖమూ వద్దు.

❀✧❀

ఈ పరిస్థితి సుఖంగా ఉంది అన్నావనుకో, నీకు కచ్చితంగా దుఃఖం వస్తుంది. ఎంచేత?

బాహ్యజగత్తులో ఉన్నటువంటి పరిస్థితులు ఎప్పుడో అప్పుడు కచ్చితంగా మారతాయి.

***మరి మారితే ఏమవుతుంది?*** దుఃఖం వస్తుంది.

***దుఃఖం వస్తే ఇంకొక గ్యారంటీ ఉంది?*** సుఖం వస్తుంది.

❀✧❀

సుఖంగా ఉంది, ఓకె. దుఃఖంగా ఉంది, ఓకె.

ప్రకృతిలో రెండూ జరుగుతూవుంటాయి.

ఇవి ప్రకృతిలో జరిగేటటువంటి పరంపరే కాని, నీకు సంబంధించినివి కాదు.

❀✧❀

"భగవంతుడు ఏది చేయిస్తే అది చేస్తాను!"

నిజంగా ఆ మనస్సు ఉందా మనకి?

లేదుకదా, అబద్ధాలు ఎందుకు చెప్పటం?

❀✧❀

నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ - యోగక్షేమములు కూడా పట్టించుకోడు.

పట్టించుకోడు అంటే, బాధ్యత రహితంగా తిరగటం కాదు. మళ్ళీ మళ్ళీ దాన్ని గుర్తుంచుకోండి.

యోగక్షేమాల్ని వదిలేయమని కాదు చెప్పేది,

నువ్వు చెయ్యగలిగినంత మాగ్జిమమ్, 100% చెయ్యి. తరవాత ఏమి జరిగినా వ్యధ చెందకు

మంచి జరిగినా ఆనందించి డ్యాన్స్ చేసెయ్యకు.

❀✧❀

❀✧❀

❃ దేవతల యొక్క శక్తులు ఉపయోగించుకోకపోతే క్షీణి స్తాయి. 5000 సంవత్సరాల బట్టి మానవజాతి దేవతల్ని ఉపయోగించుకోవటం మానేసింది.

❀✧❀

✡ దేవతలకు కావలన ఆహారం నువ్వు ఇవ్వలేకపోతే, ఆ దేవతలు ప్రోది చెందరు. ప్రోది చెందని దేవతలు శక్తిహీనులైపోయి మీకు ఉపయోగపడరు.

❀✧❀

ఒక విగ్రహాన్ని పెట్టుకున్నాం. ఆ విగ్రహంలోంచి ఆ దేవత నడిచి వచ్చింది అంటే, మీరు ఏం చేశారు?

మీ యొక్క ప్రాణశక్తిని, మీ యొక్క భక్తిని, మీ యొక్క భావాన్ని ఆ దేవతకి మీరు అర్పించారు.

ఆ దేవత రూపుదాల్చింది.

❀ దేవత ఆ విగ్రహంలో లేదు.
దేవత సాధకుడి యొక్క భావాల్లో ఉంది.

❀✧❀

సంగం త్యక్త్వా ధనంజయ - పనిచేయండికాని, ఆ పని యొక్క ఫలితానికి మీరు అతుక్కుపోకండి.

❀✧❀

సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే - పని చేస్తున్నాం, ఆ పని జరగవచ్చు, ఆ పని జరగకపో వచ్చు. జరిగినా, జరక్కపోయినా ఒకలాగే కనుక మీ మానసికస్థితిని ఉంచుకోగలిగితే, అది యోగస్థితి.

❀✧❀

❃ కోరికలను మీరు ఆపలేరు, మనస్సులో ఉన్నటువంటి కోరికల్ని మీరు ఎలా ఆపగలరు?

కానీ పట్టుకోకుండా వదిలేయగలరు.

గమనించకుండా వదిలేయగలరు.

వాటికి ప్రాణం పోయకుండా వదిలేయగలరు.

వాటిని ఆచరణలో పెట్టకుండా వదిలేయగలరు.

❀✧❀

❀✧❀

ఎదుటివాడు ఏం అనుకుంటున్నాడు, ఏం చెప్తాడు అనేది పట్టించుకోకండి. అంటే, మొండికేసేయమనా?

✳ మళ్ళా ఆ పనిని అందరికంటే బాగా చెయ్యాలి. ఇంక మనకంటే బాగా ఆ పనిని ఇంకొకడు ఎవడూ చేయ లేడు అనేటటువంటి లాగా పనిచేయాలి.

❀✧❀

దుఃఖేష్వనుద్విగ్నమనాః - దుఃఖం వచ్చేసరికల్లా ఎన్ని రకాల పిచ్చి ఊహలు వచ్చేస్తాయో! అవి రాకూడదు!

సుఖేషు విగతస్పృహః - సుఖంగా ఉన్నప్పుడు ఇంకేముంది, బ్రహ్మాండం బ్రద్దలు కొట్టేస్తాను అంటాం. అదీ వద్దు.

వీతరాగభయక్రోధః - రాగమూ వద్దు, భయమూ వద్దు, క్రోధమూ వద్దు.

❀✧❀

❦ చేయవలసినది, చేయదలచినది, రెండే ఉన్నాయి మనిషికి. నిద్రలేచిన దగ్గర్నుంచి పడుకునేంత వరకు ఈ రెండే ఆల్టర్‌నేటివ్స్.

చేయవలసినది - కుటుంబంలో ఉన్నటువంటి పనులు, ఆఫీసులో చేయవలసినటువంటి పనులు, ఇలాగ బాధ్యతలు అని చెప్తాంకదా, అవి చేయవలసినది.

చేయదలచినది - సినిమాకి వెళదాం, టీవీ చూద్దాం! ఇవి చేయకపోయినా కొంపలేం అంటుకుపోవు.

చేయవలసినవి చాలా అనుకున్నప్పటికీ, ఏది జరిగినదో, అదే చేయవలసింది అని యోగి గమనిస్తాడు.

✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 7

## సాంఖ్య యోగము

1998, అక్టోబరు 21 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ మనలోని భగవదాంశను అనుభూతి పొందలేక పోవటానికి కారణం మన సంస్కారాలు
- ✧ భగవంతుడి రూపంలో ఉన్న కోరికల్ని చూస్తున్నాం
- ✧ టైమ్ లేదు అనేది మనల్ని మభ్య పెట్టుకోవడమే
- ✧ అనుష్టుప్ ఛందస్సులో 8 అక్షరాలు చొప్పున 4 భాగాలు ఉంటాయి.
- ✧ తాంత్రికం కూడా జీవితంలోని ఒక భాగమే
- ✧ మనకి, యోగులకీ తేడా శాస్త్రబద్ధమైన జీవితమే
- ✧ అనుష్టుప్ ఛందస్సులో ఉన్నవన్నీ మంత్రాలే
- ✧ పరా - పశ్యంతీ - మధ్యమా - వైఖరీ స్థితులు
- ✧ స్నేహితులతోనే ప్రమాదం ఎక్కువ
- ✧ మీరు ఎవర్ని ఎన్నుకుంటారు?

---

✻✧✻

✾ మానవశరీరము పొందినటువంటి మనలో కచ్చితముగా భగవంతుడి యొక్క అంశ ఉన్నది.

ఆ భగవంతుడి యొక్క అంశ అయినప్పుడు మరి ఆ అనుభూతి మనకి ఎందుకు రావటం లేదు?"

✿ ఆ అనుభూతి ఎందుకు రావటం లేదు అనే దానికి జవాబు ఏమిటంటే,

సంస్కారాలు.

రాగి పాత్ర చిలుము పట్టిపోతే ఆ రాగి, రాగి లాగ మీకు కనిపించాలి అంటే దాన్ని తోమాల్సిందే.

✻✧✻

✻✧✻

✹ మనం భగవంతుడ్ని చూడటం లేదు. భగవంతుడి రూపంలో ఉన్నటువంటి కోరికల్ని చూస్తున్నాం.

***భగవంతుడి దగ్గరకి ఎందుకెళుతున్నామంటే,***

అమ్మాయికి పెళ్ళికావాలి. లేదా ఇంకొక కోరిక. ఆ కోరికలు ఏవైనా కావచ్చు. అందుకోసం వెళుతున్నాం.

✻✧✻

☆ స్థితప్రజ్ఞత్వం అనేది భగవద్దర్శనం అయిపోయాక వచ్చే స్థితి కాదు.

స్థితప్రజ్ఞత్వం అనేది మనం తెచ్చుకునేది.

✻✧✻

*✧*

భగవద్దర్శనం అయిపోయాక ఇంక మనం చేసేదే ముంది? మనమేం చేయక్కర్లేదు.

✡ ఈ సాధనంతా కూడా ఏమిటంటే, భగవద్దర్శనానికి అనుకూలమైన పరిస్థితులు కలగజేసుకోవటమే.

⌖ ఈ అనుకూలమైన పరిస్థితులు కలగజేసుకుంటే భగవద్దర్శనం ఎప్పుడొస్తుంది?

భగవంతుడు అక్కడే ఉన్నాడు అంటున్నానుకదా.

*ఈ సాధనలన్నీ ఏమిటంటే,*

ఆ స్థితప్రజ్ఞత్వం రావటానికి రకరకాలైన పనిముట్లు.

*✧*

✺ మనం భగవంతుడి వైపు దృష్టి పెట్టకుండా భౌతిక జగత్తు వైపే దృష్టి పెట్టేసి, బాహ్యజగత్తును చూడటమే మనకి అలవాటయిపోయింది కనుక అంతర్ముఖం కాలేకపోతున్నాం.

*✧*

✻ సాధ్యమైనంత తక్కువ టైమ్‌ని భౌతిక అవసరాలకు ఉపయోగించుకోవాలి.

*అంటే, నా ఉద్దేశ్యం ఏమిటి?*

న్యూస్ పేపర్ మనం చదువుతాం.

చదవకపోతే ఏంటిట?

టీవీ చూస్తాం.

చూడకపోతే ఏంటిట?

✻ అంచేత టైమ్ లేదు అనేది మనల్ని మనం మభ్య పెట్టుకోవటం.

మనకి ఇంట్రస్ట్ లేదు.

ఇంట్రస్ట్ ఉంటే టైమ్ వస్తుంది.

*✧*

✻ భగవద్గీతలోని ప్రతీ శ్లోకంలో వాడినటువంటి పదాలు ఒకదాని తర్వాత ఒకటి ఎలా వస్తున్నాయి అనే ఆ క్రమంలో కూడా అంతరార్థం ఉంది.

*✧*

✧ భగవద్గీత చాలా వరకు అనుష్టుప్ ఛందస్సులో ఉంది.

*ఛందస్సు అంటే ఏమిటంటే,*

ఆచ్ఛాదనచేసేది, గొడుగులాగ పట్టేది. అంటే దేన్నయినా ఒకదాన్ని కనిపించకుండా చేసేది.

❃ ఒక విశేషమైన పరిస్థితుల్లో, ఒక విశేషమైనటువంటి దేవతా శక్తుల్ని ఛందస్సు కనిపించకుండా ఆపుతుంది.

సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నప్పుడు తండ్రి కాదు, ఇంట్లో ఉన్నప్పుడు అతను ఇన్‌స్పెక్టర్ కాదు.

☆ అంటే మన జీవితంలో రకరకాల రోల్స్, రకరకాలుగా ఛందోబద్ధం చేయబడుతున్నాయి.

*✧*

✻ *అనుష్టుప్ ఛందస్సులో ఉన్న గొప్పతనం ఏమిటంటే,*

8, 8 అక్షరాల సమూహాలు నాలుగు భాగాలుగా విభజింపబడి మొత్తం 32 అక్షరాలు ఉంటాయి.

గాయత్రీ మంత్రంలో మూడు పాదాలు మాత్రమే ఉంటాయి. అందులో కూడా 8 అక్షరాలే ఉంటాయి.

*✧*

వాక్కు యొక్క అత్యంత సూక్ష్మమైన రూపం ఓంకారం. అంచేత ఓం అనకుండా ఏ మంత్రమూ చేయము.

✤ ఓం అనకుండా చేస్తే అది తాంత్రికం అవుతుంది.

అక్కడా ఫలితాలు వస్తాయి. తాంత్రికం తప్పు కాదు. వామమార్గం కూడా జీవితంలోని ఒక భాగమే. దాన్ని మీరు వేరు చేసుకోకండి. కరెంట్ రావాలి అంటే పాజిటివ్‌ఉండాలి, నెగిటివ్ ఉండాలి.

*✧*

✣ వాక్కు నాలుగు స్థితుల్లో ఉంటుంది. అవి ఏమిటంటే, వైఖరి, మధ్యమ, పశ్యంతి, పర.

పరాస్థితి నుంచి వైఖరి స్థితి,

వైఖరి నుంచి పరాస్థితి.

మొత్తం 8 స్థితులు అవుతాయి.

*✧*

✻✧✻

ఎవడేం చెప్పినా నమ్మం, కానీ ఒక సైంటిస్ట్ చెప్తే ఒప్పేసుకుంటాం. ఎందుకా నమ్మకం? ఏముంది వాడిలో?

ఈ వైఖరీ దృష్టినే వాడు మనకంటే కచ్చితంగా, శాస్త్రబద్ధంగా ఉపయోగించుకోగలుగుతున్నాడు.

☆ మన జీవితాలకి, యోగి యొక్క జీవితాలకి ఇదే తేడా. తేడా ఆ శాస్త్రబద్ధమైన జీవితం అంతే.

✻✧✻

✤ ఏ శ్లోకం అయినా అనుష్టుప్ ఛందస్సులో ఉంటే,

-- మొదటి ఎనిమిది అక్షరాలు వైఖరీ జగత్తు, ప్యూర్ భౌతికజగత్తు గురించి చెప్తాయి.

-- తరవాత ఎనిమిది అక్షరాలు మధ్యమాస్థితి గురించి చెప్తాయి. ఇంకాస్త సూక్ష్మమవుతాయి.

-- తరవాత 8 అక్షరాలు పశ్యంతీస్థితి గురించి చెప్తాయి.

-- లాస్టన పరాస్థితి గురించి, రిజల్ట్ గురించి చెప్తాయి.

♣ మొదటి మూడూ మీరు చేయగలిగితే, ఆటోమాటిక్‌గా మీరు పరాస్థితిలోకి వెళ్ళిపోతారు, ఆ ఫలితం వస్తుంది.

✻✧✻

❀ భగవద్గీత యొక్క ప్రతీ శ్లోకమూ కూడా మంత్రమే.

-- అనుష్టుప్ ఛందస్సులో ఉన్నవన్నీ మంత్రాలే. మిగతా సహస్రనామాలు, వాటికీ ఈ నియమం వర్తిస్తుంది.

✻✧✻

ఊరు వెళ్ళాలంటే, ట్రైన్ రాత్రి 12 గంటలకు అయితే, మాస్టారు ప్లాట్‌ఫారమ్ మీద పొద్దున్న 12 గంటలకి ఉంటారని నన్ను బాగా వెక్కిరిస్తూవుంటారు.

☺ పశ్యంతీ, నాకు అన్నీ అనుమానాలే. ఏమో, ఆటో ఆగిపోతుందేమో! రోడ్డు బ్లాకయి పోతుందేమో!

✻✧✻

✧ గాయత్రీ మంత్రము వైఖరీ కాకుండా మిగతా మూడు స్థితుల్నీ కంట్రోల్ చేస్తుంది. వైఖరీ జగత్తు గురించి అది పట్టించుకోదు.

✻✧✻

✻✧✻

❋ కానీ రాబొయే కాలంలో మనుష్యులు మధ్యమాస్థితిని కూడా జాగ్రత్తగా గుర్తించలేరని మన పుస్తకాలు అన్నీ అనుష్టుప్ ఛందస్సులోనే ఎక్కువ ఉన్నాయి.

✻✧✻

✥ స్నేహం ఎవరి మీద ఎక్కువ ఉంటుందో, వాళ్ళతోనే ప్రమాదం వస్తుంది.

ఏదో ఒక పుస్తకంలో చదివాను, జడ్జి అడిగాడు, "ఏమయ్యా! నమ్మిన వాడ్ని అలాగ మోసం చెయ్యొచ్చా?"

☹ "నమ్మకపోతే అసలు మోసం ఎలా చేస్తాం సార్!" అన్నాడు వాడు.

✻✧✻

శ్రీ స్నేహాలు పెంచుకోవద్దు అనటంలేదు.

శ్రీకృష్ణుడుకి పాండవ పక్షపాతి అని పెద్ద పేరు. కానీ ఆ పక్షపాతానికి వెనకాతల నువ్వు మంచి పని చేస్తే నీ తరపున ఉంటాను అనే ఒక అవగాహన ఉంది.

✻✧✻

✪ అర్జునుడికి లాస్ట్ మినిట్‌లో కూడా పరీక్ష పెట్టాడు. ఎవరి వైపు నువ్వు వెళతావు? మహాభారత యుద్ధం జరగబోతోంది, నీకు రాజ్యం రాబోతోంది.

64 లక్షల మంది కృష్ణుడితో సమానమైన యోధులు, మామూలు వ్యక్తులుకాదు, ఆ సేన అడుగుతావా?

ఎందుకూ పనికిరాని భగవంతుడు కావాలా?

నీకు ఎవరు కావాలి?

మీరు ఎవర్ని ఎన్నుకుంటారు?

✧✻✻✻✧

# భగవద్గీత ఉపన్యాసాలు - 8
# సాంఖ్య యోగము

1998, అక్టోబరు 22 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ శతాబ్దపు చివర్లో లభించే బూస్టర్ డోస్
- ✧ పృథ్వి మీద నివశిస్తోన్న పరాన్నభుక్తులం
- ✧ వేదాలను అర్థం చేసుకునే టెక్నిక్ యోగము
- ✧ సూర్యశక్తిని ట్రాప్ చేసుకోగలిగితే అనంతమైన శక్తికి వారసులం అవగలం
- ✧ సైన్స్‌తో పాటు మన మనస్సులు ఎదగటం లేదు
- ✧ ఒకే ధర్మము - ఒకే ప్రపంచము - ఒకే భాష
- ✧ దీక్ష గురువు ఇచ్చేది కాదు, శిష్యుడు తీసుకునేది
- ✧ కృతజ్ఞత లేనిదే దీక్ష రాదు
- ✧ మీకు ఏది పడుతుందో, అది తినండి
- ✧ ఇంద్రియాలను వెనక్కి తీసుకోవడం సాధ్యమే

❊✧❊

✧ ప్రకృతి ఒక చక్రీయక్రమంలో ప్రతీ శతాబ్దము యొక్క చివరి భాగంలో ప్రపంచానికి ఒక బూస్టర్ డోస్‌ని ఇస్తూ వుంటుంది.

1895 నుంచి 1902 వరకు జరిగిన అనేక అద్భుతమైన మార్పులే ఈనాటికీ కొనసాగుతున్నాయి.

ముఖ్యంగా రేడియో యాక్టివిటీ, ఆటమిక్ ఎనర్జీ, పరమాణు నిర్మాణం, ఇవంతా 1895 ప్రాంతంలో స్టార్టయి 1905 వచ్చే సరికి ఒక స్పష్టమైన రూపకల్పన వచ్చేసింది. ఆ తరవాత అవి గ్రో అవుతూవచ్చాయి, అది వేరే విషయం.

❊✧❊

❊✧❊

✧ మనం గుర్తుంచుకోవలసింది ఏమిటంటే, మనిషి ప్రకృతి నుంచి చాలా దూరం వెళ్ళిపోయాడు. ప్రకృతి తో మనిషికి పూర్తిగా సంబంధం పోయింది.

*ఎంత వరకు పూర్తిగా సంబంధం పోయింది అంటే,*

ప్రతీ రోజూ ఇవాళ సండే, మండే అని అంటున్నాం కాని, ఆ గ్రహాలకీ మనకీ ఉన్న సంబంధం మర్చిపోయాం.

✧ తిథి, వార, నక్షత్రాల యొక్క ఊపును మనం ఉపయోగించుకోవటం లేదు. మన జీవితాలలో వచ్చేటటు వంటి కష్టాలంతా అందువల్ల వస్తున్నాయి.

❊✧❊

※◇※

☆ మనం ప్రకృతిలోని ఒక భాగమే అన్నది మర్చిపోయి ఇంకొక పిచ్చి పనికి వెళ్ళాం,
ప్రకృతి అంతా నా కోసమే అనుకుంటున్నాం.

※ ప్రకృతి లోపల ఉన్న ఆ సంపదను మనం పీల్చేసు కుంటున్నాం. ఇనుము కావాలని మన శరీరంలో ఉన్నటువంటి ఇనుమును ఎవడైనా పీకాడనుకోండి, మనం ఎలా ఫీలవుతాం?

※◇※

✡ ప్రకృతిలో పృథ్వి కూడా ఒక చేతనత్వమే.

-- ఆ చేతనత్వం మీద మనము ఒక విధంగా చెప్పు కోవాలంటే పేరసైట్స్‌మి, పరాన్నభుక్తులం.

※ ప్రకృతికి ఇష్టం లేకపోతే, ప్రకృతి మనల్ని తోసేయ దల్చుకుంటే, మన మీద ఈగ వాలితే ఎలా తోస్తామో, అలాగ ఒక్కసారి తూఫాను వచ్చిందనుకోండి, మొత్తం ఈ సైన్స్ అంతా ఎగిరిపోతుంది.

❀ ప్రకృతికి అనుగుణ్యంగా జీవించటానికి కావలసి నటువంటి మానసికస్థితిని యోగస్థితి అంటున్నాం.

※◇※

అన్‌ఫార్చునేట్‌గా ఆధ్యాత్మికత అంటే ఎందుకూ పనికిరానిది అనే ఫీలింగ్ సమాజంలో వచ్చేసింది.

◇ ఆధ్యాత్మికత ఎందుకూ పనికిరానిది కాదు,
సమస్త ఐశ్వర్యాలూ మనకి ఇచ్చేటటువంటిది.

ఎంచేతంటే, ప్రకృతికి అనుగుణ్యంగా మీరు జీవిస్తే, ప్రకృతి యొక్క సంపదలన్నీ కూడా మీవి అవుతాయి.

※◇※

ప్రకృతి సనాతనమైనది.
ఆ నియమాలు ఎప్పటికీ మారవు, శాశ్వతమైనది.
ఎటర్నల్, నిత్య నూతనమైనది.
వాటిని వేదాలు అన్నాం మనం.

❂ ఆ వేదాలను అర్థం చేసుకునేటటువంటి టెక్నిక్‌ని యోగము అన్నాం.

※◇※

※◇※

ధర్మాన్ని మీరు మార్చలేరు. అది అలాగే ఉంటుంది.

**మీరు ఏం చేయగలరు?**

ధర్మానికి అనుగుణ్యంగా జీవించగలరు.

**ఉపిప్ర ఏం అవుతుంది?**

ఆ ధర్మం మీకు ఉపయోగపడుతుంది.
ధర్మో రక్షతి రక్షితః

ॐ అలాగే ఈ యోగవిద్య మీకు ఉపయోగపడాలి అంటే, ఆ నియమాలు మీరు పాటించాలి.

-- మీరు ఏది యోగం అనుకుంటున్నారో, దాన్ని చేసేసి, మాకు ఫలితాలు రాలేదంటే, కరెంట్ ఆన్ కాలేదంతే.

※◇※

ధర్మం అనే పేరుతో ఈనాడు చెలామణీ అవుతోన్న వాటిని ఒక మూల పడేసి, నిజంగా మనకు ఉపయోగపడే ధర్మాలు ఏవైనా ఉన్నాయా అనేది అన్వేషించాలి.

♣ ఎటువంటి ధర్మాన్ని మనం అన్వేషించాలి?
మనకి శాంతిని ఇచ్చేది,
మనల్ని సత్యం వైపు తీసుకెళ్ళేది,
మనలో ప్రేమను పెంపొందింప చేసేది.

※◇※

♣ సమస్త మానవాళికి ఆధారభూతమైనటువంటి ఒకే ఒక శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైనటు వంటి ధర్మము ప్రపంచములో ఉన్నది.

※◇※

❂ యోగశాస్త్రపరంగానే కాకుండా కేవలం భౌతిక దృష్టితో చూసినా పృథ్వి మీద మనకు ఉన్నటువంటి జీవన మనుగడ సూర్యుడు మీద మాత్రమే ఆధారపడివుంది.

ఆ సూర్యుడ్నుంచి వచ్చే శక్తిని మనం ట్యాప్ చేసుకో గలిగితే, ఉపయోగించుకోగలిగితే, అనంతమైన శక్తికి మనం వారసులం అవ్వగలం.

అది ధర్మంలో మనం చూడవలసిన మార్పు.

※◇※

✻✧✻

❀ సైన్సు, వనరులు, ఎంత స్పీడ్‌గా పెరుగుతున్నాయో, మన మనస్సులు అంత స్పీడ్‌గా ఎదగటంలేదు.

మనం ఇంకా సంకుచితం అయిపోతున్నాం.

✻✧✻

కమ్యూనికేషన్స్ వల్ల ప్రపంచం ఇప్పుడు చిన్న ప్రపంచం అయిపోయింది.

✻ అంచేత బాహ్యజగత్తులో జరుగుతోన్న మార్పులు వల్ల సంపూర్ణ ప్రపంచము కూడా ఒకటే అవ్వాలి. జియోగ్రాఫికల్ బేరియర్స్ ఉండవలసిన పనిలేదు.

అంచేత ఒకే ధర్మము కావాలి, ఒకే యోగవిద్య ఉండాలి అని మనం చెప్పుకుంటున్నట్లుగా,

ఒకే ప్రపంచము కావాలి, ఎల్లలు వద్దు.

⌖ ***మరి ఏం కావాలి?***

ఒకే గవర్నమెంట్ రూల్ చేస్తోన్నా, అది పరిపాలనా సౌలభ్యం కోసం ఎలాగయితే స్టేట్స్ ఏర్పరచుకుందో, అలాగ స్టేట్స్ ఏర్పర్చుకుందాం.

✻✧✻

కానీ మనందరం కలిసి ఒకే విధమైన జీవితం జీవించాలి, ప్రపంచం అంతా ఒకే కుటుంబంలా జీవించాలి అంటే, ఇంకొక కండిషన్ కావాలి.

ఒకే భాష!

✻✧✻

♠ దీక్ష అనేది గురువు ఇచ్చేదికాదు, శిష్యుడు తీసుకునేది.

✻✧✻

ఒకడు ఆఫ్టాల్ ఒక గ్లాసుడు మంచి నీళ్ళు ఇస్తే, మీరు థాంక్యూ అంటారు. ఎప్పుడైనా మనం బాబాకి కాని, భగవంతుడికికాని థాంక్యూ అన్నామా? కృతజ్ఞతా రాహిత్యం.

**ఎందుకిది చెప్తున్నాను?**

కృతజ్ఞత లేనిదే దీక్ష రాదు.

✻✧✻

✻✧✻

యుక్తాహార - యుక్తమైనటువంటి ఆహారము తినాలి. అంతేతప్ప ఏది తినొచ్చు, ఏది తినకూడదో చెప్పలేదు.

-- మనకి ఏది పడుతుందో, అది తినండి అన్నాడంతే.

✻✧✻

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు - చేష్టలు, మీరు చేసే ఉద్యోగ ధర్మాలు, రెగ్యులర్‌గా చేసే పనులు, రిలాక్సేషన్ కోసం చేసేవి యుక్తంగా చేయండి.

అది కూడా యోగం కాదు అన్నాడు.

యుక్తస్వప్నావబోధస్య - స్వప్నంలో కూడా మీకు అవబోధన, ఈ కంటిన్యూటీ ఆఫ్ కాన్సియస్‌నెస్ ఉండాలి.

✻✧✻

ఈనాడు మన యొక్క ఉద్దేశ్యం ఎలా ఉంది?

☺ ఎంత పనిచేయకుండా ఉంటే వాడంత గొప్పవాడు. పనిచేశాడో, వాడు పరమ మూర్ఖుడు.

యోగవిద్య దీనికి ఎగ్జాట్ రివర్స్ చెప్తుంది.

✻✧✻

❀ ఆ టైమ్ సెన్స్ మనకి లేదు కనుక, ప్రకృతికి ఆ టైమ్ సెన్స్ చాలా బాగా ఉంది కనుక, చాలా విషయాల్ని ప్రకృతి మన చేతిలో ఉంచలేదు.

✻✧✻

✣ నిద్రపోవటం మనకి చేతొచ్చినప్పుడు, ఇంద్రియాల నుంచి మన చేతనత్వాన్ని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా మనకు చేతనవుతుంది.

✧✻✻✻✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 9
## సాంఖ్య యోగము

1998, అక్టోబరు 23 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ నూతన ఆధ్యాత్మిక విధానం
- ✧ సి.వి.వి., బ్లావెట్స్కీ
- ✧ లాహిరీ మహాశయ, పరమహంస యోగానంద
- ✧ రామకృష్ణ పరమహంస, శారదామాత
- ✧ శిరిడీసాయి, సత్యసాయి
- ✧ అరవిందో, శ్రీమాత
- ✧ శ్రీరామశర్మ ఆచార్య, మాతా భగవతీదేవి శర్మ
- ✧ జాగ్రద స్వప్నము
- ✧ శ్వాసధ్యానంతో అంతర్ముఖస్థితి
- ✧ యోగస్థితిని అనుకూల పరిచే సాధనలకి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వండి

---

❖ ✧ ❖

✧ ఆధ్యాత్మికత అంటే సాధారణంగా ఉండే అవగాహన కాని, ఉద్దేశ్యముకాని రెండు రకాలుగా ఉంటాయి.

-- ఒకటి, భౌతిక జగత్తులో ఫెయిల్యూర్ అయినప్పుడు ఆధ్యాత్మికత గురించి ప్రయత్నం చేస్తాం.

-- లేకపోతే, భౌతిక జగత్తులో మన ప్రయత్నాలు ఫలించవు అనే మానసికస్థితి వస్తే ఆ ప్రయత్నం చేస్తాం.

❋ మామూలుగా నిత్య జీవితంలో పనులు జరిగిపోతూవుంటే భగవంతుడూ అక్కర్లేదు, దేవుడూ అక్కర్లేదు, ఏమీ అక్కర్లేదు, జరిగిపోతూవుంటాయి.

❖ ✧ ❖

❖ ✧ ❖

❋ ఇవి రెండూ కాకుండా ఒక నూతనమైన ఆధ్యాత్మిక విధానం మనం ప్రపంచంలోకి ప్రవేశ పెడుతున్నాం.

మనకంటే ముందు అనేక మంది గురువులు తయారుచేసిన విధివిధానాలను అర్థం చేసుకుని దైనందిన జీవితంలో కూడా ఆధ్యాత్మికతను ప్రవేశపెట్టగలము అనేది నిరూపించటానికి ప్రయత్నిస్తున్నాం.

❋ ఆ అనేకమంది గురువులలో ఈనాటి దేశకాల పరిస్థితులకు అనుగుణ్యంగా 12 మంది గురువుల్ని మనం ఎన్నుకున్నాం.

❖ ✧ ❖

◈ ◇ ◈

భగవద్గీత చెప్తోన్న యోగ విధానానికి, ఈనాడు మన గురువులు అందజేసిన యోగ విధానాలకు ఏమీ తేడా లేదు. పాత సారాయే క్రొత్త సీసాలో ఇవ్వబడుతోంది.

*ఎంచేత?*

ఆ సత్యాలు శాశ్వతమైనవి. వాటిని మనం మార్చ లేం, చెప్పేటటువంటి భాషను మార్చగలం.

◈ ◇ ◈

*ప్లానెట్స్ మనకు అందజేసిన సత్యాలు ఏమిటంటే,*

❋ చంద్ర మండలంలో ఈనాటి మానవ శరీరధారులు జంతువులుగా ఉన్నప్పుడు ఆ పరమ గురువులతో మన యొక్క సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి.

-- ఒకసారి బంధం ఏర్పడ్డాక, ఒకసారి బాధ్యత తీసు కున్నాక, గురువులు వదలరు.

అంచేత మీకు గురువు ఉన్నాడా లేడా అనేది అసలు ఆ ప్రశ్నే వేయకండి అంటుందావిడ. మానవ శరీరం లో ఉన్నారంటే, కచ్చితంగా మీకు గురువులు ఉన్నారు.

◈ ◇ ◈

❋ సాంఖ్యయోగంలో స్థిత ప్రజ్ఞత్వస్థితి గురించి ఏమి చెప్పబడుచున్నదో, అది కేవలము మీ గురువుని మీ దగ్గరకి చేర్చటానికి ఉపయోగపడే మార్గమే.

-- ఒకసారి మీ గురువు మీ దగ్గరకి వచ్చేశాక, ఇంక మనం చేసేదేం లేదు.

◈ ◇ ◈

❋ క్రియాయోగా అని ఒక విశేషమైన పద్ధతిని లాహిరీ మహాశయ వాళ్ళు అందించారు. మీరు రోజుకి 144 సార్లుతో మొదలెట్టండి, మెల్లిగా ఒక నిర్దిష్టమైన సంఖ్యను పూర్తిచేయండి.

-- ఆ విధానంలో శ్వాసను పీల్చుకోవటం, వదులుకోవ టం, మీరు ఇంకేమీ చేయక్కర్లేదు.

-- యాంత్రిక జగత్తులో యాంత్రికమైనటువంటి సాధనా పద్ధతిని వాళ్ళు అందజేశారు.

◈ ◇ ◈

◈ ◇ ◈

*క్రియాయోగా సాధనా పద్ధతిలో ఉన్న అద్భుతం ఏమిటంటే,*

ఒక శ్వాసను మీరు పీల్చి వదిలారు అంటే, ఒక సంవత్సరం పాటు మీకు పరిపూర్ణత వచ్చేసినట్టే.

◈ ◇ ◈

❋ శ్వాస వల్ల మన జీవితంలో ఉన్న లైఫ్ ప్రిన్స్‌పుల్, జీవిత చేతనత్వము ఇంద్రియాల ద్వారా బాహ్య జగత్తులో ఉన్న అనుభూతుల్ని మనకు అందజేస్తోంది.

-- <u>బాహ్య జగత్తులో ఈ ఇంద్రియాలను మనం ఉపయో గించుకోకపోతే</u>, ఇంద్రియాలు మౌనంగా ఉండలేవు, జీవితం మౌనంగా ఉండలేదు, జీవితము నిరంతరం మారుతూవుంటుంది, ఎదుగుతూవుంటుంది కనుక, <u>అంతరంగంలో మార్పులు వస్తాయి.</u>

◈ ◇ ◈

❋ శ్వాస ద్వారా ఒక అద్భుతమైన శక్తి మన శరీరాలలోకి వెళుతోంది. ముక్కు ద్వారా కాదు, ఇతర మార్గాలు ద్వారా. ఆ ఇతర మార్గాలు ద్వారా వెళుతోన్నటువంటి శక్తిని మీరు దర్శించగలుగుతారు.

*ఎప్పుడు దర్శించగలుగుతారు?*

యోగస్థితిలో ఉంటే.

◈ ◇ ◈

❋ దేవతల్ని మనం పూజిస్తున్నాంకాని, ఉపాసన చేయ టం లేదు. రెండిటికి తేడా అర్థం చేసుకోండి.

-- <u>పూజ</u> అంటే, పువ్వులు వేశాం, శాస్త్ర ప్రకారం చేయ వలసింది చేశాం.

<u>ఉపాసన</u> అంటే, దగ్గర కూర్చున్నాం.

❋ మరి సకల సద్గుణాభిరాముడైన ఆ భగవంతుడి సన్నిధానంలో మనం కూర్చుంటే, ఉపాసన చేస్తే, కచ్చితంగా ఆ గుణాలు మనలోకి రావాలి.

మరి రావటంలేదు. తప్పు ఎక్కడ జరుగుతోంది?

-- తప్పు ఎక్కడ జరుగుతోందో, ఆ తప్పుని సరిదిద్దాడు రామకృష్ణ పరమహంస.

◈ ◇ ◈

⊕ ◇ ⊕

యోగస్థితి యొక్క అద్భుతమైన అవగాహన శిరిడీ సాయి చెప్తాడు. "నువ్వు ఏదైనా పని చేసుకో జీవితంలో, నువ్వు ఏం చేస్తున్నావు అన్నది నాకు అనవసరం" అన్నాడు.

***కానీ నీ మనస్సు, నీ దృష్టి ఎక్కడుండాలి?***

నా వైపు ఉండాలి.

❀ "నా" అంటే శిరిడీ సాయి అని అర్థం చేసుకోవచ్చు, నీ అంతరంగంలో ఉన్నటువంటి సర్వాంతర్యామి అని అయినా మీరు అర్థం చేసుకోవచ్చు.

⊕ ◇ ⊕

❀ భగవద్గీత యొక్క రెండవ అధ్యాయంలో ఏ యోగస్థితి గురించి మాట్లాడుకుంటున్నామో, ఆ యోగస్థితి లేకుండా ఏ గురువూ, ఏ విధమైన ఆధ్యాత్మికతను మీకు అందివ్వలేదు.

⊕ ◇ ⊕

అరవిందో ఒక సందేశం ఇచ్చాడు. ఇప్పటికీ చాలా మంది దాని మీద క్వశ్చన్ మార్కులు వేస్తూవుంటారు.

❀ భౌతికమైనటువంటి అమరత్వము సంభవమే.

-- మీరు ఈ శరీరంలోనే ఉండి, ఈ శరీరాన్నే ఉపయోగించుకుంటూ, ఎన్ని లక్షల సంవత్సరాలు బ్రతకాలని ఉంటే, అన్ని లక్షల సంవత్సరాలు మీరు బ్రతకవచ్చు.

-- బ్రతుకుతారా, బ్రతకరా?
అది వేరే విషయం. మీ ఇంట్రస్ట్ బట్టి.

⊕ ◇ ⊕

రామకృష్ణ పరమహంస దేవతా శక్తులను సూక్ష్మ లోకాలలో మనకు అందుబాటులోకి తీసుకొచ్చి పెడితే,

❀ సూక్ష్మలోకాల్లో ఉన్న దేవతాశక్తులకి ఆహారం, మెసేజ్ ఎలా అందజేయాలి అనే విధానాన్ని శ్రీరామశర్మ ఆచార్య యజ్ఞవిధానం ద్వారా అందించారు.

ఐదారు నెలలు ఆ ఉద్దేశ్యంతో యజ్ఞాలను మనం అర్థం చేసుకోగలిగితే దేవతలతో మాట్లాడే భాష వచ్చేస్తుంది.

⊕ ◇ ⊕

⊕ ◇ ⊕

కల చూస్తున్నాడు. ఆ కలలో తను మంచం మీద పడుకుని నిద్రపోతున్నాడు. అందులో కల చూస్తున్నాడు. ఏమని కల చూస్తున్నాడు అంటే, ఫైటింగ్ చేస్తున్నాడు.

ఇది సంభవమే కదా! ఆ మానసికస్థితి తెచ్చుకోండి.

***దానికే ఉపనిషత్ భాషలో ఏం చెప్తారంటే,***

దీన్ని జాగ్రద స్వప్నము అంటాం. మామూలుగా నిద్రపోతూ కల చూస్తాం. ఇప్పుడు మెలకువగా కల చూస్తాం.

⊕ ◇ ⊕

❀ యజ్ఞవిధానము ద్వారా ఈ యోగస్థితిని కంట్రోల్ చేసే ఆ దేవతా శక్తుల వరకు భగవద్గీతలో ఉన్న శ్లోకాల శక్తిని మనం పంపించగలిగితే, వాటి అనుగ్రహం వల్ల చాలా సులభంగా ఈ స్థితిని జేరుకోగలం. దాని కోసం మనం కొన్ని శ్లోకాల్ని ఎన్నుకున్నాం.

⊕ ◇ ⊕

యోగస్థితిలో ఉండి బాహ్యజగత్తుకి అనుకూలమైన పనులు చేసుకోవటమే కాకుండా, ఆ యోగస్థితిని అనుకూల పరిచే సాధనలు మీరు ఎక్కువ చేయండి.

***ఎంచేతంటే,***

స్నేహితులతో మాట్లాడుతోన్నప్పుడు యోగస్థితిలో ఉన్న మీకు వచ్చే లాభాలు కంటే, గాయత్రీ మంత్రమో, యజ్ఞమో, ఇంకొక సాధనాత్మకమైనది యోగస్థితిలో చేస్తే మీకు చాలా ఎక్కువ లాభాలు వస్తాయి.

◇ ⊕ ⊕ ⊕ ◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 10
## సాంఖ్య యోగము

1998, అక్టోబరు 24 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- హజరత్ నిజాముద్దీన్
- మానవుడికి ప్రకృతి విసిరిన ఛాలెంజ్
- వాల్మీకికంటే మన సంస్కారాలు చాలా మంచివి
- స్పెషలైజేషన్ - అతి తక్కువ గురించి చాలా ఎక్కువ తెలియటం
- ప్రకృతి అందిస్తోన్న సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత
- కాలప్రవాహంలో ఇసుక రేణువులం
- అంతర్ముఖ జ్ఞానం - ఇంద్రియాలు
- పబ్లిక్ ఒపీనియన్ కచ్చితంగా తప్పే
- ముళ్ళ చెట్టు కూడా అవసరమే!
- ఆ క్షణంలో బ్రాహ్మీస్థితిలోనే ఉంటాం

*✧*

ఈనాడు విజ్ఞానము ద్వారా వచ్చిన అద్భుతమైన పరిస్థితులు మానవుడి మేధస్సుని పరిచయం చేస్తున్నా, మనిషి దానికి అనుకూలంగా మారలేకపోతున్నాడు.

న్యూస్ పేపర్స్! వాటికి ఎడిక్ట్ అయిపోయాడు. కానీ ఈ వార్తలు చదివి వాడు ఏం చేయాలి?

✣ ప్రకృతిలో ఉపయోగపడని వస్తువు అంటూ ఏం ఉండదు. ప్రతీదీ ఉపయోగపడుతుంది.

-- మనం గమనించుకోగలిగి దానికి అనుగుణ్యంగా జీవించగలిగితే మంచిది. జీవించలేకపోయినా మంచిదే.

*✧*

*✧*

✣ మనకి వచ్చింది, ఆర్జించాం మనం. కానీ, అది మనం ఆర్జించాం అనే అహంకారం వద్దు.

-- ఆర్జించలేకపోయాం! అది మన చేతకానితనం అనీ అనుకోవద్దు.

**కానీ మరి కండిషన్ ఎప్పుడు?**

మన ప్రయత్నలోపం మాత్రం ఉండకూడదు.

✣ అన్నిరకాలైన ప్రయత్నాలు మనం చేసుకున్నప్పటికీ కూడా మనం అనుకున్నటువంటి పరిస్థితుల్లో మనం జీవించలేకపోతే, నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

*✧*

❋✧❋

✣ వాల్మీకికి ఉన్నటువంటి సంస్కారాలు కంటే మన సంస్కారాలు కచ్చితంగా చాలా మంచివి.

మనం ఎవర్ని చంపాం? ఎన్ని దారి దోపిడీలు చేశాం? అతనికంటే కచ్చితంగా మనం పుణ్యాత్ములమే.

*కాని లోపం ఎక్కడొస్తోంది?*

సాధనలో అతనిలో ఉన్నటువంటి తీవ్రత లేదు.

-- పరీక్షలకు ముందు స్టూడెంట్ ఎంత తీవ్రంగా చదువు కుంటాడో, ఆ తీవ్రత ఎప్పుడైనా మనం చదువుతోన్న యోగవిద్య పుస్తకాలు మీదకాని, భగవద్గీత మీదకాని చూపించగలుగుతున్నామా? మరి ఎలా వస్తుందది?

❋✧❋

✣ సాధన లేకుండా, ప్రయత్నము లేకుండా ఏ భక్తుడికి భగవంతుడు కనిపించాడు?

-- ప్లస్ ప్రతీ భక్తుడికీ చివరికి అనుమానం వస్తుంది, అసలు ఉన్నావా? అని పాట పాడేస్తాడు.

☺ కానీ, వదలడు! తమాషా అది.
పాట అయితే పాడతాడుకాని, వదలడు.

❋✧❋

ఒకే ప్రపంచము - ఒకే ధర్మము - ఒకే భాష

✣ ఈ మూడు పరిస్థితులు వస్తే తప్ప మానవజాతికి ఇంక మనుగడ లేదు. మానవజాతి ఉంటుందా, పోతుందా? మన నిర్ణయం మీద ఉంది. ఆ నిర్ణయాన్ని ఇప్పుడే తీసుకోవలసిన అవసరం ఉంది.

❋✧❋

ఎక్కడ ప్రపంచంలో ఏమి జరిగినా మీకు తెలిసి పోతోందికదా! ఆ ప్రక్కనే ఉన్న ఊళ్ళోవాళ్ళకి తెలియక పోవచ్చు. కానీ న్యూస్ పేపర్ చదివేవాళ్ళకి తెలిసిపోతోంది.

✣ సర్వజ్ఞత్వం యొక్క లక్షణాలు ప్రకృతిలో.
దానికి న్యూస్ పేపర్ ఈజ్ ఏన్ ఇండికేషన్.
ప్రకృతి మిమ్మల్ని అన్నీ తెలుసుకో! అంటోంది.

❋✧❋

❋✧❋

ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్. ఆకాశంలో ఎగరగలరు. నీళ్ళల్లో తేలుతూ వెళ్ళగలరు. భూమి లోపలికి వెళ్ళిపోగలరు. గ్రహాల మీదకి వెళ్ళిపోగలరు.

✣ ఇంతకూ ఇవంతా నీకు ఎందుకూ అని?
<u>వై డూ యూ వాన్ట్ ఆల్ దీజ్ థింగ్స్?</u>
నీకు సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం ఎందుకు అని?

అందుకు యోగస్థితి అవసరం. మనం చదువు కుంటోన్న యోగస్థితి అది గమనించేలా చేస్తుంది.

❋✧❋

"మాస్టారు! క్యారట్ కోసమని గాయత్రీ మంత్రం జపం చేసుకుంటూ వెళ్ళాను, ఆ రోజు క్యారట్ దొరకలేదు!"

☹ గాయత్రీ మంత్రాన్ని దానికీ ఉపయోగించుకోవచ్చు అని నాకు తెలియదే అని గందరగోళం పడిపోయాను.

✣ *ఎలాంటి మానసికస్థితికి దిగజారామో మనం!*

భగవంతుడ్ని దేనికి ఉపయోగిస్తున్నాం? క్యారట్లు దొరకటానికా? బస్ కరెక్ట్‌గా అందటానికా?

*అందుకా భగవంతుడు?*

❋✧❋

ఏమి జరిగినా నిశ్చింతగా ఉండి మనకి చేతనయి నంత, మన బుద్ధికి తోచినంత చెయ్యాలి. ఎంచేత?

బుద్ధి కూడా భగవంతుడి ప్రసాదమే.

✣ ఇలా ఆలోచించుకో, ఇలా చేసుకో అనే బుద్ధి ఎవరి చ్చారు? ప్రకృతి ఇచ్చింది, భగవంతుడు ఇచ్చాడు.

❋✧❋

✣ ప్రకృతి మన నుంచి ఏమి ఆశిస్తోందో, ఎప్పుడు మీకు అర్థమవుతుంది అంటే, <u>మీరు లేకుండా ఉంటే.</u>

*మరి మీరు లేకుండా పనులు ఎట్టా జరుగుతాయి?*

చెయ్యవచ్చు.

✣ ప్రాక్టీస్, ప్రాక్టీస్ అంతే. జరిగేటటువంటి సంఘటనలో నేను ఇన్‌వాల్వ్ కావటం లేదు అనే ప్రాక్టీస్!

❋✧❋

❋◇❋

**వివేకానంద చాలా సార్లు చెప్తాడు,**

రెండు చేతుల మధ్య ఏమీ లేదనుకుంటున్నారు మీరు, యక్ష గంధర్వ కిన్నర కింపురుష రకరకాలైన దేవతా శక్తులు, దేవతా స్వరూపాలు రెండు చేతుల మధ్య ఉన్నారు.

✥ నువ్వు చదువుకుంటున్నావు, నీ పుస్తకము, కన్ను మధ్య ఖాళీగా ఉందనుకుంటున్నావేమో, ఖాళీగా ఏం లేదు. అనేక దేవతాశక్తులు దాని మధ్య వర్తిస్తున్నాయి.

❋◇❋

✥ ఎప్పుడైతే మీ ఇంద్రియాలను అంతర్ముఖం చేసుకోగలుగుతారో, అప్పుడు నిజమైన విద్య ప్రాదుర్భవిస్తుంది.

-- బాహ్యజగత్తులో మనం పొందుతోన్న జ్ఞానం అంతా ఈ ఐదు ఇంద్రియాలవల్లే మనం పొందుతూవుంటే, అంతర్‌జగత్తులో ఉన్నటువంటి జ్ఞానాన్ని కూడా ఈ ఐదు ఇంద్రియాలవల్లే పొందాలి. ఇంకొక దారి లేదు.

❋◇❋

✥ ఏ ఇంద్రియాలు ద్వారా మీరు బాహ్య జగత్తు యొక్క జ్ఞానాన్ని పొందగలుగుతున్నారో, దాన్ని మీరు ఆపేయ గలిగితే, ఆ ఇంద్రియాలు ఖాళీగా ఉండలేవు. ప్రకృతి శూన్యస్థితిని ఇష్టపడదు.

-- అంచేత ఆ ఇంద్రియాలు అంతర్గతం అవుతాయి.

❋◇❋

"చింకి బట్టలు వేసుకుంటాడండి శిరిడీసాయి. సత్యసాయి పట్టుబట్టలు కట్టుకుంటాడా? అయ్!"

✥ నీకు మాత్రం ఇంపాలా కారు ఇవ్వాలి శిరిడీసాయి. ఆయన మాత్రం చిరిగిపోయిన బట్టలు కట్టుకోవాలి. ఎంత నీచమైనటువంటి ఊహ అది!

✥ నీకు అన్ని కోరికలూ తీర్చేయాలి అని ఆయన్ని నువ్వేమో అర్థిస్తున్నావు. కానీ నీ అన్ని కోరికలూ తీర్చ గలిగే వ్యక్తి మాత్రం రోడ్డు మీద ఉండాలి.

-- వాడు కర్మం చాలక మహల్‌లో ఉన్నాడనుకో, మన దృష్టిలో కచ్చితంగా వాడు భగవంతుడు కాదు.

✥ భగవంతుడు అంటే ఆరు రకాలైన ఐశ్వర్యాలు కల వాడు అని అర్థం. సర్వ ఐశ్వర్యాలకీ కేంద్రబిందువు అయిన భగవంతుడు అడుక్కుతింటూ ఉండటం ఏమిటి? ఎందుకుండాలి అసలు?

❋◇❋

మీకు ఇచ్చినటువంటి బాధ్యత మీరు చేయండి. ప్రకృతి మిమ్మల్ని ఫలానా కుటుంబానికి అధిపతి చేసింది.

✥ అక్కడ ఏమి చెయ్యాలో అది, ఒక తోటమాలి ఏ విధంగా అయితే చేస్తాడో, అలాగ చెయ్యండి.

-- తోటమాలి చెట్లకి నీళ్ళు పోస్తాడు.
కానీ ఆ చెట్లను మార్చలేడు.

మామిడిచెట్టు వేసివుంటే ఆ తోటలో, మామిడి చెట్టు వస్తుంది. కొబ్బరిచెట్టు వేసివుంటే కొబ్బరి చెట్టు వస్తుంది. ముళ్ళచెట్టు వేసివుంటే? ముళ్ళ చెట్టు వస్తుంది.


✥ <u>కానీ ముళ్ళ చెట్టు కూడా అవసరమే.</u> ముళ్ళకంచె చుట్టూ వేసుకోకపోతే ఆ తోట ఉండదు.

❋◇❋

✥ బ్రాహ్మీస్థితి గురించి మీరు రోజల్లా మర్చిపోండి. ఏం ఫర్వాలేదు.

-- రాత్రి నిద్రపోతున్న ఒక పది, పదిహేను నిమిషాల ముందు ఈ స్థితి గురించి ఆలోచించుకుంటూ పడుకోండి. కచ్చితంగా నెక్స్‌ట్ డేకి ఆ స్థితి వచ్చేటట్టు నేను చూస్తాను.

◇❋❋❋◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 11
## కర్మ యోగము

1998, అక్టోబరు 25 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- "యోగము" అనే పదానికి స్పష్టమైన అవగాహన
- నెర్వస్ బ్రేక్‌డౌన్ వస్తే, వాటిని ఎదుర్కోవాల్సిందే
- మన ప్రమేయంతో జరుగుతున్నాయనే భ్రాంతి
- యజ్ఞమయ కర్మలు
- సనాతన ధర్మము
- ఆధునిక విజ్ఞానంతో ఇంద్రియాల యొక్క ఫీల్డ్ ఆఫ్ యాక్షన్ పెంచుకున్నాం
- మనస్సుని దివ్య ఇంద్రియంగా మలచుకోవాలి
- యోగసాధన పేరుతో అడ్డుపుల్లలు వెయ్యకు
- శ్రీకృష్ణుని బ్రహ్మచర్యం - దూర్వాసుని ఉపవాసం
- మిథ్యాచారము - నియతకర్మలు

---

✣✧✣

యోగము అనే పదానికి అవగాహన ఏమిటంటే,

☆ ఒకడు ప్రాణాయామం యోగం అనుకుంటాడు.

-- ఒకడు ఆసనాలు యోగం అనుకుంటాడు.

-- ఇంకొకడు ప్రపంచానికి నేను ఎంత దూరం అయిపోతే అంత మంచిది, అది పెద్ద యోగం అనుకుంటాడు.

-- ఒకడు నేను చేసే బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ గలిగితే చాలు. అదే పెద్ద యోగం అనుకుంటాడు.

మరి ఇంతకీ ఇన్ని రకాల యోగాలలో అసలైన యోగం ఏమిటి?

✣✧✣

✣✧✣

☆ యోగము అనే పదానికి మనం ఏ విధమైన అర్థం ఇచ్చుకుంటున్నామో, దాన్ని స్పష్టంగా అవగాహన చేసుకోకపోతే, మనం మాట్లాడుకునే మాటలు అవి మీకు సమగ్రమైన అవగాహనను అందజేయలేవు.

✣✧✣

"డబ్బు కావాలి, డబ్బు కావాలి, డబ్బుకావాలి!"
దేనికి కావాలి డబ్బు? దేనికి మీకు డబ్బు?

☆ సుఖం అని ఏదైతే అనుకుంటున్నామో, కచ్చితంగా అది ఇంకొన్ని క్రొత్త విషాదాలను తీసుకొస్తుంది.

✣✧✣

✥◇✥

డైరెక్ట్‌గా యుద్ధం చేయాల్సిన క్షణంలో అర్జునుడు "నాకు చేతులు, కాళ్ళు వణుకుతున్నాయి" అంటాడు.

☆ సాధకుడికి కూడా యోగస్థితిలో ఇలాంటి నెర్వస్ బ్రేక్ డౌన్స్ వస్తూవుంటాయి. కచ్చితంగా వస్తాయి.

-- వస్తే దాన్ని ఎదుర్కోవాల్సిందే. దానికి రెడీగా వుండాలి.

మొదటి స్టెప్ అర్జున విషాదయోగము ఈ బ్యాక్ గ్రౌండ్ అంతా తీసుకొచ్చి మనకి చెప్పింది.

✥◇✥

*రెండవ స్టెప్‌లో ఏం చెప్తుంది?*

నీకు తెలుసు జవాబులు. తెలిసి కూడా దాన్ని నువ్వు ఆచరణలో పెట్టటం లేదు.

☆ ఎవడి కర్మానుసారము వాడికి జరుగుతుంది అని అందరం అంటాంకదా! మరి అదంతా తెలిసి నువ్వు ఇప్పుడెందుకు బాధ పడుతున్నావు? అని చెప్తూ, ఆ స్థితిని మనం ఎలా నిలబెట్టుకోవాలో, ఆ స్థితప్రజ్ఞత్వ స్థితి గురించి మనం మాట్లాడుకుంటూ వచ్చాం.

✥◇✥

*స్థితప్రజ్ఞత్వస్థితి గురించి ఏమని చెప్పుకుంటూవచ్చాం?*

ఇంద్రియాల మీద మనస్సు తన వెలుగుని ప్రసరిస్తూవున్నంత వరకు వాటి పనులు అవి చేస్తూవుంటాయి.

☆ ఇంద్రియాలు వాటి పనిని అవి చేసుకుంటూవుంటే, మధ్యలో నీకెందుకు గందరగోళం?

✥◇✥

జరిగేదేదో జరుగుతోంది, దాన్ని గమనించటమే తప్ప నువ్వేమీ చేయకు అని చెప్పినప్పుడు,

☆ ఏ విధంగా నేను నిర్ణయించుకోవాలి? ఏ విధమైన కర్మలు చెయ్యాలి అనే ప్రశ్న సహజంగా ఉద్భవిస్తుంది.

-- ఈ సహజ ప్రశ్నకు జవాబు మూడవ అధ్యాయం.

☆ యజ్ఞార్థమైన కర్మలు అయితే మీరు చెయ్యొచ్చుతప్ప, మిగతా ఏ కర్మలు చేసినా నీవు దొంగవే అంటాడు.

✥◇✥

✥◇✥

సాధకుడికి ఈ రెండు అధ్యాయాలే ముఖ్యం.

☆ ఒకటి, సాంఖ్యయోగం. ఏ మానసికస్థితిలో ఉండాలి?

-- రెండు కర్మయోగం. ఆ మానసిక స్థితిలో ఉండి ఎలాంటి పనులు <u>మాత్రమే</u> చెయ్యాలి?

<u>మాత్రమే</u> అన్నది అండర్‌లైన్. మిగతా పనులు చేయటానికి వీల్లేదు.

✥◇✥

మనకున్న ఈ ఐదు ఇంద్రియాలలో ఏ ఇంద్రియం లోపించినా మన జీవితంలో పొందే అనుభూతికాని, జ్ఞానాలుకాని, అంత పెర్సెంటేజ్ తగ్గిపోతుంది.

☆ ఇప్పుడున్న ఆధునికమైన విజ్ఞానం వల్లకాని, మిగతా వాటివల్ల కాని, తెలిసో తెలియకో, మన ఇంద్రియాల యొక్క ఫీల్డ్ ఆఫ్ యాక్షన్ పెంచుకున్నాం.

-- కళ్ళున్నాయి, సూక్ష్మమైనవి చూడలేవు, మైక్రోస్కోప్ కనిపెట్టాం. చాలా దూరమైనది చూడలేం, టెలిస్కోప్! అంటే ఆ ఇంద్రియం యొక్క పరిధిని పెంచుకున్నాం.

-- ఈ ట్రాన్స్‌మిషన్స్, టెలిఫోన్స్! శ్రవణేంద్రియాల యొక్క పరిధిని మనం పెంచు కుంటున్నాం.

-- నడక! లోకోమోటివ్స్ సిస్టమ్స్ డెవలప్ చేసుకున్నాం. లూనాస్, స్కూటర్స్, కారు, ప్లేన్స్!

-- స్పర్శ! ఏసీలు. ఎండాకాలంలో ఎండగా ఉంటే చల్లగా చేసుకునేవి, ఫ్రిజ్ వాటరు, కోకోకోలాలు.

కేవలము ఒక 10, 15 సంవత్సరాల క్రిందటి వాడి కంటే ఈనాటి ఆధునికమైన వ్యక్తి యొక్క ఇంద్రియాలు చాలా ఎక్కువ సూక్ష్మతను పొందాయి.

కానీ ఈ ఐదు ఇంద్రియాలే, ఏం చేసుకున్నా, వాడు ఎలా త్రిప్పి త్రిప్పి కొట్టి చెప్పినా ఇక్కడే తిరగాలి వీడు.

*యోగసాధన ఏం చెప్తుంది అంటే,*

☆ మనస్సు అనే ఇంద్రియానికి మీరొక నూతన రూప కల్పనచేసి, దాన్ని ఉపయోగించుకోగలిగితే, దివ్యదృష్టి, దివ్యశ్రవణము, దివ్యస్పర్శ అవంతా వస్తాయి.

✥◇✥

❖◇❖

☆ యోగసాధన అంటే ఆహారనియమాలు, డ్రస్‌లు, వీటి మీద కేంద్రీకరించాం తప్ప, ఏ విధమైన మానసికమైన మార్పులు రావాలి అనేది పట్టించుకోవటం లేదు.

ఒక డాక్టరు ఉన్నాడు, అతను కాషాయ బట్టలు కట్టుకుంటేనేం, సఫారీ వేసుకుంటేనేం, పైజమా వేసుకుంటే నేం, లుంగీ లాల్చీ ఉంటేనేం? అతని జ్ఞానం మారదు కదా!

❖◇❖

☆ ప్రకృతికి అనుకూలంగా ఉన్న పనులయితే, అవి ఏవి చేసినా కూడా అ కర్మ కర్మ కాదు.

ఒక మనిషిని చంపటం తప్పు అని మనమే అంటాం. యుద్ధరంగంలో వాడే కొంతమందిని చంపితే వాడికి పరమవీర చక్ర ఇచ్చేస్తాం. అంచేత చంపొచ్చా, చంప కూడదా అనే డిఫరెన్స్ ఎలా చేశాం మనం? వాడు దేనికి చేశాడు అనే వాడి వెనకాతల ఉన్న భావన, వాడి ప్రకృతి!

☆ అలాగే యోగసాధకుడు ఏ పని చేస్తోన్నా, అతను 24 గంటలూ యోగసాధకుడే.

❖◇❖

"గురువుగారూ! పెద్ద యాక్సిడెంట్ అయింది, బ్రెయిన్ బయటకి వచ్చింది. మీ ఆశ్రమంలోని వాడేమో!"

"కచ్చితంగా మా ఆశ్రమంలోని వాడు కాదు"

"అదేంటి, చూడకుండా ఎలా చెప్పారు? అయినా మీకు దివ్యదృష్టి ఉంటుందిలెండి"

☺ "దివ్యదృష్టీ కాదు, ఏం కాదు, <u>మా ఆశ్రమంలో ఉంటూ, బ్రెయిన్ ఉండటమేమిటి?</u> ప్రశ్నే లేదసలు, ఆ పరిస్థితి రాదు."

. మన యోగసాధనలో ఆ తప్పు చేస్తాం. బ్రెయిన్ ఉపయోగించం, ఆశ్చర్యం అది.

❖◇❖

☆ యధాశక్తి అంటే మాగ్జిమమ్ అప్పర్ లిమిట్ అంటే, మనం మినిమమ్ అప్పర్ లిమిట్, అక్షింతలు వేస్తాం.

మిథ్యాచారస్స ఉచ్యతే.

❖◇❖

❖◇❖

సత్యనారాయణ వ్రతం చేస్తాం, మిథ్యాచారం.

యజ్ఞం చేస్తాం, మిథ్యాచారం.

ఎంచేత? మనస్సు యజ్ఞం మీద ఉండదు.

☆ ఈ మిథ్యాచారాలన్నీ మన ఆచరణలోకి ప్రవేశింపబడి, అదే కరెక్ట్ అనుకుని చివరికి అసలైన ఆచారాలు, సాధనాత్మకమైన ప్రక్రియలు పోయాయి.

❖◇❖

మనకి ఆకలేస్తే మనం భోంచేస్తాం. మనం పరీక్ష వ్రాయాలి అంటే మనం చదవాలి. మరి మన బదులు ఇంకొకడు పూజ చెయ్యొచ్చు అనే కాన్సెప్ట్ ఎలా దూరిందో మన భారతీయ సాంప్రదాయంలో దూరింది.

☆ కొందరు మాత్రమే చెయ్యొచ్చు. ముగ్గురికే అర్హత ఇచ్చింది భారతీయ సాంప్రదాయం. <u>తల్లి, తండ్రి, గురువు</u>. వీళ్ళు ముగ్గురికి మాత్రమే ఆ అర్హత ఉంది.


❖◇❖

శరీరయాత్ర కొరకు చేయవలసినటువంటి పనులు నువ్వు ఏమి చేసినా తప్పు లేదు.

నియతం కురు కర్మత్వం - ఒక క్లర్కో, ఒక ఆఫీసరో, ఏదో ఒక పోస్ట్‌లో ఉన్నావు. ఆ కర్మలు చెయ్. తప్పు లేదు.

కర్మ జ్యాయో హ్యకర్మణః - కర్మలు చేయను అనేటటువంటి వాడికంటే, వీడు చాలా మంచివాడు.

◇❖❖❖◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 12
## కర్మ యోగము

1998, అక్టోబరు 26 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఆలోచనలను ఆచరణలో పెట్టటానికే సాధన
- సూక్ష్మలోకాలలో మనం పొందే ఓటమిలే మన విషాదానికి కారణం
- పంచకోశాలను మనమూ ఉపయోగిస్తున్నాం
- బంధనాలు ఇవ్వని కర్మ చేయడం సంభవమే
- యజ్ఞార్థ కర్మలు - చక్రీయ గమనం
- యజ్ఞీయ ధర్మం తెలియని వాళ్ళందరూ రాక్షసులే
- ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్
- యజ్ఞఫలితం పొందటానికి తగిన వాతావరణం
- పూర్ణాహుతి క్షణంలోనే యజ్ఞఫలితం లభించాలి
- మన శరీరంలోని 33 రకాల చక్రీయక్రమాలు

☆✧☆

నిత్య జీవితంలో మీకు అతి ముఖ్యమైన మూడు లక్షణాలు ఇచ్చేది ఆధ్యాత్మికత.

✡ ఆధ్యాత్మిక వ్యక్తికి సర్వజ్ఞత్వము, సర్వ వ్యాపకత్వము, సర్వ సమర్థత, ఈ మూడు కచ్చితంగా వస్తాయి.

☆✧☆

✡ ఆలోచనలు మార్చుకోవటానికి విపరీతమైన సాధనలు అవీ మీరు చెయ్యక్కర్లేదు.

-- <u>మారిన ఆలోచనలను ఆచరణలో పెట్టటానికి మీరు సాధన చెయ్యాలి.</u>

☆✧☆

☆✧☆

"మరి ఆధ్యాత్మికతలో అతి కఠోరమైనటువంటి సాధనలు చేసినటువంటి వ్యక్తుల్ని మనం చూస్తున్నాంకదా!"

✡ మీరు అనుకుంటున్నారు అది కఠోరమని. వాళ్ళు అనుకోవటం లేదు. వాళ్ళకది చాలా ఇష్టం.

☆✧☆

భౌతిక జీవితంలో సెంటు పెర్సెంట్ తెచ్చుకున్నా, మిగతా లోకాల గురించి తెలియకపోతే వాటిలో ఫెయిలయి పోతాంకదా! ఫెయిలయిపోతే ఆవేదన ఉంటుంది.

✡ ఆ ఆవేదనే అర్జున విషాదయోగం.

☆✧☆

☆✧☆

పావు తక్కువ రెండుకి ఇంటికి వచ్చాను. మళ్ళా రెండు గంటలకి కాలేజీకి వెళ్ళిపోవాలి. భోజనం చేస్తున్నాను.

**మనస్సు ఎక్కడుంది?**

ఆ స్థితిలో నా భౌతిక శరీరం అన్నం తింటోన్నా, నా మనస్సు కచ్చితంగా కాలేజీలోనే ఉంది.

కానీ ఈ లోపల మనస్సుకి, శరీరానికి మధ్యన కామమయ శరీరం అని ఒకటుంది.

"నిద్రపోతే బావుండు్ను, కాలేజీకి వెళ్ళటం ఈ గొడవ అంతా ఏమిటి?" అదీ అప్పుడే ఆలోచిస్తాంకదా!

మరి మూడు శరీరాలు ఇక్కడే కనిపిస్తున్నాయి.

"కానీ ఇదంతా తప్పేమో, భగవద్గీత అంటున్నాం. నేను ఇంత మందికి చెప్తున్నాను. మరి నేనే ఇలా ఆలోచిస్తే ఎట్లా?" అది విజ్ఞానమయ కోశం. అదీ అక్కడే ఉందిగా!

✡ అంటే, ఇప్పుడు గురువుగారే ఒక్కరే నాలుగు శరీరాల్లో పనిచేస్తున్నారా? మీరూ చేస్తున్నారు.

☆✧☆

సినిమాహాల్లో తెర మీద ఏం కనిపిస్తోందో, దాంట్లో మీరు లీనమైపోతారు.

✡ మరి ఎదురుగుండా ఉన్న భగవంతుడి విగ్రహంలో ఎందుకు లీనం కాలేకపోతున్నారు? ఇంట్రస్ట్ లేదు! ఆ ఇంట్రస్ట్ కోసం ఈ సాధనలు, ఈ ప్రయత్నాలంతా.

☆✧☆

✡ ఛందోబద్ధంగా మనం జీవించగలిగితే మన యొక్క కార్యాలు అద్భుతమైన శక్తిని ఆపాదించుకుంటాయి.

☆✧☆

నియతం కురు కర్మత్వం – ఇవ్వబడినటువంటి పని మాత్రమే చెయ్యి. ఏ పని చెయ్యొచ్చు, ఏ పని చెయ్యకూడదు అనే దానికి అదీ కండిషను.

✡ సినిమా చూడటం, అది ఇవ్వబడిన పని కాదుకదా! నవల్సు చదువుతాను, ఇవ్వబడిన పని కాదుకదా!

☆✧☆

☆✧☆

✡ ఎంతసేపు చదవాలి? రెండు గంటలా, 18 గంటలా?

-- శరీరయాత్ర! కొంతమందికి ఒక గంట చదివేసరికి బుర్ర వేడెక్కిపోతుంది. యుక్తాహార విహారస్య, నీకు ఎంత యుక్తం అనిపిస్తుందో అంత.

కొందరికి ప్రొద్దున్నే నిద్రలేస్తే తుమ్ములు వస్తాయి.

**అంటే ఏం చెప్తోంది ప్రకృతి?**

వద్దు, నువ్వు ప్రొద్దున్న లేవకు! ఏడు గంటలకే లే. లేచిన తరవాత మాత్రం టైమ్‌ని సదుపయోగం చేసుకో.

☆✧☆

ఒకొక్కసారి మీరు చేయదలచింది జరగదు, చేయవలసింది కూడా జరగదు. ఇంకోటేదో జరుగుతుంది.

✡ అప్పుడు, ఏది జరిగిందో అదే కరెక్ట్ అనేటటువంటి మానసికస్థితి ఉంచుకోవాలి. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

✡ ఈ మానసికస్థితి లేకపోతే మాత్రం యోగసాధకుడు చాలా బాధలకు లోనవుతాడు.

☆✧☆

✡ యోగము యొక్క లక్ష్యము ఏమిటంటే, "నేను ఏది చేసినా కూడా ఆ కర్మము నన్ను బంధించకూడదు."

అలాంటి కర్మ చేయటం సంభవమేనా?

✡ భగవద్గీత ఏం చెప్తుంది అంటే,

అలాంటి కర్మ చేయటం సంభవమే.

-- సంభవమే కాదు, అలాంటి కర్మ నువ్వు చేస్తూవుంటే, మొత్తము ప్రకృతిలోని శక్తులు నీకు సహకరిస్తాయి.

☆✧☆

✡ ప్రకృతి యొక్క చక్రీయ క్రమాన్ని, యజ్ఞీయ ధర్మాన్ని తెలియని వాళ్ళు అందరూ రాక్షసులే.

ఈ పొల్యూజన్ అంతా ఆ చక్రీయ క్రమాలు దెబ్బ తినటమే. ఈ చక్రీయ క్రమం ఎవరి వల్ల దెబ్బతింది?

✡ మన వల్లే. అది మనం అవగాహన చేసుకోవాలి. మనం కచ్చితంగా రాక్షసులమే.

☆✧☆

☆✧☆

ఇంగ్లాండ్‌లో ఎక్కువ యాక్సిడెంట్స్ రాత్రి మూడు న్నర, నాలుగు టైమ్‌లో జరుగుతాయని ఒక సర్వేలో తెలిింది.

**ఏమిటి కారణం అంటే,**

ఆ దేశాల్లో చలి ఎక్కువకదా! బయటగాలి లోపలికి రాకుండా గ్లాసులు క్లోజ్ చేసేసి సిగరెట్లు త్రాగుతూ డ్రైవ్ చేస్తూవుంటారు. అంచేత క్యాబిన్‌లో ఉన్న వాతావరణ కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై యాక్సైడ్‌తో నిండిపోతుంది.

**సైంటిఫిక్ ఎక్స్‌పెరిమెంట్స్ ఏం చెప్తాయి అంటే,**

మన నెత్తురులో కనుక కార్బన్ డై యాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ యొక్క పరిమాణము ఉండవలసిన దానికంటే ఎక్కువ అయితే, నేను చేస్తున్నాను అనుకుంటాడుకాని, ఆ పని జరగదక్కడ.

యాక్సెలరేటర్ మీద నుంచి కాలు తీసి బ్రేక్ నొక్కాలి, కానీ వీడు యాక్సిలరేటర్‌నే నొక్కుతున్నాడు.

**వీడు అనుకుంటోన్నది ఏమిటి?**

యాక్సిలరేటర్ నుంచి కాలుతీసి బ్రేక్ నొక్కానని.

ఇవాళ కాకపోవచ్చు, ఇంకొక 20 సంవత్సరాలకి సిగరెట్లు త్రాగేవాళ్ళందరూ ఈ కార్బన్ డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ కనుక వాతావరణంలో పెంచితే, ఆ జరిగే ఫలితాలకు బాధ్యుడు ఎవడు? హూ ఈజ్ రెస్పాన్సిబుల్?

*సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా* - డోన్ట్ డిస్టర్బ్ ద బేలన్స్. ప్రకృతిలో ఉన్న ఆ సైక్లిక్ ప్రొసెస్‌ని మీరు నాశనం చేయకండి.

☆✧☆

- శ్లో దేవాన్భావయతానేన - యజ్ఞముల ద్వారా మీరు దేవతలను సంతృప్తి పరచండి.
- -- భగవద్గీతలో కొన్ని శ్లోకాలు కమాండ్‌లాగ వస్తాయి. కమాండ్ అంటే అర్థం వాటిని చేసి తీరాల్సిందే.

☆✧☆

- ✡ యజ్ఞకర్మ చేస్తున్నామంటే, మీరు చేసిన పని ప్రకృతిలో ఉన్న ఏదో ఒక దేవతా శక్తికి ఆహారంగా మారితే సరి పోదు! తృప్తి చెందించటం కూడా జరగాలి.

☆✧☆

☆✧☆

**యజ్ఞకర్మలో మనం ప్రశ్నించుకోవలసింది ఏమిటంటే,**

- ✡ మనం వేస్తోన్న ఆహుతులు ఆ దేవతకి వెళ్ళటానికి కావలసిన పరిస్థితులు అక్కడ కల్పించామా?
- ✡ దేవత తృప్తి చెందింది. తృప్తి చెందాక మనల్ని ఆ దేవత కాంటాక్ట్ చేసి, మనకి ఫలితాలు ఇవ్వాలి అనుకుంది.
- -- దానికి తగిన వాతావరణం మనం నిర్మించామా?
- ✡ ఈ ప్రశ్నలకి జవాబు దొరికితే తప్ప శ్రీకృష్ణుడు చెప్పిన యజ్ఞమయ కర్మకి సవ్యమైన అవగాహన రాదు.

☆✧☆

- ✡ యజ్ఞకర్మ యొక్క ఫలితం లభించటం, ఎప్పుడో కాదు, పూర్ణాహుతి క్షణంలో మీకు ఆ యజ్ఞం యొక్క ఫలితం రావాలి. లేకపోతే అది పూర్ణాహుతి కానేకాదు.

☆✧☆

ఎప్పుడు ఏం జరుగుతుందో మనకి తెలియదు. కానీ, ఏం జరుగుతోందో, దాని యొక్క బీజాలు మాత్రము ఈ జన్మలో కాదు పడినవి.

- ✡ మనమందరం ఇక్కడ కూర్చుని మాట్లాడుకుంటున్నాం అంటే, దిస్ ఈజ్ నాట్ ఫర్ ద ఫస్ట్ టైమ్. సైక్లిక్ ప్రొసెస్. ప్రకృతి అంతా యజ్ఞమయమే.
- -- ఎనీ సైకిలిక్ ప్రొసెస్, ప్రకృతిలో ఏ చక్రీయ విధానమైనా అది యజ్ఞకర్మే.

✧☆☆☆✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 13

## కర్మ యోగము

1998, అక్టోబరు 27 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- మనం ఆ అనంత చేతనత్వంలోని విభిన్న అలలం
- భగవద్గీత ప్రకారం శ్రీకృష్ణుడికే ముక్తి లేదు
- పురాణాలలోని కథలు కట్టుకథలు కావవి
- భక్తి పెరగలేదు, కోరికలు పెరిగాయి
- ఆకాశతత్వము - యజ్ఞమయ కర్మలు
- ఋషుల శాపాలు నిజంగా శాపాలేనా?
- స్థితప్రజ్ఞస్థితిలో ఉంటే, నువ్వు ఏది చేసినా కరెక్టే!
- వాక్కుగా ఉండిపోకూడదు, పనిగా మారాలి
- వాక్కుకి చైతన్యం కలగాలంటే, దాన్ని తక్షణమే ఆచరణలో పెట్టండి
- మన యొక్క పరమ దుర్మార్గకరమైన వ్యసనం, అనవసరంగా మాట్లాడుకోవటం

---

✡✧✡

జగద్గురువు ఆ శ్రీకృష్ణ పరమాత్మ మానవజాతికి అందించిన <u>ఒక బృహత్తరమైన దీక్షావిధానము</u> భగవద్గీత.

నిత్య జీవితంలో మన విద్య కూడా అనేక దీక్షలలో విభజింపబడివుంది. ఒకటో క్లాసు, రెండో క్లాసు, పదో క్లాసు, బియ్యెస్సీ, ఎమ్మెస్సీ, పి.హెచ్.డీ., ఇవి కచ్చితమైన మెట్లు.

మూడో క్లాసు అంటే, కచ్చితంగా రెండో క్లాసుకంటే పెద్ద స్థాయి, నాలుగో క్లాసుకంటే క్రింద స్థాయి.

❀ భగవద్గీత చదువుతోన్న మనకి కూడా ఆధ్యాత్మిక జీవితంలో అంత స్పష్టమైన అవగాహన రావాలి.

✡✧✡

✡✧✡

❀ భగవంతుడు యొక్క ఆ అనంతమైనటువంటి చేతనత్వములోనే మనమందరము విభిన్న అలలం.

ఒకటి చిన్న అల, ఒకటి పెద్ద అల, అది వేరే విషయం. కానీ అల మాత్రం సముద్రం వల్లనే ఉంది.

సముద్రం లేకపోతే అసలు అలే లేదు.

సముద్రంలో చిన్న చిన్న అలలు కలిసి అలా దూరం నుంచి వస్తూవుంటాయి. ఒక అల ఇంకో అలలోకి కలుస్తుంది. చివరకి ఒక పెద్ద మహా అలగా మారుతుంది.

దాన్నే దీక్షలు అంటాం మనం.

✡✧✡

✡◇✡

❀ చిన్నగా ఉన్నటువంటి స్వార్థ పూరితమైన మన సంస్కారాలను, నాకు నా కుటుంబానికి మాత్రమే ఈ పరిజ్ఞానము, ఈ సుఖాలు కావాలి అనే ఆలోచనా సరళి నుంచి ఈ సర్వ ప్రపంచములోనూ నేను ఒక భాగాన్ని అనే ఆలోచనాసరళికి ఎదగటం దీక్ష.

✡◇✡

❀ భారతదేశంలో మరి ఎక్కడ ఈ దుర్బుద్ధి పుట్టిందో, ఎక్కడ ఈ అవగాహనా లోపం వచ్చిందో, ముక్తి అనే పదం భయంకరమైనటువంటి కేన్సర్‌గా పట్టుకుంది.

-- ఏం కావాలి అంటే, ముక్తి కావాలి.

-- భగవద్గీత ప్రకారం శ్రీకృష్ణుడికే ముక్తి లేదు. ఎప్పుడెప్పుడైతే ధర్మానికి హాని జరుగుతుందో, అప్పుడప్పుడు పాపం ఆయన అవతరించి తీరాల్సిందే.

మరి భగవంతుడికి జన్మ ఉన్నట్టా లేనట్టా?

✡◇✡

❀ యజ్ఞమయ కర్మలో ఈ అవగాహన గుర్తుంచుకోండి,

-- ఈనాడు ఈ జీవితంలో నువ్వు చేసిన పని ఆ క్షణంలో నీకు సుఖాన్ని ఇచ్చినా, తరవాత జన్మలో దాని యొక్క దుష్ఫలితాలు నీకు రావు అన్న గ్యారంటీ ఉంటే ఓకె.

✡◇✡

"మాస్టారు! నాస్తికత తగ్గిపోతోంది. రోడ్డుకు రెండు వైపులా శిరిడీ సాయి గుళ్ళే! ఎంత మంది భక్తులో!"

భక్తి పెరిగిందా? కోరికలు పెరిగాయా?

కోరికలు పెరిగాయి. మీరు భక్తులేం అవలేదు.

❀ ప్రకృతిలో భాగం అయిపోయి, నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేవాడికి శిరిడీ సాయి గుడి అక్కర్లేదు.

✡◇✡

❀ నేను ప్రకృతిలో ఒక భాగాన్ని. ప్రకృతి ఎలా ఉంటుందో నేనూ అలాగే జీవిస్తాను అనే టర్నింగ్ ఎబౌట్‌తో అలాంటి పనులు చేయటము యజ్ఞమయ కర్మలు.

✡◇✡

✡◇✡

అన్నాద్భవన్తి భూతాని - ప్రపంచంలో ఉన్న ఐదు రకాలైన భూతాలు అన్నము వల్ల ఏర్పడతాయి. ఏమిటా ఐదు?

స్థూల జగత్తులో కనిపించేటటువంటి పృథ్వి, దాని తరవాత కనిపించే జలము, అగ్ని, వాయువు, ఆకాశము.

❀ మొత్తము యోగవిద్య ఏం చెప్తుంది అంటే, నీకు ఈ సీక్వెన్స్ కనుక అర్థమయితే, ఆకాశంలోంచే కావలసిన పదార్థాలు అన్నీ నువ్వు సృష్టించేయొచ్చు.

❀ సత్యసాయియే కాదు, మీరూ సృష్టించవచ్చు. మీరు సృష్టించటం లేదనుకోకండి. మీరూ సృష్టిస్తున్నారు.

కంప్యూటర్! 15 సంవత్సరాల క్రిందట కంప్యూటర్ ఉందా? ఒక 20 సంవత్సరాల క్రిందట టీవీ ఉందా? మరి లేని ఈ పదార్థాలు ఎక్కడ నుంచి వచ్చాయని మీ ఉద్దేశ్యం?

మనం ఏం చెప్తాం, "ఇంటెలిజెన్స్, మేధస్సు!"

మేధస్సు ఎక్కడుంది? మానవ శరీరంలో మానవుడి తెలివితేటలు అనే ఆ విచిత్రమైన పదార్థం ఎక్కడుంది?

ఎక్కడ ఉన్నదో, దానిని యోగవిద్య డైరెక్ట్‌గా చెప్తుంది. మీ యొక్క లోన ఉన్న ఆ ఆకాశాన్ని మీరు పట్టుకోండి.

✡◇✡

ఏ విధమైన పనులు మనం చేస్తే, ఆ ఆకాశతత్వాన్ని పట్టుకోగలుగుతామో, అవి యజ్ఞమయ కర్మలు.

దానికి సీక్వెన్స్ చెప్తాడు.

అన్నాద్భవన్తి భూతాని పర్జన్యాదన్నసంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః (3-14)

-- అన్నము వలన భూతములు ఏర్పడ తాయి.

-- అన్నము మేఘాలు వల్ల, వర్షం వల్ల ఏర్పడుతుంది.

-- వర్షము, లేకపోతే మేఘము యజ్ఞం వల్ల వస్తుంది.

-- యజ్ఞం చేసేటటువంటి పనిని బట్టి జరుగుతుంది.

❀ ఆ సీక్వెన్స్ ఒక దాని తరవాత ఒకటి మనం పట్టుకుంటూ వస్తే, కామధుక్, మీరు ఏ కోరికను అయితే కావాలనుకుంటున్నారో, ఆ కోరికలను పిండుకోవచ్చు.

✡◇✡

SSS-Hi
Phone: 2383444/4

✡✧✡

❀ సుఖం వద్దు అనటం గొప్పే. కానీ దుఃఖం వద్దు అనకుండా ఉండటం ఇంకా గొప్ప.

-- దుఃఖాన్ని కూడా భగవంతుడి యొక్క అనుగ్రహమే అని గుర్తించటం, అది చాలా కష్టం.
అది అనుగ్రహమే, అందులో డౌటేం లేదు.

✡✧✡

❀ మీరు ఏదైనా పని చేస్తానంటే, దాన్ని మీరు ముందు తక్షణమే చేయటం నేర్చుకోండి. రేపు అనకండి.

-- చిన్న చిన్న పనులు, ఇంట్లోకి ఏదో తీసుకురావాలి. తక్షణమే తీసుకురండి.

❀ మీ నోటిలోంచి వచ్చిన వాక్కుకి ప్రకృతిని శాసించ గలిగేటటువంటి శక్తి కలగాలంటే, అన్నది అన్నట్టుగా తక్షణమే ఆచరణలో పెట్టండి.

దాన్నే అస్త్ర విజ్ఞానము అనేవారు పూర్వకాలంలో. ఒక గడ్డి పరక తీసుకుంటే అది బ్రహ్మాస్త్రం అయ్యేది.

❀ నేను మీకు చాలా సార్లు చెప్పాను,

-- అస్త్రవిద్య ఉండకూడదు అని ఒకప్పుడు అస్త్రవిద్యని తీసేశారు. వాక్కుకి ఆ శక్తి మళ్ళా తిరిగి తీసుకు రావటం కర్మ యోగం. కర్మయోగ సాధన!

-- భగవద్గీత యొక్క దీక్షా విధానాన్ని మనం అర్థం చేసుకుంటే, <u>కర్మయోగం ఇచ్చే ఒక దీక్ష ఈ అస్త్రవిద్య.</u>

✡✧✡

❀ ఏది మీ దగ్గరకు వచ్చినా, సుఖం వచ్చినా, దుఃఖం వచ్చినా, మీరు ఏ అక్షర సముదాయాన్ని వాడారో గుర్తు చేసుకోండి. <u>కచ్చితంగా ఆ అక్షర సముదాయమే వృద్ధి చెంది మీ దగ్గరకు వస్తుంది.</u>

-- ఈ నియమం మాత్రం ప్రకృతి తప్పదు.

✡✧✡

కర్మయోగంలో నేర్చుకోవలసింది ఏమిటంటే, <u>చెప్పిందే చేస్తాను. చేసిందే చెప్తాను.</u> ఇక మిగతావి ఏంవద్దు.

✡✧✡

✡✧✡

వాక్శక్తిని మనం చాలా దురుపయోగం చేస్తాం. అది కరెక్ట్ చేసుకోవాలి. బ్రహ్మాక్షరసముద్భవమ్.

❀ ఎంచేత? అక్షరమే, ఆ వాక్శక్తే బ్రహ్మ, క్రియేటివిటీ, సృజనాత్మకత. అంచేత మీరు ఆ వాక్శక్తిని దురుపయోగం చేసుకుంటే ఆ క్రియేటివిటీ జరగదు.

-- ఆలోచనలు ఎన్నైనా రావొచ్చు. ముందు వాక్శక్తిని మీరు కంట్రోల్ చేసుకోవచ్చుకదా!

✡✧✡

❀ కానీ వాక్శక్తిని దురుపయోగం చేసుకున్న సంఘటన ఇటు విశ్వామిత్రుడి జీవితంలోనూ, అటు వశిష్టుడి జీవితంలోనూ మనకి ఎక్కడా కనిపించదు.

-- దూర్వాసుడి జీవితంలో కనిపిస్తుంది!
ఒప్పుకుంటారా ఆ మాట?

❀ కానీ, దూర్వాసుడు శపిస్తే, ముందు నన్ను శపించాలని నేను కోరుకుంటాను. ఎంచేత?

-- దూర్వాసుడి యొక్క శాపాలు పృథ్వికి, ప్రపంచానికీ కూడా అనంతమైన మేలు చేశాయి. దశావతారాలు అన్నీ దూర్వాసుడి యొక్క శాపం వల్లే వచ్చాయి.

✡✧✡

❀ <u>మీకున్న అనేక వ్యసనాలలో, అతి పరమ దుర్మార్గకరమైనటువంటి వ్యసనం ఏమిటంటే, అనవసరంగా మాట్లాడుకోవటం.</u>

✧✡✡✡✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 14
## కర్మ యోగము

1998, అక్టోబరు 28 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ డెమాక్రసీలో అయితే శ్రీకృష్ణుడు ఓడిపోయేవాడు
- ✧ శిష్యరికంలో ఒపీనియన్‌ని ప్రక్కన పెట్టాలి
- ✧ మీ జీవితం మీది, ప్రక్కవాడి జీవితం మీది కాదు
- ✧ చక్రీయక్రమం నుంచి బయటపడటాన్ని చెప్పేదే ఆధ్యాత్మికత
- ✧ ఆధ్యాత్మికతవేత్తల దగ్గర మనం చేసే ఫూలిష్‌నెస్
- ✧ బాహ్య పరిస్థితులకు బానిసలు కాకండి
- ✧ ప్రతీదీ కరెక్టే! వాటిని కలపటం నేర్చుకోవటమే ఇంటిగ్రల్ యోగా
- ✧ రోగాల వల్ల మనిషి చావడు
- ✧ భగవద్గీతలో శ్రీకృష్ణుడు చేసిన మోసం
- ✧ ఆలోచనల్ని కాదు, కర్మను కంట్రోల్ చేయండి

---

❀✧❀

✻ భగవద్గీత పారాయణ గ్రంథముకాదు, సాధన గ్రంథం.

-- అందులో చదివింది మీరు ఆచరించకపోతే అందులో చెప్పబడినటువంటి ఫలితాలురావు.

-- ఆచరిస్తే? ఆ క్షణంలోనే స్వయంగా శ్రీకృష్ణ పరమాత్మే మీకు గురువు అవుతాడు.

-- మీ జీవితము యొక్క రథసారథి అవుతాడు.

*కానీ అర్జునుడికి కూడా రథసారథి ఎప్పుడు అవగలిగాడు?*

నేను యుద్ధం చేస్తాను అంటే.

"నేను చెయ్యను!" అనుంటే? ......

❀✧❀

❀✧❀

శ్రీకృష్ణుడ్ని బలరాముడే అర్థం చేసుకోలేకపోయాడు. ఆదిశేషుని యొక్క అవతారం. మహాభారత యుద్ధంలో పాలుపంచుకోవాల్సి వచ్చినప్పుడు ఏం అన్నాడు, "ఉహూ!"

✻ శ్రీకృష్ణుడు చెప్పిన మాట కంటే తీర్థయాత్రలు ముఖ్యం! మనం చేసే తప్పులు అలాగే ఉంటాయి.

✻ పదకొండు అక్షౌహిణీలు శ్రీకృష్ణుడికి ఆపోజిట్‌గా ఉన్నాయి. శ్రీకృష్ణుడు వైపు ఉన్నవి ఏడేగా!

-- డెమాక్రసీ ప్రకారం ఓటింగ్ పెట్టుంటే శ్రీకృష్ణుడు ఓడి పోయివుండేవాడు.

❀✧❀

❀✧❀

✳ మీ ఉద్దేశ్యం భగవద్గీత మొత్తం విన్నాక అర్జునుడు కన్విన్స్ అయ్యాడనా?

-- కన్విన్స్ అయ్యుంటే ఆ మాట అనుండేవాడు కాదు.

-- యథేచ్ఛసి తథాకురు అంటే, సరే, యుద్ధం చేయటం నాకు ఇష్టమే అనుండేవాడుకదా! ఏమన్నాడు? కరిష్యే వచనం తవ, నువ్వు ఏం చెప్తే అది చేస్తాను అన్నాడు.

✳ అప్పటికీ మారుమూల ఎక్కడో ఆశ ఉందన్నమాట, "పోనీ లేరా, నీకు అంత ఇష్టం లేకపోతే యుద్ధం ఎందుకు?" అంటాడేమోనని.

-- శ్రీకృష్ణుడా లొంగేది?
రాముడు అయితే లొంగేవాడేమో!

❀✧❀

✳ శిష్యరికంలో ఒపీనియన్‌ని ప్రక్కన పెట్టాలి.

మిగతా వాటిల్లో పెట్టుకోండి. కామన్‌సెన్స్ అని చెప్పానుకదా! అక్కడ మళ్ళా బాధ్యత అవునా, కాదా అని శ్రీకృష్ణుణ్ని అడక్కండి. మీ బాధ్యత, మీ కుటుంబం యొక్క బాధ్యత మీదే. చెయ్యగలిగినంత.

❀✧❀

✳ మానవజీవితంలో మీరు చేసే పని యజ్ఞమయ కర్మ అయితే కచ్చితంగా అది లిబరేషన్, ముక్తి వైపుకు, ఆనందం వైపుకు, శాంతి వైపుకు తీసుకెళుతుంది.

✳ మరి యజ్ఞార్థమైన కర్మకి ఋషులు చెప్పిన నిర్వచనం ఏమిటంటే, అది సైక్లిక్ ప్రాసెస్ అయ్యుండాలి. అన్నీ చక్రీయ గమనంలో ఉన్నవే.

✳ గ్రహాలు చక్రీయ గమనంలో సూర్యుడు చుట్టు తిరుగుతున్నాయి.

-- ఈ సూర్యుళ్ళు ఇంకొక మహా సూర్యుళ్ళు చుట్టూ తిరుగుతున్నారు.

-- ఈ మహా సూర్యుళ్ళు సప్తఋషులు చుట్టూ తిరుగుతున్నారు.

-- ఈ సప్తఋషులు ధ్రువ నక్షత్రం చుట్టూ తిరుగుతున్నారు.

-- ఈ ధ్రువుడు, ఈ సప్తఋషులు, ఈ సూర్యుళ్ళు వీళ్ళందరూ కూడా సీరిస్ అనేటటువంటి నక్షత్రం చుట్టూ తిరుగుతున్నారు.

-- భగవంతుడికి తెలియాలి, ఆయన ఎవడి చుట్టూ తిరుగుతున్నాడో!

ఆ సైక్లిక్ ప్రాసెస్, సుదర్శనం.

❀✧❀

❀✧❀

మీరాబాయికి కబీరుదాసు ఒక మంత్రోపదేశం చేశారు. ఎంత గొప్ప మంత్రం అంటే అది, ఆ మంత్రాన్ని పొందిన తరవాత మీరాబాయి డ్యాన్స్ ఆపలేదు.

మీరాబాయికి అంత అద్భుతమైన ఊపు తీసుకొచ్చిన ఆ మంత్రం ఏమయుంటుందబ్బా అని చాలా ఆర్తితో పుస్తకాలు అన్నీ వెతికాను. వెతికి వెతికి ఆఖరికి పట్టాన్నేను.

☺ మంత్రం చెప్పను. చెప్తే, అయ్! మీరందరూ ఇప్పుడు డ్యాన్స్ మొదలెడితే ఎట్లా? కానీ పట్టుకున్నాను.

-- తరవాత ఎప్పుడైనా మిమ్మల్ని అందర్నీ డ్యాన్స్ చేయించాలి అనిపించినప్పుడు ఆ మంత్రం చెప్తాను.

*కానీ ఆవిడ ఆ తరవాత సుఖపడిందా అని?*

మనం ఏ ఉద్దేశ్యంతో సుఖం అనుకుంటున్నామో, ఆ ఉద్దేశ్యంలో ఆవిడ సుఖపడలేదు.

❀✧❀

✳ నిజంగా భగవంతుడి యొక్క ఈ అంశే ఈ ప్రపంచం అని మనం నమ్మితే, అసలు మీరు మార్పు ఎందుకు కోరుకుంటున్నారు? ఏది ఉంటే అదే రైట్. కాదా? ఎలాంటి పరిస్థితుల్లో మీరు ఉంటే అది రైట్!

***ఎంచేత?*** ఇది అంతా భగవంతుడి యొక్క సృష్టి కనుక.

*మీకు డౌటా ఇది అంతా భగవంతుడి సృష్టి కాదని?*

"మరి భగవంతుడి సృష్టిలో ఈ గందరగోళం ఎందుకుంది?"

✳ గందరగోళం అక్కడ లేదు, మన మనస్సులో ఉంది.

అరవిందో మొత్తం ఆ ఋషుల యొక్క దర్శనాన్ని దాటింది అక్కడ. ఎంచేతంటే,

ఋషులు సాధన గురించి మాట్లాడతారు.
అరవిందో అసలు సాధన గురించి మాట్లాడడు.

సాధన దేనికి చేయటం? ఎవ్విరిథింగ్ ఈజ్ రైట్.
యూ ఇంటిగ్రేట్ ఇట్. కలుపుకోవటం నేర్చుకో దాన్ని.

గీతలో అదే చెప్పాడు. కానీ గీత అంత డైరెక్ట్‌గా మనకి అర్థమయ్యే భాషలో చెప్పలేదు.

❀✧❀

❀✧❀

✻ నేచరే మనల్ని పుట్టించింది,
నేచరే మనల్ని లేపేస్తుంది.

**ఎప్పుడు లేపుతుంది?**

దానికి ఇష్టమొచ్చినప్పుడు లేపుతుంది.

**ఎందుకు లేపింది?**

దానికి తెలుసు ఎందుకు లేపిందో.

✻ రోగాలు వల్ల మాత్రం మనిషి చావడు. అది గుర్తుంచుకోండి. నెవర్ డైస్ బికాజ్ ఆఫ్ డిసీజ్.

✻ ఏ కర్మ అయితే చేయటానికి ఈ భూమి మీద అవతరింపబడ్డామో, ఆ కర్మ పరిసమాప్తి అయితే మీకు ఇష్టంవున్నా, లేకపోయినా, యూ హేవ్ టూ గో.

❀✧❀

ప్రకృతిలోని దృష్టికి గోచరించేది ఏదైనా కానివ్వండి, మన అనుభూతిలోకి వచ్చేది ఏదైనా అదొక భూతం.

✻ స్పర్శ అనే భూతం వాయువు వల్ల వస్తోంది.
రూపం అనే భూతం అగ్ని వల్ల వస్తోంది.
శబ్దము, ఆకాశం వల్ల వస్తోంది.
రుచి, జలతత్వం వల్ల వస్తోంది.
గంధము, పృథ్వీతత్వము వల్ల వస్తోంది.

ఇవన్నీ కూడా అన్నము వల్ల వస్తున్నాయి.

✻ పది రోజులు భోజనం మానేశాడనుకోండి, వాడు ఎంత బలవంతుడైనా ఇంద్రియాలు పనిచేయవు. వాడికి ఈ పంచతత్వాలు పనిచెయ్యవు.

అంచేత ఈ భూతాలకి స్ట్రెంత్ అన్నము వల్ల వస్తోంది.
ఈ అన్నము పర్జన్యము వల్ల వస్తోంది.
ఈ పర్జన్యము యజ్ఞము వల్ల వస్తోంది.
ఈ యజ్ఞము కర్మ వల్ల వస్తోంది.
కర్మ బ్రహ్మ వల్ల వస్తోంది.
బ్రహ్మ అక్షరాలు వల్ల, వేదజ్ఞానం వల్ల వస్తోంది.

✻ కానీ ఈ సైక్లిక్ ప్రోసెస్ కనుక మీకు అర్థమయితే, మీరు చాలా మ్యాజిక్కులు స్వతహాగా చేసుకోవచ్చు.

❀✧❀

❀✧❀

మీ గుండె కొట్టుకుంటోంది. డైజెషన్ అవుతోంది. జుట్టు పెరుగుతూనే ఉంది. గోళ్ళు పెరుగుతూనే ఉన్నాయి.

**ఈ పనులన్నీ చేస్తోన్నదెవరు మీలో?**

బ్రహ్మ. క్రియేటర్. కర్మ బ్రహ్మోద్భవం విద్ధి.

✻ ఇన్ని పనులు చేస్తోన్నవాడే, మీరు చేస్తున్నారు అనుకునే మిగతా పనులు, అవన్నీ కూడా ఆ బ్రహ్మే చేస్తున్నాడు.
-- మనం గుర్తించటం లేదు, నేను చేశాను అంటున్నాం.

❀✧❀

✻ భగవద్గీత యొక్క అంతరార్థం వ్రాస్తున్నటువంటి కొంత మంది మహానుభావులు ఏం చెప్పారు అంటే,
-- శ్రీకృష్ణుడు అక్షర జ్ఞానాన్ని, మంత్ర జ్ఞానాన్ని, అస్త్ర జ్ఞానాన్ని భగవద్గీతలో కీలితం చేశాడు.

✻ అంచేత ప్రకృతికి అనుగుణ్యంగా ఏమి జరిగినా కరెక్టే అనే మానసికస్థితి కనుక మనం చేసుకోగలిగితే,
-- మెల్లిమెల్లిగా ఆ భావాలను మన మనస్సులో పెట్టుకోగలిగితే, అస్త్ర విజ్ఞానం దానంతట అదే వస్తుంది.

❀✧❀

✻ ఇప్పుడు మీకు చాన్స్! లేకపోతే లాసెట్, ఎంసెట్ లాగ, మళ్ళా యోగిసెట్ అని ఏదైనా వచ్చిందనుకోండి, చెప్పలేం! ఇప్పుడయితే మీరు ఇలా వచ్చేస్తున్నారుకాని, రేపు మీరు ఇలా రాలేరేమో!

✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 15
## కర్మ యోగము

1998, అక్టోబరు 29 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



✧ పరావిద్యకి గురువు అక్కర్లేదు
✧ విద్య అనేది ఒక మానసికస్థితి మాత్రమే
✧ న్యాసము బాగా చేయగలిగేవాడు సన్యాసి
✧ శాపగ్రస్తత అంటే లిమిటేషన్స్
✧ ఎకానమిక్ ఎమర్జెన్సీ ఏ క్షణంలో అయినా రావచ్చు
✧ మిమ్మల్ని ఎలా కరెక్ట్ చెయ్యాలో ప్రకృతికి తెలుసు
✧ సాధనలు కాదు, మానసికస్థితి ఇంపార్టెన్ట్
✧ ప్రకృతిలో కష్టాలు లేవు, పరిస్థితులు ఉన్నాయి
✧ నియతకర్మ లోపల్నుంచి ఉద్భవిస్తుంది
✧ మౌనస్థితి అనేది తటస్థం కాదది, రియాక్టింగ్, డైనమిక్ ఈక్విలిబ్రియం

*✧*

మానవజీవితంలో ఉండే రెండు విధాలైనటువంటి విద్యలు <u>పరావిద్య, అపరావిద్య</u>.

✻ ప్రకృతి మనలో ఏవిధమైన మార్పుల్ని తెస్తోందో అవగాహన చేసుకుని, ప్రకృతిలో ఉన్న శక్తులతో తాదాత్మ్యత చెంది, <u>తనను తాను మర్చిపోవటము పరావిద్య</u>.

-- నిజంగా చెప్పాలంటే, <u>పరావిద్యకి గురువు అక్కర్లేదు</u>.

✻ <u>పరావిద్య మీలోనే ఉంది</u>. అపరా విద్య మీలో లేదు.

✻ ఆ పరావిద్యని వేదవిద్య అనుకోవచ్చు, ప్రజ్ఞాస్థితి అని, సమాధి స్థితి అని, ఏదైనా అనుకోవచ్చు.

*✧*

*✧*

✻ జగత్తు మిధ్య అని నిజంగా శంకరాచార్యుల వారి యొక్క అవగాహనే అయివుంటే, ఈ స్వాప్నిక జగత్తు కోసం ఇంత ఆరాటపడివుండేవాడా?

-- ఇన్ని పీఠాలు స్థాపించేవాడా?

✻ సన్యాసి అనే వ్యక్తి యొక్క నిదర్శనం ఏమిటి అంటే, వాడి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు కేవలము <u>పరావిద్యకి మాత్రమే స్పందిస్తాయి</u>.

కానీ మరి ఈ పరావిద్యకి స్పందించటం ఎలా?

అది ఈ కర్మయోగంలో మనం నేర్చుకుంటున్నాం.

*✧*

*◇*

పరావిద్య అంటే ప్రకృతి యొక్క విద్య.

ప్రకృతే మీకు చెప్తుంది ఏం చేయాలో.

* కాని ప్రకృతి ఏం చెప్తుందో అది చేయకుండా, మన మనస్సులు, మన కోరికలు ఏం చెప్తున్నాయో అది చేయటం మొదలెట్టాం. మనిషి చేసే తప్పు అది.

-- జంతువులు, చెట్లు, దేవతలు ఈ తప్పు చేయరు.

-- ఈ తప్పు చేసేది ఎవరు అంటే మనిషే. పరావిద్య నుంచి వాడు అపరావిద్యకు వచ్చాడు.

*ఏమిటి అపరావిద్య!*

ప్రకృతిని వదిలేశాం. మనస్సుని పట్టుకున్నాం.

*◇*

* మీరు త్రాగే సిగరెట్లు త్రాగుతూనే ఉండండి. కాని ఇంకా మంచిపన్లు చేయటానికి ప్రయత్నం చేస్తే ఆటో మాటిక్‌గా ఆ చెడు అలవాట్లు క్రిందపడిపోతాయి.

* చెడు అలవాటుని ఆపుకోవటానికి మీరేం చేయలేరు. ఎంచేత? మీ ప్రయత్నాలు ప్రకృతి యొక్క శక్తి ముందు వేస్ట్. ఏమీ చేయలేవు.

-- కాని మీరు ఏం చేయగలరు? నిర్ణయాలు తీసుకో గలరు. ఈ ఆలోచన మనస్సుదా, ప్రకృతిదా?

-- మనస్సుదైతే పట్టించుకోకండి.

*◇*

రావణాసురుడు రాక్షసుడే.

కానీ, అతని భక్తిని మీరు శంకించగలరా?

* భక్తి కాదు అక్కడ ఇంపార్టెంట్, మీరు ఏ అవగాహనతో వెళ్తున్నారు అనేది ఇంపార్టెంట్.

*◇*

* మీరు ఎక్కడున్నారో అక్కడే ఉండండి.

-- ఆ విశాలమైనటువంటి విశ్వంలో, ఆ చక్రంలో, ఏదం ప్రవర్తితం చక్రం, ఈ సైక్లిక్ ప్రోసెస్‌లో మీ బాధ్యత ఏమిటో తెలుసుకోండి. ఆ బాధ్యత చాలా అవసరం.

*◇*

*◇*

* శాపగ్రస్తత అంటే లిమిటేషన్స్.

నేను కెమిస్ట్రీ లెక్చరర్‌గా శాపగ్రస్తుడ్ని. ఎంచేత? టీజెపిస్ కాలేజీలో తప్ప ఇంకొక చోట చెప్తే తంతారు.

* శాపగ్రస్తత అంటే ఏం లేదు, మీకు ఉన్న జ్ఞానాన్ని ప్రకృతి ప్రతీ చోటా వినియోగించనివ్వదు.

-- ఆ విధంగా ప్రతీ వ్యక్తీ శాపగ్రస్తుడే.

-- కానీ శాపగ్రస్తత అదేం తప్పుకాదది. ప్రకృతి యొక్క అనేక నియమాలలో అదొక నియమం.

*◇*

* ప్రకృతే మీకు అన్నీ ఎరేంజ్ చేస్తూవుంటుంది. మీరేం చేసుకోవక్కర్లేదు. ఎంచేత? మీరు ప్రకృతిలోని భాగమే.

కానీ మనం ఎంత పిచ్చివాళ్ళం అంటే, ఎన్ని రకాలుగా త్రిప్పి త్రిప్పి చెప్పినా, "రేపు ఏమౌతుందో మాస్టారు?"

శ్రీ రేపు ఏమౌతుందో ఏం చెప్తాం? గవర్నమెంట్ ఒక జీవో పాస్ చేసిందంటే, మొత్తం బ్యాంకులన్నీ ఫినిష్!

-- ఆ ప్రమాదం రావచ్చు! ఎకానమిక్ ఎమర్జెన్సీ ఏ క్షణంలో అయినా డిక్లేర్ చెయ్యొచ్చు.

*◇*

* ప్రకృతి కనుక అడ్డు తగిలితే, మీరేం చేయలేరు.

-- జరిగింది, బికాజ్ నేచర్ వాన్టెడ్ ఇట్. జరగలేదు, బికాజ్ నేచర్ వాన్టెడ్ ఇట్. ఏం జరిగినా ప్రకృతిదే.

* ప్రకృతి అలా ఎందుకు చేసిందో గమనించుకోండి. ఎందుకు అలా చేసిందో మీకు అర్థమవుతుంది.

*◇*

* పకృతికి తెలుసు మిమ్మల్ని ఎలా కరెక్ట్ చెయ్యాలో.

* మరి గురువేం చేస్తాడు? ప్రకృతి యొక్క నియమాలే చెప్తాడంతే. తనేం చేయలేడు.

-- "నేను ఈ నియమాలను అనుసరించాను. నువ్వు కూడా ఈ నియమాలను అనుసరించు, నువ్వు కూడా నా యొక్క స్థితికి వస్తావు" అనేది గురువు చెప్తాడు.

*◇*

*◇*

※ బాధ్యత ఉన్నటువంటి వ్యక్తి మామూలు వ్యక్తుల కంటే ఎక్కువ పనిచేస్తాడు.

※ కోట్లాను కోట్ల సంవత్సరాల ప్రణాళికున్న ప్రకృతిలో భాగంగా ఉన్నప్పుడు నువ్వు ఎంత పనిచెయ్యాలి?

*◇*

※ కష్టాలేం లేవు ప్రకృతిలో. పరిస్థితులు ఉన్నాయి.

-- ఆ పరిస్థితులు నీకు కష్టాలుగా అనిపించాయా, సుఖాలుగా అనిపించాయా అన్నది నీ మానసికస్థితి బట్టి ఉంటుంది. ఉన్నది మాత్రం పరిస్థితే.

*◇*

※ మీరు పరిస్థితులలోంచి బయట పడలేరు.

-- బయట పడేసేదెవరు? ప్రకృతే.

-- ఆ పరిస్థితులు కల్పించిందెవరు? ప్రకృతే.

-- ఎప్పుడు బయట పడేయాలో నిర్ణయించవలసినది ఎవరు? ప్రకృతి. బై చాన్స్ మీ నిర్ణయము, ప్రకృతి నిర్ణయము ఒకటే అయితే, "నేను!"

-- నువ్వేం చేయలేదు. జరిగిందేమిటి అంటే, "రైట్! వీడికి కావలసిన అనుభవం వచ్చేసింది, డోస్ బాగా పడింది. చాలులే!" అని ఆ క్షణంలో ప్రకృతి కూడా అనుకుంది.

*◇*

※ ప్రకృతిలోంచి నువ్వు బయటపడలేవు, యూ ఆర్ ఏ పార్ట్ ఆఫ్ నేచర్.

***నువ్వు ఏం చేయగలవు అంటే,***

అవగాహనతో జీవించి ఆనందంగా ఉండొచ్చు,
అవగాహన లేకుండా బాధపడుతూ ఉండొచ్చు.

-- నువ్వు బాధపడినా, ఆనందం ఉన్నా జరిగేది మాత్రం ప్రకృతి ఏది అనుకుంటుందో, అదే జరుగుతుంది.

*◇*

※ భర్తగా, భార్యగా, ఇవి నియతకర్మలు కావు. ఇవి సమాజము తన కోసం ఏర్పరచుకొన్న నియమాలు.

-- నియతమైన కర్మ లోపల్నుంచి ఉద్భవిస్తుంది.

*◇*

*◇*

※ మనం చేస్తోన్న అనేక పనులు ప్రాకృతికమైనవి కాదు.

※ ఉదాహరణకు మన ఆహారమే. ఆకలేసినప్పుడు మాత్రమే తినేవాళ్ళు మానవజాతిలో ఎంతమంది?

పిల్లలు అలా ఉంటారు. మీరు పెట్టండి వాళ్ళకి, తినరు. వాళ్ళు తినటంలేదు మొర్రో అని నా దగ్గరకి వస్తారు.

※ ఎంచేతంటే, మనలాగ వాడూ పాడైపోవాలి.

-- ఒక అర్నెల్లయినా వాడ్ని కాస్త నియతకర్మ చేసుకోనివ్వండి. పెద్దవాడయ్యాక ఎలాగూ తగలడతాడు.

*◇*

"ఎన్నాళ్ళు మాస్టారు ఈ బాధలు?"

మనం విత్తనాలు నాటినప్పుడు ఒకేసారి నాటినా, అన్నీ ఒకేసారి ఎదుగుతాయా? వేరు వేరుగా ఎదుగుతాయి. ఏ విత్తనానికి ఏ టైమ్ పడుతుందో నిర్ణయించేది ప్రకృతే.

※ ప్రకృతినే ఇక్కడ కూడా నిర్ణయించనివ్వండి.

*◇*

※ ప్రకృతి నిద్రపోదు. ఎప్పుడూ విపరీతమైనటువంటి శక్తులు ప్రకృతిలో కదలాడుతూవుంటాయి.

-- డైనమిక్ ఈక్విలిబ్రియం. అది సమతాస్థితే, కానీ తటస్థం కాదు, రియాక్టింగ్.

※ ప్రకృతి యొక్క శక్తి మన ద్వారా వెళ్ళాలి. మనమేం చేయకూడదు. ఆ టెక్నిక్ నేర్చుకోవాలి.

◇***◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 16
## కర్మ యోగము

1998, నవంబరు 1 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ ప్రకృతిలోని భాగం కాగలం తప్ప, జయించలేం
- ✧ కోరికలు తీర్చుకోవటం ఆధ్యాత్మికత అనే దుస్థితి
- ✧ ఋషులు ఆ ఎటర్నల్ ప్రిన్స్‌పుల్స్ పట్టుకున్నారు
- ✧ ప్రకృతి తనదైనటువంటి ఒక కార్యక్రమం
- ✧ ప్రకృతిని అధిగమించగలిగే విశిష్టమైన శక్తి
- ✧ ఆత్మబోధ - నమస్కారం - సంధ్యావందనం
- ✧ ఓంకారం - కంటిన్యూటీ ఆఫ్ కాన్షస్‌నెస్
- ✧ గాయత్రీ మంత్రము - 24 ప్రిన్స్‌పుల్స్
- ✧ శ్రీవిద్య - 15 నిత్యలు
- ✧ అనుగ్రహ మాలామంత్రము - సమర్పణ

---

✻✧✻

✷ యూ కెనాట్ కాంకర్ నేచర్.
యూ కెన్ బీ ఏ పార్ట్ ఆఫ్ నేచర్.

ప్రకృతిలోని భాగముగా ఉంటూ, ప్రకృతి యొక్క నియమాలను పూర్తిగా అర్థం చేసుకోగలిగి, ఆ నియమాలను మీరు రక్షిస్తారు. యూ ప్రొటెక్ట్ ద లాస్. ధారయతీతి ధర్మః.

✻✧✻

✷ మీరు ఆచరించేది, అది ఇట్ షుడ్ యూజ్‌ఫుల్ థ్రూ అవుట్ యువర్ లైఫ్. మన జీవితాలలోనే కాదు, ఇతర ప్రాణుల జీవితాలలో కూడా యూజ్ అవ్వాలి.

✻✧✻

✻✧✻

✷ ఆధ్యాత్మికత అంటే మన వ్యక్తిగతమైన కోరికలు తీర్చుకోవటము అనే దుస్థితికి మనం చేరుకున్నాం.

✷ నీ కోరికలు తీర్చుకోవటానికి ఆధ్యాత్మికత లేదు.

-- న్యూటన్ కోరిక తీర్చటానికి ఫిజిక్స్ ఏర్పడలేదు. ఐన్‌స్టీన్ యొక్క కోరిక తీర్చటానికి ఫిజిక్స్ ఏర్పడలేదు.

✷ ఋషులు కూడా అలాంటి వాళ్ళే. ఎటొచ్చీ వాళ్ళు ఆ ఎటర్నల్ ప్రిన్స్‌పుల్స్ పట్టుకున్నారు.

-- కానీ, ఆ ప్రిన్స్‌పుల్స్ మీ కోసం ఏర్పడలేదు, మానవ జాతి కోసం ఆ ప్రిన్స్‌పుల్స్ ఏర్పడలేదు.

✻✧✻

※✧※

* మీ కోసము ప్రకృతిలో ఏదీ లేదు.
ప్రకృతి తనదైనటువంటి ఒక కార్యక్రమం.

※✧※

* ప్రకృతిని అధిగమించగలిగే ఒక విశిష్టమైనటువంటి శక్తి ఉన్నది. ఇటీజ్ బియాండ్ టైమ్ అండ్ స్పేస్.
-- ఈ కాలచక్రభ్రమణము నుంచి బయటపడటానికి ప్రకృతే మనకి ఒక మార్గం ఇచ్చింది.
* ఈ ఇంద్రియాలకి శక్తి ఇచ్చినటువంటి మనస్సు, దాని వెనకాతల ఉన్న బుద్ధి, దాని వెనకాతల ఉన్న చిత్తము,
-- ఈ మూడింటిని దాటి ఐ, నేను అనే చేతనత్వము ఎక్కడ్నుంచి ఉద్భవిస్తోందో పట్టుకోగలిగితే, కచ్చితంగా ప్రకృతి యొక్క గందరగోళం నుంచి బయటపడతారు.
-- మీకు ఋషులు వాళ్ళు గురించి చెప్పుకుంటోన్న అతీంద్రియ శక్తులు వస్తాయి.

※✧※

* నీ కోరికలు తీర్చటానికి ప్రకృతి లేదు. నువ్వు ఉన్నా, లేకపోయినా ప్రకృతి ఉంటుంది.
-- ప్రకృతి నీ ద్వారా ఏమి చేయించదల్చుకున్నదో, అది మాత్రమే నువ్వు చేస్తే నువ్వు ఆనందిస్తావు.
-- ప్రకృతికి నువ్వు విరుద్ధంగా జీవిస్తే ఆనందించలేవు.
* కానీ, ఎడ్యుకేషన్ సిస్టమ్ దగ్గర్నుంచి మనం ఏర్పరచుకున్న నియమాలన్నీ ప్రకృతికి విరుద్ధంగానే ఉన్నాయి.

※✧※

* మన జీవితాలలో ప్రతీ చోటా బిట్వీన్ ఇమాజినేషన్ అండ్ యాక్చువాలిటీ క్లాష్ వస్తుంది.
-- మనం ఊహించినట్టు జరిగిపోతే దాన్ని సంకల్పసిద్ధి అంటాం. అలా జరగదు, లింక్ పోయింది.
-- మనం ఏ విధంగా అయితే ఊహిస్తున్నామో, ఆ పరిస్థితులు ఎందుకు ఏర్పడటం లేదు? గమనించండి.
-- అది ఆత్మబోధ! దిస్ ఎవేర్‌నెస్, ఇదీ సాధన!

※✧※

※✧※

జాగ్రదావస్థలో ఏమేమి చేయగలమో, అన్నీ చేసేశాం.
స్వప్నావస్థలో ఏం చేయాలి? తెలియదు.
సుషుప్తావస్థలో ఏం చేయాలి? తెలియదు.

* అంచేత టెక్నికల్‌గా మనము జీవితం యొక్క 1/3 నే అనుభవించగలుగుతున్నాం.
* ఆత్మబోధ, యోగసాధకుడు చేయాల్సింది ఏమిటంటే, ఓంకారాన్ని ఉచ్చారణ చేస్తున్నప్పుడు మిగతా రెండు జంక్షన్ పాయింట్స్‌ని కూడా పట్టుకోండి.

※✧※

* ఈ ఓంకారం యొక్క వివరణే గాయత్రీ మంత్రం.

అంచేత మూడుసార్లో, ఏడు సార్లో ఓంకారం చేసుకున్న తరవాత గాయత్రీ మంత్రాన్ని మనం స్మరిస్తాం.

* ***ఏమిటి గాయత్రీ మంత్రం యొక్క అంతరార్థం?***
-- మన శరీరంలో ఉన్న 24 ప్రిన్సిపుల్స్, తత్వాలను, నేను ఈ జాగ్రదావస్థకి వచ్చిన సుషుప్తావస్థలో ఉన్నటువంటి చైతన్యానికి అందజేస్తున్నాను!
-- 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 తన్మాత్రలు, 5 ప్రాణాలు, మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు. మొత్తం 24.
-- ఈ 24 మీకు జ్ఞప్తిలోకి రావాలి.

※✧※

* గాయత్రీ సూర్యవిద్య అయితే,
చంద్రవిద్యని శ్రీవిద్య అని చెప్పారు.
* పూర్ణిమ నుంచి అమావాస్య వరకు, అమావాస్య నుంచి పౌర్ణిమ వరకు కామేశ్వరీ దగ్గర నుంచి చిత్రా వరకు రకరకాలైన నిత్యలు, ఒకొక్క తిథికి ఒకొక్క నిత్య చెప్పబడివుంది. దాన్ని శ్రీవిద్య అనే పేరుతో,

క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

అనేటటువంటి పంచదశీ విద్యతో చేసుకుంటున్నాం.

※✧※

✱✧✱

✱ మన మనస్సు ఏం చేస్తోంది? బుద్ధి ఏం చేస్తోంది? చిత్తము ఏం చేస్తోంది? అహంకారం ఏం చేస్తోంది? అనేటటువంటి క్లియర్ కట్ డివిజన్ సాధకుడు ఆ రోజు తెలుసుకోగలగాలి.

✱ ఇదే "ఇంటెగ్రల్ యోగా" అనేటటువంటి పేరుతో సమాజానికి అందించబడింది.

✱✧✱

✱ ఆ పదహారు కళలు, అమావాస్య నుంచి పూర్ణిమ వరకు, పూర్ణిమ నుంచి అమావాస్య వరకు ఉండే సైక్లిక్ ప్రాసెసని ఎవడైతే మాస్టరీ చేయగలిగాడో, వాడు ప్రకృతిని అధిగమించేస్తాడు.

ఇందులో మత ప్రసక్తి ఎక్కడుంది?
ఇది యూనివర్సల్.

✱ 24 ఎసెన్స్‌లతో ఏర్పడిన ఈ శరీరము, మనస్సులో సూర్యుడు, చంద్రుడు యొక్క ఇంటరాక్షన్స్ వల్ల ఏర్పడే ఆ 16 తిథులలో ఏ విధంగా స్పందిస్తోంది అనేది ఇక్కడ అవగాహన చేసుకుంటున్నాం.

ఈ కాన్సెప్ట్‌తో ఇంకొక మూడు బీజమంత్రాలను కలుపుతాం. హ్రీం శ్రీం క్లీం

క్లీం - మహాకాళి.
శ్రీం - మహాలక్ష్మి.
హ్రీం - మహాసరస్వతి.

✱ ఎంత గొప్పవాడైనా 3 రకాలైనటువంటి యాక్టివిటీసే వాడు జాగృదావస్థలో చేయగలడు.

హ్రీం- క్రియేటివిటీ యాక్టివిటీ ఏదైనా చేయగలడు.

శ్రీం- లేకపోతే ఉన్నది నిలబెట్టుకోగలడు.

క్లీం- లేదు, ఉన్నది బాలేదు. దాన్ని కూలదోసేసి పడేసి మళ్ళా ఒక నూతనమైన నిర్మాణాన్ని చేపట్టగలడు.

దీనికి సింబాలిక్‌గా, గాయత్రీ మంత్రానికి, ఈ షోడశీ విద్యకి ఈ మూడు బీజమంత్రాలతో మనం లింక్ కలుపుకుంటాం.

✱✧✱

✱✧✱

✱ అనుగ్రహ మాలామంత్రం యూనివర్సల్ మంత్రం.

-- ఇది ఏ మతానికీ సంబంధించినది కాదు. మనిషి అన్న ప్రతీ ఒక్కరికి సంబంధించిన విశాలమైన కాన్సెప్ట్.

ఓం భూర్భువః స్వః
హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్
హ్రీం శ్రీం క్లీం
ఓం శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

ఇది ఒకసారి ఉచ్చారణ చేస్తాం. తర్వాత మంచం మీదే కూర్చుని కళ్ళు మూసుకుని సమర్పణ చేసుకోండి.

✱ ఒకొక్క ఇంద్రియాన్నీ తీసుకెళ్ళి భగవంతుడికి ఒక పూజా పుష్పంలాగ సమర్పించండి.

✱ కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు, తన్మాత్రలు, పంచ ప్రాణాలు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము భగవంతుడికి సమర్పణ చేయండి.

✱ ఇన్ దట్ టోటల్ సరెండర్ మంచం మీద నుంచి లేచి, ఇంక ఆ కాన్స్యస్‌నెస్ నిరంతరం ఉంచుకోండి.

-- ఇది కర్మయోగంలో చెప్పిన దానికి ప్రాక్టికల్ అప్రోచ్.

✧✱✱✱✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 17

## కర్మ యోగము

1998, నవంబరు 2 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- కంటిన్యూటీ ఆఫ్ కాన్షస్‌నెస్
- మొత్తం పరిణామక్రమాన్ని ఒకరోజులో జీవించ గలవా?
- నిద్రలో మీరు చాలా నేర్చుకోవచ్చు
- చావు అనేది ఒక పోస్ట్ హిప్నటిక్ సజెషన్
- చేతనత్వపు పరిణామక్రమంలో కాలగణనకు విశేష మైన ఉపయోగం లేదు
- సూక్ష్మజగత్తులో అన్ని ఫీల్డ్స్‌లోనూ గ్రో అవ్వవచ్చు
- స్పీడ్ అప్ ప్రొసెస్ నిద్రలో చేసుకోగలం
- శ్వాస యొక్క ఐదు రకాల డివిజన్స్ అనుభూతి
- మీరు తెచ్చుకోకపోతే రోగాలు రావు
- ఫాస్ట్ ఫార్వర్డ్‌తో గురు సాక్షాత్కారం

---

❖ ✧ ❖

రాత్రి ఏ ఎనిమిదిన్నరో, తొమ్మిదికో పడుకున్నాం. ప్రొద్దున్న నాలుగున్నరకో, ఐదుకో లేచాం.

❀ ఈ మధ్య కాలంలో మనం ఏమయ్యాం?

-- ఆ కంటిన్యూటీ ఆఫ్ కాన్షస్‌నెస్ సాధించటమే ఆధ్యాత్మికత అంటే. అదొక్కటే, ఇంకేం లేదు.

❖ ✧ ❖

❀ పాస్ట్, ప్రెజెంట్, ఫ్యూచర్, ఈ మూడూ కూడా కంబైన్ చేసేసుకుని, ఒక యూనిఫైడ్ కాన్షస్‌నెస్‌లో జీవించ టానికి వీలు ఉన్నది.

❖ ✧ ❖

❀ భగవద్గీత యొక్క మూడవ అధ్యాయం యొక్క సారాంశం మొత్తం చూసుకోదల్చుకుంటే,

-- నువ్వు నిద్రలేచావ్, పడుకోబోతున్నావ్. నిద్ర లేచేట ప్పుడు నువ్వు ఎలాంటి మానసికస్థితిలో ఉండాలి?

-- పడుకునేటప్పుడు ఏ మానసికస్థితిలో ఉండాలి?

❖ ✧ ❖

లో ఆధ్యాత్మికత ఒక విచిత్రమైనటువంటి ప్రాపొజిషన్ మన ముందు పెడుతుంది.

-- పరిణామక్రమం మొత్తం ఒక రోజులో జీవించలేవా?

❖ ✧ ❖

◈◇◈

❋ కర్మ యోగంలో ఇప్పుడు నేను చెప్పబోయేటటువంటి "తత్వబోధ" స్పిరిట్యువల్ సైకాలజీ యొక్క పరాకాష్ఠ

-- ఇది కొంచెం జాగ్రత్తగా అవగాహన చేసుకుంటే, అమృతత్వము, ఇమ్మోర్టాలిటీ ఈ ఫిజికల్ బోడీలోనే సంభవము! యూ నీడ్ నాట్ డై. నువ్వు చావవలసినటువంటి అవసరం లేదు అనేది అర్థమవుతుంది.

**ఎందుకు వాళ్ళు ఆ మాట చెప్తారు?**

చావు అనేది ఒక పోస్ట్ హిప్నటిక్ సజెషన్‌లాంటిది.

◈◇◈

రాత్రి ఒక పెద్ద కలగంటారు, నిద్రలేస్తారు. కానీ మహా అయితే 2, 3 నిమిషాలు గడిచి ఉంటుంది.

❋ సూక్ష్మజగత్తులోని ఈ అనుభవాల పరాకాష్ఠను మీరు ఉపయోగించుకోవచ్చు.

-- తత్వబోధలో పడుకునేటప్పుడు చేయవలసిన కర్మ యోగం ఇది. అప్పుడు నిద్ర పెద్ద సాధన అవుతుంది.

-- ఏదైనా ఒక అనుభవాల యొక్క ప్రావీణ్యతను మనం నిద్రలో సంపాదించుకోవచ్చు.

◈◇◈

❋ జాగ్రదావస్థలో మనం కొన్ని ఫీల్డ్స్‌లోనే ఎక్స్‌పర్ట్ కాగలం.

క్రికెట్ ఆడటంలో గవాస్కర్ ఎక్స్‌పర్ట్ అయితే, మిగతా విషయాల్లో ఎక్స్‌పర్ట్ కాకపోవచ్చు.

❋ కానీ సూక్ష్మజగత్తులో అన్ని ఫీల్డ్స్‌లోనూ గ్రో అవ్వొచ్చు.

◈◇◈

❋ నాలుగు నిమిషాల పాటు మీరు నిద్రపోగలిగితే, భౌతిక జగత్తులో పడినటువంటి మీ పరిశ్రమకి చాలు.

-- కానీ ప్రకృతి మిమ్మల్ని పడుకోమనేది 4 నిమిషాలు కాదు, యావరేజ్ మీద ఆరు గంటలు.

-- మిగతా 5 అవర్స్, 56 మినిట్స్ ఆ కంటిన్యూటీ ఆఫ్ కాన్స్యస్‌నెస్ పట్టుకోవటానికి మీరు ట్రై చేయాలి.

◈◇◈

నిద్రపోయే వాడి యొక్క బ్రెత్ చాలా లోతుగా ఉంటుంది, చాలా డీప్‌గా ఉంటుంది.

❋ నిద్ర బాగా పడితే ఆరోగ్యం అనే లక్షణం ఎందువల్ల అంటే, ఆ డీప్ బ్రెత్ వల్లే.

-- నిద్రలో ఎలా శ్వాస పీల్చుకుంటున్నారో అలాగే శ్వాస పీల్చుకోగలిగితే, నిద్ర యొక్క రిలాగ్జేషన్ ఎఫెక్ట్ మీరు నిద్ర పోకుండానే సంపాదించుకోగలుగుతారు.

◈◇◈

❋ భౌతిక శరీరాన్ని మనం మార్చలేం కాని, ప్రాణశక్తి ధారల్ని మనం చాలా సులభంగా మార్చేయొచ్చు.

-- నెక్స్ట్ డే మీరు ఏ స్థాయికి ఎదగాలనుకుంటున్నారో, దానికి కావలసిన 1% ప్రాణ, 25% ఉదాన, 70% అపాన, ఇలాగ ఆ ప్రాణశక్తిని మిక్స్ చేసుకోగలిగే స్థితి కూడా రాత్రి మీకు ఆ ఎవేర్‌నెస్‌తో ఏర్పడుతుంది.

◈◇◈

❋ జాగ్రదావస్థలో నువ్వు ముందుకు వెళ్ళలేవు. అందరికీ ఆ రోజు ఏ తిథి వార నక్షత్రాలు ఉంటాయో, మీకూ అవే ఉంటాయి. ఇంక మీరు స్పీడ్ అప్ చేసుకునే ప్రాసెస్‌లో రాత్రి మారగలరు.

**దీనికి ఋషులు ఇచ్చే గ్యారంటీ ఏమిటంటే,**

-- ఈ ప్రాసెస్‌ని జాగ్రత్తగా అర్థం చేసుకుంటే, రాత్రి పడుకున్న వ్యక్తి మళ్ళా నిద్రలేవడు. వాడు మారిపోతాడు.

◈◇◈

❋ మీరు చేయవలసినటువంటి పని ఎగ్గొట్టి, నేను ఇవల్యూషనరీ పరిణామక్రమంలో చాలా ముందుకి వెళ్ళిపోతున్నాను అనుకుంటే అది మీ అపోహ.

-- వెళ్ళలేరు.

**ఎంచేత?**

అదే టైమ్‌లో ఆ బాధ్యతను నిర్వర్తించవలసిన బాధ్యత కూడా మీదే. లేకపోతే నువ్వు అక్కడ ఉండవుగా!

◈◇◈

❖ ◇ ❖

రాత్రి పడుకుంటోన్నప్పుడు ప్రాణము యొక్క గమనాన్ని ఒక ఐదు నిమిషాల పాటు చేసుకున్నాక, నెక్స్ట్ ఏమిటంటే, ప్రొద్దున్న నిద్రలేచాక పడుకునేంత వరకు మనం అనేక రకాలైన కార్యక్రమాల్లో పాలుపంచుకుంటాం.

❋ వీళ్ళు అందరితోనూ నేను ఎలా ప్రవర్తించాను? నా బిహేవియర్ ఎలా ఉంది? ఆత్మవలె నేను ప్రవర్తించ గలిగానా? లేకపోతే ఒక సాధారణ మానవుడిలాగ ప్రవర్తించానా? మీరు రివ్యూ చేసుకోండి.

❋ ఎక్కడెక్కడ మీరు తప్పు చేశారు? ఎక్కడెక్కడ మీరు ఆత్మ వలె జీవించలేదు? డిలీట్ ఇట్.

❋ అక్కడ మళ్ళా మీరు ఏ విధమైన ఆలోచన పెట్టుకో దల్చుకున్నారో, ఆ విధమైనటువంటి ఆలోచన, నేను ఇలా ప్రవర్తించి ఉండవలసింది! అనేది పెట్టుకోండి.

❖ ◇ ❖

రాత్రి పడుకునేటప్పుడు ఈ తత్వబోధలో కూతురు పెళ్ళికాని, ఉద్యోగాలు కాని, ఏదైనా సాల్వ్ చేసుకోవచ్చు.

లీ అక్కడ టైమ్ చాలా ఫాస్ట్‌గా మూవ్ అవుతుంది. డోన్ట్ థింగ్ ఇటీజ్ ఏ సింపుల్ ఎక్సర్‌సైజ్.

❋ హెల్త్ బాగో లేనివాళ్ళకి మనం వాళ్ళ బదులు చెయ్యొచ్చు. ఎలా చేస్తాం?

❋ ఆ బాధ గురించి మనం ఆలోచించం. ఆరోగ్యంగా ఉన్నప్పుడు వాళ్ళు ఎలా ఉండేవారో మనకు తెలుసు కదా! వాళ్ళు అలాగే ఉన్నారు అని ఊహించుకోండి.

మిరకిల్ క్యూర్స్ అలా జరుగుతాయి.

❖ ◇ ❖

❋ రివైండింగ్ ప్రోసెస్‌లో ఏ విధంగా అయితే స్థిత ప్రజ్ఞత్వం లేకపోయిన స్థితులలో స్థితప్రజ్ఞుడిగా నేను ఇలా జీవించి ఉండాల్సింది అన్న పాయింట్స్ మనం పట్టుకున్నామో, అదే విధంగా మన జీవితాన్ని ఫాస్ట్ ఫార్వడ్ చేస్తే, మన గురువు యొక్క సాక్షాత్కారం కూడా మనకి లభిస్తుంది.

❖ ◇ ❖

❖ ◇ ❖

రాత్రి రీవైండ్ చేసుకుంటూ అలా ముందుకి వచ్చి ప్రొద్దున్న ఓంకారంతో నేను నిద్రలేచాను అన్నంత వరకు వచ్చాక అక్కడ ఆగిపోండి.

ఇప్పుడు ఫాస్ట్ ఫార్వడ్! మీ యొక్క గురువు యొక్క స్వరూపాన్ని ఊహించుకోండి.

ఆయన్ని ఎప్పుడో భవిష్యత్‌లో కలుస్తాం. కానీ నిద్రా స్థితిలో టైమ్ సెన్స్ లేదని చెప్పుకున్నాం కదా! అంచేత,

❋ ఆయన్ని కలిశాం! ఇంక సమర్పణ.

-- "నీ దగ్గరకి రావటానికి ఈ గందరగోళం అంతా నేను పడుతున్నాను. ఎలా తీసుకెళతావు నీ దగ్గరకి? ఏ విధంగా అయినా నన్ను లాక్కో! ఐయామ్ రెడీ!" అనే మానసిక సమర్పణ చేసుకొంటూ నిద్రపోండి.

నెక్స్ట్ డే, ఆ నెక్స్ట్ డే, ఆ నెక్స్ట్ డే మీ పరిస్థితులు ఎంత అద్భుతంగా మారతాయో చూడండి.

❖ ◇ ❖


ఇది మొత్తం కర్మయోగంలో నిత్యజీవితంలో కర్మ ఎలాగ చేసుకోవాలి అనే ప్రొసెస్.

◇ ప్రొద్దున్న లేచినప్పుడు ఓంకారము, అనుగ్రహ మాలా మంత్రము

◇ రాత్రి పడుకునేటప్పుడు పంచ ప్రాణాల మీద దృష్టి, అనపానసతి యోగము. లేకపోతే రీవైండింగ్ ప్రొసెస్,

◇ ఫాస్ట్ ఫార్వడ్.

◇ ❖ ❖ ❖ ◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 18
# కర్మ యోగము

1998, నవంబరు 4 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- బాధ్యత మీ మీద ఉంచుకోకండి
- మీరు సమస్యని ఫేస్ చెయ్యాల్సిందే
- శాంతికి, సుఖానికీ చాలా తేడా ఉంది
- కోరుకోవటానికి కూడా స్థాయి ఉండాలి
- మీరు చేసుకుంటూపోతే సవ్యమైన మార్గదర్శనం ప్రకృతే ఇస్తుంది
- కష్టంలో ఉన్న సుఖాన్ని గమనించండి
- ధర్మం మారదు. ధర్మాచరణ మారుతుంది
- మీ ఆచరణని ప్రమాణంగా చూపిస్తున్నారా?
- మీరు నమ్మిన సిద్ధాంతాలు మీ ఆచరణలోకి వస్తే ఆ క్షణంలో మీరు మహాత్ములే
- బుద్ధి భేదాలు తీసుకురాకండి

---

❋✧❋

✣ అన్ని రకరకాలైన సమస్యలకు భగవద్గీత ఇచ్చే ఒక అద్భుతమైన మార్గం ఉంది. ఆ మార్గాన్ని మీరు ఆచరిస్తే, ఈ క్షణంలోనే మీకు దుఃఖం ఉండదు.

బాధ్యత మీ మీద ఉంచుకోకండి.

యోగక్షేమం వహామ్యహం, ఈ ప్రపంచం యొక్క ప్రెసిడెంట్ చెప్పినటువంటి మాటలు ఇవి.

"యోగము" అంటే మీకు రాబోయే లాభాలకి, "క్షేమము" మీ దగ్గర ఆల్‌రెడీ ఉన్న సుఖ, సంతోషాలకీ కూడా బాధ్యత ఆయనది. కానీ ఎప్పుడు ఆయనది బాధ్యత?

❋✧❋

❋✧❋

*తప్పు ఎక్కడ జరుగుతోంది?*

మీరు బాధ్యత నుంచి పారిపోతున్నారు.

✣ మీరు సమస్య నుంచి పారిపోతే, ఆ ప్రెసిడెంట్ మాత్రం ఏం చేయగలడు?

అనన్య చింత! మీకెందుకు బాధ?

ఏం బాధో చూసుకొనేవాడు, వాడు.

✣ కానీ కార్యక్రమాలు చెయ్యాల్సిందే. యోగక్షేమం వహామ్యహం అన్నాడు కనుక నేను ఫుట్‌బాల్ ఆడుకుంటూ కూర్చుంటాను ఎలా?

❋✧❋

✤ మనం మోహాన్ని ప్రేమ అనుకుంటున్నాం.

నిజంగా ప్రేమించటం అనేది
మనకి ఇంకా చేతకాదు.

శ్రీ ఎంత అద్భుతమైనటువంటి సిద్ధాంతాలు, మంత్రాలు మీకు అందజేసినా, ఈ బ్యాక్ గ్రౌండ్ లేకపోతే, ఆ మంత్రాలు, ఆ యజ్ఞాలు మీకు ఉపయోగపడవు.

✤ ఏది తప్పో, అది ధర్మం పేరిట చెలామణీ అవుతోంది.

"పూజలు చేశాను కనుక నాకు ఈ సుఖాలు వచ్చాయి!"

✤ తప్పు! పూజలు చెయ్యటం వల్ల సుఖాలు రావు. శాంతి వస్తుంది. శాంతికి, సుఖానికి చాలా తేడా ఉంది.

ఒక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, ఒక మల్టీ మిలియనీరు, చాలా సుఖాల్లో ఉండొచ్చు. కానీ, ఒక అడుక్కుతినేవాడికి ఉన్న మానసికశాంతి వాడికి లేకపోవచ్చు.

✤ మనం పుట్టాము అంటే, చచ్చిపోయేంత వరకు బ్రతికించే బాధ్యత మనల్ని పుట్టించిన వాడిదే. ఎలా జరుగుతుంది అని మీరేం కంగారు పడక్కర్లేదు.

కానీ మానవులు వాళ్ళ జీవితాన్ని మొత్తం గందరగోళం చేసుకుని పెట్టారు.

*దీని లోంచి బయట పడే మార్గం ఏమిటి?*

సరెండర్, సరెండర్, సరెండర్! సమర్పణ.

✤ నేను నిన్ను ఏమీ కోరను అనటంలో ఉన్నటువంటి ఉద్దేశ్యం ఏమిటంటే, పరమ స్వార్థం.

✤ ఏమి ఇవ్వాలి అనే భారం భగవంతుడి నెత్తి మీద పెడుతున్నాం. మన నెత్తి మీద పెట్టుకోవటం లేదు.

-- మన అడిగేది ఇచ్చేయటం గురువులకి, భగవంతుడికి చాలా తేలిక. మనకి ఏది మంచిదో ఇవ్వాలంటే, చచ్చారే వాళ్ళు.

✤ భగవంతుడి యొక్క కార్యక్రమం చేయటానికి మీకు తెలియాల్సిన పనిలేదు. మీరు చేసుకుంటూ పోతూ వుంటే, సవ్యమైన మార్గదర్శనం ప్రకృతే ఇస్తుంది.

సీతాన్వేషణలో హనుమంతుడికీ అలాగే ఇచ్చింది.

-- కానీ మీరు మొదలెట్టకుండా ఇంట్లోనే కూర్చుని సీతను వెతుకుతాను అంటే? కుదరదు.

శ్రీ మళ్ళీ మళ్ళీ రిపీటెడ్‌గా భగవద్గీత మీకు ఇచ్చే సందేశం ఏమిటంటే, మీరు ఉన్నటువంటి స్థితులలో మార్పు మీరు కోరుకోకండి. దటీజ్ ద బెస్ట్ పాజిబుల్ ప్లేస్.

-- మీ యొక్క కర్మ, ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని ప్రాణుల కర్మ కంప్యూటరైజ్ చేసి, మాగ్జిమమ్ బెనిఫిట్ ఎక్కడ వస్తుందో, అక్కడ పడేస్తుంది మిమ్మల్ని ప్రకృతి.

-- అంచేత పరిస్థితుల్ని మార్చటానికి ప్రయత్నించకండి. అందువల్ల మనకి దుఃఖాలు వస్తున్నాయి.

✤ మీకు వచ్చిన కష్టాలలో ఏ సుఖాన్ని భగవంతుడు అందులో దాచాడో! అది గమనించుకోం.

-- ఈ కష్టం వద్దు అని కళ్ళు మూసేసుకున్నప్పుడు ఆ కష్టంలో ఉన్నటువంటి సుఖం మీకు అర్థం కాదు.

-- బ్లెస్సింగ్ ఇన్ డిస్‌గ్రేస్ అంటువుంటామే, ఆ కష్టంలో ఏదో వరదానం ఉంది. ఎక్కడికో మిమ్మల్ని అది తీసుకెళుతుంది. దాన్ని గమనించుకోండి.

✤ పరిస్థితులు మారుతూవున్నప్పుడు ధర్మాచరణ కూడా మారుతూవుంటుంది. ధర్మం మారదు. ఆ ధర్మం వైపు వెళ్ళటానికి మీరు తీసుకునే స్టెప్స్ మారతాయి.

✤ ఆ మార్పు చెప్పటానికి అనేక మంది మహనీయులు ఆ దేశకాల పరిస్థితుల్లో పుట్టి, మీరు ఇలా జీవించండి అని చెప్పినప్పుడు అది ఆచరించం. వాళ్ళు చచ్చిపోయాక వాళ్ళకి గుడులు కట్టి హారతి ఇస్తూవుంటాం.

❋✧❋

✤ మన జీవితం మనం నమ్మిన సిద్ధాంతానికి ప్రమాణం గా ఉన్నదా?

-- భగవంతుడు మనల్ని ఎక్కడ ఉంచాడో అది కరెక్ట్, ఈ సృష్టి భగవంతుడి సృష్టే అని నమ్మకం ఉంటే,

-- ఇంకెందుకు గాబరా? ఇంకెందుకు ఆవేదన?

❋✧❋

శ్రీ మీరు నమ్మినటువంటి సిద్ధాంతాలు మీ ఆచరణలోకి వస్తే ఆ క్షణంలో మీరు మహాత్ములే.

-- ఆ క్షణంలో మీరు ఋషులే.

❋✧❋

త్రిషు లోకేషు కించన – మన లక్ష్యం మళ్ళా మనం మర్చి పోతామేమో! ఆధ్యాత్మిక సాధకులుగా మనకి మన యొక్క పూర్వ జన్మలు తెలియాలి, మన యొక్క భవిష్యత్ జన్మలు తెలియాలి.

*నేను గ్యారంటీగా నా అనుభవంతో చెప్తున్నాను,*

✤ అనపానసతి యోగం చేసుకుంటూ మీకు వచ్చిన కలల్ని మీరు రికార్డ్ చేసుకుంటూవుంటే, ఏడవ నెల లోపలే మీకు మీ పాస్ట్ లైఫ్‌లు తెలుస్తాయి.

❋✧❋

శ్రీ దయచేసి, మీరు మీ ఇంట్లో వాళ్ళని ఇలా జీవించ మని చెప్పకండి. మీరు జీవించండి.

-- మీరు ప్రమాణంగా జీవించగలిగితే మీ యొక్క శాంతి, ఆనందం వాళ్ళని ఆ విధంగా జీవించేటట్టు చేస్తుంది.

❋✧❋

✤ ఆధ్యాత్మికతకి టెస్ట్ ఏమిటంటే, సాధకుడు సాధకుడిగా కనిపించకపోతే వాడు కరెక్ట్‌గా జీవిస్తున్నాడు.

-- అలాగ అద్భుతమైన తండ్రిగా, తల్లిగా మీరు మీ పాత్ర జీవిస్తే, సాధకులుగా కనిపించరు. మీ అంత మోహ బంధాల్లో ఇరుక్కున్న వాళ్ళు ఎవ్వరూ కనిపించరు.

ఎంచేత? బాధ్యత నిర్వర్తిస్తోన్న వ్యక్తి మామూలు వ్యక్తులకంటే ఎక్కువ తాపత్రయపడతాడు.

❋✧❋

❋✧❋

శ్రీ దయచేసి ఇతరులకి ఉచిత సలహాలు ఇవ్వకండి. మిమ్మల్ని అడిగినా ఇవ్వకండి.

✤ ఆధ్యాత్మిక జగత్తులో, భారతీయ సంస్కృతిలో ముగ్గురికి మాత్రమే సలహాలు ఇచ్చే హక్కు ఉంది. మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ.

శ్రీ మీ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల్ని మార్చే హక్కు కూడా మీకు లేదు. వాళ్ళకి చెప్పకూడదు.

✤ మీ నిత్యజీవితంలో ఆ సర్వజ్ఞత్వం, ఆ సర్వవ్యాప కత్వం, ఆ సర్వసమర్థత రానంత వరకు ప్రక్కవాళ్ళని మీరు ఇబ్బంది పెట్టకండి.

-- ఎవరి స్థాయికి తగ్గట్టు వాళ్ళకి ఎప్పటికప్పుడు అందిం చగలిగే నేర్పు గురువులకి భలేగా ఉంటుంది.

❋✧❋

✤ మీరు మీ నిత్యజీవితంలో మామూలు వ్యక్తి ఏ విధం గా తాపత్రయపడతాడో, అన్ని విధాలుగా తాపత్రయ పడుతూ, మీరు వాళ్ళకి ఆదర్శం అవ్వాలి.

-- జీవించటం అంటే బాధ్యతగా అలా జీవించాలి అనే పేరు మీరు తెచ్చుకోవాలి.

*ఎంచేతంటే,*

శ్రీ మీకు ఆసక్తి లేనప్పుడు, మీకు ఏదైనా ఒకటే అయిన ప్పుడు, పదిమందీ ఆనందించేదే చెయ్యండి.

✧❋❋❋✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 19
## కర్మ యోగము

1998, నవంబరు 5 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ప్రక్కవాళ్లను డిస్టర్బ్ చేయకండి
- ప్రయత్నలోపం లేకపోయాక అడగండి
- వాటంతట అవి జరగాలంటే నాలెడ్జ్ పెంచుకోవాలి
- చెప్పిందే చెప్పటం లేదు, చెప్పే వ్యూ పాయింట్‌లో తేడా ఉంది
- భగవంతుడా! నీ కోరిక ఏమిటో చెప్పు!
- రాబోయే రెండు క్రొత్త డిస్కవరీలు
- సైంటిఫిక్ డిస్కవరీలు ప్రకృతి మోటివేషనే
- మోహం కూడా ప్రకృతి యొక్క వరదానమే
- మనకి రాని వైరాగ్యం మన పిల్లలకి వస్తుందా?
- పునర్జన్మ - ప్రారబ్ధకర్మ

---

☆ మీరు పూర్తిగా అవగాహన చేసుకుని ఈ విధంగా కర్మ చేయుట చాలా మంచిది అని మీకు తెలిసినా, <u>అది మీ వరకూ మాత్రమే పరిమితి అవ్వాలి తప్ప, ఇంకొకళ్ళను డిస్టర్బ్ చేయకండి.</u>

☆ ఎవరి పరిణామక్రమంలో, ఎవరి ఇవల్యూషనరీ ఫేజెస్‌లో, ఎవరు ఏ విధమైనటువంటి అవగాహనతో ముందుకు వెళ్ళదల్చుకుంటారో, అలా వెళతారు.

*మం చెప్పాలా, అక్కర్లేదా?*

మీరు ఏం చెప్తున్నారో మీ ఆచరణే చెప్తుంది.

☆ మానవ శరీరధారి అయినటువంటి ప్రతీ వ్యక్తీ కూడా ఎప్పుడో అప్పుడు, ఇవాళో, రేపో, కోట్ల కోట్ల సంవత్సరాల తరవాతో, సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు, సర్వవ్యాపి అవుతాడు. అది గ్యారంటీ!

-- ఆ స్థితి పొందినటువంటి వ్యక్తులు ఎక్కడ ఎక్కడ కనిపించినా వాళ్ళని మనం గురువులు అన్నాం.

*కానీ ఒకటి గుర్తుంచుకోండి,*

గురువు ఒక వ్యక్తి కాదు.

ఆ మూడు లక్షణాలూ కలిగినటువంటి చేతనత్వము.

❖✧❖

నువ్వే అంతా చేసేయ్ అన్నప్పుడు ఒక విషయంలో మాత్రం అతన్ని చేయమనం.

పొలం ఉంది, భూమి గురువు దున్నాలి.
విత్తనాలు గురువు తీసుకురావాలి.
నాటటం గురువు నాటాలి.
నీళ్ళు, ఎరువులు వెయ్యటం, గురువు చెయ్యాలి.
కోసి, ఇంటికి తీసుకురావటం, గురువు చెయ్యాలి.

తినటం? ____

❖✧❖

జుట్టు పెరుగుతూనే ఉంటుంది. బ్లడ్ సర్క్యులేషన్ జరుగుతూనే ఉంది. ఆహారం అరుగుతూనే ఉంటుంది.

☆ ఇవన్నీ వాటంతట అవి ఎలా జరుగుతున్నాయో, మన బాధ్యతలు కూడా అంత మెకానికల్‌గా చేయగలిగే ఓర్పు నేర్పు తీసుకురావటమే యోగము.

యోగః కర్మసు కౌశలమ్.

☆ కానీ వాటంతట అవి జరగాలి అంటే మనం జ్ఞానాన్ని పెంచుకోవాలి. జ్ఞానం ఎక్కువైన కొద్దీ మెకానికల్ సిస్టమ్స్ ఎక్కువ అవుతాయి.

❖✧❖

***మనకి ఏమనిపిస్తుంది అంటే,***

భగవద్గీతలో రిపీటెడ్‌గా చెప్పిందే మళ్ళీ చెప్తున్నాడని.

☆ చెప్పిందే చెప్పటం లేదు.
చెప్పేటటువంటి వ్యూ పాయింట్‌లో తేడా ఉంది.

❖✧❖

☆ భగవద్గీతలో ఉన్న రహస్యాలనుకాని మీరు ఎవరితో పడితే వాళ్ళతో డిస్కస్ చెయ్యొద్దు అంటాడు.

-- ఈ విధంగా మా జీవితాలను మార్చుకుంటాము అనుకునే స్థితప్రజ్ఞత్వం ఉన్న వాళ్ళకి తప్ప, అది లేనివాళ్ళు భగవద్గీత చదువుకోవటం, కమెంట్రీస్ చెయ్యటం వల్ల వచ్చే గందరగోళాలు చాలా ఉంటాయి.

❖✧❖

❖✧❖

☆ మనుష్యుల్ని అడగటం బదులు భగవంతుడ్ని అడుక్కోవటం ఈజీ అనుకుంటున్నారు. అంతకంటే ఇంకేం లేదు. అడుక్కునే వారి సంఖ్య పెరిగింది తప్ప, భక్తుల సంఖ్య పెరగలేదు.

***భక్తుడు ఎలాంటి వాడు అవుతాడు?***

"భగవంతుడా నీ కోరిక ఏమిటి?" అని అడిగేవాడు.

సూఫీయిజమ్‌లో ఒక స్టేట్‌మెంట్ ఉంది.

భగవంతుడే స్వయంగా నీ దగ్గరకి వచ్చి "ఇంతకీ నన్ను ఏం చెయ్యమంటావు?" అని అడగాలట.

గీత యొక్క సారాంశం అది.

❖✧❖

రాబోయే రెండు మూడు సంవత్సరాలలో రెండు రకాలైన డిస్కవరీస్ రాబోతున్నాయి. ఒకటేమిటీ అంటే,

కాషాయ రంగుని ఉపయోగించుకోవటం.

***ఇంకొక డిస్కవరీ ఏమిటి?***

శరీరాన్ని వదిలేసినా కూడా మనిషి చావడు.

☆ మిగతా వాళ్ళతో ఇప్పుడు మనం ఎలాగయితే టెలిఫోన్ చేసి మాట్లాడుకుంటున్నామో, మీరు మీ యొక్క తాత ముత్తాతలతో టెలిఫోన్ చేసి మాట్లాడుకోవచ్చు.

☆ అలాంటి పరిస్థితి ఈ రెండు మూడు సంవత్సరాలలో రావచ్చు అని వాళ్ళు 5000 సంవత్సరాల క్రిందట చెప్పేశాక, రేపు అది జరిగితే ఇంతకీ అది ఆ సైంటిస్ట్ గొప్పా, ప్రకృతి గొప్పా? ప్రకృతి గొప్ప.

❖✧❖

మన పిల్లలు యొక్క భవితవ్యం మనం మార్చగలము అని నిజం నమ్ముతున్నారా మీరు?

మరి అలాంటప్పుడు వాళ్ళని గాలికి వదిలేద్దామా?

☆ వదిలేస్తే వాళ్ళ అదృష్టవశాస్తూ వాళ్ళు గ్రో అవుతారు. కానీ, బాధ్యతలు విస్మరించారు కనుక భవిష్యత్తులో మీరు చాలా ప్రమాదంలో చిక్కుకుంటారు.

❖✧❖

✣◇✣

☆ పది వేల సంవత్సరాల ముందరే ఫలానా తారీఖున ఈ విధమైనటువంటి సైంటిఫిక్ డిస్కవరీ వస్తుంది అని చెప్పగలిగితే, దాని అర్థం ఏమిటి?

-- సైంటిస్ట్ యొక్క సైంటిఫిక్ డిస్కవరీ కూడా ప్రకృతి యొక్క వరదానమే, మోటివేషనే. ప్రకృతి ఆ విధమైన మోటివేషను, పరిస్థితులు కల్పించకపోతే, సైంటిస్ట్ ఆ విధమైన విజ్ఞానాన్ని మనకి అందించలేడు.

✣◇✣

☆ ప్రకృతి యొక్క గుణాలు బట్టి అవి అలా జరుగుతూ వున్నప్పుడు, ఉప్పు ఉప్పగానే ఉండాలి.
ఉప్పు యొక్క ధర్మాన్ని పోగొట్టుకోకూడదు.

శ్రీ నువ్వు ఏ జాతిలో, మతంలో, ఏ వర్గంలో పుట్టావో, ఆ వర్గానికి సంబంధించిన ప్రతీ పనినీ దానిలో మోహితులై చేసేవాళ్ళకంటే ఎక్కువ గొప్పగా చెయ్యాలి.

✣◇✣

ఇంత చేస్తున్నాను, అంత చేస్తున్నాను అని ఎగురుతాడు, చేస్తాడు అంతాను. అంతా బాగానే ఉంది. కానీ ఇన్ ద ఫైనల్ ఎనాలసిస్, జరిగింది ఏంటిట?

***వాడు ఏడి అంటే,***

<u>వాడి ఫోటో ఉంటుంది.</u> అంతేగా!

ఇది అర్థమయితే వాడు అంత కష్టపడడు. కానీ ఎదురుగుండానే అది జరుగుతోంది.

✣◇✣

నువ్వు చనిపోతావు అన్నది గ్యారంటీ అయినప్పుడు ఈ గందరగోళం అంతా ఎందుకు అనే ఒక సింపుల్ కామన్‌సెన్స్! అదే ఇడియసీ అన్నాడు. అల్ప బుద్ధిత్వం. నీకు అర్థమయ్యాక దాన్ని ఆచరించకపోతే అంతేకదా!

☆ కానీ ఇక్కడ చేయవలసిన పనులకి వేరే ఉద్దేశ్యం ఏదో ఉంది ప్రకృతికి. అది జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

-- "ప్రకృతిలో అవగాహన చేసుకోవలసింది ఏమీ లేదు!" అని మళ్ళా ఆ మూర్ఖత్వంలోకి వెళ్ళకండి.

✣◇✣

✣◇✣

దేనికి ప్రాముఖ్యత ఇవ్వాలి జీవితంలో?
అసలు ఈ జీవితం మనకి ఎందుకొచ్చింది?

ఆ ప్రశ్నకి జవాబు చెప్పే ఎడ్యుకేషనే లేదు ఎక్కడా.

✣◇✣

ఫ్యూచర్ బర్త్స్ తెలుసుకోవటం చాలా కష్టం.

☆ కానీ ఇది వరకు పొందిన జీవితాలు తెలుసుకోవటం కష్టంకాదు. ఎంచేతంటే, అవి నీ పూర్వజన్మలు. నీ యొక్క మెమరీనే ఇంకొంచెం డీపెన్ చేసుకోవాలి.

✣◇✣

మనం ఇది వరకు చేసుకున్నటువంటి కర్మలు వల్ల ఈ మానవశరీరాన్ని, ఈ పరిస్థితుల్ని పొందాం.

☆ ఏ కర్మలు వల్ల పొందాం అనేది తెలిస్తే తప్ప మీరు దీన్ని మార్చుకోలేరు.

✣◇✣

శ్రీ కుటుంబంలో ఈ ప్రారబ్ధకర్మల్ని జాగ్రత్తగా మీరు గమనించుకోండి. ఇవ్వవలసి ఉన్నది ఇచ్చేయండి. తీసుకోవలసి ఉన్నది తీసేసుకోండి.

-- మనం ఇక్కడ షరతులు పెట్టుకుని కూర్చున్నాం. కుటుంబంలో వచ్చే అనేక సమస్యలకి ఇవే కారణం.

-- మీరు ఇవ్వనన్నా ఏదో విధంగా వెళ్ళిపోతుంది. మీ అంతట మీరు ఆనందంగా ఇచ్చేస్తే, చాలా మంచిది.

◇✣✣✣◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 20
## కర్మ యోగము

1998, నవంబరు 6 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- భగవద్గీత ఒక జీవిత విధానం
- మనిషి స్వతహాగా ఆ యోగస్థితిలో ఉండలేడు
- పరిస్థితులు అలాగే ఉంటాయి. చూసే దృష్టికోణం మారుతుంది
- ప్రకృతిని కొల్లగొట్టటానికి నీకు ఏం హక్కు ఉంది?
- మనల్ని భరించటం అంటే వ్యక్తికి పెద్ద సాహసం!
- హేతువాదాలు ఆధ్యాత్మికతలో పనికిరావు
- భగవంతుడి అనుగ్రహం కావాలంటే మీ జీవితం మొత్తం ఇచ్చేయాలి
- శ్రద్ధ అనేది గుడ్డి నమ్మకం కాదు
- నువ్వు నేర్చుకోని సమస్యలు ప్రకృతిలో రావు
- కోరికలు వచ్చేది అసూయ వల్లే

☆✧☆

భగవద్గీత ఒక జీవిత విధానము.

అది సన్యాసులకు మాత్రమే సంబంధించినది కాదు.

✡ అప్పుడే పుట్టిన పిల్లవాడు దగ్గర్నుంచి, ఏ దేశకాల పరిస్థితులలో అయినా, ఏ విధమైన వ్యక్తి అయినా, మానవశరీరధారి అయితే చాలు, భగవద్గీత సాధనా విధానాన్ని ఉపయోగించుకోవచ్చు.

అది ఒక యోగసాధన.

✡ మీరు ఏ విధమైన మతావలంబులు అయినా, ఈ యోగవిద్యను అభ్యసించటానికి అడ్డు రాదు.

☆✧☆

☆✧☆

✡ యోగము అనేది మానసికస్థితి అని గుర్తుంచుకోండి.

మనిషి స్వతహాగా ఆ యోగస్థితిలో ఉండలేడు.

అంచేత ఆ యోగస్థితిని నిలబెట్టటానికి కావలసిన ఆధారాలు వాడికి అవసరం అవుతాయి.

ఆ ఆధారాలను మనం "సాధనలు" అంటున్నాం.

✡ అంచేత మీరు ఏం సాధనలు చేస్తున్నారో, ఆ సాధనలు ఈ భగవద్గీత యొక్క యోగవిద్యను అభ్యసించటానికి అడ్డు రావు. హెల్ప్ చేస్తాయి.

☆✧☆

☆✧☆

"కళ్ళు మూసుకుని కూర్చున్నాను మాస్టారు! నేను యోగంలోనే ఉన్నాను, నాకు బాహ్యస్మృతులు లేవు."

అది యోగము కాదు, అది ధ్యానము.

మనం ప్రాక్టీస్ చేసేది యోగము కాదు, ధ్యానము.

✡ నిత్యజీవితంలో మనం ఎదుర్కొంటూవున్న సమస్యల్ని తట్టుకోవటానికి కావలసినటువంటి మానసిక శక్తి మనకి ధ్యానస్థితిలో వస్తుంది.

**మరి యోగస్థితిలో?**

అసలు పరిస్థితులు మారిపోతాయి.

పరిస్థితులు ఎలాగున్నాయో అలాగే ఉంటాయి.

చూసేటటువంటి దృష్టి మారుతుంది.

☆✧☆

✡ ఆ సూర్యుడు ఉదయించినప్పుడు, మన చేతనత్వానికి ఆధారభూతమైనటువంటి ఒక అద్భుతమైన గోళము ప్రతీ రోజూ ఉదయించినప్పుడు మరి మీలో ఏం మార్పు వస్తోంది? మీరు గమనించటం లేదు.

**అంటే మీకు ఎలా ఉందది?**

ఒక ఎలక్ట్రిక్ లైట్ వెలిగితే మీరు ఎంత విలువ ఇస్తున్నారో, సూర్యోదయానికి కూడా అంతే విలువ ఇచ్చారు.

✡ ఆ అద్భుతమైనటువంటి మార్పు కనుక మీరు గమనిస్తే, ఆ రోజే మీకు యోగస్థితి వచ్చేయవచ్చు.

☆✧☆

శ్రీ ఎంత అద్భుతమైనటువంటి ప్రక్రియలు మన చుట్టుప్రక్కల జరుగుతున్నాయో గమనించుకోండి.

ఒక మామిడి టెంకను నాటితే, తరవాత తరవాత దానిలోంచి ఎన్ని మామిడి వృక్షాలు వస్తాయని మీ ఉద్దేశ్యం?

✡ అంటే కేవలము ఒక చిన్న విత్తనంలోంచి అనంతమైన వృక్ష సముదాయము నిద్రలేస్తోందికదా!

-- మరి ఆ శక్తిని మీరు ఎప్పుడైనా గమనించారా? ప్రకృతిలో మీ ముందే జరుగుతోందికదా!

☆✧☆

☆✧☆

✡ మన స్వార్థం కోసం పృథ్విని మనం ఎంత నిర్లక్ష్యంగా ఉపయోగించుకుంటున్నాం?

ఇనుము ఎక్కడైనా ఉంటే పీకేయ్, త్రవ్వేసేయ్ దాన్ని.

పెట్రోలు! త్రవ్వేసేయ్.

బొగ్గు! త్రవ్వేసేయ్.

చెట్లు! కొట్టేసేయ్.

నీకు ఏం తక్కువుంది?

☆✧☆

✡ పరిణామక్రమంలో పృథ్వి తన శరీరం యొక్క ఉపరితలం మీద మనం జీవించటానికి పెర్మిషన్ ఇచ్చింది. పృథ్వే పెర్మిషన్ ఇవ్వకపోతే మన ఉనికి లేదు.

✡ అనంతమైనటువంటి పరిణామక్రమంలో, విశాలమైనటువంటి విశ్వంలో మానవుడులాంటి వాడిని భరించటానికి సాహసం చూపించింది పృథ్వి.

-- మనల్ని భరించటం అంటే పెద్ద సాహసం. అది మామూలు భరింపు కాదది.

☆✧☆

✡ మనది కాని క్షేత్రంలో పృథ్వి ఇచ్చే ఆహారాన్ని తింటూ, పరిణామక్రమంలో నీ ఇవల్యూషనరీ క్రమాన్ని నువ్వు చూసుకో నాయనా! అంటే,

-- ఇక్కడ ఫ్యాక్టరీలు పెట్టుకొని సిమెంట్ తయారుచేసి, ఇనుము తయారుచేసి, చెట్లను కొట్టేసి, పెట్రోల్‌ని లాగేసి, "మేం చాలా తెలివైన వాళ్ళం!"

అసలు ఇదంతా నీకు ఎందుకయ్యా?

ఎందుకంటే, మహా అయితే వాడు ఎన్నేళ్ళు బ్రతుకుతాడు? తరవాత నువ్వు సాధించిన ఈ సాధన అంతా, వస్తుసామగ్రి అంతా దేనికి ఉపయోగపడుతుంది?

✡ అందుకే మన ఋషులు గుడిసెల్లో ఉండేవారు.

-- నిజంగా ఆధ్యాత్మికతను అర్థం చేసుకునే వాళ్ళకి భౌతికమైన విషయాల యొక్క యావ ఎలా వస్తుంది? అయామ్ ఓన్లీ ఏ గెస్ట్ అనుకుంటాడు.

☆✧☆

☆✧☆

✡ రేషనలిజము అదీ ఆధ్యాత్మికతలో పనికిరావు. హేతువాదాలు అస్సలు పనికిరావు.

-- ఆధ్యాత్మికత ఆధ్యాత్మికతే! దాన్ని మీరు అంచనా వేయటానికి మీ దగ్గర ఏ కొలబద్ధలూ లేవు.

☆✧☆

శ్రీ భగవంతుడి యొక్క అనుగ్రహం మీకు కావాలి అంటే, ఒకే ఒక విలువ ఉంది. అంతకంటే తక్కువ మీరు ఇస్తే భగవంతుడి యొక్క అనుగ్రహం మీకు రాదు.

-- మీ జీవితం మొత్తం ఇచ్చేయండి భగవంతుడికి. భగవంతుడి యొక్క అనుగ్రహం మీకు లభిస్తుంది.

-- పార్శల్‌గా నేను కొంచెమే ఇస్తాను అంటే కచ్చితంగా మీకు భగవంతుడి అనుగ్రహం లభించదు.

☆✧☆

✡ భగవంతుడు మీలోనే ఉన్నాడు, సర్వజ్ఞుడు మీలోనే ఉన్నాడు అని తెలిసినా కూడా మేము వాడిని రిటైర్ అయిపోయాక చూస్తాం, మాకు చాలా టైమ్ ఉందండి అంటే మీరు త్యాగమూర్తులు కాక ఎవరు?

అంచేత నిజమైన త్యాగమూర్తులము మనమే.

*యోగి ఏం అంటాడు?*

ఈ రోజే! రేపు ఏం అవుతుందో నాకు తెలియదు, ఈ రోజే నేను నిరంతరము నీ సన్నిధానములోనే ఉంటాను.

☆✧☆

✡ ఈ యోగవిద్యకి, ఈ జీవించే విద్యకి శ్రీకృష్ణుడు రెండే రెండు లక్షణాలు చెప్పాడు. శ్రద్ధావన్తో అనసూయన్తో.

శ్రద్ధ అనేది గుడ్డి నమ్మకం కాదు.

ఒక విధానమైనటువంటి పని మనం చేస్తూవుంటే, కచ్చితంగా ఆ లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం అనేది శ్రద్ధ.

✡ ఇంత వరకు మానవశరీరంలో వచ్చిన అన్ని రకాలైన యోగుల యొక్క చరిత్ర దీనికి గ్యారంటీ ఇస్తోంది కనుక నేను దాన్ని పట్టుకుని తీరుతాను అన్నది "శ్రద్ధ".

☆✧☆

*ఈ కష్టాలు అన్నీ నీకు ఎందుకు వచ్చాయి?*

✡ లోపల ఉన్నటువంటి ఆ గురువు, ఆ ఎగ్జామినర్ కచ్చితంగా ఈ పరీక్షకి నువ్వు అర్హుడవే అనుకున్నాడు.

లేకపోతే ఆ పరీక్ష రాదు.

-- సిలబస్‌లో లేనటువంటి ప్రశ్నలు ప్రకృతిలో రావు.

☆✧☆

*శ్రద్ధ ఎప్పుడు ఫలిస్తుంది?*

అనసూయన్తో, అసూయా రహితస్థితిలో.

ముందు ఆ అసూయ పోవాలి.

✡ అందుకే దత్తుడు ఎవరికి పుడతాడు?

-- అత్రి - ఈ త్రిగుణాలను దాటినటువంటి వాడు,

-- అనసూయ - అసూయ లేని వ్యక్తులే దత్త సాంప్రదాయానికి, గురు సాంప్రదాయానికి అర్హులు.

☆✧☆

✡ కోరికలు ఎప్పుడైనా అసూయ వల్లే కదా వస్తాయి.

-- ప్రక్కవాడి ఇంట్లో కలర్ టీవీ లేనంత వరకు మీకు అది కావాలనిపించదు. కావాలంటే చూసుకోండి.

-- రెండు పూటలా మీరు తినగలిగి, పడుకోగలిగితే, ఇంక మీకు అసలు కోరికలు ఎందుకు ఉండాలి అంటాడు.

-- పాపం అమాయకుడు! కోరికలు అంటే ఏమిటో శ్రీకృష్ణుడికి అసలు తెలిస్తేగా!

✧☆☆☆✧



Mission RK
SSS-Hyderabad.
Phone: 23834474

# భగవద్గీత ఉపన్యాసాలు - 21

## కర్మ యోగము

1998, నవంబరు 8 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- శ్రీకృష్ణుని మతము - శ్రద్ధ, అనసూయత్వము
- భగవంతుడి దగ్గరకు వచ్చే 4 రకాల వ్యక్తులు
- దేవతాలోకాలు భ్రమలు కాదు, వాస్తవాలే
- బాధ్యతలు అనేవి స్వధర్మం కాదు
- మీలోని 24 తత్వాలు మీ స్వధర్మాలు
- తెలిసినా తప్పు చేయటానికి కారణం కోరికలు
- కోరికల యొక్క మూడు స్థాయిలు
- కోరికలకు ఆశ్రయం ఇచ్చేవి ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి
- భగవద్గీత ప్రకారం పాపము, పుణ్యము యొక్క నిర్వచనం
- మీలోని 24 తత్వాలు ప్రతీరోజూ ఎదుగుతున్నాయి

✡✧✡

భగవద్గీతలో శ్రీకృష్ణుడు సాధారణంగా ఏం చెప్తాడు అంటే, పూర్వకాలపు ఋషులు ఇలా చెప్పారు, శృతి ఇలా చెప్పింది, శాస్త్రాన్నే ప్రమాణంగా తీసుకోండి అని.

❀ చాలా తక్కువ సార్లు తన యొక్క అసలైన స్వరూపాన్ని బయట పెడతాడు. ఈ శ్లోకం అలాంటిది.

యే మే మతమిదం - ఇది నా యొక్క మతము. దిస్ ఈజ్ మై ఒపీనియన్. ఏమిటది?

శ్రద్ధావన్తో అనసూయన్తో - శ్రద్ధ, అసూయారహితమైన స్థితి ఉన్నవాళ్ళు ఏ పని చేసినా అది కరెక్టే.

✡✧✡

✡✧✡

4 రకాల వ్యక్తులు భగవంతుడి దగ్గరకి వస్తారు.

① ఆర్తి - కష్టాలు ఉన్నటువంటి వాడు.

② జిజ్ఞాసువు - సరే, ఇక్కడ ఏదో ఉంది చూద్దాం!

③ అర్థార్థి - అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాడు. డబ్బు కోసం కాదు. డబ్బు కోసం అనేది ఆర్తిలో వచ్చేస్తుంది. అర్థార్థి అంటే ద మీనింగ్ ఆఫ్ లైఫ్.

④ జ్ఞాని - ఈ జ్ఞాని అయ్యేవాడు చాలా దుర్లభము. వాడిని భగవంతుడైన నేను స్వయముగా ప్రేమిస్తాను అని నాలుగు రకాల కేటగెరీస్ చెప్తాడు.

✡✧✡

✡✧✡

***ఆశ్రమము అంటే,***

శ్రమ లేకుండా చేసేది. మీరు సాధనలు చేసినా, ఏది చేసినా, అది మీరు శ్రమ లేకుండా చెయ్యాలి.

❀ అంచేత మళ్ళా తేలిగ్గా చేసేది అని అర్థం కాదు. మీరు చేసేది కఠోరమైన పనే. కత్తి మీద సామే చేస్తారు మీరు. కానీ అది మీకు ఆశ్రమం, శ్రమ లేకుండా ఉంటుంది.

***ఎందుకు శ్రమ లేకుండా ఉంటుంది అంటే,***

ఆ లక్ష్యాన్ని పొందటం మీకు ఇష్టం కనుక
అది చాలా బావుంటుంది.

✡✧✡

❀ భగవద్గీత యొక్క యోగవిద్య అభ్యసిస్తోన్నా మనకి అనంతమైన ఆనందము రావటంలేదు అంటే,

-- అతను చెప్పిన విధానాన్ని మనం పూర్తిగా అనుసరించటం లేదు అని అర్థం. <u>హాఫ్ హార్టెడ్ సరిపోదు.</u>

✡✧✡

❀ మీరు నవ్వుతూ ఈ పని చెయ్యమని చెప్పటం లేదు. శ్రీకృష్ణుడికి తెలుసు కూడా! సుఖంగా ఉన్నవాడు, దుఃఖంగా ఉన్నవాడు ఒకేలా ఎలా ఉంటారు?

ఒకేలాగ ఉండేటట్లు, ఉదాసీనవత్. యాజ్ ఇఫ్.

అది దుఃఖమే. కానీ అది ప్రకృతి ఇచ్చిన వరమే అనే మానసికస్థితిలో ఉండటానికి ప్రయత్నం చేస్తున్నారు.

❀ అది కచ్చితముగా వరమే అన్నది మీకు తరవాత తరవాత యోగవిద్యలో అర్థమవుతుంది.

✡✧✡

ప్రతీ ఓటమీ కూడా విజయానికి సోపానమే.

కరెక్టే అది. ఎప్పుడు?

❀ ఎందుకు మనం ఫెయిలయ్యామో ఆలోచించుకుని, ఆ పరిస్థితుల్ని మనము సవరించుకుంటూ ఉంటే, కచ్చితంగా తరవాత ప్రయత్నం, తరవాత ప్రయత్నం మనల్ని విజయం వైపుకి తీసుకెళుతుంది.

✡✧✡

✡✧✡

రాక్షసులు అందరూ సాధన చేస్తున్నప్పుడు పరిపూర్ణ నిగ్రహంతో ఉన్నారు. యోగులు కంటే, ఋషుల కంటే వాళ్ళ నిగ్రహం యొక్క సామర్థ్యం చాలా ఎక్కువ.

ॐ చేశారు నిగ్రహంతో. అద్భుతమైన తపశ్చర్యలు చేశారు. చేసి ఏం చేశారు? చివరికి ఎక్కడికి వెళ్ళారు వాళ్ళు?

అంచేత మనం చేసే సాధనలు ముఖ్యముకాదు. ఏ ఉద్దేశ్యం కొరకు మనము ఈ సాధనని చేసుకుంటున్నాం?

✡✧✡

ఇంద్రియాలు శత్రువులు కాదు.

మనం అనవసరంగా ఇంద్రియాలు మీద పడతాం.

ఆ కళ్ళు, ఆ కాళ్ళు, ఆ చెవులే లేకపోతే, అసలు ఇక్కడ కూర్చుని దీని గురించి మనం మాట్లాడుకోలేంకదా!

❀ వాటిని ఉపయోగించుకునే విధానం బట్టి ఉంటుంది తప్ప, ఇంద్రియాలు వాటి పని అవి చేస్తాయి.

-- ఇంద్రియాలు ఏమీ మారవు. మారేది ఏమిటి? నీ యొక్క ఆలోచనా విధానం.

✡✧✡

❀ స్వధర్మాన్ని కనుక మీరు పట్టుకోదల్చుకుంటే, ముందు మీ మీద మీరు కప్పుకున్న ముసుగుల్ని తీసేయండి.

-- తల్లిగా, తండ్రిగా, లెక్చరర్‌గా, ఇవన్నీ ముసుగులు. ఈ ధర్మాలు అన్నీ మీ యొక్క స్వధర్మం కాదు.

ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు తన్మాత్రలు, ఆ తన్మాత్రల్ని యాక్టివేట్ చేయటానికి కావలసినటువంటి ప్రాణశక్తులు ఐదు.

❀ ఇవంతా కాకుండా మీ సంస్కారాలను బట్టి మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము ఏర్పడతాయి.

ॐ <u>ఈ 24 మీ యొక్క స్వధర్మాలు.</u>

-- వీటిని మీరు వాటి స్వధర్మానికి అనుగుణ్యముగా ఉపయోగించుకోకుండా, సమాజము మిమ్మల్ని ఎలా జీవించమంటోందో మీరు అలా జీవిస్తున్నారు.

✡✧✡

✡✧✡

❀ స్వధర్మాన్ని అనేక మంది వ్యక్తులు, అనేక రకాలుగా వాళ్ళ జీవితాల్లో ఆచరించి చూపించారు.

**సురువుల చరిత్ర ఎందుకు చదవమంటాం అంటే,**

స్వధర్మాన్ని అర్థం చేసుకోగలుగుతాం.

✡✧✡

కోరికల్ని జగద్గురువు 3 కేటగిరీస్‌లో డివైడ్ చేశాడు.

① మంటలు వస్తున్నాయి, దాని పైన పొగ కూడా ఉంది. ఆ పొగ పోవాలంటే ఉఫ్ అని ఊదితే చాలు.

② అద్దం మీద మట్టి పడివుంది. ఊదితే పోదది, తడి గుడ్డ పెట్టి తుడవాలి.

ఈ రెండు రకాలైన కోరికల నుంచి సాధకుడు ఆ క్షణమే బయట పడగలడు. మూడవది ప్రమాదకరమైనది.

③ మావి చేత శిశువు కప్పబడినట్లు!

❀ మావి చేత కప్పబడినటువంటి శిశువు బయటకి రావాలి అంటే టైమ్ పడుతుంది. మీ అంతట మీరు మీ ఇష్టం వచ్చినప్పుడు దాన్ని బయటకి తీయలేరు.

"మావి చేత కప్పబడిన శిశువు" గ్రేడ్‌లో ఉన్న కామాలు
"అద్దము - మురికి" గ్రేడుకి,
అక్కడ్నుంచి "నిప్పు - పొగ" గ్రేడుకి చేరుకుని
ఈ మూడు రకాలైన కామాలను దాటుకుంటూ వెళ్ళాలి.

✡✧✡

చెప్పినంత తేలిగ్గా స్వధర్మం అర్థంకాదు.

ఎంచేతంటే, రకరకాలుగా మన బుద్ధిని భ్రష్టు పెట్టారు.

విద్యార్థి యొక్క స్వధర్మము చదువుకొనుట.
భార్య యొక్క స్వధర్మము భర్తకు సేవ చేయుట.
భర్త యొక్క స్వధర్మము కుటుంబానికి సేవ చేయుట.

ఇవేవీ భగవద్గీతలో చెప్పబడిన స్వధర్మాలు కావు.

**కానీ ఏటిని మానేయాలా?**

మానేస్తే గంగలో దిగుతాం. నీకు ఆహారం కావాలన్నా, నీకు ఏది కావాలన్నా సమాజం నడవాలికదా!

✡✧✡

✡✧✡

❀ పరిణామక్రమములో నువ్వు ఎక్కడున్నావో ముందు తెలుసుకో. ఆ స్థాయికంటే క్రిందకి వెళ్ళావో, పాపం.

-- దానికంటే పైకి వెళ్ళటానికి నువ్వు చేసే ప్రయత్నాలు అన్నీ కూడా పుణ్యం.

✡✧✡

❀ మీకు తెలిసినా, తెలియకపోయినా ఈ 24 తత్వాలు, 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 తన్మాత్రలు, పంచ ప్రాణాలు, మనోబుద్ధి చిత్త అహంకారాలు ప్రతీ రోజూ ఎదుగుతున్నాయి.

-- కానీ మన యొక్క విద్యకాని, సమాజం, కుటుంబం కాని, మన ఇంద్రియాల యొక్క పెరుగుదల గురించి మనం ఎలా గమనించుకోవాలో చెప్పటం లేదు.

✡✧✡

☺ అసలు నేను అనుకుంటాను, ఎవరూ అడక్కపోతే ఎలాగబ్బా! నియమాలు పెట్టేసుకున్నాను, ఇరుక్కుపోయానే అని. కానీ నా అదృష్టం, పాటించనివ్వరు.

**సభాముఖంగానే చెప్తేస్తున్నాను,**

స్ట్రిక్ట్ రూల్స్ పెట్టుకోకుండా కాస్త నన్ను ఆపుతూ ఉండండి.

శ్రీ **కానీ మీకు మాత్రం నేను ఇచ్చే సలహా ఏమిటి?**

-- చాలా స్ట్రిక్ట్‌గా రూల్స్ పెట్టుకోండి. ఇంద్రియాలను మాత్రం వదలకండి. కొరడా పెట్టుకుని చావగొట్టటమే.

✧✡✡✡✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 22

## జ్ఞాన యోగము

1998, నవంబరు 9 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ ప్రకృతి గురించి ఇతర ప్రాణులకి ఉన్న అవగాహన మనిషికి లేదు
- ✧ బాధలకి కారణం తెలిసినది ఆచరించకపోవటం
- ✧ మనకి చాలా అవసరమైనవి, ఫ్రీగా దొరుకుతాయి
- ✧ కర్మయోగం నుంచి జ్ఞానయోగంలోకి వెళ్ళాలి
- ✧ ప్రాక్టీస్ చేయకుండా మీకు జ్ఞానము రాదు
- ✧ ఇంద్రియాల ద్వారా మాత్రమే జ్ఞానాన్ని పొందగలం
- ✧ జ్ఞానయోగము భగవద్గీత యొక్క ఆత్మ
- ✧ కోరికలు నీవి కాదు, ఇంద్రియాలవి
- ✧ ఆధ్యాత్మికత అంతా సూర్యుడిపై ఆధారపడివుంది
- ✧ నాలుగు వేదాలు సూర్యుడు యొక్క నాలుగు స్థితుల వర్ణనే

---

❀✧❀

ఆధ్యాత్మికతలోని 18 స్థాయిలు గురించి భగవద్గీత మనకి చెప్తుంది. ఏది గొప్ప ఏది తక్కువ అని కాదక్కడ. ప్రతీ యోగమూ కూడా మనకి నిత్య జీవితంలో ఉపయోగ పడుతూనే ఉంటుంది.

18 మెట్లుగా మనం దాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాం. కానీ ఏ మెట్టు ముఖ్యము అంటే,

✻ మీరు ఏ మెట్టు మీద ఉన్నారో, దాని కంటే క్రింద మెట్టూ ముఖ్యమే, పై మెట్టూ ముఖ్యమే. ఎంచేతంటే, క్రిందా పైనా లేకపోతే ఆ మెట్టు అక్కడ ఉండదు.

❀✧❀

❀✧❀

ప్రకృతిలో మనతో పాటు అనేక రకాలైన ప్రాణి కోటులు జీవిస్తున్నాయి. వాటికి మనకున్న సామాజిక వ్యవస్థ లేదు. న్యాయవ్యవస్థ లేదు, ఏ వ్యవస్థలూ లేవు.

✻ ఈ వ్యవస్థలు అంతా మానవమాత్రుడికి మాత్రమే ఉన్నాయి. ప్రాబ్లమ్స్ కూడా మనిషికే ఉన్నాయి.

ప్రకృతిలో వాటికి ఉన్నటువంటి సమైక్యత, వాటికి ఉన్న ప్రకృతి యొక్క అవగాహన మనిషికి లేదు.

-- ప్రకృతిని మనం ఎలాగ అవగాహన చేసుకోవాలో, అది ఇక్కడ ఈ నాలుగవ అధ్యాయంలో చెప్తాడు.

❀✧❀

❀✧❀

*నీ బాధకి అసలు కారణం ఏమిటంటే,*

నువ్వు ఏం చెప్తున్నావో, దాన్ని పాటించటం లేదు.

సిగరెట్ స్మోకింగ్ ఈజ్ ఇన్‌జ్యూరియస్ టూ హెల్త్ అని గుద్ది మరీ చెప్తాడు. నోటితో విషాన్ని త్రాగుతూ ఏం చెప్తాం, పొల్యూజన్‌తో చాలా ప్రొబ్లమ్స్ వచ్చేస్తున్నాయి అని.

ఒకసారి స్కూటర్ కిక్ కొడితే 4 వందల కాసినోజిన్స్, కాసినోజిన్స్ అంటే కేన్సర్ వచ్చే పదార్థాలు ప్రకృతిలోకి విడుదలవుతాయి. మీరు ఎన్ని సార్లు కిక్ కొడితే అన్ని సార్లు.

"కేన్సర్ వస్తుందయ్యా బాబూ, అది మీరు వాడకండి" అని చెప్తే, కాదు, మేం వాడతాం అంటే ఏమంటాం! జ్ఞానం ఉన్నవాళ్ళం అనాలా, జ్ఞానం లేని వాళ్ళం అనాలా?

❀✧❀

✳ నిజంగా మనం తెలివైన వాళ్ళం అయితే, మనలోనే ఆ సర్వసమర్థమైనటువంటి శక్తి ఉంది అని తెలిశాక,

-- మనం దాని కోసం ప్రయత్నం చేయాలా, ఉద్యోగం కోసం ప్రయత్నం చేయాలా?

-- దాని కోసం ప్రయత్నం చేయాలా, ఆస్తులు కోసం ప్రయత్నం చేయాలా?

❀✧❀

ప్రకృతిలో జరిగేటటువంటి అతి ముఖ్యమైనటువంటి పనులన్నీ చాలా నేచురల్‌గా జరిగిపోతాయి.

✳ ఇంకొక తమాషా కూడా ప్రకృతిలో ఉంది.

-- మనకి చాలా అవసరమైనది, మన జీవితానికి చాలా ఉపయోగపడేవి, ఫ్రీగా దొరుకుతాయి.

-- మన లైఫ్‌కి ఉపయోగపడనివి కాస్ట్‌లీ అయిపోతాయి.

✳ గాలి! ఫ్రీగానే ఉంది. నీరు! పరవాలేదు. చాలా చోట్ల ఫ్రీయే. ఆహారము! అదీ పెద్ద కాస్ట్‌లీ కాదు.

మరి బంగారం? మన జీవితానికి అవసరం కాదది. అది కావాలి మనకి. మిగతాది అక్కర్లేదు.

✳ మరి మనం మూర్ఖులము, ఇడియట్స్‌మి అని శ్రీకృష్ణుడు తిడితే, ఎందుకు మనం బాధపడాలి?

❀✧❀

❀✧❀

భీష్ముడ్ని ఎందుకు పొగుడుతారో భగవంతుడికి తెలియాలి. నేను మాత్రం తిడతాను.

*ఎందుకంటే,*

భక్తుడు అయినటువంటి వాడికి ఒకటే లక్ష్యము, "నువ్వు తప్ప నాకు ఇంకేం అక్కర్లేదు!"

✳ కానీ నువ్వు ఎవర్నైతే భగవంతుడు అని నమ్మావో, ఆ భగవంతుడికి నీ ప్రతిజ్ఞను ధారపోయలేకపోయావు.

❀✧❀

శ్రీ జ్ఞానయోగంలో కర్మయోగం నుంచి జ్ఞానయోగంలోకి వెళ్ళమంటాడు.

-- మనం పుస్తకాలు చదివి, జ్ఞానాన్ని తెచ్చుకుని కర్మ చేయటానికి ప్రయత్నం చేస్తాం.

కర్మయోగము తరవాత మాత్రమే జ్ఞానం జోలికి రండి. ప్రాక్టీస్ చేయకుండా మీకు జ్ఞానము రాదు.

ఎక్స్‌పెరిమెన్ట్‌లు చేయకుండా ఏ సైంటిస్ట్ అయినా ఏదైనా నియమాన్ని డిస్కవర్ చేయగలిగాడా? ఇలా చేసి, అలా చేసి, రకరకాలుగా చేసి, కొన్ని సంవత్సరాలు కష్టపడిన తరవాత వాడు ఒక జ్ఞానం జోలికి వస్తాడు.

❀✧❀

✳ మానవుడు ఏదైనా జ్ఞానాన్ని సంపాదించుకుంటే, ఐదు ఇంద్రియాలు ద్వారా మాత్రమే సంపాదించుకోగలడు.

① నువ్వు ఏదైనా చెయ్. ఏది చెయ్యాలనుకున్నా దేనితో చేస్తావు? ఈ ఐదు ఇంద్రియాలతోనే చెయ్యాలి.

② ఈ ఐదింటికి సంబంధించిన సెంటర్స్ ఉన్నాయి. ఆరు చక్రాలు. వాటిని పట్టుకోండి. 6 + 5 = 11.

③ వీటన్నిటినీ ఉపయోగించుకుని నువ్వు మూడు రకాలైన ఆవరణల్ని ఛేదించుకోవాలి. దాన్నే గ్రంథులు అన్నాం. కాంప్లెక్సెస్ అన్నాం. 11 + 3 = 14.

✳ ఈ 14 భువనాలే, 14 లోకాలే ఏ మనిషి అయినా సాధించవలసి ఉన్నది. ఈ జ్ఞానాన్ని మనం నాలుగవ అధ్యాయంలో క్రమక్రమంగా చదువుకుంటాం.

❀✧❀

❀✧❀

ఐదు కోశాలు, ఆరు చక్రాలు, మూడు గ్రంథులు, ఇవే ఉన్నాయి మీకు.

✳ వీటిని ఎలాగ ఉపయోగించుకుంటాం, దీనికి కావలసి నటువంటి కర్మలు ఎలా చేస్తాం అనేదే పరిణామ క్రమం యొక్క మొత్తము రహస్యము.

❀✧❀

✳ పరిణామక్రమము వ్యక్తిని మొట్టమొదట పృథ్వీ తత్వం మీద మాస్టర్ని చేసింది.

పృథ్వీ మీద ఎన్ని రకాలైన పదార్థాలు ఉన్నాయో వీడికి అన్నీ తెలుసు. 92 రకాలైన పదార్థాలు ఉన్నాయి.

✳ చివరికి పృథ్వీతత్వానికి సంబంధించిన స్థూలశరీరం నిర్మాణాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నాడు.

-- ఇష్టం వచ్చినట్టు కోసి పారేయగలడు.

✳ తరవాత తత్వానికి నీటికి వచ్చాడు. దాని మీద కూడా బాగానే ఆధిపత్యం సంపాదించుకున్నాడు.

✳ దాని తరవాత అగ్నికి వచ్చాడు. ఈ అగ్నిని, నీటిని, పృథ్వీతత్వాన్ని ఉపయోగించుకుని కావలసిన మ్యాజిక్కులు అన్నీ చేసుకుంటున్నాడు.

✳ తరవాత వాయువులోకి ఏరోప్లేన్స్ ద్వారా ప్రవేశించాడు. కానీ అక్కడ స్థిరంగా ఉండలేడు, కొన్ని గంటలు మాత్రమే ఉండగలడు.

✳ ఇప్పుడిప్పుడే సైన్స్ మెల్లిగా వాయుతత్వాన్ని దాటేసి ఆకాశతత్వంలోకి కూడా వెలుతోంది. అంతర్ గ్రహ యాత్రకి సన్నాహాలు మొదలెడుతోందది. అంతర్ గ్రహ యాత్ర శూన్యంలో, ఆకాశంలో జరుగుతుంది.

✳ పూర్వకాలపు ఋషులు, యోగులు కూడా ఆకాశ గమనం చేసేవారు. వాళ్ళు కూడా ఇతర గ్రహాలకి వెళ్ళేవారు. ఈ శరీరాలను ఉపయోగించుకునే.

-- ఎలా వెళ్ళేవారు, ఏ విధంగా వెళ్ళేవారు? నాలుగవ అధ్యాయాన్ని మనం జాగ్రత్తగా ఈ దృష్టి కోణంతో చదివితే చాలా రహస్యాలు బోధపడతాయి.

❀✧❀

❀✧❀

✳ భగవంతుడు చెయ్యాలి అని మీరు కోరుకున్నారు సరే. నీకెందుకు చెయ్యాలని?

-- తన పని చేస్తున్న వాళ్ళకి అయితే చేస్తాడు, అది వేరే విషయం.

❀✧❀

మన భారతీయ ఆధ్యాత్మికత అంతా కూడా సూర్యుడు మీదే ఆధారపడివుంది.

✳ నాలుగు వేదాల్లో సూర్యుడు యొక్క నాలుగు స్థితుల యొక్క వర్ణనే పూర్తిగా కనిపిస్తుంది.

-- ప్రొద్దున్న ఉదయిస్తున్న సూర్యుడు ఒకలాగవుంటాడు. "ఋగ్వేదం" అన్నారు.


-- మధ్యాహ్నం ఉన్న సూర్యుడు ఇంకొకలాగ ఉంటాడు.

-- అస్తమిస్తొన్న సూర్యుడు ఇంకొకలాగ ఉన్నాడు. "అధర్వణ వేదం" అన్నారు.

-- అర్థరాత్రి పూట, ఇక్కడ సూర్యుడు లేడుకాని, క్రిందన, మనకి పాతాళం అనుకుందామా అమెరికాని. పాతాళ లోకంలో అక్కడ సూర్యుడు ఉన్నాడు.

-- అంచేత ఇక్కడ మధ్యాహ్నము, అక్కడ అర్థరాత్రి ఉండేది ఒకే సూర్యుడు కనుక మధ్యాహ్నం ఉన్న సూర్యుడ్ని "శుక్ల యజుర్వేదము" అని, అర్థరాత్రి ఉన్న సూర్యుడ్ని "కృష్ణ యజుర్వేదము" అని అన్నారు.

✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 23

## జ్ఞాన యోగము

1998, నవంబరు 11 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- బాధ్యతలే మనకి బ్రేకింగ్ పాయింట్స్
- పార్ట్ టైమ్‌గా ఆధ్యాత్మిక సాధకులు కండి
- గురువు చెప్పింది విని నాశనమైపోతే, అది కూడా మంచిదే అనే భావన
- స్వాధ్యాయం లేకుండా సమగ్రమైన సూర్యవిద్య రాదు
- కడుపునిండే వ్యవస్థ ఉంటే, చదువు అక్కర్లేదుగా!
- మానవజీవితపు లిమిటు - వంద నుంచి వెయ్యి
- జ్ఞానయోగంతో ఋషులతో సమానస్థాయి
- 24 పుస్తకాల్లో గుప్తవిద్యని వివరించిన జ్వాలాకూల్
- భగవంతుడి యొక్క మాయాశక్తి
- శ్వాసే భగవంతుడు

*✧*

✺ యోగవిద్యపరంగా జ్ఞానానికి మనం ఇంకొక మాట పెట్టుకున్నాం, అవగాహన అని. ఎంచేతంటే, అవగాహనలేని, ఉపయోగపడని జ్ఞానం జ్ఞానం కాదు కనుక.

-- <u>ఇది చేస్తే మంచిదికాదు అని నాకు తెలిసినా అది నేను చేశాను అంటే</u>, నాకు జ్ఞానం లేనట్టే.

✺ నాకు కోపం వచ్చింది కనుక కొట్టేశాను అంటాడు. ఏది వాళ్ళ బాస్‌ని కొట్టమనండి చూస్తాను!

-- అక్కడ మనం ఫైర్ అయితే మనకే ప్రమాదం వస్తుంది అని అవగాహన ఉంది.

*✧*

*✧*

బాధ్యతలను విడిచి యోగవిద్యలోకి దిగకండి.

శ్రీ బాధ్యతలు ఉన్నాయి అంటేనే అర్థం, <u>మీకు ఇంకా యోగవిద్య తలుపులు పూర్తిగా తెరుచుకోలేదు అని.</u>

✺ బాధ్యతలే మనల్ని బ్రేకింగ్ పాయింట్స్‌గా ఆపుతూ ఉంటాయి. మనల్ని కంట్రోల్ చేస్తూవుంటాయి.

-- లేకపోతే ఎమోషన్‌లో పడిపోయి సాధనలు చేసేస్తారు. పుస్తకాల్లో చెప్పిన సంఘటనలు ఏమీ జరగవు. చివరికి వాళ్ళు ఏ స్థితికి వెళతారంటే, "అసలు భగవంతుడు లేడేమో! ఇటువంటి శక్తులు లేవేమో!"

*✧*

*✧*

✺ ఈనాటి దేశకాల పరిస్థితులకి అనుగుణ్యంగా ఉన్న ఒక విశేషమైనటువంటి సాధన ఇవ్వబడుతోంది.

అంశదానము, సమయదానము.

✺ 24 గంటలు మీరు ఆధ్యాత్మిక వేత్తగా జీవించక్కర లేదు. పార్ట్ టైమ్‌గా మీరు ఆధ్యాత్మిక సాధకులు కండి.

మీరు సాధన చేస్తున్న ఒక గంటో, రెండు గంటలో, నాలుగు గంటలో అక్కడ సాధకుడు లెవెల్లో జీవించండి. దయచేసి తక్కువ టైమ్ మాత్రం పెట్టుకోకండి.

శ్రీ 3 గంటలు టైమ్ ఇవ్వగలను అని మీకు అనిపిస్తే, 4 గంటలు ఇవ్వండి. టైమింగ్స్ తగ్గించుకోకండి.

*✧*

✺ ఈ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని తెలుసుకొనుటకు మాత్రమే భూమి మీదకి ఈ శరీరాలు వచ్చాయి.

-- అసలైనది మానేసి, బాధ్యతలు అనో, ఇంకొకటి అనో మీరు టైము వేస్ట్ చేసుకుంటే, <u>నిజంగా చేయవలసి వచ్చినప్పుడు అనేక రకాలైన అడ్డంకులు వస్తాయి.</u>

*✧*

మంత్రయోగము, నాన్సెన్స్!
ఆసనాలు, నాన్సెన్స్!
యజ్ఞాలు, నాన్సెన్స్!

యోగము అన్నది ఏదైనా ఉంటే, అది సూర్యుడితో సంబంధించి ఉండాల్సిందే. సూర్యుడికి సంబంధించినదై సూర్యుడులోకి తీసుకెళ్ళగలిగేది యోగము.

*✧*

✺ శిష్యుడు ఎప్పుడెప్పుడు పుడతాడో, అప్పుడప్పుడు గురువు ఉండాల్సిందే.

-- కలియుగం అంటే మాస్ బాయ్‌కాట్ ఏమో! పాపం గురువుల క్లాసుల్లో ఎవరూ ఉండరు.

-- అంచేత అసలు గురువులు ఎక్కడ ఉన్నారు అనే ప్రశ్న వస్తోంది. అసలు ఎప్పుడైనా క్లాసుకి వెళితేకదా!

*✧*

*✧*

గురువు దగ్గర మనం ఎలా జీవించాలో,
గురువుతో మనం ఏ విధమైనటువంటి సంబంధం పెట్టుకోవాలో ఎన్ని సార్లు చెప్పినా మనం మర్చిపోతాం.

✺ "గురువు చెప్పిందే 100% కరెక్ట్. దాన్ని మించి నేను ఎక్కడికీ వెళ్ళను" అనే ఆ ధైర్యం మీకు ఉండాలి.

"గురువు చెప్పింది విని మేం నాశనం అయిపోతే?"

శ్రీ గురువు చెప్పింది విని నాశనమైపోతే, అది కూడా మీకు మంచిదే అన్న ఆ భావము ఉండాలి.

*✧*

✺ థియోసాఫికల్ సొసైటీ పుస్తకాలు, లాహిరీ మహాశయ పుస్తకాలు, రామకృష్ణ పరమహంస, వివేకానంద పుస్తకాలు, శిరిడీసాయి సంఘటనలు, సత్యసాయి పుస్తకాలు, అరవిందో పుస్తకాలు, శ్రీరామశర్మ ఆచార్య వ్రాసిన పుస్తకాలు చదవకుండా

సమగ్రమైనటువంటి సూర్యవిద్య మీకు రాదు.

"మాస్టారూ, ఇన్ని పుస్తకాలు నేను చదవలేను."

దేర్ ఈజ్ నో షార్ట్‌కట్.

*✧*

✺ శ్రీకృష్ణ పరమాత్మ, బాబాజీ, ఋషులు లాంటి వ్యక్తులు భగవద్గీత నాలుగవ అధ్యాయం చదివి పూర్తి చేసుకున్న వాడి దగ్గరకి డిస్కషన్స్‌కి వస్తారు.

-- ఇది అతిశయోక్తి అని మాత్రం అనుకోకండి. సబ్జెక్ట్ ఉన్నవాడి దగ్గరకి వస్తారు. ఎవడి కోసం వస్తారు?

*✧*

✺ నిద్రావస్థలో మీరు చాలా ఎక్కువ నేర్చుకుంటారు. స్వప్నావస్థలో అంతకంటే తక్కువ నేర్చుకుంటారు. జాగ్రదావస్థలో అంతకంటే తక్కువ నేర్చుకుంటారు.

✺ అక్కడ రేషియో ఏమిటి? 1 : 100 : 1000.

-- విశ్వరూపదర్శనం గురించి మాట్లాడుకున్నప్పుడు *శతశోஉథ సహస్రశః* అంటాడు. వంద నుంచి వెయ్యి.

*✧*

✻✧✻

సీక్రెట్ డాక్ట్రిన్ మొత్తం పుస్తకంలో ఒకటే తప్పు ఉంది. ఆవిడ ఒక పేజీ నెంబరు తప్పు ఇచ్చింది. 321 అని ఆవిడ ఇచ్చింది, ఆ నెంబరు 123. రివర్స్ అయింది.

✺ కావాలనే అది ఇవ్వబడింది.
సూక్ష్మజగత్తులో అంకెలు తల్లక్రిందులు అవుతాయి.

✻✧✻

✺ 4 వ అధ్యాయంలోని ఆరవ శ్లోకానికి జ్వాలాకూల్ మహర్షి ఏ ట్రియటీజ్ ఆన్ వైట్ మ్యాజిక్ అనే పేరుతో వివరణ వ్రాశాడు. 1200 పేజీలు వ్రాసిన తరవాత

-- "ఇంక నేను వ్రాయలేను. నాకు విసుగేస్తోంది. ఎంత వ్రాసినా ఈ శ్లోకాన్ని నేను పూర్తి చేయలేను" అన్నాడు.

✺ మొత్తము సృష్టి అమావాస్య తరవాత రోజు నుంచి మొదలై పూర్ణిమనాడు తన పరిపూర్ణ స్థితికి జేరుకుని,

-- పూర్ణిమ నాడు నుంచి మళ్ళా మెల్లిమెల్లిగా డిజాల్వ్ అవుతూ, అమావాస్యనాడు పూర్తిగా లీనమైపోతుంది.

-- ఆ మొత్తము సృష్టి రహస్యాలు అంతా కూడా మీకు ఆ బుక్‌లో వస్తాయి.

✻✧✻

మైత్రేయుడు, ఉద్ధవుడు, శ్రీకృష్ణుడు, మిగతా గురువులు, వాళ్ళందరూ ఒక మంచి మూడ్‌లో కూర్చుని ఉన్నప్పుడు జ్వాలాకూల్ మహర్షి ఈ ప్రోపోజిషన్ పెట్టాడు, "నేను సీక్రెట్ డాక్ట్రిన్ మొత్తం ప్రపంచానికి అందజేస్తాను".

"అందజేయ్! వ్రాసేవాళ్ళు ఎవరు?" అన్నారు.

"భారతదేశంలో సీక్రెట్ డాక్ట్రిన్ గురించి చెప్తాం అంటే క్యూ కడతారు. మనం ఎన్నుకోవలసి వస్తుంది."

"సరే, నీ ఖర్మ! పో!" అన్నారు.

✺ రెండున్నర సంవత్సరాల పాటు జ్వాలాకూల్ మహర్షి ప్రతీ నగరమూ తిరిగాట్ట. "నేను సీక్రెట్ డాక్ట్రిన్ మీద కమెంట్రీ చెప్తాను. ఎవరైనా వ్రాసి పెడతారా?"

-- మన యొక్క ఆ అంధకారయుగం ఊహించుకోండి, ఎంత అంధకారమో! ఒక్కడు దొరకలేదు ఆయనకి.

✻✧✻

✻✧✻

✺ శ్వాస లోపలికి వెళ్ళినప్పుడు ప్రతీ సారీ మూడు పనులు చేస్తుంది.

పరిత్రాణాయ సాధూనాం - మన శరీరంలో ఆరోగ్యంగా ఉన్న ఇంద్రియ భాగాలను రక్షిస్తుంది. వాటికి కావలసిన ఆక్సిజను అవీ ఈ శ్వాసే అందజేస్తుంది.

వినాశాయ చ దుష్కృతామ్ - ఒకవేళ శరీరం యొక్క ధర్మానికి గ్లాని కలగజేయటానికి కావలసిన పరిస్థితులు, రోగకీటాణువులు వల్ల కాని, కట్ అవటం వల్లకాని ఏర్పడితే, అప్పుడు ఈ శ్వాసే దానికి కావలసిన చర్యలు తీసుకుని, ఆ పరిస్థితుల్ని మంచి మార్గంలో పడేస్తుంది.


ధర్మ సంస్థాపనార్థాయ - ఆరోగ్యంగా ఉన్న శరీర భాగాలకి ఆరోగ్యం ఇస్తూ, అనారోగ్యంగా ఉన్న శరీరభాగాలకి యుద్ధమో, ఏదో చేసి ఆరోగ్యాన్ని ఇచ్చి ఈ శ్వాస శరీరం యొక్క ధర్మాన్ని స్థాపిస్తుంది.

✺ అంచేత మనలో సంభవామి యుగే యుగే అనే ఒక అద్భుతమైన వరాన్ని చేసి చూపించేదెవరు? శ్వాసే.

-- <u>అంచేత శ్వాసే భగవంతుడు.</u>

✺ భగవంతుడు ఏ వాగ్దానం అయితే చేశాడో,
మీకు తెలియకుండా ఆ వాగ్దానాన్ని మీ శరీరంలో భగవంతుడు చేస్తూనే ఉన్నాడు.

✧✻✻✻✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 24

## జ్ఞాన యోగము

1998, నవంబరు 15 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
భగవద్గీతపై మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము నుండి



- జ్ఞానయోగంకాదు, అవగాహన యోగం
- రహస్యం అంటే కంటికి కనిపించనిది అని అర్థం
- లేనిది సాధన ద్వారా రాదు
- సాధన ద్వారా ఏదీ పొందం, పోగొట్టుకుంటాం
- అజ్ఞానాన్ని పెంచుకుంటూ అనుగ్రహమంటే ఎలా?
- రాబోయే జన్మల్ని కూడా మార్చుకోలేరు
- బాధ్యతలు నిర్వర్తించే వ్యక్తి యొక్క ఏ వస్తువూ పోదు
- జ్ఞానయోగం పెర్మిట్ చేసే 3 రకాల పనులు
- స్వభావంలోని మార్పు వల్ల సిద్ధులు లభిస్తాయి
- అవతారమూర్తికే మనం అనుకునే సుఖాలు లేవు

---

※✧※

మృత్యువు అనివార్యం అని మనకి తెలిసినప్పుడు మనం చేసే అనేక పనులు అర్థరహితం అవుతాయి. డబ్బు సంపాదించుకోవటం, ఇళ్ళు కట్టుకోవటం, ఎందుకవి?

- అందుకే ఋషులు ఎప్పుడూ ఇల్లు కట్టుకోలేదు. రాజప్రాసాదాలు నిర్మించుకోలేదు.

-- చేతకాక కాదు, వాళ్లకి అక్కర్లేదు.

అ అవగాహనా లోపాన్ని పోగొట్టుకొనేటటువంటి జ్ఞానయోగము ఎక్కడ్నుంచి వస్తుంది అంటే,

నువ్వు సూర్యుడ్ని ఉపాసన చెయ్.

※✧※

※✧※

- "రహస్యం" అంటే అది చెప్పకూడనిది అని కాదు. కంటికి కనిపించనిది అని.
- ప్రకృతిలో నిజంగా రహస్యం ఏం లేదు. కానీ మనకి అన్నీ గందరగోళాలే.

-- కళ్ళు చూస్తున్నాయి అంటాం మనం. కానీ కళ్ళు ఎలా చూస్తున్నాయి? ఏ మెకానిజమ్‌తో చూస్తున్నాయి? తెలియదు. రహస్యం!

-- అన్నం అరుగుతోంది. అందరికీ తెలుసు. కానీ అన్నం అరిగే ప్రోసెస్ ఏమిటి? తెలియదు. రహస్యం!

※✧※

✻✧✻

పరమాణువును చూడాలి అంటే మైక్రోస్కోప్ కావాలి. పరమాణువు అక్కడే ఉంది రహస్యంగా. దూరంగా ఉన్న గెలాక్సీస్‌ని చూడాలంటే టెలిస్కోపు కావాలి.

- పరికరాలు నిర్మించుకునేటటువంటి ప్రక్రియ సాధన తప్ప, సాధన ద్వారా మీరు ఫలితాలను పొందరు.

***మరి సాధన ఎందుకు?***

ఉన్నది చూడటానికి. అంతే.

లేనిది సాధన ద్వారా రాదు.

✻✧✻

శ్రీ సాధన ద్వారా మనం ఏదీ పొందం.
పోగొట్టుకుంటాం.

ఒక బండరాయి ఉంది. దాని మీద కూర్చుంటారు, ఉమ్మేస్తూవుంటారు, అవంతా చేస్తూవుంటారు. ఒక శిల్పి అందులోంచి రాములవారి విగ్రహాన్ని తయారుచేశాడు. ఇప్పుడు దాన్ని తీసుకెళ్ళి పూజా మందిరంలో పెడతారు.

- కానీ దాన్ని పూజా మందిరంలో పెట్టటానికి ఏమీ కలపలేదు. రాములవారి స్వరూపానికి అడ్డు వచ్చే వాటిని తీసేశాడు.

-- అంచేత మొత్తం సాధన తీసివేతే తప్ప కలిపివేత కాదు.

✻✧✻

ఇందాకానే హైదరాబాద్ నుంచి ఒక ఫోన్ వచ్చింది. ఏదో ఒక సైట్ వాళ్ళు అమ్మాలి అనుకుంటున్నారు. సరేలే తొందరగా అయిపోతే బాగుంటుందిలే అని అనుకున్నాం. అవలేదు. ఒక పది రోజుల క్రిందట వాళ్ళు ఫోన్ చేసి,

"నెల రోజులు అయిపోయింది మాస్టారు!"

ఇవాళ ఫోన్ చేసి, "మాస్టారూ! నాకు చాలా ఆనందంగా ఉంది, సైట్ అమ్ముడవలేదు!"

ఎందుకుట? అదేదో ప్లానింగ్ మారిందిట. అంచేత ఇది వరకు కంటే మూడు లక్షలు ఎక్కువ వస్తుందిట.

- ఆ లేట్ వల్ల లాభం అయిందా, నష్టం వచ్చిందా?

✻✧✻

జరగవలసినది, ఈజ్ ప్రిఆర్డెంగ్.

కచ్చితంగా అది అలాగే జరుగుతుంది.

8 వ క్లాసు చదువుతున్నటువంటి స్టూడెంట్ పై సంవత్సరం కచ్చితంగా 9వ క్లాసులో చదువుతాడు.

- కానీ ఆ రోజు క్లాసుకి వెళతాడా, వెళ్ళడా? ఆ రోజు క్లాసు ఎగ్గొట్టి అప్పుడే రిలీజ్ అయిన సినిమా చూస్తాడా? లేకపోతే వన్డే మ్యాచ్ వస్తూవుంటే, ఆ రోజు క్లాసు ఎగ్గొట్టేసి చూస్తాడా, ఆ మార్పులు వాడు చేసుకోవచ్చు.
- ఆ మాత్రం స్వేచ్ఛ మనకి ఉంది తప్ప, క్లాసులు మార్చుకునేటటువంటి స్థాయి మనకి లేదు.

✻✧✻

"మేము శాస్త్రాలు చదువుకోలేదు మాస్టారు, మాకు కుండలినీ విద్య రాదు మాస్టారు! మూలాధారం, ఏదేదో అనేస్తున్నారు మీరు. ఈ చక్రం అట, ఆ చక్రం అట!"

ఇవేవీ అక్కర్లేదు.

ఇది అంతా పరమ అజ్ఞానము.

***మరి ఈ పరమ అజ్ఞానాన్ని ఎందుకు బోధిస్తున్నాం?***

ముల్లుతోనే ముల్లుని తీయాలి కనుక.

✻✧✻

- మీరు స్థిరంగా ఉండి, నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్, జరుగుతున్న దానికి నేను పట్టించుకోను,చేయవలసింది చేస్తూ, ఏ విధమైన కష్టసుఖాలూ, మానావమానాలు లేకుండా జీవిస్తాను అని ఒక నిర్ణయాన్ని తీసుకుని,

-- ఆ నిర్ణయం మీద జీవించగలిగితే మీరు యోగులే.

-- ఇంక మీరు చేయవలసిన సాధనలంటూ ఏం లేవు.

***మరి అప్పుడు ఏం జరుగుతుంది?***

శ్రీ అప్పుడు మీకు సినిమాకి వెళ్ళాలి అనిపించింది అనుకోండి, మిమ్మల్ని మీరు మోసం చేసుకుంటున్నారు.

జ్ఞానం ఉన్నవాడు త్రాగుడు త్రాగడు, చేయకూడని పనులు చేయడు. ఎలా చేస్తాడు? అసంభవం వాడికి.

✻✧✻

✻✧✻

ఏదైనా ఒక వస్తువు పోతే మీరు గుర్తుంచుకోండి, మీరు బాధ్యతలు నిర్వర్తించలేదు. అంతే.

- బాధ్యతలు నిర్వర్తించే వ్యక్తి యొక్క ఏ వస్తువూ పోదు.

✻✧✻

- మీరు చేస్తోన్న పని బాధ్యత నిర్వర్తించటానికి కాక పోతే, మీరు ఇంకొక రెండు రకాలైనటువంటి పనులు చేయటానికి జ్ఞానయోగం పెర్మిషన్ ఇస్తుంది.

① ఒకటి, ఏదైనా తెలుసుకోవటానికి.

② లేకపోతే, ఇంకొకరికిఏదైనా చెప్పటానికి.

బాధ్యతలు, లేకపోతే ఇంకొకళ్ళకి ఉపయోగపడే పనికాని, లేకపోతే మీకు ఏదైనా ఉపయోగపడే అవసరం ఉంటే దానిని చేయాలి తప్ప, మిగతాది ఏమీ చేయకూడదు.

- ఇది మీరు చేసి చూడండి, మీ పూర్వజన్మలు, రాబోయే జన్మలు మీకు కచ్చితంగా తెలుస్తాయి. మీరు ఏ సాధనలూ చేయక్కర్లేదు, ఈ సాధన చేస్తే చాలు.

✻✧✻

- నేను జ్ఞానయోగిని, జరిగేదేదో జరుగుతుంది అని కూర్చుంటే, భోజనం వస్తేనే తింటాను, నా అంతట నేను భోజనం అడగను అనే దమ్ము కూడా ఉండాలి.

మరి అది చేయలేం కదా! అందుకని చెప్తున్నాను. నటనలు వద్దు.

✻✧✻

- <u>అహింస</u> కనుక మీరు ప్రాక్టీస్ చేస్తే, మీకు ఎవరూ హాని కలుగజేయలేరు.
- <u>అపరిగ్రహం</u>! మీది కాని వస్తువుని మీరు కోరకండి. మీకు భూమిలో దాగివున్న రత్నాలు తెలుస్తాయి.
- ఎవరినీ ఏమీ అడక్కుండా <u>అయాచక వ్రతాన్ని</u> కనుక మీరు పాటిస్తూవుంటే, పూర్వజన్మలు అవే తెలుస్తాయి.

మీరు ఏ సాధనలూ చేయక్కర్లేదు. ఆ సిద్ధులు ఆ మానసికస్థితి యొక్క రిఫ్లెక్షన్స్ అంతే.

✻✧✻

✻✧✻

కృష్ణుడికి పుట్టిన దగ్గర్నుంచి అన్నీ కష్టాలే. పుట్టటమే జైలులో పుట్టాడు. తరవాత ఎంత మంది రాక్షసులు ఆయన్ని చంపేయాలనుకున్నారో! తరవాత మధురకి పిలిచాడు రాజు. ఎందుకు? చంపటానికి.

సరే, పోనీలే అంతా బాగానే ఉంది అనుకుంటే, జరాసంధుడు! అసలు మధుర ఊరే విడిచి పారిపోయాడు.

- ఏం సుఖపడ్డాడు? అవతారమూర్తి! ఆయన జీవితం లోనే మనం అనుకునే సుఖాలు ఏవీ లేవు.

✻✧✻

మీరు కనుక మీ హృదయంలో ఉన్న ఆ పరమాత్మ తత్వానికి సమర్పణ చేసుకోగలిగితే చాలు, ఎలాంటి రోగాలైనా, కష్టాలైనా క్యూర్ అయిపోతాయి.

***అవి క్యూర్ అయిపోవటానికి కారణం ఏమిటి?***

నెత్తురు మన రక్తనాళాలలో సులభంగా ప్రవహిస్తుంది. కానీ దెబ్బ తగిలిన మరుక్షణం ఆ నెత్తురే తన ధర్మాన్ని కోల్పోయి గడ్డ కట్టటం మొదలెడుతుంది.

***ఎందుకు గడ్డకడుతుంది?***

గాయంలోంచి నెత్తురు వెళ్ళిపోయి మనకి కలిగే ప్రాణహానిని ఆపటానికే కాకుండా, ఆ గాయం మానటానికి కావలసిన పరిస్థితుల్ని కూడా నెత్తురే కల్పించుకుంటుంది.

- మన జీవితంలో వచ్చే కష్టాల్ని, రోగాల్ని కూడా ఆ గడ్డ కట్టటం లాంటి పరిస్థితులుగా అవగాహన చేసుకోండి.

✧✻✻✻✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 25

## జ్ఞానయోగము

1998, నవంబరు 16 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ✧ గురువు మీ మనస్సే
- ✧ మూడు రకాల సాధకులు
- ✧ భగవంతుడ్ని వినాలి, శృతి
- ✧ ముక్కు, కన్నుల ద్వారా మానేసి, చెవుల ద్వారా జీవించాలి
- ✧ రాగము వల్లనే భయము, క్రోధము వస్తాయి
- ✧ భౌతిక జగత్తులో సిద్ధి త్వరగా లభిస్తుంది
- ✧ 24 నిమిషాల్లో ముక్తస్థితిని రుచి చూడవచ్చు
- ✧ ఎరుపు - ఆరంజ్ - ఎల్లో - గ్రీన్
- ✧ రంగుల ద్వారా ప్రారబ్ధకర్మను మార్చుకోవచ్చు
- ✧ కలర్ థెరపి - కలర్ హాస్పిటల్స్

---

❊✧❊

మామూలు ఒక జీవితంలో కొంత మనకి పనికొచ్చే చదువు చదువుకోవటానికి ఎంతమంది గురువులు కావలసి వచ్చిందో ఆలోచించుకోండి. ఎలిమెంటరీ స్కూల్లో చెప్పిన గురువులు, హైస్కూలు, కాలేజీలో చెప్పిన గురువులు.

ఇదంతా కాకుండా తల్లితండ్రుల్ని, చుట్టుప్రక్కల వాళ్ళని రకరకాల సలహాలు అడుగుతూవుంటాం.

సలహా అంటే గురువేకదా!

ఒక గురువు ఉండడు.

అనేక మంది శరీరధారులు గురువుగా వర్తిస్తారు.

❊✧❊

❊✧❊

మనస్సు ఒప్పుకోకపోతే గురువు మాట మీరు వినరు.

"నేను కూర్చోలేనండి మూడు గంటలు సేపు!"

మరి సినిమాహాల్లో ఎలా కూర్చుంటున్నారండి మూడు గంటల సేపు? గంటలు, గంటలు టీవీ ముందు ఎలా కూర్చుంటున్నారు? క్రికెట్ మ్యాచ్ వస్తూవుంటే ఆ రోజు టిఫిను ఉండదు, ఫుడ్ కరెక్ట్‌గా తినం. తింటే ఏమో, ఒక బాల్ మిస్సయిపోతే ఏమయిపోతానో! కానీ ఆ స్థిరత్వం ఎక్కడ్నుంచి వచ్చేసింది నాకే?

అంచేత గురువు మీ మనస్సే.

❊✧❊

✻✧✻

- సమాజంలో రెండు రకాలైన మనుష్యులు ఉంటారు. ఒకడు ఆశాజీవి. ఇంకొకడు నిరాశాజీవి.

వాళ్ళని ఎలా గుర్తించాలి అనే దానికి సగం నిండిన గ్లాసు వాడి ముందు పెట్టి, ఇందులో ఎలా ఉంది అంటే,

సగం ఖాళీగా ఉంది అన్నవాడు "నిరాశాజీవి".
సగం నిండి ఉన్నది అన్నవాడు "ఆశాజీవి".

- జరిగింది ఒకటే, సంఘటన అదే. ఖాళీతనం వాడికి కనిపిస్తోంది, నిండినతనం వీడికి కనిపిస్తోంది.
- ఆ ఆశావహ మానసికస్థితి కనుక మనం తెచ్చుకుంటే, అదే నిజమైనటువంటి గురువు.
- -- అంచేత గురువుని వ్యక్తులలో వెతుక్కోకండి. మీ మనస్సుని మౌల్డ్ చేసుకోండి.

✻✧✻

- సాధనా జగత్తులో 3 రకాల సాధకులు ఉంటారు.

① ఒకళ్ళు మామూలుగా మానవులుగా జీవిస్తూ, విశేషమైన ప్రయత్నం ఏమీ వాళ్ళు చెయ్యరు.

-- అలాంటి వాళ్ళని ముక్కు ద్వారా జీవిస్తోన్నటువంటి సాధకులు అంటారు. అక్కడ గురువు ముక్కు.

-- ముక్కు అంటే మన శరీరంలో ఉన్న వాసనలు.

ఆకలేసింది, తినాలనిపిస్తుంది, తింటాడు. వాడంతట వాడు ఏమీ నిర్ణయించుకోడు. వాడి శరీరం వాడిని ఎటు త్రిప్పితే అటు వెళతాడు.

- మనమందరం ఆ స్థితిలో ఉన్నవాళ్ళమే.

✻✧✻

- మనం ఇంట్రస్ట్ వల్ల చేస్తున్నాం తప్ప, ఈ సాధన మంచిదని కాదు. లక్ష్యశుద్ధి కొరకు చేయము.

② లక్ష్యశుద్ధి కొరకు ఎప్పుడైతే మనం చేయటం మొదలెడతామో, కళ్ళను ఉపయోగించుకోవటం మొదలెడతాం.

-- అందుకనే మన ఆధ్యాత్మికతను అంతటినీ దర్శనము అంటాం. ఈ పని నన్ను ఎక్కడికి తీసుకెళుతుంది అనేది సాధకుడు దర్శించటం మొదలెడతాడు.

✻✧✻

✻✧✻

③ మూడవది దివ్యత్వం వైపు తీసుకువెళ్ళే స్థితి. చెవులు.

అందుకే పోతన భాగవతంలో ఒక చోట వ్రాస్తాడు, ఇందుగలడు అందులేడు సందేహము వలదు, అన్ని చోట్లా ఉన్నాడు. దానవాగ్రణీ, వింటే.

చూస్తే కాదు, వింటే.

- భగవంతుడ్ని వినాలి. శృతి.

ఇప్పుడు మనం భగవంతుడి గురించి వినటానికి ప్రయత్నం చేస్తున్నాం. చెవులు ద్వారా వెళుతోందది.

- ముక్కు, కన్నుల ద్వారా జీవించటం మానేసి, చెవుల ద్వారా జీవించు. చెవులు అంటే శృతి.

అనేక యుగాలుగా, సనాతనంగా ఈ విధమైన సాధనలు చేసిన వాళ్ళందరూ గొప్పవాళ్ళు అయ్యారు. బాగు పడని వాళ్ళని మీరు ఎవర్నీ చూపించలేరు.

✻✧✻

- వీతరాగభయక్రోధః రాగము, భయము, క్రోధము. యాక్చువల్‌గా ఇవంతా కూడా రాగము వల్ల వచ్చేవే.

-- <u>రాగము</u> అంటే కోరిక. ఎఫెక్షన్, ప్రేమ.

-- రాగము ఎప్పుడైతే ఉంటుందో, అది మన దగ్గర నుంచి పోతుందేమో అని <u>భయం</u> వేస్తుంది.

-- దానికి ఎవడైనా అడ్డొచ్చాడనుకోండి, <u>క్రోధము</u>.

రాగము, భయము, క్రోధము. ఈ మూడూ వదిలెయ్యాలి.

✻✧✻

- నిరంతర సాధన. అగ్గిపుల్లలు గీసి వెలిగిస్తే లాభం లేదు. ఆ అగ్గిపుల్లలు మహామంటగా మారాలి.

-- ఆ మహామంట, ఆ మహాసాధనలో, ఆ తీవ్రతలో మనకి ఫలితాలు వస్తాయి.

***ఆ సాధన యొక్క తీవ్రత ఎప్పుడొస్తుంది?***

ముందు భౌతిక జగత్తు మీద రాగం పోవాలి.

***రాగం పోయిన దానికి గుర్తు ఏమిటి?***

మీకు భయమూ, క్రోధమూ ఉండదు.

✻✧✻

❋✧❋

ఈ మానవలోకంలో సిద్ధి చాలా తొందరగా వస్తుంది.

రాత్రి పడుకున్నాం, ఒక కల చూస్తున్నాం, ఒక 500 సంవత్సరాలు నేను తపస్సు చేశాను అనే కల ఎంత సేపట్లో చూస్తాను? 2 సెకండ్లో, 3 సెకండ్లో, లేకపోతే 3 నిమిషాలో.

- భౌతిక జగత్తులో కాలము చాలా తొందరగా మారుతుంది. అంచేత దేవతలకి కూడా భౌతిక శరీరంలోకి వచ్చి సాధనలు చెయ్యాలి అనిపిస్తుంది.
- ఎంచేతంటే, బ్రహ్మ అక్కడ కొన్ని కోట్ల సంవత్సరాలు తపస్సు చేస్తేకానీ పనులు జరగవు.
- -- అదే బ్రహ్మ భౌతికజగత్తులోకి వచ్చి కనుక తపస్సు చేస్తే 4 సంవత్సరాల 8 నెలల 9 రోజులు చాలు అని లాహిరీ మహాశయ క్రియాయోగంలో డైరెక్ట్‌గా చెప్తాడు. సిద్ధిర్భవతి కర్మజా, క్రియాయోగము.

❋✧❋

చాతుర్వర్ణ్యం మయా సృష్టం నాలుగు రకాలైన కిరణాలతో మొత్తము వర్ణవ్యవస్థ ఏర్పడింది. వర్ణము అంటే కిరణము.

| | | |
|---|---|---|
| మొట్టమొదటిది | - | ఎరుపు |
| రెండవది | - | ఆరంజ్ |
| మూడవది | - | ఎల్లో |
| నాలుగవది | - | గ్రీన్ |

గుణకర్మ విభాగశః - ఈ నాలుగు రంగుల్ని ఉపయోగించుకుని మీ గుణాలనీ మార్చుకోవచ్చు,

-- మీ కర్మని కూడా మార్చుకోవచ్చు. రంగుల ద్వారా ప్రారబ్ధకర్మని కూడా మీరు మార్చుకోవచ్చు.

❋✧❋

రంగుల ప్రభావం శరీరం మీద ఎలా ఉంటుందో చెప్పే కలర్ థెరపీ ఈ మధ్యనే డెవలప్ అవుతోంది.

- ఇంకొక 50, 60 సంవత్సరాలలో ఇప్పుడు హాస్పిటల్స్ ఎలా ఉన్నాయో, గ్యారంటీగా కలర్ హాస్పిటల్స్ వస్తాయి. అది ఒక ప్రిడిక్షన్ ఉంది. అది గ్యారంటీ.

❋✧❋

❋✧❋

ఈ నాలుగు రకాలైన రంగులే భౌతిక జగత్తులో ఉన్నాయి. ఐదవ రకమైన రంగు భౌతిక జగత్తులో లేదు.

| | |
|---|---|
| తల పైకి ఎత్తి చూస్తే మనకి కనిపించేది | - నీలకుం |
| ఇంకాస్త క్రిందన కనిపించే చెట్లు అవీ | - గ్రీన్ |
| పండిపోయినటువంటి పళ్ళు | - ఎల్లో |
| మిగతా దంతా | - రెడ్ |
| ఈ ఎల్లోకి, రెడ్‌కి మధ్యన ఉన్న రంగు | - ఆరంజ్ |

బ్లూ, ఇండిగో, వైలెట్ కలర్స్ భూమి మీద ఉండవు. అందుకే కృష్ణుడి రంగు, భగవంతుడి రంగు మనం నీలం రంగుతో చూపిస్తాం. భూమి మీద ఉండే రంగులు కావవి.

❋✧❋

- సూర్యుడు యొక్క కిరణాలలో ఉండే ఏడు రంగులకి చాలా విచిత్రమైన పేర్లు ఆధ్యాత్మిక విద్య పెడుతుంది. భగవద్గీతలో వాటి హింట్ ఇస్తాడు.
- -- ఒకొక్క కిరణము 2,400 సంవత్సరాల పాటు నడుస్తూ ఉంటుంది.
- ఈ 2000 ఎ.డి. ఎందుకంత ప్రాముఖ్యత వహించబోతోంది అంటే, ఒక కిరణము తన ఫలితాన్ని పూర్తిగా ఇచ్చేసి, రెండవ కిరణం వైపుకు వెళుతోంది.
- -- ఆ వచ్చే కాలము ఈ రెండు రంగుల మధ్యన ఉన్న సంధికాలం కనుక దీన్ని సంధికాలం అంటాం.

✧❋❋❋✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 26

## జ్ఞానయోగము

1998, నవంబరు 17 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఆ ఏడు కిరణాలే మనలో 5 జ్ఞానేంద్రియాలు, 2 + 2 అంతరింద్రియాలు
- నాలుగు కిరణాలు - వాటి గుణాలు
- సర్వరోగ నివారిణిగా వైలెట్ కలర్
- ఆధ్యాత్మిక జగత్తులో రాహుకేతువుల పాత్ర
- జాతక చక్రం - తల్లితండ్రుల బాధ్యత
- నిర్ణయించుకునే బాధ్యత మీ మీద ఉంది
- సుఖము, దుఃఖము అనేది మీ లక్ష్యాన్ని బట్టి ఉంటుంది
- చిత్రగుప్త కిరణం - రాహుకేతువులు
- సంచిత, ఆగామి కర్మల్ని మార్చేసుకోవచ్చు
- ఏ పనినీ నీ అంతట నువ్వు మొదలెట్టకు

---

✧

భగవద్గీత ఆధ్యాత్మిక స్థితిని అతి కచ్చితమైన 18 స్థాయిలలో డివైడ్ చేస్తుంది. పరశురాముడుకి 3 కళలు, రాముడికి 12 కళలు, శ్రీకృష్ణుడికి 16 కళలు ఉన్నాయి అని మన శాస్త్రాలే చాలా స్పష్టంగా చెప్తాయి.

㊉ అంటే శ్రీకృష్ణుడి అవతారంలో కూడా 18 కళలు గురించి చెప్పటం లేదు, పదహారే చెప్తున్నాయి.

-- కానీ అరవిందో దగ్గరకి వచ్చేసరికి 17, 17 1/2 మధ్యన ఊగిసలాడుతూ ఉంటుంది. 18 ఇంకా పూర్తికాలేదు. ఇటీజ్ ఇన్ ద ప్రాసెస్.

✧

✧

㊉ ఈ భౌతిక జగత్తులో సూర్యుడు యొక్క స్థాయిని మించి మీరు ఎదగలేరు.

-- ఎదగాలి అంటే, ఎదుగుతాం. ఎదిగినవాళ్ళు ఉన్నారు. అలాంటి వ్యక్తులది హిమాలయాలలో, ఈజిప్టులో సిద్ధాఘ అని ఒక సమూహమే ఉంది. ఆ గ్రూప్‌లోని వ్యక్తుల కనీస వయస్సు 60 వేల సంవత్సరాలు.

అంటే 60 వేల సంవత్సరాలు ఆ కంటిన్యూటీ ఆఫ్ కాన్ష్యస్‌నెస్‌లో ఉంటేకాని మీరు ఆ సముదాయంలోకి వెళ్ళటానికి వీల్లేదు.

✧

❖

🕉 సూర్యుడు యొక్క జీవిత విధానంలో ఏ విధమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయో, మన యొక్క జీవిత విధానంలో కూడా అలాంటి పరిస్థితులే ఏర్పడతాయి.

-- సూర్యుడు చుట్టూ 9 గ్రహాలు తిరుగుతూ ఉంటాయి. గ్రహము అంటే గ్రహించేది. మనలో కూడా నవ రంధ్రాలు ఉన్నాయి. నవరంధ్రాలు ద్వారా గ్రహిస్తాం.

-- కానీ శిరస్సులో ఉన్న రంధ్రాలు ద్వారా గ్రహించటం, విడుదల చేయటం, మనకి అర్థమవుతోందికాని, దిగువ భాగంలో ఉన్న రెండు రంధ్రాల్ని గ్రహాలుగా ఉపయోగించుకోవటం తెలుసుకోలేకపోతున్నాం.

❖

పిల్లలకి పాఠాలు చెప్తున్నప్పుడు ప్రిజమ్ ద్వారా, అంటే ఒక గాజు పట్టిక గుండా వెళుతున్నప్పుడు సూర్యుడు యొక్క కిరణం ఏడు రంగులుగా మారుతుంది అని చెప్తాం.

🕉 దీన్ని మొట్టమొదట కనిపెట్టిన వాడు ఎవరు అంట్లే, న్యూటను అని చెప్తాం. అన్‌ఫార్చునేట్ అది.

🕉 శుక్ల యజుర్వేదానికి కనీసం వయస్సు నిర్ణయించింది ఏమిటంటే, 95 వేల సంవత్సరాలు. అంత పురాతన మైన ఆ పుస్తకంలో చాలా స్పష్టంగా చెప్పబడివుంది,

-- సూర్యుడు యొక్క ఏడు కిరణాలకు వాటి రోగ నివారణా సామర్థ్యాన్ని బట్టి పేర్లు ఇవ్వబడ్డాయి.

-- వర్షము యొక్క బిందువుల నుంచి ఆ సూర్య కిరణాలు యొక్క సామర్థ్యము క్రిందకి దిగుతుంది.

వేదాలు అంటే ఏమిటో అనుకుంటాం. వేదాలలో ఈ సైన్స్ అంతా ఉంది. సూర్యవిజ్ఞానము = సైన్స్.

❖

సూర్యుడు నుంచి వచ్చేటటువంటి ఏడు కిరణాలే ఈ సంపూర్ణ సృష్టికి కారణము.

🕉 ఆ ఏడు కిరణాలే మన శరీరములో 5 జ్ఞానేంద్రియాలుగా, 2 + 2, నాలుగు అంతరింద్రియాలుగా పనిచేస్తున్నాయి. 5+4 = 9.

❖

❖

🕉 సూర్యుడు వద్దకు మన యొక్క ఉనికి, పరిస్థితులు చేరవేసేటటువంటి ఏజంట్స్ గ్రహాలు.

-- సూర్యుడు నుంచి శక్తిని మన వద్దకు, మన నుంచి శక్తిని సూర్యుడు వద్దకు పంపిస్తూవుంటాయి.

🕉 ఇందులో నాలుగు గ్రహాలు భౌతిక జీవితంలో మానవుడి మీద చాలా ప్రముఖపాత్ర వహిస్తాయి.

❖

① ఎరుపు రంగు అంటే - యాక్టివిటీ.

② రెండవది, ఆరంజ్ కలర్ - టేస్ట్.

③ మూడవది, ఎల్లో కలర్ - నాలెడ్జ్, జ్ఞానము.

ఇంత వరకు ప్రతీ వ్యక్తికీ సెల్ఫ్ పాయింటెడ్ సాధనే.

④ నాలుగవది, గ్రీన్ కలర్. ఆకుపచ్చ రంగులో మొట్ట మొదటసారి వ్యక్తికి తన శక్తిని, రుచులను, జ్ఞానాన్ని ఇతరులకి పంచిపెట్టాలి అనే జ్ఞానం వస్తుంది.

-- గ్రీన్ కలర్ ఎప్పుడైతే స్టార్ట్ అవుతుందో, ది అదర్స్ బికమ్ మోర్ ఇంపార్టెంట్.

బ్లూ, ఇండిగో, వైలెట్ ఇంకా భూమి మీదకి దిగ లేదు. ఇవి కూడా భూమి మీదకి దిగుతాయని ప్రిడిక్షన్ ఉంది.

🕉 ఇప్పుడు తొందరపడి ఈ క్లాసులు కండక్ట్ చేయటానికి కారణం ఏమిటంటే, వైలెట్ కలర్‌ని సర్వరోగ నివారిణిగా ఉపయోగించుకునే పరిస్థితులు 50 సంవత్సరాల లోపల రానున్నాయి అని 1970లో వ్రాశాడు.

-- వైలెట్ కలర్ ఉపయోగించుకోవటం అంటే సూర్యుడు యొక్క ఏడు రంగుల్నీ ఉపయోగించుకోవటం.

❖

సూర్యుడు చుట్టూ తిరిగే వాటిలో మానవుడు అర్థం చేసుకోగలిగేవి ఏడు గ్రహాలే.

🕉 ఈ ఏడు గ్రహాలు కాకుండా, ఇంకా రెండు గ్రహాలు చెప్పుకుంటూవుంటాం. రాహువు, కేతువు. అధ్యాత్మిక జగత్తులో ఈ రెండూ ప్రముఖపాత్ర వహిస్తాయి.

❖

- మీ శరీరాలలో ఉన్న గ్రహాల పరిస్థితి, బాహ్య జగత్తులో మీరు పుట్టినప్పుడు ఎలా ఉందో జాతకచక్రం తెలుపుతుంది. తల్లితండ్రులు దానికి అనుగుణ్యంగా పిల్లల జీవితాన్ని చిన్నప్పటి నుంచి మలచాలి.

- కర్మని మూడు రకాలుగా విభజిస్తాం.

సంచితకర్మ, ప్రారబ్ధకర్మ, ఆగామికర్మ

① కొన్ని పనులు మనం చేస్తాం. రిజల్ట్ ఆ రోజే రాదు. సంచితం అయివుంటుంది. టైమ్ వచ్చినప్పుడు అది దాని ఎఫెక్ట్ చూపిస్తుంది. అది <u>సంచిత కర్మ</u>.

② ప్రారబ్ధకర్మ. ఏ విధమైన లక్ష్యాన్ని తీసుకుని ఇప్పుడు ఈ కర్మ చేస్తున్నాం అనేది.

-- భారతదేశంలో పుట్టటానికి చాలా మంది దేవతలు కూడా కోరుకోవటానికి కారణం ఈ ప్రారబ్ధకర్మ.

-- ఇక్కడ పుడితే ఏదో ఒక యోగ సాంప్రదాయంలో ఎదగటానికి కావలసిన పరిస్థితి ఉంటుంది.

③ అక్కడితో ఆగిపోలేదు. ఆగామీ కర్మ, రాబోయే కర్మ.

సంచితకర్మ ఎన్ని జన్మల బట్టి మనం పేర్చుకుంటూ వచ్చామో! ఒక జన్మలో దాన్నంతా భరించలేం.

- అంచేత సూర్యుడు యొక్క ఒక విచిత్రమైన కిరణం ఉంది. దాన్ని "చిత్రగుప్త" కిరణము అంటాం.

-- ఈ చిత్రగుప్తుడే రాహు కేతువులు.

*ఆ చిత్రగుప్తుడు ఏం చేస్తాట్ట అంటే,*

- మనం భరించగలిగే దాంట్లో 33% మాత్రమే కష్టాలను ఆ జీవితంలో రిలీజ్ చేస్తాట్ట.

-- దానికే మనం ఇంత గందరగోళం పడిపోతాం. మొత్తం రిలీజ్ చేస్తే అసలు ఎంత గందరగోళం పడతామో!

*ఈ యోగవిద్య, జ్ఞానయోగం ఏం చేస్తోంది అంటే,*

- ఆగామీ కర్మను, సంచిత కర్మను కచ్చితంగా మనం పూర్తిగా మార్చేసుకోవచ్చు. మనం దేన్ని మార్చుకోలేం అంటే, ప్రారబ్ధకర్మను మార్చుకోలేం.

① *సర్వారంభ పరిత్యాగి* - దేన్నీ నీ అంతట నువ్వు మొదలెట్టకు. మనం ముహూర్తం చూసుకుని పని మొదలెడతాం. అది చెయ్యొద్దు అంటాడు.

② *కామసంకల్పవర్జితః* - ఏ కోరికలూ ఉంచుకోకు. ఏ సంకల్పమూ లేకుండా జీవించు.

-- కోరికలు వస్తూవుంటాయి. వెళ్ళిపోతూ ఉంటాయి. వాటిని చూస్తూవుండండి. గమనిస్తూ ఉండండి. వాటి వైపుకు మీరు వెళ్ళకండి. స్థిరంగా కూర్చోండి.

అమనస్క యోగము అని దీనికి పేరు.


మరి అలా స్థిరంగా కూర్చుంటే మనకి తిండి ఎవడు పెడతాడు? అంచేత నీ నిత్య జీవితయాత్రకి కావలసినది, నీ బాధ్యతలు నిర్వర్తించే పని అయితే చేసుకో.

శ్రీ మాటలతో మనల్ని మనం మోసం చేసుకోవద్దు. కథల్లో చదివి వాగాడంబరమే తప్ప, మనకి ఆ జంతువులలో సాయి ఉన్నాడనే అనుభూతి లేదు. అనుభూతి లేనప్పుడు నటన వద్దు. కుక్కలు అవీ వస్తే కొట్టండి.

-- గౌరవించవలసిన వాటిని గౌరవిస్తాం.
గౌరవించకూడని వాళ్ళని గౌరవించం. ప్రశ్నే లేదు.

జ్ఞానాన్ని ఉపయోగించుకోండి. జ్ఞానం ఎందుకు ఇచ్చాడు?

శ్రీ కుక్కలో దేవుడ్ని చూడమనికాని, కుక్కని సింహాసనం మీద కూర్చోపెట్టమని కాదు.



# భగవద్గీత ఉపన్యాసాలు - 27

## జ్ఞానయోగము

1998, నవంబరు 26 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- చంద్రుడు, అగ్నిల కలయికే సూర్యుడు
- సూర్యుడి సహస్రకిరణాల వర్ణనే వివిధ దేవతా సహస్రనామాలు
- మనకి సంకల్పాలు లేవు, కోరికలే ఉన్నాయి
- బ్లూ కలర్ వైపు వెళుతోన్న మానవ జీవితం
- నాలుగు వర్ణాలూ కలిసిపోయే పరిస్థితి రావాలి
- నాలుగు యుగాలూ ఒకేసారి నడుస్తూవుంటాయి
- దేవతల భాష - రంగుల భాష
- 770 ప్లానెట్స్ - 770 జన్మలు
- చంద్రుడి నుంచి వచ్చే కిరణాలే నిత్యలు
- తిథి, వార, నక్షత్రాల కలయికతో అగ్ని ఉత్పత్తి అవుతుంది

---

✧

మనం రామ అంటే మన బాధలు ఎందుకు పోవటం లేదు? ఒకసారి అంటేనే పోవాలికదా!

-- మనది నిరంతరం అబద్ధం చెప్పే నాలిక, నిరంతరం ఇతరులలో తప్పు వెతికే నాలిక, రోగగ్రస్తమైన నాలిక అది. ఆ నాలిక ఏం ఉచ్చారణ చేసినా లాభంలేదు.

-- తప్పు అక్కడ ఉంది. నాలిక ప్యూర్‌గా లేదు. వాక్కు ప్యూర్‌గా లేదు. అందుకు మౌనం అని చెప్పేది.

మన వాక్కు తన ప్రభావాన్ని ఎందుకు చూపించలేక పోతోంది అంటే, తప్పు అక్కడ జరుగుతోంది.

✧

✧

అగ్నిని, చంద్రుడ్ని కనుక కలిపితే సూర్యుడు ఉత్పత్తి అవుతాడు.

***అగ్ని ఏం చేస్తుంది?***

వస్తువుల్ని కాల్చి పారేస్తుంది. నాశనం చేస్తుంది, అగ్నిలో ఏదైనా బీజాలు వేస్తే, ఆ బీజాలు మరి ప్రోదిచెందవు.

***చంద్రుడు ఏం చేస్తాడు?***

**సోమో భూత్వా రసాత్మకః**, చంద్రుడు రస కిరణాలు సృష్టించి ఔషధుల యొక్క రసాన్ని సృష్టిస్తాడు.

ఈ రెండింటి యొక్క కలయిక సూర్యుడు.

✧

✧

శ్రీ ఆధ్యాత్మికతను మనం భౌతిక జగత్తుతో కలుపుతున్నాం. దయచేసి కలపకండి.

-- ఆధ్యాత్మికత వల్ల నాకు ఈ భౌతిక లాభాలు వచ్చాయి అని ఎప్పుడైతే మీరు మాట వేశారో, అది ఆధ్యాత్మికత కాదు. భౌతిక లాభాలు సైడ్ ఎఫెక్ట్ అంతే.

యూరియా ఫ్యాక్టరీలో యూరియా ప్రొడక్షన్ ముఖ్యం. ఈ లోపల అనేక సైడ్ ప్రొడక్ట్స్ వస్తూవుంటాయి. కానీ వాటన్నిటినీ ప్రొడక్ట్స్ క్రింద లిస్ట్ చెయ్యం. కానీ వాటిని ఉపయోగించుకుంటాం.

✧

పాల్ బ్రంటన్ తన "ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" లో యోగులు ఉన్నారు. కానీ యోగులు అవటానికి కావలసిన మానసికస్థితి మాత్రము విదేశీయులకు రాదు అని వ్రాసుకున్నాడాయన.

విదేశీయులు అంటే, మనం కూడా విదేశీయులమే.

మనకి ఉన్న 18 పురాణాల పేర్లు గబ గబా చెప్పమంటే, నేనే చెప్పలేను. పంచాంగం ఉంది. పంచాంగం అనే పేరు దానికి ఎందుకొచ్చింది? చాలా మంది చెప్పలేరు.

సరే వేదాలు! అసలు ఏమీ తెలియదుకదా!

మరి మనం భారతీయులమా, విదేశీయులమా?

☹ అంచేత విదేశీయులకి అది తెలియదంటే, మనమూ విదేశీయులమే. పరిపూర్ణమైన విదేశీయులం.

పేరిస్ నగర శివార్లలో గత 15 ఏళ్ళగా ప్రపంచ శాంతి కోసము నిరంతరం రుద్రాభిషేకము జరుగుతోందట.

శ్రీ మనలో ఎంత మంది ప్రపంచశాంతి కోసం ఒక రోజైనా వినియోగిస్తాం?

అంచేత ఎవరు విదేశీయులు? ఎవరు ఆధ్యాత్మికవేత్తలు?

మన ఆధ్యాత్మికత అంతా దేని మీద ఆధారపడి వుంటుంది? నాకేం లాభం?

ఎక్కడ ఆ లాభం? భౌతిక జగత్తులో.

శ్రీ కాదది. ఆధ్యాత్మికత మాత్రం కాదు.

✧

✧

సూర్యుడు నుంచి వెయ్యి కిరణాలు భూమి మీదకి పడతాయి. 999 కాదు, 1001 కాదు. కరెక్ట్‌గా 1000.

ఒక ఋతువులో 400 కిరణాలు,
మిగతా రెండు ఋతువులలో 300, 300.

ఆ సహస్రకిరణాలు ఎలాగ ప్రవర్తిస్తూవుంటాయి? ఎలాగ మన మీద ప్రభావం చూపిస్తాయి అన్నది ఏ దేవతకి అయినా చెప్పబడే సహస్రనామాలు.

మనం సహస్రనామాలు అలా చదువుతున్నామా? మరి ఫలితాలు ఇవ్వలేదు అంటే ఎక్కడ్నుంచి ఇస్తాయవి?

✧

కోరికలకి, సంకల్పాలకి తేడా అర్థం చేసుకుందాం.

సంకల్పం అనే పదం ఎలాంటి వాటికి వాడతామంటే, ఐడియా వచ్చాక అది పూర్తయ్యేంత వరకు నిద్రపోం.

ఆ విధంగా మనలో ఎవరిలోనూ సంకల్పం లేదు.

ఫస్ట్ క్లాస్ రావాలి అనేది స్టూడెంట్ సంకల్పమా, కోరికా? సంకల్పం అయితే గ్యారంటీగా ఫస్ట్ క్లాస్ వస్తుంది.

మనకి సంకల్పాలు లేవు, కోరికలే ఉన్నాయి.

✧

సూర్యుడు నుంచి వచ్చే ఏడు రంగుల్లో వైలెట్, ఇండిగో, బ్లూ మనిషి ఉపయోగించుకోలేడు. వాడి మానసిక స్థితికి అతీతమైనవి. ఆకాశం కూడా నీలంగా కనిపిస్తుంది. మనం ఏం అందుకుంటాం? అందుకోలేం.

④ దాని తరవాత వచ్చేటటువంటి గ్రీన్, చెట్ల ఆకులు వాటిని కాస్త చేతులు పైకెత్తితే అందుకోగలం.

③ దాని తరవాత ఎల్లో. పళ్ళు! పరిపక్వ దశకి వస్తే సాధారణంగా అవి పసుపు పచ్చ రంగులో ఉంటాయి.

② ఇంకాస్త క్రిందకి దిగుతాం మనం. ఆరంజ్.

① ఇంకాస్త క్రిందకి దిగుతాం. ఎర్త్, రెడ్ కలర్.

ఏడు రంగుల్లో రెడ్, ఆరంజ్, ఎల్లో, గ్రీన్, వీటిని మనం ఉపయోగించుకోగలం.

✧

⊠✧⊠

- దేవతలు మాట్లాడేటటువంటి భాష - రంగులు.
  మనము మాట్లాడేటటువంటి భాష - వాక్కు.

రెండూ వర్ణాలే. "వర్ణక్రమము" అని చెప్పుకుంటాం కదా! అక్షరాలే.

- కానీ అక్షరాలు శబ్దరూపంలో కనుక బయటకి వస్తే, మనిషి ఉపయోగించేటటువంటి భాష, మానవభాష.
- -- శబ్దాలు బయటకి రాకుండా రంగులు కనుక బయటకి వస్తే దేవతల భాష.

రంగులు ఉచ్చారణ చెయ్యంకదా, రంగుల్ని ఏం చేస్తాం? చూస్తాం, దర్శిస్తాం. మంత్రద్రష్టా ఋషులు.

***మంత్రం అంటే మనకి తెలుసుకదా,***

ఒక విశేషమైన ఫలితాన్ని ఇచ్చే "శబ్ద సమూహం."

- ఆ విశేషమైన ఫలితాన్ని ఇచ్చే శబ్దసమూహాన్ని మీరు జపం చేస్తూ, చేస్తూ ఆ వర్ణాన్ని చూడగలిగేటటువంటి స్థితికి వెళ్ళాలి. అప్పుడు మీరు మంత్రద్రష్ట అవుతారు.

⊠✧⊠

- సీక్రెట్ డాక్ట్రిన్‌లో బ్లావెట్స్కీ చెప్తుంది, 770 ప్లానెట్స్ ఉన్నాయట. ప్రతీ ప్లానెట్ మీదా మనం ఒక్కసారి అయినా పుట్టాలిట. అంటే కనీసం 770 జన్మలు.
- కానీ ఇది 770వ జన్మ కాదని మనకి గ్యారంటీ ఏమిటి? ఏమో, ఇది 770 వ జన్మ ఏమో?
  ఇది లాస్ట్ ప్లానెట్ ఏమో!

⊠✧⊠

"రంగుల విజ్ఞానం మాకు రాదు" అని ఎందుకు అబద్ధం చెప్పుకోవటం?

కోపంతో మొహం ఎర్రబడింది.
హీ టర్న్‌డ్ గ్రీన్ విత్ జెలసీ.
ఈ పదాలు మనం వాడుతూనే ఉంటాం.

- ☺ కానీ ఈర్ష్య ఉంటే ఎక్కడో పచ్చతనం ఉంటుంది. ఎదుటివాడు పచ్చగా ఉన్నాడంటే, మనం ఆకుపచ్చగా మారిపోతాం. ఈర్ష్య, జెలసీ.

⊠✧⊠

⊠✧⊠

సూర్యోదయ, సూర్యాస్తమయకాలంలో సూర్యుడు ఎర్రరంగులో ఉన్నప్పుడు, కామసంకల్పవర్జితాః.

- అప్పుడు ఏమీ కోరకండి. ఏ సంకల్పమూ వద్దు. ఆ సూర్య కిరణాల్ని మీతో మాట్లాడనివ్వండి.

అప్పుడు ఏమవుతుందిట, జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం. ఎంచేత? అప్పుడు సూర్యుడు నుంచి మాత్రమే కాదు,

- చంద్రుడు నుంచి వచ్చే కిరణాల్ని నిత్యలు అంటాం. అవి టైమ్‌లో అవి వస్తాయి. తిథి.
- -- నిత్యలే కాకుండా, నక్షత్రాలు నుంచి స్పెషల్ కిరణాలు వస్తూవుంటాయి. నక్షత్రం.
- -- తరవాత ఆ రోజు ఏ గ్రహం ఉందో, అప్పుడు కేవలం ఆ గ్రహం యొక్క కిరణమే వస్తుంది. వారం.
- తిథి, వార, నక్షత్రాలు. ఈ జ్ఞానము కనుక మీకు వస్తే, అగ్ని ఉత్పత్తి అవుతుంది. శివుడి యొక్క మూడవ కన్ను, మూడవ కన్ను కూడా తెరిస్తేనే కామసంకల్ప వర్జితాః మన్మథుడ్ని కాల్చగలడు.
- -- తరవాత, కరణము అంటే ఆపరేటస్. ఉపకరణాలు. ఇంద్రియాలతో ఆ జ్ఞానాగ్నిని నిత్యజీవితంలో ఉపయోగించుకోండి. దేని కోసము?
- -- యోగము కొరకు. ఆ రోజు మీకు ఆ వర్ణాలు ఏం చెప్పాయో, మీరు ఏం దర్శనం చేసుకున్నారో! ఆ యోగము కొరకు ఉపయోగించుకోండి.

✧⊠⊠⊠✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 28
## జ్ఞానయోగము

1998, నవంబరు 27 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఏ క్షణంలో అయినా ఎకానమిక్ ఎమెర్జెన్సీ డిక్లేర్ చెయ్యొచ్చు
- నిజమైనటువంటి ధనం ప్రకృతిలో ఉంది
- స-ముద్ర, ముద్రలతో కూడిన శరీరం
- ఒకానొక స్థితిలో చిన్నవాడివి అయిపో! - సురస
- ప్రారబ్ధకర్మ నీడని పోగొట్టుకోవటానికి తీవ్రమైన ప్రయత్నం చేయండి - సింహిక
- గురువులకి మీ శరీరాలు ఇవ్వగలరా? - వాకిన్స్
- శ్వాసలో ఆశ్రయం పొందండి
- రాహువు - చేటతో కర్మలను చెరగటం
- మనలోని నిత్యలను గమనించటం - నిత్యతృప్తో
- నువ్వు చెయ్యవు - నీ ద్వారా జరుగుతుంది

---

ఇప్పుడున్న ఎకానమిక్ క్రైసిస్‌లో అన్ని గవర్నమెంట్సు ఏ క్షణంలో అయినా ఎకానమిక్ ఎమెర్జెన్సీ డిక్లేర్ చెయ్యొచ్చు.

-- మన గవర్నమెంటే అని ఏం అనుకోవక్కర లేదు. ప్రిడిక్షన్స్ ప్రకారం ఇంకా మన గవర్నమెంటు ఎకనామికల్లీ మోర్ స్టేబుల్ అవుతుంది.

కానీ మిగతా గవర్నమెంట్స్‌లో ఎకానమిక్ క్రైసిస్ వచ్చి వాళ్ళు ఎమెర్జెన్సీ డిక్లేర్ చేస్తే 20,000 డాలర్లు జీతం ఉండొచ్చుగాక, కానీ ఒక డాలరే ఇస్తాను అంటాడు.

ముద్ర - అంటే సీల్. స - అంటే కూడినది.

స-ముద్ర - ముద్రలతో కూడి శరీరము. మన శరీరానికి ఒక స్పెసిఫిక్ సీల్ ఉంది. దాన్నే జీన్స్ అంటాం.

చెయ్యి చెయ్యిలాగే ఉంటుంది, కాళ్ళు కాళ్ళలాగే ఉంటాయి, 32 పళ్ళే ఉంటాయి. ఇవంతా ముద్రలు.

ఆ సముద్రమును కనుక మనం మథించగలిగితే, 14 రత్నాలు బయటపడతాయి అని చెప్తాం.

ఎక్కడో సముద్ర మంథనం చేయక్కర్లేదు. మనలో ఉన్నటువంటి సీల్స్, భావాలు వాటిని మథించాలి.

3 రకాల ముద్రలు సాధారణంగా మన శరీరంలో ఉంటాయి. ఫస్ట్ మైనాకుడు సముద్రంలోంచి లేస్తాడు.

"నాయనా! నువ్వు సాధన చేయబోతున్నావు. చాలా అలసటతో కూడిన సాధన కనుక నా మీద రెస్ట్ పుచ్చుకో!"

అసలు ఇంకా మొదలెట్టలేదు.

ఊహే, "నేను చాలా కష్టపడిపోవాలి!"

☺ 1000 సార్లు గాయత్రీ చెయ్యాలి. గంట టైమ్ పడుతుంది కనుక ప్రక్కన ఫ్లాస్కు, కొబ్బరి నీళ్ళు!

- సాధన చేస్తున్నప్పుడు వచ్చే కష్టాలు సురసలాగ మన సాధన యొక్క తీవ్రతని టెస్ట్ చేయటానికి వస్తాయి.

మనకి బియ్యే డిగ్రీ రావాలన్నా, బియ్యేస్సీ డిగ్రీ రావాలన్నా టెస్ట్ ఫేస్ చేయాల్సిందేకదా!

ఆ సురస నోరు తెరుస్తుంది. ఒక కష్టం వస్తుంది. సాధకుడు దాన్ని అధిగమిస్తాడు. అప్పుడు ఇంకా పెద్ద టెస్ట్‌లు వస్తాయి. అప్పుడు వీడేం చేయాలి?

శ్రీ చివరికి ఒకానొక స్థితిలో యూ స్టాప్ టెస్టింగ్ యువర్ సెల్ఫ్. చిన్నవాడివి అయిపో!
కష్టాలు గురించి నువ్వు పట్టించుకోకు!

-- దాని నోట్లోకి దూరిపో. ఆ కష్టము కూడా ప్రకృతి మనకి ఇచ్చినటువంటి అద్భుతమైనటువంటి వరమే.

సింహిక నీడను చూచి లాగుతుంది.

- ఎక్కడో ఏ జన్మలోనో చేసుకున్న ప్రారబ్ధకర్మ యొక్క నీడ ఈ జన్మలో పడుతోంది. మోడరన్ భాషలో మన జెనెటిక్ ఫాల్ట్స్, మన జీన్స్‌లో ఉన్న లిమిటేషన్స్.

శ్రీ ఆ నీడని పోగొట్టుకోవటానికి మాత్రం మీరు చాలా తీవ్రమైనటువంటి ప్రయత్నం చేయాలి.
మీరు చేతనత్వంలోకి దిగాలి, సముద్రం లోపలికి దిగాలి. ఎక్కడ్నుంచి ఆ ఫాల్ట్ వస్తోంది అని మీరు వెతకాలి. ఆ నీడని పెకిలించుకోవాలి.

- అమెరికాలో అయితే ఇప్పుడు చాలా కీ ప్లేసెస్‌లో ఉన్న వాళ్ళల్లో చాలా మంది వాళ్ళ శరీరాలు మహాత్ములకి ఇచ్చేశారు. ఓపెన్‌గా చెప్తున్నారు. దురదృష్టవశాస్తూ అది మన భారతదేశంలో ఇంకా రావటం లేదు.

-- గురువులకి శరీరాన్ని ఇచ్చేయటం అనేది అమెరికాలో అయితే కనీసం మోర్ దేన్ 200 రికార్డెడ్ కేసెస్ ఉన్నాయి. వాళ్ళకి వాకిన్స్ అని పేరు పెట్టారు.

- శ్వాస మీద మీరు ఎప్పుడైతే ఆధారపడతారో, ఆ శ్వాస, మెల్లిగా మన మూలాధార చక్రం దగ్గర ఉన్న మేరు పర్వతాన్ని మంథన చేసి,

దాంట్లో ఉండే అనేక సీల్స్‌ని బయటకి తీస్తుంది.

- ఏ సీల్ బయటకి తీస్తే ఆ విధమైన యాక్షన్ చేస్తాం.

-- కోపమూ మనది కాదు, ప్రేమా మనది కాదు. మన శరీరాలలో ఆ శ్వాస కంపిస్తూవుంటే, ఏ విధమైన రత్నాలు బయటకి వస్తాయో, వాటి ప్రభావం వల్ల మన జీవితాలు నడుస్తూవుంటాయి.

- రాక్షసులకి కనుక అమృతము వెళితే ఏమౌతుంది? ఆ రాక్షసత్వాన్ని మనం రూపుమాపలేము.

అంచేత ఆ జగన్మోహిని అవతారము, దానితో కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ ఒక రాక్షసుడు మాత్రం మన దగ్గరకి అమృతం రాలేదు అని గమనించాడు.

- వాళ్ళే మనం. మనమందరము ఆ రాక్షసులు యొక్క అంశ వాళ్ళమే. పాజిటివ్ అంశ. మన దృష్టి ఎవరి మీద ఉంది? అమృతం వైపు ఉన్న వాళ్ళ మీద.

- అమృతత్వం అయితే కోరతాంకానీ, అమృతత్వం కోరేటటువంటి మీ జీవిత లక్ష్యం ఏమిటి? అనేది స్పష్టంగా లేదు కనుక, సాధకుడికి ఇమ్మీడియెట్‌గా అమృతత్వాన్ని భగవంతుడు ప్రసాదించడు.

❧✧❧

రాహువు, కేతువు. ఒకటి శిరస్సు, ఒకటి తోక.
అ తోకే వెన్నుపూస.

- సాధనాత్మకమైన జీవితంలో వెన్నుపూసకి క్రిందన రాహువు, వెన్నుపూస పైన కేతువు ఉంటారు.

-- నవగ్రహ పీఠంలో రాహువు నైరుతి దిశలో చేట ఆకృతి కలిగివుంటాడు. చేట ఏం చేస్తుంది?

చేటతో ఎగరేస్తూవుంటే షిఫ్టింగ్, మనలో ఉన్న మంచి సంస్కారాలు, మంచి ప్రారబ్ధకర్మలు అన్నీ ఒకచోట చేరటానికి ట్రై చేస్తూవుంటాయి. అవి ఒకచోట చేరటానికి ట్రై చేస్తూవుంటే మన జీవితం తప్ తప్ అని ఎగురుతూ వుంటుంది, క్రింద పడుతూవుంటుంది.

ఎగిరినప్పుడు సుఖము,
క్రింద పడినప్పుడు దుఃఖము.

❧✧❧

ॐ రామా అంటే సరిపోతుంది అనుకుంటే, ఇన్ని విధానాలు అందించటానికి ఋషులు ఏవైనా మూర్ఖులా?

మా గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య 3,621 పుస్తకాలు వ్రాశారు. అది కాకుండా ప్రతీ నెలా మూడు మ్యాగజైన్స్. ప్రతీ మ్యాగజైన్‌లో పేజ కంటెన్ట్స్ 64 పేజీలు.

ॐ గాయత్రీ మంత్రం చేస్తే సరిపోతుంది అన్నప్పుడు ఈ 3,621 పుస్తకాలు ఎందుకు వ్రాశాడాయన?

❧✧❧

ॐ బాహ్యజగత్తులో ఆ 16 నిత్యలు ఏ విధంగా పనిచేస్తున్నాయో, మన శరీరంలో పనిచేస్తున్న నిత్యలు కూడా అదే ఫలితాన్ని ఇవ్వాలికదా! ఈ 16 కళల్ని అర్థం చేసుకుంటే, మీరు శ్రీకృష్ణుడే.

ఈ నిత్యకళల్ని అర్థం చేసుకోవాలి. అంతే తప్ప నిత్యతృప్తః అంటే "ఉన్న దానితో సేటిస్ఫై అయిపో!" అనికాదు.

ॐ ఉన్న దానితో సేటిస్ఫై అయిపో అని చెప్పటానికి ఆధ్యాత్మికత ఎందుకు, ఇన్ని పుస్తకాలు ఎందుకు?

-- ఉన్న దానితో ఆనందంగానే జీవించొచ్చు.

❧✧❧

❧✧❧

ॐ మన ఈ శరీరంలో ఆ కుండలినీ శక్తి, ఆ ఆత్మశక్తి ప్రచోదన చెందాలి అంటే, మీరు ఈ సాధనని మూడు పాయింట్స్‌గా అర్థం చేసుకోండి.

① కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః - మీరు పనులు చేసుకుంటూ ఉండండి. పనులు ఎందుకు చేస్తున్నారు అంటే, అవి జరుగుతున్నాయి కనుక.

② నిరాశ్రయః - ఏ విధమైన ఆశ్రయాన్నీ మీరు కోరకండి. శ్వాసని ఆశ్రయించండి. తరవాత ఏం చేయాలి?

③ నిత్యతృప్తః - ఈ శ్వాస లోపలికి బయటకి వచ్చేది 16 రకాలుగానే రాగలదు. 16 నిత్యలు మీకు ఎప్పుడైతే అర్థమయిపోతుందో, నిత్యతృప్తః.

***అప్పుడేం చేయాలి మీరు?***

త్యక్త్వా కర్మఫలాసఙ్గం - కర్మఫలాన్ని వదిలిపెట్టాలి.

ఈ భావన ఎప్పుడైతే అవుతుందో, అప్పుడు అద్భుతమైన శక్తి మీ దగ్గరకి వస్తుంది.

***అప్పుడు మీరు ఏం చేయటానికి ట్రై చేస్తారు?***

"నేను ఇది చేసేస్తాను, అది చేసేస్తాను, నేను ప్రపంచాన్ని మార్చేయాలి, నేను యుగాన్ని మార్చేయాలి, నేను యుగనిర్మాణం చేసేస్తాను."

రకరకాలైన భావాలు వస్తాయి.

నువ్వు చెయ్యవు, నీ ద్వారా జరుగుతుంది.

✧❧❧❧✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 29

## జ్ఞానయోగము

1998, నవంబరు 28 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- "ఊరికే ఉండబ్బా!" - రమణ మహర్షి సాధన
- పరిగ్రహము - రిసీవింగ్ యాటిట్యూడ్
- రాగద్వేషాలు లేని పనిని నేర్వేదే కర్మయోగం
- 6,000 సంవత్సరాల పురాతన సంస్థ
- పాఠ్యపుస్తకంగా సీక్రెట్ డాక్ట్రిన్
- మొత్తం కాగితం ముక్కలు అవుట్!
- ఆకాశంలో ఉన్న వనరులు - ధునీవాలా బాబా
- ఆశ్రమానికి అందరూ చందాలు ఇచ్చేయాలి, ఆశ్రమం మాత్రం ఎవరికీ ఏమీ ఇవ్వదు
- సెంటిమెంట్స్‌కి బానిసలు కాకండి
- మాత్సర్యము అంటే ఇది నాది అనే భావన

ఒక విచిత్రమైన సాధన గురించి మనం చెప్పుకుంటున్నాం. ఏ సాధనా చేయకుండా ఉండే సాధన.

ఈ కాలంలో ఆ విధమైనటువంటి సాధనలు చేసిన వాళ్ళల్లో రమణ మహర్షి పేరు కూడా మనం చెప్పుకోవచ్చు.

- ఏం చేయాలని ఆయన్ని అడిగితే, "ఊరికే ఉండబ్బా!" అనేవాడు. ఏం చేయకుండా ఉండటమే.

వాడేం చేయటం లేదు. అన్నీ ప్రకృతి నియమానుసారం జరుగుతున్నాయి. మరి వాడేం చేస్తున్నాడు?

సాక్షిగా ఉన్నాడు. ద్రష్టగా ఉన్నాడు.

- రాగముతోకాని, ద్వేషముతోకాని మీరు ఏదైనా పని చేస్తే అది పాపము. ఏ పని చేసినా సరే.
- -- పుణ్యం వస్తుంది అని గాయత్రీ మంత్రం చేస్తాం. రాగం ఉందికదా, భగవద్గీత దృష్టిలో అది తప్పే!

అందుకే భగవద్గీత చాలా మందికి అర్థం కాదు.

- కానీ మనం ఏదైనా పని చేయాలంటే మనకి ప్రేమ అయినా ఉండాలి, లేకపోతే కోపమయినా ఉండాలి.
- -- ఈ రెండూ లేకుండా చేసేటటువంటి పనిని మనం నేర్చుకునేదే కర్మయోగం.

❖

- మీరు సాధకులు అని ఎవరికీ తెలియకూడదు.
- శ్రీకృష్ణుడు భగవద్గీత చెప్పిన దానికంటే 1000 సంవత్సరాలు ముందు నుంచీ కూడా ఒక అతి రహస్యమైన సంస్థ ప్రపంచంలో పనిచేస్తూవుంది.
- -- శ్రీకృష్ణుడిది రఫ్‌గా 5,000 సంవత్సరాలు అనుకుంటే 6,000 సంవత్సరాలు నుంచి ఆ సంస్థ పనిచేస్తోంది.
- ఆ సంస్థలో మెంబర్స్‌గా గుంటూరులోనే కొన్ని వందల మంది ఉన్నారు. కానీ వాళ్ళు మనకి తెలియదు.

❖

మైక్‌ని నేను ముందు వైపు నుంచి చూస్తే, నాకు ఇది రౌండ్‌గా కనిపిస్తుంది. మీరు అటు వైపు నుంచి చూస్తే, ముందు కోలగా ఉండి తరవాత రౌండ్‌గా ఉంది.

- మైక్‌ది ధర్మం అదే. నేను చెప్పినటువంటి వాక్కుని మాగ్నిపై చేసేటటువంటి ధర్మమే దీనికి ఉంది.
- -- కానీ దర్శనం వచ్చేసరికల్లా మారింది.
- -- <u>ధర్మము - దర్శనము</u>. అందువల్ల ఒకే ధర్మము ఉన్నప్పటికీ కూడా ఇన్ని మతాలు వచ్చాయి.

❖

- ప్రకృతిలో ఏ సంపద అయినా సరే మనిషి కేవలము తన కోసమే ఉపయోగించుకుంటున్నాడు.
- కానీ మీరు ఒక్క నిమిషం ఆలోచించండి. ప్రకృతిలో పృథ్వి మీద ఉన్న ఈ వనరులు, ఇనుము కావచ్చు, కర్రలు కావచ్చు, బొగ్గులు కావచ్చు, ధాన్యం కావచ్చు, ఏదైనా కావచ్చు. కేవలం మనిషి కోసం మాత్రమేనా?
- -- లేకపోతే వాటికి మిగతా ఉపయోగాలు ఏవైనా ఉన్నాయా? మనకి తెలియదు.
- -- పెట్రోలు మనిషికి మాత్రమేనా? మిగతా ప్రాణులు 83,99,999 ఉన్నాయి. వాటికి పెట్రోలు అవసరం ఏమో! మనం ఎలాగ మంచినీళ్ళు త్రాగుతున్నామో, అవి పెట్రోలు త్రాగుతాయేమో! మనకి తెలియదు.

నాకూ తెలియదు, ఒక ఉదాహరణ చెప్తున్నాను.

❖

❖

పృథ్వి తన శరీరంలో, లేకపోతే తన గర్భంలో, ఇనుము, బంగారం, ఇలాంటి వనరుల్ని ఒకచోటకి జేర్చింది. మనిషి ఏం చేస్తున్నాడు? దాన్ని పీకుతున్నాడు.

మన శరీరంలో ఐరన్ ఉంది. దాన్ని వేరుచేసి తీసే టెక్నిక్ ఎవడైనా ఒకడు కనిపెట్టాడు అనుకుందాం. పోనీ ఒక ఆకర్షించే యంత్రం ఉందనుకుందాం. అది పెట్టాడు. మన శరీరంలో ఉన్న ఐరను ఆకర్షింపబడిపోతుంది. వాడు ఆ ఐరన్‌తో ఏదో చేసుకుంటాడు.

కానీ మన పరిస్థితి ఏమౌతుంది అని?

మరి భూమిలో ఉన్నటువంటి వనరుల్ని మీరు పీకేస్తూవుంటే ఏమౌతుంది?

❖

- మనం అందరం చంద్రమండలం నుంచి భూమి మీదకి గెస్ట్‌లుగా వచ్చాం అని సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తుంది.

మీ ఇంటికి ఎవడైనా గెస్ట్ వచ్చాడనుకోండి. మీ టీవీ బాగుంది, తీసుకెళ్ళిపోతాను అన్నాడు. మీ మంచం బాగుంది, తీసుకెళ్ళిపోతాను, మీ ట్యూబ్‌లైట్ ఏదో బాగుంది, తీసుకెళ్ళిపోతాను అన్నాడనుకోండి, ఏం చేస్తాం?

☺ మన ఓపిక, మన సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది.

***కానీ భూమి మీద ఉన్నటువంటి మనం ఏం చేశాం?***

భూమి యొక్క వనరులు అన్నిటినీ పీల్చి చెండాడేసి, భూమి లోపల ఉన్న అనేక ఖనిజాలను పీకేశాం.

- కానీ ఆధ్యాత్మిక జగుత్తులో ఒక ఫార్ములా ఎప్పుడూ గుర్తుంచుకోండి, యాజ్ ఎబౌ సో బిలో.
- -- బాహ్యజగత్తులో బంగారం, పెట్రోలు, అవంతా పీకేస్తూవుంటే, మీ శరీరంలో ఏం అవుతుంది?
- -- అందువల్లనే ఇన్ని రకాలైన వైద్యాలు ఉన్నప్పటికీ శరీరాలు అన్నీ నీరసంగా ఉండటానికి కారణం అదే.
- పరిగ్రుతం, సంపూర్ణ మానవజాతి చేస్తోన్నటువంటి ఒక దుర్మార్గం ఇది.

ఆధ్యాత్మిక వ్యక్తులుగా మనం దీన్ని ఖండించాలి.

❖

◇

శ్రీ దేన్నీ కూడా మీరు నా కోసం కావాలి అనే మానసికస్థితి ఉంచుకోకండి. కానీ మనం ఏం చేస్తాం?

ఫిక్స్‌డ్ డిపాజిట్స్. అన్నీ ఒకచోట చేర్చేస్తాం.

శ్రీ **నేను మీకు వార్నింగ్ ఇస్తున్నాను,**
గ్యారంటీగా ఎకానమిక్ ఎమర్జెన్సీ వస్తుంది, మొత్తం ఫ్రీజ్ అయిపోతాయి.
తరవాత మీరు మొర్రో మొర్రో అంటే లాభం లేదు.

శ్రీ చాలా జాగ్రత్తగా ఉండండి. కచ్చితంగా ఆ పరిస్థితి వస్తుంది. ఎందుకంటే దేర్ ఈజ్ నో అదర్ వే.

◇

ఆకాశంలో అనంతమైన వనరులు ఉన్నాయి కనుక భూమిలోంచి ఐరన్ టన్నులు టన్నులు తీసి పారేస్తున్నా పృథ్వికి కావలసిన ఐరను మళ్ళీ ఆ అంతరిక్షాల నుండి నార్త్ పోల్ ద్వారా వస్తూవుంటుంది.

కానీ ఇప్పుడు మనం ఏం చేస్తున్నాం అంటే, అసలు అది స్వీకరించగలిగేటటువంటి దానికంటే కూడా ఎక్కువ స్పీడ్‌లో తీసేస్తున్నాం.

◇

మరి మన ఆధ్యాత్మికత ఎందుకు ఇలాగ తప్పుడు దారులు త్రొక్కుతోందో?

అందరూ ఆధ్యాత్మికవేత్తకి ఇచ్చేయాలి, ఆధ్యాత్మికవేత్త మాత్రం అసలేం ఇవ్వడు.

-- ఆశ్రమానికి అందరూ చందాలు ఇచ్చేయాలి. ఆశ్రమం మాత్రం ఎవడికీ ఏదీ ఇవ్వదు.

◇

శ్రీ ఉపవాసాలు చేస్తాం, ఎవడైనా నా నోట్లో పెడితేనే తింటాను అంటే, నీ చేత్తో తీసుకుంటే ఏమైంది? ఇంకొకడి చేత్తో పెడితే ఏమైంది?

-- అలా మోసం చేసుకోకుండా, మనం జీవించటానికి దేశకాల పరిస్థితుల్లో మనం చేసుకున్న ప్రారబ్ధం, మన అదృష్టం వల్ల ఏదైనా లభిస్తే దాన్ని స్వీకరిస్తాం.

◇

◇

"మా పిల్లలు నేను చెప్పినట్టు వినటం లేదు మాస్టారు! వాళ్ళకి నా డబ్బు ఇవ్వను"

శ్రీ నువ్వేంటి ఇచ్చేది, వాళ్ళ అదృష్టం అది.

-- ఆ ప్రారబ్ధం ఉంది కనుక మీకు పిల్లలుగా పుట్టారు. ఆ ప్రారబ్ధమే లేకపోతే ఏ గుడిసెలోనో పుట్టుండేవాడు. అప్పుడు వాళ్ళ మీద మనకి ఆ కోపమూ రాదు.

శ్రీ కోపం లేదు కనుక అభిమానాన్ని పోగొట్టుకోవద్దు.

-- ప్రేమ ఉండొచ్చు. ప్రేమ బంధము కాకూడదు.


◇

మాత్సర్యము అంటే ఇది నాది అనే భావం కలిగి ఉండటం. అహంకారంలో నేను గొప్పవాడిని అనే భావం ఉంటుంది. మాత్సర్యం అంటే ఇది నాది. అంటే అహంకారం కంటే ఒక చిన్న మెట్టు క్రిందన.

◇

కళ్ళు మూసుకోండి. ఆ మానసికస్థితి!
నిత్యతృప్తమైన స్థితి, నిరాశ్రయమైనటువంటి స్థితి,
సర్వ పరిగ్రహాన్ని వదిలేసినటువంటి స్థితి,
ఏది దొరికితే దానితో సంతుష్టంగా ఉండే స్థితి,
ద్వంద్వాలకు అతీతముగా ఉన్నటువంటి స్థితి,
సిద్ధి, అసిద్ధి, ఈ రెండిటిని సమానంగా చూడగలిగే స్థితి,
ఆ మానసికస్థితిని ఆ జగద్గురువు మనకి అందరికీ
ఈనాడు అనుగ్రహించుగాక!

◇



# భగవద్గీత ఉపన్యాసాలు - 30

## జ్ఞానయోగము

1998, నవంబరు 29 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- సూర్యుడు కూడా ఒక మాయే
- మన మేరుదండము సూర్యుడికి ప్రతీక
- సూర్యుడిలో ఉన్న వేడి అగ్నిలోను, వెలుతురు చంద్రుడిలోనూ ఉన్నాయి
- వేడి ఉన్న పదార్థాలు అగ్ని సంపర్కంలో అగ్నిగా మారతాయి
- అగ్నిగా మారని వాహక పదార్థమే విభూతి
- వేదాల మొదటి సూక్తము అగ్నిసూక్తము
- సంగము జ్ఞానార్జనకు అడ్డు తగులుతుంది
- ఆహారం రూపంలో అగ్నినే తింటున్నాం
- ప్రతీ పదార్థంలోనూ అగ్ని ఉంది
- 4 తత్త్వాలనూ అగ్ని రూపాంతరం చెందిస్తుంది

---

❖

- జ్ఞానము అనే పదము తంత్రభాషలో సూర్యుడు గురించి ఉపయోగిస్తాం. చంద్రుడు, అగ్ని, సూర్యుడు.

-- ఇందులో సూర్యుడికి స్వతంత్రమైన ఉనికి లేదు. సూర్యుడు కూడా ఒక మాయే.

-- సూర్యుడికి తనంతట తనకి ఉండే ఉనికి ఏం లేదు. చంద్రుడు, అగ్ని కలిస్తే సూర్యుడు ఏర్పడతాడు.

- ఒక పదార్థం ఉంది - అగ్ని.
  చూసేవాడు ఉన్నాడు - చంద్రుడు.
  ఈ రెండిటికి మధ్య లింక్ జ్ఞానము. అది సూర్యుడు.

❖

❖

సూర్యుడు, చంద్రుడు, అగ్ని - ఇది ఒక త్రికోణం.

- ఈ త్రికోణాన్ని మనస్సులో పెట్టుకుని నిరంతరము శ్వాస గమనించుకున్నప్పుడు మన శిరస్సులో ఉన్న చంద్రుడు, మూలాధారంలో ఉన్న అగ్ని, శ్వాస ద్వారా లింక్ అవుతాయి. అప్పుడు సూర్యుడు ఏర్పడతాడు.

మన మేరుదండము సూర్యుడికి ప్రతీక.

- శ్వాస శిరస్సులోంచి ఒక విచిత్రమైన ప్రక్రియ ద్వారా సహస్రారం నుంచి విశుద్ధి చక్రంలోకి ప్రవేశిస్తుంది. మధ్యన ఆజ్ఞాచక్రము ద్రష్టగా ఉంటుంది.

❖

❖

- సూర్యుడులో ఉన్నటువంటి 'వేడి' అగ్నిలో ఉంది.
- -- సూర్యుడులో ఉండే 'వెలుతురు' చంద్రుడిలో ఉంది.

చంద్రుడిలో వేడి లేదు, వెలుతురు ఉంది.

అగ్నిలో వెలుతురు పెద్దగా లేదు. కానీ వేడి ఉంది.

- సూర్యుడులో వేడీ ఉంది, వెలుతురూ ఉంది.

❖

- ప్రకృతిలో ఏ పదార్థాన్ని మీరు చూసినా, ప్రతీ దానికీ అంతర్గతంగా ఎంతో కొంత వేడి ఉంటుంది.
- -- ఈ వేడి ఉన్నటువంటి పదార్థాలు అగ్ని సంపర్కంలో అగ్నిగా మారతాయి.

కర్రని నిప్పులో వేస్తే అగ్నిగా మారుతుంది. రబ్బరుని నిప్పులో వేస్తే ముందు కరిగి తరవాత అంటుకుంటుంది.

- కానీ కొన్ని పదార్థాలు ఉన్నాయి, అవి అగ్నిగా మారవు.

ఇనుము మండదు, ఎర్రగా మారుతుంది. దాన్ని బయటకి తీసేసే సరికి మామూలుగా మారిపోతుంది.

అంటే, కర్రలో అగ్ని ఉంది.
ఇనుములో అగ్ని లేదు.

ఇనుము అగ్ని దగ్గర ఉన్నప్పుడు అగ్ని వలె ప్రవర్తించింది. ఉపాసన వల్ల, దగ్గర కూర్చోవటం వల్ల.

- కానీ ఎప్పుడైతే అది అగ్నికి దూరం అయిపోయిందో, ఇనుము మళ్ళా ఇనుముగానే ఉండిపోయింది.
- -- అది బూడిదగా మారదు, భస్మముగా మారదు. యోగ విద్యలో ఈ భస్మాన్నే మనం విభూతి అంటాం.

అగ్ని యొక్క సంపర్కం వల్ల వచ్చిన విభూతి ఎలా వచ్చిందో కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

- అగ్ని అనే పదార్థంలోకి అగ్ని ఉన్న పదార్థం వేసేస్తే, ఆ పదార్థంలో ఉన్న అగ్ని అగ్నిలో జేరిపోతుంది.
- -- అగ్నికి వాహకముగా పనిచేసినటువంటి పదార్థము భస్మముగా మిగిలిపోతుంది.
- ఆ అగ్ని ఉన్న పదార్థములను మనం సమిధ అన్నాం.

❖

లీడరు అంటే ముందు ఉండి నడిపించేవాడు.

- మన ఋషి సాంప్రదాయంలో, వేద సాంప్రదాయంలో లీడర్ అనేవాడు ప్రజాభిప్రాయాన్ని గౌరవించడు.
- -- ప్రజలకు ఒక క్రొత్త అవగాహన, ఒక క్రొత్త ఐడియా ఇస్తాడు. అంత వరకు ప్రచారంలో ఉన్న ఐడియాస్‌ని తప్పు అని ఖండిస్తాడు.

❖

జ్ఞానావస్థితచేతసః - మీ జ్ఞానాన్ని ముందు వదిలేయండి.

- -- ఇది చెయ్యొచ్చా, చేయకూడదా? ఇది మంచిదా, ఇది చెడ్డదా? ఈ ప్రీ కన్సీవ్డ్ నోషన్స్ వదిలేయండి.

గత సఙ్గస్య ముక్తస్య, మీరు ఒక దానికి ఎటాచ్ అయిపోతారు. వచ్చిన పెద్ద గొడవ అది. అది మంచిది, చెడ్డది కూడా.

గత సఙ్గస్య ముక్తస్య - ఈ సంగం ఉందే, జ్ఞానావస్థితచేతసః జ్ఞానాన్ని పొందటానికి మీకు అడ్డు తగులుతుంది.

❖

- గురువులు రకరకాలైనటువంటి కండిషన్స్ పెట్టుకుని భూమి మీద లింక్ పెట్టుకుంటారు.
- శ్రీ గురువులు ఆసక్తి పెట్టుకున్నారు కదా అని శిష్యులు అక్కడ గురువుని ఇమిటేట్ చేయకూడదు.

❖

- ఆహార రూపంలో మీరు అగ్నినే తింటున్నారు.

ఆ అగ్ని ఎలా ఉంది? బి కాంప్లెక్స్ కాప్స్యూల్ లోపల బి కాంప్లెక్స్ అనే మందు ఉన్నట్టు.

శరీరంలో ఆల్‌రెడీ ఉన్న వైశ్వానర అగ్నినే ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, ప్రాణాగ్నులు అంటాం.

- మన శరీరంలో ఆ అగ్నులు ఉన్నాయి కనుక ఆహారం రూపంలో ఉన్న అగ్నులు మనం వేస్తూవున్నంత వరకు ఆ అగ్ని ప్రజ్వరిల్లుతూవుంటుంది.
- -- శరీరము జీవిస్తూ వుంటుంది. నవద్వారే పురేదేహీ, ఈ శరీరము అనే పురము జీవిస్తూవుంటుంది.

❖

❖

ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథ్వి

ఈ ఐదింటిలో అగ్ని మధ్యన ఉన్నది. ఒకవైపు ఆకాశము, వాయువు, ఇంకొక వైపు జలము, పృథ్వి.

ఆకాశము, వాయువు = జలము, పృథ్వి

⇨ ఐస్ ఉంది అనుకోండి, సోలిడ్ స్టేట్‌లో ఉంది, దాన్ని పృథ్వీతత్వం అంటాం. దానికి కొంచెం అగ్నిని చూపిస్తే పృథ్వీతత్వం నుంచి జలతత్వానికి వస్తుంది.

⇨ దాన్ని ఇంకాస్త వేడి చేశాం. వాయువుగా మారుతుంది.

***అంటే అగ్ని ఏం చేసింది?***

పృథ్వీతత్వం నుంచి జలతత్వానికి తీసుకొచ్చింది. జలతత్వం నుంచి వాయుతత్వానికి తీసుకెళుతుంది.

⇨ ఇంకాస్త వేడి చేశాం అనుకోండి, ఆకాశతత్వంలోకి వెళుతుంది. ఏ విధంగా?

- పృథ్వీతత్వంలో అణువులు చాలా దగ్గరగా ఉంటాయి.
- జలతత్వంలో అణువులు కొంచెం దూరం అవుతాయి. కానీ కలిసే ఉంటాయి.
- వాయువుగా వచ్చేసరికల్లా అణువులు విడిపోతాయి.
- ఇంకా వేడి చేస్తే అణువులు దూరం దూరం వెళతాయి. అంటే ఆకాశం వస్తుంది.

కానీ ఇదంతా దేని వల్ల జరిగింది? అగ్ని వల్ల జరిగింది.

అదే విధంగా అగ్ని వల్ల ఆకాశం నుంచి పృథ్వి వస్తుంది.

⇨ ఆకాశంలో అణువులన్నీ దూరం దూరంగా ఉన్నాయి.

⇨ వేడి తగ్గించాం. ఏమౌతుంది? మెల్లిమెల్లిగా అణువులు దగ్గరకి వస్తాయి. వాయువు.

⇨ ఇంకా తగ్గించాం. వాయుస్థితిలో ఉన్నటువంటి నీటి అణువులు నీరుగా మారిపోతాయి.

⇨ ఇంకా తగ్గించాం. ఐస్‌గా చేశాం.

❖ అంచేత అగ్నియే రెండు రకాలైన మార్పులకీ కారణం.

-- ఇటు కావాలి అంటే పృథ్వీతత్వం వైపు వచ్చేయొచ్చు. లేదంటే ఆకాశతత్వం వైపు తీసుకెళ్ళవచ్చు.

❖

❖

లోహముతో చేసిన వినాయకుడి బొమ్మ ఉంది. ఆ వినాయకుడి బొమ్మని పార్వతి బొమ్మగా మార్చాలి అంటే ముందు దాన్ని కరిగించాలి. అంటే వేడి చేస్తాం.

కరిగించాక దాన్ని మళ్ళా చల్లారుస్తాం.

***చల్లార్చేటప్పుడు మీరు ఏం మార్పు చేస్తారు?***

మూసని మారుస్తారు. దాన్ని వినాయకుడి బొమ్మ వచ్చే మూసలో పోయకుండా, పార్వతి మూసలో పోశారనుకోండి, అది పార్వతి బొమ్మ అయిపోతుంది.

❖ అంచేత ఏ పదార్థాన్ని అయినా మీరు అగ్నిని ఉపయోగించుకుని దాన్ని వాయుస్థితిలోకి తీసుకెళ్ళిపోయి మూస మార్చేశారనుకోండి, అప్పుడు దాని రూపం మారిపోతుంది.

అదే సాయిబాబా వాళ్ళు చేసేది.


❖

నచికేతుడి తండ్రి వట్టిపోయిన ఆవుల్ని దానం చేస్తున్నట్టు ఆ కథలో వస్తుంది.

వట్టిపోయినటువంటి అవులు అంటే చాలా మంది సాధనలు చేసి చేసి చేసి ఏ స్థితికి జేరుకుంటారు అంటే, తరవాత వాళ్ళు ఆ ఇంద్రియాలను ఉపయోగించుకోలేరు.

❖ కానీ వట్టిపోయిన ఆవుల్ని చాలా మంది సాధకులు భగవంతుడికి అర్పిస్తారు. ఎందుకూ పనికిరాదు. రిటైర్ అయిపోయాక సాధన చేస్తాం అంటే అంతేకదా!


❖



# భగవద్గీత ఉపన్యాసాలు - 31

## జ్ఞానయోగము

1998, డిశంబరు 1 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- అభ్యాసం వల్ల జరిగే ప్రమాదం - యాంత్రికత
- అనంతమైన విద్య - అనంతమైన గురువులు
- ప్రకృతిలోని ప్రతీ సంఘటనా గురువే
- నిద్రాస్థితికి, ధ్యానస్థితికి తేడా
- మన చేతనత్వానికి వేదాలలో అగ్ని అని పేరు
- 4 పురుషార్థాలు - 4 వర్ణాలు
- యజ్ఞమయ కర్మలు చేస్తే మీ జీవితంలో ఆ విశాలత్వం వస్తుంది
- యజ్ఞము అంటేనే శాక్రిఫైస్
- అలాంటి భగవంతుడు లేడు
- వనరులు, కాలాన్ని ఎక్కడెక్కడ ఉపయోగిస్తామో, దాన్ని యజ్ఞము అంటాం

---

జర్మనీలో స్వీడెన్ బర్గ్ అని ఒక వ్యక్తి ఉండేవాడు. ఒకసారి ఐదంతస్తుల భవంతి పై నుంచి క్రిందకి పడ్డాడు. ఇంక జర్మనీలో ఏ రేడియో స్టేషను ఆన్‌లో ఉన్నా, అది అతనికి కంటిన్యూస్‌గా వినిపించటం మొదలెట్టింది.

దివ్యశ్రవణము! ఆ క్రింద పడటంలో ఎక్కడో అది తెరుచుకుంది.

కానీ, అలాంటివి పూర్వజన్మ సంస్కారం వల్ల జరుగుతాయి. పూర్వజన్మలో ఆ చివారు వరకూ వచ్చేశాడు. ఆ చివరి పుష్ ఆ సంఘటన అతనికి ఇచ్చింది.

---

సమాజంలో మీరు ఎంత పనికి రాకుండాపోతే, అది ఈనాడు యోగవిద్య లక్షణంగా చెప్పుకుంటున్నాం.

యోగవిద్య భౌతిక జగత్తులో కూడా మిగతా వాళ్ళకంటే గొప్పవాడిని చెయ్యాలి. వైభవాన్ని అందివ్వాలి.

ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వానికి ప్రపంచంలో ఉన్న వాళ్ళు అందరూ కూడా దాసోహం అనగలిగే స్థితికి వెళ్ళాలి.

ఆ యోగవిద్య గురించి మనం మాట్లాడుకుంటున్నాం తప్ప, పలాయనవాదము, ప్రపంచం నుంచి పారిపోయే యోగవిద్యను మనం మాట్లాడుకోవటం లేదు.

❀✧❀

మనస్సు ఎక్కడెక్కడో ఆలోచించేస్తూ వుంటుంది, నోళ్ళు సహస్రనామాలు చదివేస్తూవుంటాయి.

శ్రీ మీరు ఒకే స్తోత్రము, ఒకే సాధన ప్రతీ రోజూ చేస్తే జరిగే ప్రమాదం ఏమిటంటే,

-- అది అభ్యాసం అయిపోవటం వల్ల శరీరము ఆ పని యాంత్రికంగా చేసేయటం మొదలెడుతుంది.

అందువల్లనే ఒకే సిస్టమ్‌ని ప్రాక్టీస్ చేసే వ్యక్తులు, చివరికి ఏమీ మేం లాభం పొందలేకపోతున్నాం అంటారు.

శ్రీ అందుకని ఇన్ని రకాలైనటువంటి సిస్టమ్స్.
మీరు సాధన మార్చుకుంటూ ఉండాలి.

❀✧❀

మనము పురుగులుగా ఆవిర్భవించిన స్థితి నుంచి ఆబ్రహ్మకీటజనని, పురుగులు స్థితి నుంచి ఆ బ్రహ్మత్వం వైపుకి వెళ్ళగలిగే స్థితి వరకూ చెప్పే పరావిద్యను మీకు అందించే గురువులు ఎంత మంది కావాలి?

శ్రీ ఒకే వ్యక్తి చెప్పాలనుకున్నా చెప్పలేడు. ఇంపాజిబుల్.

కాలేజీలో ఒక్క కెమిస్ట్రీ చెప్పటానికే 16, 20 మంది లెక్చరర్సు ఉంటాం. భౌతిక జగత్తులో చిన్న సబ్జెక్ట్ అది.

శ్రీ మరి సర్వ మావృత్యతిష్ఠతి, ఆ విద్యను నేర్పటానికి ఎంత మంది గురువులు కావాలి?
అనంతమైన విద్య, అనంతమైన గురువులు.

❀✧❀

"ధ్యానంలో బాహ్యస్మృతి లేదు మాస్టారు!"
అలాగ చాలా మంది జపం చేస్తూ నిద్రపోతారు.

శ్రీ అది ధ్యానస్థితి కాదు. <u>నిద్రాస్థితి.</u>

***ధ్యానస్థితి అని మీకు ఎలా తెలుస్తుంది?***

శ్రీ అద్భుతమైన శాంతి, ఒక అద్భుతమైన ప్రేమతత్వము మీకు తెలియకుండానే మీలో డెవలప్ అవుతుంది.

-- బాహ్యస్మృతి కోల్పోయి, స్మృతి వచ్చిన తరవాత ఈ శాంతి, ఈ ప్రేమ, ఈ క్షమాగుణం మీలోకి వస్తే అది సమాధి స్థితే, ధ్యానస్థితే.

❀✧❀

❀✧❀

శ్రీ సూర్యుడిలో ఉన్నటువంటి వెలుతురుని వాడుక భాషలో అయితే చంద్రుడు అంటాంకాని, ఆధ్యాత్మిక జగత్తులో దానికి సోముడు అని పేరు. సోమరసము.

సూర్యుడులో ఉన్న చల్లదనము సోముడు. చల్లదనము అంటే "వెలుతురు వితౌట్ హీట్". అందుకే వెలుతురుని "కోల్డ్ హీట్" అని కూడా అనొచ్చు.

చేతసము, కాన్సస్‌నెస్, ఎవేర్‌నెస్, నేను ఉన్నాను అనేటటువంటి ఉనికి, దీన్ని ఏమంటాం మనం? అగ్ని.

శ్రీ ఈ అగ్ని, సోముడు, రెండూ కలిస్తే వేడీ ఉంటుంది, వెలుతురూ ఉంటుంది. దాన్ని సూర్యుడు అంటాం.

❀✧❀

సూర్యచంద్రాగ్నిలోచన.

ఒక విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలి అంటే కన్ను పనిచేస్తూవుండాలి.

శ్రీ అందుకే ఒక మనిషి మాట్లాడుతూవుంటే, వాడ్ని చూడకుండా కళ్ళుమూసుకుని వింటే అర్థమయ్యేదానికంటే చూస్తూ వినేది ఎక్కువ అర్థమవుతుంది.

-- కళ్ళు మూసుకుని వింటే మీకు ఏకాగ్రత కుదరదు.

ఆ కళ్ళ యొక్క పని ప్రకృతిలో ఈ మూడూ చేస్తూ వుంటాయి. చంద్రుడు, సూర్యుడు, అగ్ని.

❀✧❀

శ్రీ మీరు ఎంత పెద్ద త్యాగాన్ని చేస్తారో,
అంత పెద్ద ఫలితం వస్తుంది.

శ్రీ రామకృష్ణ పరమహంస తన సర్వస్వాన్నీ త్యాగం చేసేశాడు కనుక భగవంతుడు కూడా ప్రతిగా తనని తాను పూర్తిగా ఇచ్చుకున్నాడు. లేకపోతే బే బే యే.

శ్రీ నువ్వు ఎంత ఇస్తే భగవంతుడు అంతే ఇస్తాడు తప్ప, ఒకడేమో రెండు అక్షింతలు వేసి దణ్ణం పెట్టాడని అన్నీ ఇచ్చేస్తాడా? ఒకడు దణ్ణం పెట్టలేదుకాని, చాలా కష్టపడ్డాడు. వాడికి ఫలితం ఇవ్వడా?

-- <u>అలాంటి భగవంతుడు లేడు.</u>

❀✧❀

✧

**అగ్ని అంటే ఏమిటి?**

వేడి కాదు, మన చేతనత్వము, మన ఎవేర్‌నెస్!

ఇది వరకు నాకు చాలా కోపం వచ్చేది. ఇప్పుడు కోపం రావటం లేదు. లేకపోతే ఇప్పుడు విసుక్కుంటున్నాను.

శ్రీ అంచేత విసుక్కోవటం, శాంతంగా ఉండటం అనే రకరకాలైన గుణాలు అన్నిటినీ దర్శించే ఎవేర్‌నెస్‌ని, జ్ఞానాన్ని, వేదభాషలో మనం అగ్ని అంటాం.

✧

అన్నిటినీ ఆవరించి ఉన్న అద్భుతమైన చేతనత్వాన్ని ఉంచుకుని కూడా మనం ఏ విధంగా జీవిస్తున్నాం?

① ఒకటి, ఉన్న పరిస్థితుల్ని తిట్టుకుంటూ ఉంటాం.

② చాలా మందికి అసలు అంత ఓపికా ఉండదు. "పోనీలే, ఏదో ఒకటి! జరిగిపోతున్నాయి రోజులు. ఏదో ఒకటి గడిపేద్దాం. నాకు ఉన్నటువంటి బాధ్యతలు నేను చేస్తాను. చేయగలిగింది ఏదో చేస్తాను."

శ్రీ ఈ రెండూ తప్పే. మీరు ఇంకా విశాలంగా జీవితం జీవించవచ్చు.

-- ఎప్పుడు మీ జీవితంలో ఆ విశాలత్వం వస్తుంది అంటే, యజ్ఞమయ కర్మ ఎప్పుడైతే మీరు చేస్తారో, అప్పుడు.

✧

**యాగాలకి, యజ్ఞాలకి తేడా ఏమిటంటే,**

① చాలా రోజుల పాటు జరిగేది <u>యాగము.</u>

② లిమిటెడ్ టైమ్ పాటు ఉండేది <u>యజ్ఞము.</u>

③ ఇంకా తక్కువ జరిగేది <u>హోమము.</u> ఒక గంటా, రెండు గంటల్లో పూర్తయిపోయే దానిని హోమము అంటాం.

కానీ ప్రక్రియ ఒకటే అన్నిటిలో కూడా.

③ తక్కువ తింటే <u>టిఫిన్</u> అంటాం.

② ఎక్కువ తింటే <u>భోజనం</u> అంటాం.

① ఇంకా ఎక్కువ తింటే <u>విందు</u> అంటాం.

కానీ పదార్థాలు అవే ఉంటాయికదా!

✧

యథాశక్తి బంగారంతోకాని, మట్టితోకాని, ఆఖరికి భావనతోకాని మీరు విగ్రహాన్ని తయారుచేసుకోవచ్చు అని చెప్పారనుకోండి, "భావనతో చేసుకుంటాం లెద్దు!"

శ్రీ మీకు కూడా భావనలోనే వస్తుంది.

☺ మీరు భావనలో విగ్రహం తయారు చేసుకుని కారు కావాలి అన్నారనుకోండి, సరే, కారులో తిరుగుతున్నాను అని భావించుకోండి అంటాడు. దానికేముంది.

✧

రెండు రకాలైన శాక్రిఫైస్‌లే మీరు చేయగలరు.

① డబ్బులు, అంటే వనరులు శాక్రిఫైస్ చేయగలరు.

② లేకపోతే కాలాన్ని అయినా శాక్రిఫైస్ చేయగలరు.

శ్రీ వనరులు, కాలాన్ని ఎక్కడెక్కడ ఉపయోగిస్తామో, దాన్ని <u>యజ్ఞము</u> అంటాం.

-- వీటిని మీరు ఎంత ఎక్కువ దేనికి ఉపయోగిస్తే, మీకు అంత ఫలితం అందులో వస్తుంది.

⇨ ఇల్లు కట్టుకోవటానికి మీ కాలాన్ని, వనరుల్ని ఉపయోగించుకున్నారు, ఇల్లు వస్తుంది.

⇨ కారు కొనుక్కోవటానికి మీ కాలాన్ని, వనరుల్ని ఉపయోగించుకున్నారు, కారు కొనుక్కుంటారు.

⇨ భగవంతుడ్ని దర్శించటానికి మీ వనరుల్ని, కాలాన్ని వినియోగిస్తారు, భగవంతుడ్ని దర్శించుకుంటారు.

✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 32

## జ్ఞానయోగము

1998, డిశంబరు 2 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ధారణ, ధ్యాన, సమాధిల కలయిక సంయమనం
- యోగవిద్యలో మొట్టమొదటి మెట్టు యమ, నియమాలు
- యమ, నియమాలతో వచ్చే భౌతిక సిద్ధులు
- అర్హత లేనిది కావాలనుకోవటం దొంగతనమే
- మీరు పిల్లల్ని కసితో బాదుతున్నారు
- యమములు - సామాజికంగా పాటించేవి
- నియమములు - వ్యక్తిగతంగా పాటించేవి
- ఫలానా గురువు యొక్క శిష్యుడ్ని అనే ఆసనం మీద కూర్చోండి
- ప్రత్యాహారము - ఆహార, విహారాల సమత్వము
- ధ్యానం, సమాధి మీ చేతిలో లేదు. ఇట్ హేపెన్స్

---

❀ సంయమనము అనే పదానికి అర్థం యోగభాషలో కంట్రోల్ అని కాదు.

-- <u>ధారణ, ధ్యాన, సమాధి</u> అనే మూడు స్థితులు ఎప్పుడైతే ఒకే చోట కలుస్తాయో, దాన్ని సంయమనం అంటాం.

❀ ఈ అష్టాంగ యోగవిధానంలో 8 స్టెప్స్ ఉన్నాయి.

-- <u>యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార</u> - ఈ ఐదు ఒక స్థితి. బాహ్యస్థితి.

-- అంతరంగస్థితికి సంబంధించినటువంటివి మిగతావి మూడు - <u>ధారణ, ధ్యాన, సమాధి.</u>

*మనం సాధన ఎందుకు చేస్తున్నాం అంటే,*

❀ భౌతిక జగత్తులో ఉచ్ఛస్థితికి వెళ్ళటానికి కాదు.

-- ప్రకృతి రహస్యాలను తెలుసుకుని, మన జీవితంలో ప్రకృతి నిర్దేశం ఏమైనా ఉన్నదా? అనేది తెలుసుకోవటానికి. ప్రకృతి మనల్ని ఒక విశేషమైన లక్ష్యం కొరకు భూమి మీదకి పంపించింది.

-- ఆ స్థాయికి వెళ్ళటానికి చేసే ప్రయత్నాలలో అష్టాంగ యోగవిద్య అవసరం అవుతుంది.
లేకపోతే అవసరం లేదది.

❋ అష్టాంగ యోగవిద్యలో మొట్టమొదట మనం సాధన చేయవలసినవి యమ, నియమాలు.

-- యమము అంటే సమాజంలో మనం ఎలా ప్రవర్తించాలి అనేది. నియమము అంటే వ్యక్తిగతంగా మనం ఎలా జీవించాలి అనేది.

వాటికి ఐదు, ఐదు సూత్రాలు ఉన్నాయి.

❋ అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము - ఇవి యమములు.

① మొదటిది, అహింస.

-- అహింస కనుక మీరు ప్రాక్టీస్ చేయగలిగితే మీ సన్నిధానంలో వైరభావాలు ఉండవు.

② అహింస తరవాత సత్యము.

-- 12 ఏళ్ళ పాటు ఈ సత్యాన్ని ఎవరైతే ప్రాక్టీస్ చేస్తారో, అతను ఏం అంటే, అది జరుగుతుంది.

-- ఋషుల యొక్క వాక్కు జరగటానికి కారణం వాళ్ళ యొక్క సత్యప్రతిష్ఠయే.

③ వాక్కు తరవాత అస్తేయము. మనది కాని వస్తువుని మనం ముట్టుకోకుండా ఉండటం.

-- అస్తేయాన్ని ప్రాక్టీస్ చేసే వ్యక్తి భూమి లోపలకి కనుక తన దృష్టిని ప్రసరింపచేస్తే, భూమిలో ఉన్న రత్నాలు అతనికి కనిపించటం మొదలెడతాయి.

④ బ్రహ్మచర్యము సాధారణ బ్రహ్మచర్యము నుంచి నిరంతరము మన మనస్సు భగవంతుడి మీద లగ్నం అవటం వరకు వేరే అవుతూవుంటుంది.

-- ఇది ప్రాక్టీస్ చేసుకోగలిగితే, నిరంతరమూ భగవంతుడి యొక్క సన్నిధానంలో మీరు జీవిస్తూవుంటారు.

⑤ తరవాత అపరిగ్రహం. అపరిగ్రహం అంటే ఎవడైనా మనకి ఏదైనా ఒక వస్తువు ఇచ్చినా తీసుకోము.

-- ఇది ప్రాక్టీస్ చేసుకోగలిగితే, పాతంజలి ఏం చెప్తాడు అంటే, మీకు పూర్వజన్మ స్మృతులు లభిస్తాయి.

❋ శుచి, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము - ఇవి ఐదు నియమాలు.

① శుచి యొక్క పరాకాష్ఠ మడిగా మారింది.

-- శుచి కనుక ప్రాక్టీస్ చేస్తే, వాడు ఒక శరీరం నుంచి ఇంకొక శరీరానికి అలా శరీరాలను మార్చేసుకోగలడు.

② శుచి తరవాత సంతోషము. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. ఏది దొరికితే అదే, ఎక్కడ ఉంటే అదే ఆనందం.

-- అతని సన్నిధానంలో పరమమైన ఆనందం, తుష్టి అంటామే, పీస్, శాంతి లభిస్తుంది అని చెప్తాడు.

③ తపస్సు! ఇంద్రియాలకు ఏది ఇష్టమో, అది ఇవ్వం. అది తప్ప మిగతావన్నీ ఇస్తాం. తపస్సు అంటే అది.

-- తపస్సు వల్ల శరీరంలో ఉన్న వాసనలు, లిమిటేషన్స్, శరీరంలో ఉన్న మాలిన్యాలు తొలగిపోతాయి.

④ తరవాత స్వాధ్యాయము.

-- చదివినటువంటి మంచి విషయాలను ప్రాక్టీస్‌లో పెట్టుకోవటం స్వాధ్యాయం.

⑤ లాస్ట్‌ది ఈశ్వరప్రణిధానము.

-- ప్రకృతి అంతా భగవంతుడి నిర్మాణమే. మనం ఎక్కడ ఉన్నామో, అక్కడ భగవంతుడే పెట్టాడు. ఈ భావన.

ఒక వ్యక్తి ఒక్క క్షణం ముందు వరకు నిరుద్యోగి. అప్పుడే వాడికి కలెక్టర్ పోస్టింగ్ వచ్చింది. ఇప్పుడు వాడు కలెక్టర్ "ఆసనం" మీద కూర్చుంటాడు. కూర్చోగానే ఈ నిరుద్యోగికి పవర్స్ వచ్చేస్తాయి.

❋ ఆసనం అంటే అది. మీరు ఏ ఆసనం మీద కూర్చున్నారు? మామూలు వ్యక్తిగా కూర్చున్నారా?

-- ఫలానా గురువు యొక్క శిష్యుడిగా కూర్చున్నారా? శిష్యుడుగా మీరు కూర్చుంటే, ఆ గురువు యొక్క తపఃశ్శక్తి అంతా మీకు ఉపయోగపడుతుంది.

శ్రీ ఫలానా గురువు యొక్క శిష్యుడ్ని అనేటటువంటి ఆసనం మీద కూర్చోండి.

❀✧❀

ॐ మీరు ఒక గురువుని ఎన్నుకుంటే, మీ యొక్క ఆసనము ఆ గురువుకి తగిన స్టాండర్డ్‌లో ఉండాలి.

మరి ఆ గురువుకి తగిన స్టాండర్డ్‌లో ఉండాలి అంటే, ఆ గురువు మీ నుంచి ఏం కోరుకుంటున్నాడు? ఆ గురువు మీకు ఏం చెప్పాడు? ఇవంతా తెలియాలి.

ఆసనం అంటే గురువు యొక్క మానసిక స్థితి.

ॐ ఆ మానసికస్థితి మీకు అర్థమవ్వాలి అంటే, గురువు యొక్క వ్యక్తిత్వంలో మీరు కలిసిపోవాలి.

-- గురువు ఏ మానసికస్థితిని నీలో పెంపొందిచాలని కోరుకుంటున్నాడో, ఆ మానసికస్థితిని తెచ్చుకుని సాధన మొదలెట్టాలి. ఆసనం అంటే అది.

❀✧❀

ఆసనం తరవాత ప్రాణాయామం. ఈ జ్ఞానయోగం లోనే ప్రాణాయామం గురించి శ్రీకృష్ణుడే స్వయంగా చెప్తాడు.

ప్రాణాయామము తరవాత ప్రత్యాహారము.

❀ ప్రత్యాహారము అంటే ఇంద్రియాలకు ఎక్కువా, తక్కువా కాకుండా ఎంత ఆహారం ఇవ్వాలో అంతే ఇస్తే, ఇంద్రియాలు మిమ్మల్ని బాధించవు.

-- ఆకలేసింది, ఎంత ఆకలేసిందో, అంతే తినండి. రుచి కోసం తినకండి. చదువుకొంటున్నారు, ఎంత చదువు కోవాలో, అంతే చదవండి. చూస్తున్నారు, ఎంత చూడాలో అంతే చూడండి.

ఆహారానికి ఎగ్జాంపుల్ ఇచ్చానుకదా, కడుపు నిండేంత వరకు తినండి.

*సాధారణంగా యోగవిద్యలో ఏం చెప్తాం?*

సగం ఆహారంతో నింపుకోండి.
మిగతా సగంలో 1/4 నీళ్ళతో నింపుకోండి.
మిగతా 1/4 ఖాళీగా ఉంచుకోండి.

❀ ఇది నాలికకు సంబంధించిన ప్రత్యాహారం. అలాగే మిగతా ఇంద్రియాలకు కూడా ప్రత్యాహారాలు చేసుకున్నాక మాత్రమే అంతరంగ సాధనలోకి ప్రవేశిస్తాం.

❀✧❀

❀✧❀

❀ ధారణ, ధ్యానము, సమాధి - ఈ మూడింటిని కలిపి "సంయమాగ్ని" అంటాం.

*తమాషా ఏమిటి అంటే,*

ఇవన్నీ మీకు వచ్చు. ఇది మీరు నిత్యజీవితంలో ఉపయోగించుకునేదే. సినిమాహాల్లో కూడా ఇది చేస్తున్నారు. ఎలా చేస్తున్నారో చూడండి.

సినిమా హాల్‌కి వెళ్ళాం. తెరలేవలేదు

① మాట్లాడుతూవుంటారు, అంతా చేస్తూవుంటారు. కానీ మధ్య మధ్యన తెర మీద మీ దృష్టి పడుతూ ఉంటుంది. ఇది "ధారణ" అంటాం.

తెరలేచింది. సినిమా బావుందనుకోండి, మెల్లి మెల్లిగా మీ మనస్సు సినిమా మీద లగ్నం అయిపోతుంది.


② ప్రక్కన ఎవరు కూర్చున్నారు, ఇవేవీ మీకు గుర్తురావు. నేను చూస్తున్నాను అని మీకు తెలుస్తుంది, సినిమా చూస్తూవుంటారు. దీన్ని "ధ్యానము" అంటాం.

అంటే ఒకే విషయం మీద మీ మనస్సు లగ్నం అయింది.

③ కొంతసేపు అయిన తరవాత మిమ్మల్ని మీరు మర్చిపోతారు. మీరు ఉన్నారని మీకు గుర్తు కూడా ఉండదు. మీలో సినిమా మాత్రమే ఉంటుంది. అది "సమాధి".

❀ సినిమాలో ఉన్న ఎట్రాక్షన్ ఏమిటి అంటే, ఇన్‌డైరెక్ట్‌గా మీరు అక్కడ సమాధిలో ఉంటారు.

✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 33

## జ్ఞానయోగము

1998, డిశంబరు 4 (?) వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ఆహారంలో సుగంధ ద్రవ్యాల పాత్ర
- నాలికపై 6 చక్రాలకు సంబంధించిన భాగాలు
- భజనపరులకు కాదు భగవద్గీత
- ఆంధ్రప్రదేశ్‌లో రకరకాల వంటకాలకు కారణం
- పండుగలు - పిండివంటలు
- హోటల్స్ భారతీయ సంస్కృతికి పనికిరావు
- శంఖం ఊదటం చెముడికి పెద్ద మందు
- ఏకాదశి ఉపవాసం ప్రాముఖ్యత
- ఆధునిక కాలంలోని తపస్సు - సమయ, ఇంద్రియ, విచార (వాక్), అర్థ సంయమాలు
- అర్థ సంయమనము - అతి మానస చేతనత్వం

---

✧✧✧

- కుటుంబం సైకలాజికల్ మేకప్‌ని ఆహారం ద్వారా మార్చవచ్చు అనేది ఆయుర్వేదంలో ఫస్ట్ ఫార్ములా.
- లవంగాలు, యాలకులు, మిరియాలు, వాటిని సుగంధద్రవ్యాలు అంటారు. సుగంధము, అంటే అవి మూలాధార చక్రానికి సంబంధించినవి.

ఆహార పదార్థము నోటి ద్వారా లోపలికి వెళుతుంది, సుగంధము నాశిక ద్వారా వెళుతుంది.

- సుగంధ ద్రవ్యాలు కనుక మీరు ఉపయోగించుకోవటం నేర్చుకుంటే, శరీరంలో ఏ లోటూ ఉండదు.

✧✧✧

✧✧✧

- మన నాలిక మీద ఆరు చక్రాలకి సంబంధించిన ఆరు అతి స్పష్టమైనటువంటి భాగాలు ఉన్నాయి.

-- నాలిక యొక్క ఏ భాగానికి తగిలితే మీకు చేదుగా ఉంటుంది, ఏ భాగానికి తగిలితే తీపి తెలుస్తుంది అనేది తెలుసుకుని, ఆహారాన్ని ఆ భాగానికి తీసుకెళ్ళ గలిగితే, మీ మొత్తం ఆరోగ్య పరిస్థితి మారిపోతుంది.

✧✧✧

- భజనపరులకు కాదు భగవద్గీత.

నిత్యజీవితంలో మీరు ఉపయోగించుకోవాలి.

✧✧✧

✤✧✤

- ఇన్ని రకాలైనటువంటి ఆహారపదార్థాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. దానికి కారణం ఉంది.

ఎంచేతంటే, మీరు మిగతా ఏ పంజాబో అటో వెళ్ళిపోండి, రొట్టెలు, మజ్జిగ. నార్త్ ఇండియాకి వెళ్ళిపోండి, మెయిన్ ఫుడ్ ఏమిటంటే, రొట్టెలు, బంగాళాదుంపలు కూర. మీరు వెళ్ళి చూస్తే, మీకు విసిగెత్తిపోతుంది.

✤✧✤

- ఉప్పు అన్ని సంస్కారాలను విరిచేస్తుంది. అంచేత కూరలు కొని తెచ్చాక వాటిని కొంచెం ఉప్పు నీళ్ళల్లో కనుక పడేస్తే ఆ మొత్తం సంస్కారాలు పోతాయి.

ఇంక అప్పుడు వండే వాళ్ళ సంస్కారం ఉంటుంది. మళ్ళా అదో పెద్ద ప్రమాదం. ఏదో ఇరిటేషన్‌తో వండుతారు.

- ఇంక ఎంత సాత్వికమైన ఆహారం అయినా మీకు ఇరిటేషన్ వస్తుంది.

✤✧✤

- పండుగనాడు చాలా టైమ్ మనకి ఈ పిండి వంటలు చేసుకోవటంలోనే ఖర్చయిపోతుంది.
  ఖర్చు అవ్వాలి, పిండి వంటలు తినాలి. ఎందుకు?

-- పండుగ అంటే పండు"గ", టూ బికమ్ ఏ ఫ్రూట్. పండుగలనాడు ఆ రోజు రిజల్ట్స్ వస్తాయి.

ప్రకృతిలో మీ ఇష్టం వచ్చినప్పుడు రిజల్ట్స్ రావు. ప్రతీ సంవత్సరము భాద్రపద శుద్ధ చవితి, వినాయకుడు, మూలాధారచక్రము నుంచి ఆ సైకిలు స్టార్టవుతుంది.

- షట్చక్రాలకి సంబంధించిన పండుగలు ఉన్నాయి.

దీపావళి ఏ చక్రానికి సంబంధించిన పండుగ అయివుంటుంది? ఆ రోజు దీపాలు, జ్యోతులు వెలిగిస్తాం.

ఏ మాసంలో ఏ పండుగలు వస్తున్నాయో, ఆ పండుగలు వెనకాతల సూర్యుడు యొక్క పొజిషన్ ఎలా ఉందో మీరు పట్టుకుంటే అప్పుడు వినాయక చవితినాడు చేయవలసిన ఆహార పదార్థాలకి దుర్గా నవరాత్రుళ్ళలో చేసే ఆహారపదార్థాలకి ఉన్నటువంటి తేడా అర్థమవుతుంది.

✤✧✤

✤✧✤

- బయట ఎవడిచ్చినా తినొద్దు! హోటల్స్ అవీ భారతదేశ సంస్కృతికి పనికిరాదు అని చెప్పేది ఎందుకు అంటే,

-- <u>ఆహారం ద్వారా మనస్సు నిర్మితం అవుతుంది.</u> ఎలాంటి ఆహారం తింటే, అలాంటి మనస్సు ఏర్పడుతుంది అని యోగవిజ్ఞానం చాలా స్పష్టంగా చెప్తోంది.

శ్రీ <u>సాధ్యమైనంత వరకు బయట తినకండి.</u>

-- మన మనస్సు పాడుచేసుకోవటం కంటే హోటల్లో తినటం మానేయటం బెటరు.

- అందుకే ఆహారాన్ని అమ్ముకోకూడదు అనేటటువంటి ఒక నియమం భారతదేశంలో ఉండేది.

✤✧✤

ఒక మూడు అడుగుల పొడుగున్న కూల్‌డ్రింక్స్ స్ట్రా లాంటిది తీసుకోండి. దానితో నీటిలో ఊదమనండి.

చెమిటివాడు ఊదితే బుడగలు రావు.

- ప్రతీ రోజూ కనుక వాడి చేత ఊదిస్తూవుంటే, ఒక సంవత్సరానికో ఎప్పటికో బుడగలు వస్తాయి.

-- <u>బుడగలు వస్తే వాడి చెముడు పోతుంది.</u>

- శంఖం ఊదటం అనేది చెమిటికి చాలా పెద్ద మందు. శంఖాన్ని రెగ్యులర్‌గా ఊదుతూవుండి, రోజూ వింటోన్నవాళ్ళకి చెముడు రాదు అని యోగశాస్త్రం చెప్తోంది.

✤✧✤

① ఇంద్రియాలు ఎలా పనిచేస్తున్నాయి, ఏం చేస్తున్నాయి అనేది గమనిస్తూ, ఇంద్రియాల యొక్క శక్తిని ఆ విధంగా మీరు పెంచుకోవచ్చు. ఇది ఒక విధానం.

② లేదా, ఏదైనా ఒక శక్తిని పెంచుకోవాలి అంటే కొన్నాళ్ళు దాన్ని ఉపయోగించుకోవటం మానేయవచ్చు.

అజీర్ణంగా ఉంటే ఉపవాసం చేస్తాం.

శ్రీ <u>కానీ నా సజెషన్ మాత్రం</u> ఏమిటంటే, ఎవ్వరి సన్‌డే సాధ్యమైనంత వరకు అతి తక్కువ ఆహారం తీసుకోవటం అనేది చాలా మంచి అలవాటు.

✤✧✤

- మన ఐదు ఇంద్రియాలలో ఏ ఇంద్రియంలో లోపం ఉన్నా ఆ ఇంద్రియాన్ని మీరు కొన్నాళ్ళు ఉపయోగించుకోవటం మానేయండి. ఆటోమాటిక్‌గా నేచర్ దాన్ని సెట్ చేసేస్తుంది, లైన్‌లో పడిపోతారు.

- గుదా ద్వారాన్ని, మూత్రేంద్రియ ద్వారాన్ని ఆధ్యాత్మిక సాధనకి అసలైన మార్గము అనేది మర్చిపోయాం.

ఆ కర్మేంద్రియాల ద్వారా వచ్చిన మాలిన్యాలే మన ఆహార పదార్థాలకి ఎరువు అవుతున్నాయి అంటే,

- నిజంగా మీరు అనుకున్నట్టవి మాలిన్యాలు కావేమో! మనకి ఉపయోగించుకోవటం చేతకాక ఏమో!

-- యోగి యొక్క మలము బంగారపు ముద్దలుగా మారినటువంటి అనేక సంఘటనలు ఉన్నాయి.

☺ ఇవంతా నేను చెప్పేస్తున్నాను అంటే, నాకు తెలుసుమ అనుకోకండి. ఈ సాధనలు నాకు రావు.

*మరి అయితే ఎందుకు చెప్తున్నాను?*

మీలో ఎవరికైనా ఇంట్రస్ట్ కలిగితే, ఈ విధమైన సాధనలు చేయాలి అనేటటువంటి ఆకాంక్ష ఉంటే దానికి తగినటువంటి పుస్తకాలు వెతుక్కోండి. ఎలాంటి పుస్తకాలు మీరు వెతుక్కోవాలో నేను చెప్తున్నాను.

- అహింసా వ్రతము, సత్యవ్రతము, అస్తేయ వ్రతము, బ్రహ్మచర్య వ్రతము, అపరిగ్రహ వ్రతము. ఈ ఐదింటిని కలిపి మనం మహావ్రతం అంటాం.

యతయః *సంశితవ్రతాః* – ఈ మహావ్రతం తీసుకున్న వ్యక్తి ఈ యజ్ఞాలు చేస్తే రిజల్ట్ వస్తుంది తప్ప, మిగతా వాళ్ళు చేస్తే రాదు.

- అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము సాధ్యమైనంత వరకు మీ జీవితాలలో ఈ ఐదింటిని ప్రవేశపెట్టుకోండి.

- ఈ ఆధునిక కాలంలో 4 రకాలైన సంయమాలు కనుక పాటిస్తే అది తపస్సు.

-- తపస్సు అంటే సంయమనము, లొంగదీసుకోవటం. ఈ నాలుగింటిని ఇంగ్లీషులో SIVA అంటాం.

① S అనేది సమయ సంయమనము.

-- ప్రతీ రోజూ రాత్రి మీరు పడుకునే ముందు, రేపు మీరు ఏ టైమ్‌కి ఏం చేయబోతున్నారో వ్రాసుకోండి.

-- ఆ టైమ్‌టేబుల్ పాటించటానికి ట్రై చేయండి.

② I అనేది ఇంద్రియ సంయమనము.

-- ఐదు ఇంద్రియాలలో యోగవిద్యకి అడ్డు తగిలేవి జననేంద్రియము, రసనేంద్రియము. ఈ రెండింటి మీద సాధ్యమైనంత వరకు కంట్రోల్ తెచ్చుకోండి.

③ V , వాక్ లేదా విచార సంయమనము.

-- ముందు వాక్ సంయమనంతో మొదలెట్టండి. దాని నుంచి ఆలోచనల సంయమనములోకి వెళ్ళండి.

④ తరవాత అర్థసంయమనము, A.

-- మనకి డబ్బు కరెక్ట్‌గా ఉపయోగించుకోవటం రాదు.

-- ఉపయోగించాల్సిన చోట ఎక్కువ ఖర్చు పెట్టాలి. అవసరం లేని చోట ఉపయోగించుకోకూడదు.

- అంచేత ఈ తపస్సు మీరు ప్రాక్టీస్ చెయ్యండి. చాలా అద్భుతమైనటువంటి ఫలితాలు వస్తాయి.



# భగవద్గీత ఉపన్యాసాలు - 34
## జ్ఞానయోగము

1998, డిశంబరు 5 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- ప్రాణాయామాన్ని అన్నమయకోశంతో చేస్తాం.
- మన శరీరంలోకి గాలిని చొప్పించే శక్తి ప్రాణ వాయువు
- పంచ ప్రాణాలు - శరీరంలో వాటి స్థానాలు
- ఏడు గ్రహాలు - శరీరంలో వాటి స్థానాలు
- దిగువ ఏడు తలాల ప్రాముఖ్యత
- మృత సంజీవనీ విద్య - శుక్రాచార్యులు
- సమాన వాయువు - నాభి చక్రం
- డీప్ రిథమిక్ బ్రీతింగ్
- సమానవాయువు పనిచేస్తోన్నప్పుడు ఎంత బరువుని అయినా ఎత్తేయవచ్చు
- బుధగ్రహంలోనూ క్లాసులు పెట్టుకోగలం

---

✡✧✡

❀ భౌతిక శరీరంతో మనం ప్రాణాయామం చేయం, అన్నమయ కోశం (ఈథరిక్ బోడీ)తో చేస్తాం.

-- అన్నమయకోశం అనేది ఈ భౌతిక శరీరం కాదు. ఈ భౌతిక శరీరం యొక్క ప్రోటోటైప్. దాని వల్ల ఈ శరీరం ఏర్పడుతుంది. ఈ భౌతిక శరీరానికి కారణము.

-- అది ఐదు శక్తుల కలయిక వల్ల ఏర్పడుతుంది. అవి ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానము.

-- ఈ మొత్తం ప్రాణాయామము మన శరీరంలో పని చేస్తున్న ఈ ఐదు శక్తులకి సంబంధించినది.

✡✧✡

✡✧✡

❀ ప్రాణము శ్వాస కాదు, ఆ పంచ ప్రాణాలలో ఒకటి. ప్రాణవాయువు అంటే ఏమిటంటే, మన శరీరములోకి గాలిని చొప్పించేటటువంటి శక్తి.

-- బ్రీతింగ్‌తో దానికి డైరెక్ట్ సంబంధం లేదు. బ్రీతింగ్ దాని వల్ల ఉంది అని వివేకానంద కూడా చెప్తాడు.

లోపలికి గాలి పీల్చబడుతోంది. గాలి చాలా తేలికైన పదార్థం. మరి మీరు ఎలా పీలుస్తున్నారు గాలిని లోపలికి?

-- ఏ శక్తి వల్ల అయితే గాలి లోపలికి ప్రవేశిస్తోందో, అదొక శక్తి కదా! ఆ శక్తిని ప్రాణశక్తి అంటాం మనం.

✡✧✡

✡◇✡

① ప్రాణశక్తి యొక్క స్థానము కంఠం నుంచి హృదయం వరకు ఉంటుంది.

-- ప్రాణశక్తికి కావలసిన పనిముట్లు లంగ్స్, హృదయం, ఇవంతా కూడా వీటి మధ్యనే అవస్థితమై ఉన్నాయి.

② అపాన వాయువు మూలాధారము, మూలాధారము నుంచి దిగువ ఉన్న పనిముట్లను ప్రేరేపిస్తుంది.

-- ఇది అవుట్ గోయింగ్, బయటకి తోచేసేది.

③ ఉదానవాయువు యొక్క స్థితి ముక్కు నుంచి సహస్రారం వరకు ఉంటుంది. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే,

-- ఇంద్ర గ్రంథి, పిట్యూటరీ, పీనియల్ గ్లాండ్స్‌గా అవి స్థూల శరీరంలో వ్యాపించి ఉంటాయి.

కానీ ఆ గ్లాండ్స్ ఇవి కాదు. స్థూల జగత్తులో కనుక మీరు వాటిని చూడదల్చుకుంటే ఇవేం మీకు కనిపించవు.

శ్రీ మన శరీరంలో ఈ ఐదు శక్తులు ఎక్కడెక్కడ వాటి పనులు ఏ విధంగా చేసుకుంటున్నాయో ప్రాణాయామం చేసే వాళ్ళకి పరిపూర్ణ అవగాహనలో ఉండాలి.

✡◇✡

శ్రీ ఈ ప్రాణాయామంలో అనుభూతులు రావాలనుకునే వాడు రోజుకి కనీసం 4 గంటలు ప్రాక్టీస్ చెయ్యాలి. అంతకంటే తక్కువలో మీకు రిజల్ట్స్ రావు.

-- 72 వేల నాడీ సముదాయం యొక్క ఎగ్జాట్ లొకేషన్స్ కూడా ప్రాణాయామం సాధకుడికి తెలియాలి.

❀ మూడు నాడులు గురించి మనం చెప్పుకుంటూ ఉంటాం. ఇడా, పింగళా, సుషుమ్నా.

బాహ్యజగత్తులో ఇవే సూర్యుడు, చంద్రుడు, పృథ్వి.

-- వీటి సంబంధం తెలుసుకోకుండా ఎప్పుడైతే మనం ప్రాణాయామం చేస్తామో, ఆ లింక్ కుదరదు.

-- ఇడా, పింగళా, సుషుమ్నాల యొక్క ప్లగ్స్ బాహ్య జగత్తులో ఉన్న ఈ మూడు కేంద్రాలలోనూ ఉంది.

-- సూర్యుడులో ఒక ప్లగ్ ఉంది. చంద్రుడిలో ఒక ప్లగ్ ఉంది. పృథ్వి మీద ఒక ప్లగ్ ఉంది.

✡◇✡

✡◇✡

❀ బాహ్యజగత్తులో ఏడు గ్రహాలు ఉన్నట్టే మన శరీరంలో కూడా ఏడు గ్రహాలు ఉన్నాయి.

① మొట్టమొదటిది సహస్రారము - కుజగ్రహము. ఇంగ్లీషులో మార్స్, అంగారకుడు.

② దాని క్రిందన ఆజ్ఞాచక్రం - గురుగ్రహము. జూపిటర్, బృహస్పతి. దేవతల యొక్క గురువు.

③ ఇంకాస్త క్రిందకి వస్తాం, విశుద్ధి చక్రము. కంఠము దగ్గర, శుక్రుడు. రాక్షసుల యొక్క గురువు.

④ ఇంకాస్త క్రిందకి వస్తాం, అనాహత చక్రము. భౌతిక జగత్తుకి ఆధారమైనటువంటి శక్తి, సూర్యుడు.

⑤ ఇంకాస్త క్రిందన మణిపూరకచక్రము, అగ్ని. నాభి దగ్గర ఉన్న సెంటరు. ఇది మన చేతనత్వానికి ప్రతీక.

⑥ ఇంకాస్త క్రిందకి వస్తే జలతత్వము, స్వాధిష్ఠాన చక్రము, చంద్రుడు.

⑦ ఇంకాస్త క్రిందకి వస్తాం, పృథ్వీతత్వం - శనిగ్రహము.

✡◇✡

❀ మూలాధారం క్రిందన ఇంకా 7 చక్రాలు ఉన్నాయి. పాతాళం నుంచి అతల, వితల, రసాతల, ఏడు ఉన్నాయికదా, వాటిని మనం పట్టించుకోం.

❀ కానీ అరవిందో వాటికి చాలా ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చాడు. ఇవ్వాల్సిన అవసరం వచ్చింది.

✡◇✡

ఆకలి, ఒక రాక్షసుడు. ఏదో మీ బృహస్పతి జ్ఞానంతో ఆహార పదార్థాలు కడుపులో వేసేశారు. మూడు గంటలు అయింది, మళ్ళా నిద్రలేచాడు రాక్షసుడు.

ఈ రాక్షసులు అందరూ శుక్రుడు యొక్క మృత సంజీవనీ విద్య ద్వారా తిరిగి లేస్తూవుంటారు.

శుక్రుడు అనేది మన భౌతిక శరీరానికి కారణమైన స్పెర్మ్, శుక్రాణువుకి కూడా ప్రతీక.

***అంచేత ఎందుకు అవి మళ్ళా నిద్రలేస్తున్నాయి!***

బీజాలు మనలో ఉండిపోతాయి.

✡◇✡

✡✧✡

❀ జన్మ జన్మాంతరాల నుంచి మనలో ఉన్న కోరికల్ని శుక్రరూపంలో, సీడ్ రూపంలో విశుద్ధి చక్రం దగ్గర శుక్రుడు దాచి ఉంచాడు. శుక్రుడి పని అది.

-- దాన్నే మనం జీన్స్ అంటాం, మెల్లిమెల్లిగా జెనెటిక్ కోడ్ అని చెప్పుకుంటున్నారు.

-- విశుద్ధి చక్రము అంటే ఆకాశతత్వం, శబ్దము. శబ్దము రూపంలో కోరికలు మనలో దాగి ఉన్నాయి. అందుకే సృష్టి అంతా శబ్దబ్రహ్మ, నాదబ్రహ్మ అని చెప్తాం.

✡✧✡

❀ ప్రాణాయామంలో మీరు ముక్కుని, లంగ్స్‌ని కాదు చూడాల్సింది, నాభిని చూసుకోవాలి.

✡✧✡

విశుద్ధికి పైన, సహస్రారము మధ్యన ఉదానము.
కంఠము నుంచి హృదయము వరకు ప్రాణము.
హృదయం నుంచి స్వాధిష్ఠానానికి పై వరకు సమానము.
స్వాధిష్ఠానం, మూలాధారం మధ్యన అపానము,
శరీరమంతటా వ్యాపించి ఉండేది వ్యానము.

✡✧✡

❀ ప్రాణశక్తి బయటకి పోవటానికి చేసే ప్రయత్నము స్వాధిష్ఠానము, మూలాధారము వల్ల జరుగుతుంది. దాన్ని అపాన వాయువు అంటాం.

❀ అపాన వాయువు కరెక్ట్‌గా పనిచేయకపోతే కాన్స్టిపేషను, యూరినరీ డిజార్డర్స్ ఇవన్నీ వస్తూవుంటాయి.

✡✧✡

❀ ఇన్‌కమింగ్ బ్రెత్, అవుట్ గోయింగ్ బ్రెత్, వీటిని ఈక్వల్ చేయటం అంటే కౌంట్ మొదలెట్టి పీల్చటం, వదలటం సమానంగా చేస్తున్నారు.

శ్రీ ఈ సమానం గురించి మాట్లాడటం లేదు.

ఒక కిలో ఇనుము, ఒక కిలో కాటనుకి వెయిట్ ఒకటే, సైజులో చాలా తేడా వచ్చేస్తుంది. అలాగే ప్రాణ యొక్క వెయిట్, అపాన వెయిట్ ఒకలాగ ఉండవు.

✡✧✡

✡✧✡

మీరు ఎత్తలేని బరువు ఉంటే మొట్టమొదట చేసేది ఏమిటి అంటే, శ్వాసని ఆపుతారు. మీరు అనుకుని ఆపరు. దానంతట అదే ఆగుతుంది.

❀ ఆ రిటెన్షన్ జరిగినప్పుడు సమాన వాయువు పని చేస్తూవుంటుంది.

-- సమాన వాయువు ఆడుతూవున్నప్పుడు మీరు ఎంత బరువు అయినా ఎత్తేయవచ్చు.

-- మీరు సమానవాయువులో ఉంటే, ఎక్కడికయినా వెళ్ళిపోవచ్చు. ఋషులు అంతర గ్రహ యాత్ర చేశారు అంటే, సాధ్యమే అది.

అందుకే బుధగ్రహంలో క్లాసులు పెట్టుకోవచ్చు అని చెప్తూవుంటాను. బుధగ్రహం అంటే సమాన వాయువు.

❀ సమానవాయువుని కరెక్ట్ చేసుకుంటే, బుధగ్రహం ఏం ఖర్మ, ఎక్కడయినా క్లాసులు పెట్టేసుకోవచ్చు.

✡✧✡

నిమిషానికి మనం పీల్చే శ్వాసను 3 సార్లకి దింపేయండి.

❀ మన మూలాధార చక్రం దగ్గర ఉన్న శ్వాస, ఆ బ్రీతింగ్ రేటుకి వచ్చినప్పుడే కుండలినీ జాగరణ జరుగుతుంది.

-- అది మూడున్నర చుట్లు చుట్టుకుని పడుకుని ఉంటుంది అని చెప్తారు. అంటే అర్థం నిమిషానికి మీ యొక్క శ్వాసని మీరు ఆ స్పీడుకి దింపగలిగితే, ఆటోమాటిక్‌గా కుండలినీ జాగరణ జరుగుతుంది.

✧✡✡✡✧

# భగవద్గీత ఉపన్యాసాలు - 35

## జ్ఞానయోగము

1998, డిశంబరు 6 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- దేవతా శక్తుల వాహనాలు - పద్మము
- లిమిటెడ్ ఆహారమే ఔషధం
- ఇంద్రియాలకు తగిన ఆహారం
- చక్రానికి, పద్మానికి ఉన్న తేడా
- నాలికను ఎంతగా ఉపయోగించుకుంటే, అంతగా స్వాధిష్ఠాన చక్రం జాగృతం అవుతుంది
- పాపాలు కావవి, ట్రాఫిక్ రూల్స్ అంతే
- నిత్యజీవితంలో యజ్ఞమయజీవితం
- యజ్ఞము అంటే భవిష్యత్ దృష్టి
- రాజసూయ యజ్ఞం - ముంగిస
- ప్రకృతిలో ఏదీ నిలవ చేయక్కర్లేదు

---

ప్రతీ దేవతాశక్తికి ముందు ఆధారం ఏం చెప్తాం అంటే, ఒక పద్మం వేస్తాం మనం.

అష్టదళ పద్మాలు ఉన్నాయి. షోడశదళ పద్మాలు ఉన్నాయి. 32 దళాలు ఉన్నాయి. రకరకాలైన దళాలు.

❁ ఇష్టం వచ్చినట్టు ఏ పద్మాన్ని పడితే ఆ పద్మాన్ని ఏ దేవత క్రిందైనా వేసేయటానికి మీకు వీలు లేదు.

-- ఎంచేతంటే, ఆ దేవతాశక్తి ఏ విధమైనటువంటి భౌతికమైనటువంటి వాహనము ద్వారా మనకి ఉపయోగపడుతుందో ఆ పద్మాలు తెలుపుతాయి.

---

❁ కడుపునిండా తింటే ఆహారం అవుతుంది. కరెక్ట్ డోసేజ్‌లో వేసుకుంటే ఔషధం అవుతుంది.

-- ఔషధానికి, ఆహారానికి తేడా క్వాంటిటీయే.

---

*నియతాహారః* - ఆహారాన్ని ఔషధంగా ఉపయోగించుకునే టెక్నిక్ మీరు అలవాటు చేసుకోగలిగాలి. మన పండుగలు దానికి సంబంధించినవే.

❁ పండుగలు ఎప్పుడూ ఒంటరిగా చేసుకోకూడదు. పండుగలు ఎప్పుడూ సామూహికంగా చేసుకోవాలి.

❀✧❀

భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం అనేక మంది మహాత్ములు అనేక రకాలుగా ప్రయత్నం చేశారు.

- అంచేత ఫలానా దాని వల్ల మాత్రమే స్వాతంత్ర్యం వచ్చింది అని మనం చెప్పలేం.

నేను ఎప్పుడూ ఉదాహరణ ఇస్తానుకదా, 100 వ దెబ్బకి రాయి బ్రద్దలయింది. అంటే మొదటి 99 వేస్ట్ అనా?

- ప్రతీ దెబ్బా అది చేయవలసిన పని చేసింది. చివరి దెబ్బ బాగా పనిచేసింది, ఫలితాన్ని చూపించింది.

❀✧❀

- ఇప్పుడున్న అహారాల్లో అసలు అన్నీ తామసికమైనవే. ఎంచేతంటే, అన్నీ చద్ది బాక్సులో ఉన్నవేకదా! చద్ది బాక్సు అంటే మీకు తెలుసుకదా, ఫ్రిజ్.
- యాతయామం, రెండున్నర గంటలు దాటిపోయిన తరవాత ఎంత సాత్వికమైనటువంటి ఆహారమైనా కూడా తామసికమైనటువంటిది అయిపోతుంది.

-- మరి చెట్టు నుంచి కాయ కోసిన ఎన్ని గంటలకి మీరు తింటున్నారు? శాస్త్రాలు చెప్పిన దాని ప్రకారం అయితే చెట్టు నుంచి కాయ కోసిన రెండున్నర గంటలు తరవాత తిన్నారనుకోండి, అది తామసిక ఆహారమే.

- అందుకని ఋషులు అడవిలోకి పోయి కూర్చునేవారు. వాళ్ళకి తెలియకేం కాదు.

❀✧❀

"మరి తామసిక ఆహారమే పెడుతూవుంటే వీళ్ళు చిచ్చర పిడుగుల్లా ఉన్నారుకదా మాస్టారు!"

ఏ క్వాంటిటీలో పెట్టాలో మీకు తెలియటం లేదు. ఆ క్వాంటిటీ కూడా చాలా ఇంపార్టెంట్.

❀✧❀

- మీరు రాత్రి ఏమి ఆలోచించి నిద్రపోతారో, నెక్స్ట్ డే మోర్నింగ్ అలాంటి పరిస్థితులే వస్తాయి. కండిషన్ ఏమిటంటే, విశుద్ధి చక్రం దగ్గర మీరు ఉదాన వాయువుని ఉపయోగించుకోవటం నేర్చుకోవాలి.

❀✧❀

❀✧❀

*మనకి పూర్వజన్మలు ఎందుకు గుర్తులేవు అంటే,*

ఆ జీవితంలో చెప్పుకోతగ్గది ఏదీ మనం సాధించలేదు. అందుకని గుర్తులేవు. నిజంగా ఏవైనా ఒక ఇంపార్టెంట్ ఈవెంట్ జరిగివుంటే గుర్తు ఉంటుంది.

*ఎలా గుర్తుంటుంది?*

ఫోబియాస్ అంటాం చూశారా? కొంత మందికి బొద్దింకను చూస్తే భయం. మరి అందరికీ బొద్దింకను చూస్తే భయం లేదుకదా! ఆ అర్థరహితమైన భయాలన్నిటికీ పూర్వజన్మే కారణం.

- పృథ్వీతత్వం యొక్క ఈ వాసనలు, ఈ ఫోబియాస్ యొక్క శక్తి ఎప్పుడైతే మీరు గమనించుకోగలుగుతారో,

-- మూలాధార చక్రము కాస్త, మూలాధార పద్మముగా మారుతుంది. పద్మానికీ చక్రానికీ అదీ తేడా.

*పద్మము అంటే ఇప్పుడు ఏమైంది అక్కడ?*

- వాసనలకు మీరు బానిసలు కాకుండా,
  మీ ద్వారా ఆ వాసనలు పనిచేయకుండా,
  ఆ వాసనాత్మకమైనటువంటి శక్తిని మీరు ఉపయోగించుకోవటం మొదలెడతారు.

❀✧❀

- నాలికను ఎంత బాగా మనం ఉపయోగించుకోగలిగితే, స్వాధిష్ఠాన చక్రం అంతగా జాగృతం అవుతుంది.

కానీ మనకున్నటువంటి ఆధ్యాత్మిక కామన్‌సెన్స్ ఎంత అంటే, అసలు రుచి ఉండకూడదు.

*ఏం చేశారు మీరు?*

ఉన్న శక్తి పోగొట్టుకుంటున్నారు.

అందువల్లే మీకు "మాకంటే ఏమీ సాధనలు చేయని వాళ్ళు ఎక్కువ సుఖంగా ఉన్నారా?" అన్పిస్తుంది.

మీరు అస్వాదు వ్రతం చేయండి, తప్పేం కాదు. కానీ అస్వాదు వ్రతం ఎందుకు చేస్తున్నారు?

అజీర్తి వచ్చింది. ఉపవాసం చేస్తారు. ఎందుకు? రేపు ఇంకా బాగా తినటానికి. తిండి మానేయటానికి కాదు.

❀✧❀

వరదలు వచ్చినప్పుడు కప్పలు ఇసుకలో కూరుకుపోతాయట. తరవాత ఎప్పుడో, ఒక 20, 30 రోజులకి ఆ నీరు తగ్గి మట్టి బయటకి వచ్చాక కప్ప బ్రతికే ఉంటుందిట.

- మన లాజిక్ ప్రకారం అయితే కప్పను మించిన యోగి అసలు ఎవరూ ఉండరు. మరి అన్ని రోజులు ఆహారం ఏం తీసుకోలేదుకదా!

పచ్చికూరలు మాత్రమే తింటే, అంటే, విత్ ద్యూ రెస్పెక్ట్ టూ ఆల్ ప్రొసెసెస్, ఆ ఉదాహరణ యొక్క పాజిటివ్ సైడే తీసుకోండి తప్ప నెగెటివ్ సైడ్ తీసుకోకండి.

- పచ్చికూరలు మాత్రమే తింటే ఆత్మజ్ఞానం వచ్చేస్తే, ఆవులకి, వాటన్నిటీ ఆత్మజ్ఞానం ఈపాటికి వచ్చేసి ఉండాలి. ఉడికించని ఆహారాలు తింటాయికదా!

మనం గందరగోళం పడతాం.

- మనం ఏ ఇంద్రియాన్ని ఎలా ఉపయోగించుకోవాలో అది నేర్చుకోవాలి. సమత్వం యోగ ఉచ్యతే. బేలెన్స్, బేలెన్స్, బేలెన్స్ కావాలి మనకి.

- మనం మన షట్చక్రాలను జాగృతం చెయ్యక్కరలేదు. అవి జాగృతం అయ్యే ఉన్నాయి.
- -- వాటికి కావలసినటువంటి ఆహారాన్ని ఇస్తూ, ఆ చక్రాలను పద్మాలుగా మార్చుకోండి.
- -- చక్రమయ జీవితము కాకుండా, పద్మాలతో కూడిన యజ్ఞమయ జీవితంగా కనుక మనం మార్చుకోగలిగితే దాన్ని "కుండలినీ జాగరణ" అంటాం.

పిల్లవాడు కాలేజికి వెళ్ళొస్తే, నిన్నటి కంటే ఇవాళ ఒక్క అక్షరం ముక్క అయినా ఎక్కువ వస్తుందికదా వాడికి.

- మరి ఇంత అద్భుతమైన మంత్రాలు, యజ్ఞవిధానాలు మీరు పాటిస్తూ మీ జీవితంలో మార్పులు రాలేదు అనుకుంటే ఎట్లా?

మీరు గమనించుకోవటం లేదు, అది వేరే విషయం.

ఒక గుడి నిర్మాణం జరుగుతోంది. మూడు రకాలైన మనుష్యులు అక్కడ పనిచేస్తున్నారు.

- నా ఖర్మ! నాకు తగిన ఉద్యోగం రాలేదు, అంచేత పనిచేస్తున్నాను అనేవాడు "పాపి".
- -- నా కుటుంబాన్ని మాత్రమే పోషించటానికి చేస్తున్నాను. "పాపి".
- -- ఈ మందిర నిర్మాణం వల్ల ఎంత మంది మహాత్ములు తయారవుతారో! ఎంత మంది ఇక్కడ సాధన చేసుకోగలుగుతారో! "యజ్ఞము".

"బియ్యం, పప్పులు, అవీ అమ్ముకుంటున్నాం. దీని మీద నేను ఎన్ని లాభాలు సంపాదించగలను?" పాపం.

ఈ ఏరియాలో ఉన్న వాళ్ళు ఎక్కడికో వెళ్ళి కొనుక్కోవాలికదా! లాభం కోసం కాకుండా వాళ్ళ సులువు కోసం నువ్వు తీసుకొస్తున్నావు. నువ్వు తీసుకొచ్చావు కనుక నీకు కృతజ్ఞతగా వాళ్ళు ఎంతో కొంత ఇస్తున్నారు.

- ఈ భావనతో కనుక మీరు వ్యాపారం చేశారనుకోండి, "యజ్ఞమే". మున్సిపాలిటీ వర్కరు, క్లర్కు, కలెక్టరు, వీళ్ళందరూ కూడా ఈ దృష్టితో జీవించొచ్చు.

అదీ యజ్ఞమయ జీవితం అంటే.

- ఎక్కడ అయితే యజ్ఞాలు ఉంటాయో, అక్కడ ధనం ఉంటుంది అని శాస్త్రాలలో చెప్పబడుతోంది.

# భగవద్గీత ఉపన్యాసాలు - 36
## జ్ఞానయోగము

1998, డిశంబరు 7 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- అశ్వనీ దేవతలు అంటే మీ శ్వాసే
- అష్ట వసువులు - పంచతత్వాలు, మనస్సు, బుద్ధి, అహంకారము
- ఘర్షణతో ఏర్పడేది పావక అగ్ని
- సోలార్ ఫైర్, పవమాన అగ్ని
- పవమాన అగ్నితో సర్వరోగాల నివారణ
- పావక - పవమాన - కుండలిని
- ఏకాదశ రుద్రులు - 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు, మనస్సు
- మీ గతాన్ని కూడా మార్చుకోవచ్చు
- మీ జ్ఞానాన్ని మీ ఆచరణ చెప్తుంది
- లక్ష్యానికి సరెండర్ అవ్వండి

---

❀✧❀

- అశ్వనీ దేవతలు అంటే, మీ శ్వాస. లోపలికి వెళ్ళేటటువంటి శ్వాస, బయటకి వచ్చేటటువంటి శ్వాస.
- అష్ట వసువులు అంటే, పంచతత్వాలు, లేకపోతే మన శరీరంలో ఉన్న ఐదు చక్రాలు.

  మూలాధారము, స్వాధిష్టానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధి, ఇవి ఐదు.

-- ఇవి కాకుండా మనకి ఇంకొక మూడు ఉన్నాయి. మనస్సు, బుద్ధి, అహంకారం.

-- ఈ అష్టవసువులు అందరికీ కామనే. తేడాలేం లేవు.

❀✧❀

❀✧❀

- "పావక" అగ్ని అంటే నిత్యజీవితంలో మనం ఉపయోగించుకునే అగ్ని, ఘర్షణ వల్ల రాజిల్లేటటువంటి అగ్ని.

-- వాక్కు కూడా పావక అగ్నే. ఎంచేత? పై పెదవి, క్రింద పెదవి మధ్య ఘర్షణ లేకపోతే వాక్కు ఉత్పత్తికాదు.

-- వాక్కు మణిపూరక చక్రం, బొడ్డు దగ్గర ఏర్పడుతుంది.

- సుదూరంగా ఉండి, తన యొక్క వేడితో మనలో ఉన్న సంస్కారాలను బయటకి తీసి, వాటికి తగిన శక్తి ఇచ్చేది సూర్యుడు యొక్క శక్తి, సోలార్ ఫైర్. దాన్నే వేదభాషలో "పవమాన" అగ్ని అంటాం.

❀✧❀

❀✧❀

శ్రీ "పావక" అగ్నిని "పవమాన" అగ్నిగా ఎప్పుడైతే మార్చుకుంటారో, శరీరంలో సర్వరోగాలూ నశించిపోతాయి.

-- పవమాన అగ్నిని మీరు పట్టుకోగలిగితే, ఆ క్షణమే ఆ బాధ ఉండదు. పాము ఎలాగయితే తన కుబుసాన్ని విడిచేస్తుందో, ఆ క్షణంలో మీరు ఆ బాధని వదిలేయవచ్చు. ఆ ట్రిక్, ఆ మానసికస్థితి మీరు నేర్చుకోవాలి.

*పావక నుంచి పవమాన అగ్నికి ఎలా మారతాం?*

-- మనలో ఉన్నటువంటి చిత్తవృత్తులను, మనలో ఉండేటటువంటి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.

❀✧❀

❋ శుచి, ఎలక్ట్రిక్ ఫైర్, కుండలినీ శక్తిని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే ఈ ప్రకృతి యొక్క నియమాలను మీరు దాటి వేయగలరు.

❋ ఈ మూడు అగ్నులు గురించి రాబోయే రెండు మూడు సంవత్సరాలలో పుస్తక విజ్ఞానంగా అనేక స్కూల్స్, కాలేజెస్‌లో కచ్చితంగా మొదలవుతుంది.

-- మన భారతదేశంలో మొదలవుతుందో లేదో నాకు తెలియదు. ***ఎంచేతంటే,***

సరస్వతీ స్తోత్రాలు చదివితేనే మనకి ప్రమాదాలు వస్తాయి. మూర్ఖత్వం యొక్క పరాకాష్ఠ అది.

❀✧❀

❋ 11 రుద్రశక్తులు మనలో పనిచేస్తూ ఉంటాయి.

-- 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, వీటి వల్లనే మీకు రుద్రత్వం ప్రాప్తిస్తుంది. రుద్రత్వం అంటే కళ్ళమ్మట నీరు కార్పించేవాడు అని.

ఇంద్రియాలు వల్లేకదా మీకు బాధలు వచ్చేవి. ఈ ఇంద్రియాలే లేకపోతే మీకు ఏ విధమైన బాధలూ లేవు.

❋ ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, వీటిని కంట్రోల్ చేసే మనస్సు. ఇవి ఏకాదశ రుద్రులు.

-- ఏకాదశ రుద్రులు ఉన్నంత వరకు బాధారహితమైన కర్మ మనం ప్రస్తుతం చేయలేం.

❀✧❀

❋ 12 రకాలైన రాశి సమూహాల లోనే మన జీవితం నర్తిస్తూవుంటుంది.

-- మనం చేసే ఏ పనైనా 12 రకాల కర్మలే చేయగలం. వాటినే ద్వాదశ ఆదిత్యులు అంటారు.

❀✧❀

❋ అష్టవసువులు భౌతికమైనటువంటివి.
ఏకాదశ రుద్రులు భావానికి సంబంధించినవి.
ద్వాదశ ఆదిత్యులు ఆలోచనలకు సంబంధించినవి.

❀✧❀

❋ సబ్ కాన్షియస్ అంటే పాస్ట్. జరిగిపోయింది అంతా అందులో ఉంటుంది. మనకి జరిగిందేకాదు, ఆ చేతనత్వంలో ఏమేం జరిగిందో, అంతా తెలుస్తుంది.

-- సూపర్ కాన్షియస్ అంటే ఫ్యూచర్‌లో ఏమి జరగబోతోందో, అంతా తెలుస్తుంది.

విశ్వరూపదర్శనంలో అర్జునుడు రెండూ చూశాడు.

ఈ రెండూ ప్రజంట్ మీద ఆధారపడివున్నాయి.

***యోగవిద్య ఏం చెప్తుంది అంటే,***

❋ మీరు మీ భవిష్యత్తునే కాదు,
మీ పాస్ట్‌ను కూడా మార్చుకోవచ్చు.

❀✧❀

"గురువు ఏం చేయిస్తే అది చేస్తున్నాను."

శ్రీ నిజమా? గురువు ఎలా చెప్తే అలా జీవిస్తున్నామా?

-- జీవిస్తే అసలు కోరికలు ఎందుకున్నాయి మీకు?

-- గురువు సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు అని నిజంగా నమ్మితే గురువుని అడగాలా మీరు?

"మరి మీరు అడగమంటారుకదా మాస్టారు?"

నేను అడుగుతాను, మిమ్మల్నీ అడగమంటాను. ఎంచేతంటే, నాకు అంత జ్ఞానం లేదు.

శ్రీ మీరు కూడా మీకు నిజంగా ఉన్న జ్ఞానాన్ని ఉపయోగించండి తప్ప, లేని జ్ఞానాన్ని నటించకండి.

❀✧❀

❀✧❀

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

ఆ మానసికస్థితిని కనుక మీరు ఉంచుకోగలిగితే ఏ గురువూ అక్కర్లేదు మీకు. మీరే గురువులు. అన్నీ మీ దగ్గరకి వస్తాయి. ఇన్ కోర్స్ ఆఫ్ టైమ్. కాలంలో వస్తాయి.

"ఇప్పుడే వచ్చేయాలి."

మళ్ళా ఇప్పుడే వచ్చేయాలి అంటే మీరు నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనలేదు.

❀✧❀

నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

- <u>అది కరెక్టే అని అనుకోవటం ఎలా అన్నది నేర్చుకోవాలి.</u>

-- మీరు ఎన్ని రకాలుగా మీ జీవితాన్ని మార్చుకున్నా మీరు పట్టుకోవలసిన రహస్యం ఏమిటి అంటే,

-- మీరు ఎక్కడ ఉన్నారో, అక్కడ మీరు ఉన్నటువంటి పరిస్థితులకు ప్రకృతి ఎలా కారణం అయినది?

- ప్రకృతే కారణం. ఒక వ్యక్తి నిరాశ చెంది పని మానేయటానికీ ప్రకృతే కారణం.

-- ఒక వ్యక్తి ఉత్సాహం చేసుకుని పనిలో ఇంకా ఇంకా తీవ్ర ప్రయత్నాలు చేయటానికీ ప్రకృతే కారణం.

❀✧❀

నీకు వీణ వాయించటము వచ్చా? "రాదు."

ప్రయత్నిస్తే? "వస్తుంది."

మరి ప్రయత్నిస్తే వచ్చినప్పుడు, రాదు అని ఎందుకన్నావు? పిచ్చి పిచ్చి ప్రశ్నలు. కానీ ఈ పిచ్చి పిచ్చి ప్రశ్నలు వెనకాతల ఉన్నటువంటి అవగాహన అర్థం చేసుకోండి.

- సర్వజ్ఞత్వం మీలో ఉంది. అంచేత మీకు సర్వజ్ఞత్వం రావాలి అంటే దాన్ని గుర్తించటమే. అంత సింపులు.

"మరి అయితే వచ్చేసిందా మాస్టారు?"

☺ నేను నేర్చుకోను అనేటటువంటి జ్ఞానాన్ని మీరు ఉపయోగిస్తున్నారు. నేనేం చేసేది?

-- ఇంత ఈజీగా రాదు అంటే రాదు!

❀✧❀

❀✧❀

శంబరాసురుడి కొడుకు యొక్క భార్య ముందు ఆ అగ్ని వెలుగుతోన్నంత వరకూ కూడా వాడు చావడు. కానీ అన్నాళ్ళూ తన భర్తను రక్షించిన ఆ అగ్నిని సడన్‌గా ఆవిడే ఆర్పేస్తుంది. ఎంచేత? నమ్మకం పోయింది.

మనం కూడా గురువుల్ని నమ్మం.

ఈ పని చేయకపోతే రేపు ఏమౌతుందో!

- సెక్యూరిటీ కాన్షస్! మీ ఇష్టం, దానికేముంది? మీరు ఆ అగ్నిని ఆర్పేసుకుంటారో, లేదా, గురువుల మీద నమ్మకం ఉంచుకుని నించోగలుగుతారో!

❀✧❀

పరిప్రశ్న - రిపీటెడ్‌గా క్వశ్చన్ చేసుకోండి.

- ఎవర్ని? మిమ్మల్ని. గురువుని కాదు క్వశ్చన్ చేసేది. మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.
  "నిజంగా నాకు ఆ అవగాహన ఉన్నదా?
  నిజంగా నేను ఆ విధంగా జీవించగలుగుతున్నానా?"

ఆ భావనతో ఎప్పుడైతే మనం జీవిస్తామో, ఆ గురువులే మనకి ఉపదేశం ఇస్తారు.

-- ఒకసారి ఆ ఉపదేశాన్ని పొందేక, ఒకసారి ఆ జ్ఞానాన్ని పొందేక జీవితాలే మారిపోతాయి.

ఆ మార్పు మనందరిలో ఈ రోజు నుంచి రావాలని కోరుకుంటూ,


✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 37

## జ్ఞానయోగము

1998, డిశంబరు 8 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- గురువుకి శ్వాస ద్వారా సేవ చేస్తాం
- మోహాన్ని సాధనల ద్వారా విడగొట్టుకోలేరు
- ముక్తికి, బంధనానికి పంచతత్వాలే కారణం
- కోశాలను కంట్రోల్ చేసేవి చక్రాలు
- మనోమయకోశం వేరు, మనస్సు వేరు
- శబ్దము కూడా పదార్థమే
- చేతనత్వము, పదార్థముల మధ్య లింక్ గ్రంథులు
- ఒక అద్భుతమైన వ్యక్తి యొక్క మాటలు వృథా కావు
- ఒక మహాపురుషుడి చూపు, వాక్కుల ప్రభావం
- శ్రీకృష్ణుడి ద్వారా నాటబడిన విత్తనం ఇది

---

❊✧❊

***ఎటువంటి వాడికి మోహం వచ్చింది?***

- శివుడితో తలపడి పాశుపతాస్త్రాన్ని సంపాదించిన వాడికి,
- ఇంద్రుడి యొక్క అర్థ సింహాసనాన్ని అధిష్ఠించిన వాడికి,
- స్వయంగా ఊర్వశే వస్తే నువ్వు నాకు తల్లివి అని చెప్ప గలిగే బుద్ధిమంతుడికి నెర్వస్ బ్రేక్ డౌన్ వచ్చింది.

చేతులు, కాళ్ళు వణకటం మొదలెట్టాయి. అసలు నించోలేకుండా ఉన్నాను అని నీరసంతో పడిపోతాడు.

✡ అలా పడిపోయిన వాడ్ని లేచి నిలబెట్టేటటువంటి అద్భుతమైనటువంటి సాధన భగవద్గీత.

❊✧❊

❊✧❊

శ్రీ మన హృదయంలో ఉన్నటువంటి ఆ గురువుకి శ్వాస ద్వారా మనం సేవ చేస్తాం.

-- లోపలికి వెళుతోన్నటువంటి శ్వాసను మీరు ప్రశ్న రిపీటెడ్‌గా అడగండి.

"ఈ బోడీ, మైండ్, సోల్ మెకానిజమ్, బుద్ధి, ఆత్మ మనస్సు, ఈ ట్రినిటీని, ఆత్మ, ఆత్మ నుంచి బుద్ధి, బుద్ధి నుంచి మనస్సు. ఈ మూడింటిని దేని కోసం నేను ఉపయోగించుకోవాలి? దేన్ని ఉపయోగించుకోవటానికి నాకు ఈ శరీరం ఇవ్వబడింది?"

❊✧❊

✲✧✲

✡ మోహాన్ని సాధనల ద్వారా మీరు విడగొట్టుకోలేరు. జ్ఞానం ద్వారా మాత్రమే మీరు విడగొట్టుకోగలరు.

✲✧✲

✡ ఆధ్యాత్మికత మొత్తము చెప్పేది మన శరీరంలో ఉన్న ఆరు చక్రాలను పరిపూర్ణత్వం వైపు నడిపించుకుని ఆ ఆరు చక్రాలను మనం ఉపయోగించుకోగలగటం.

మూలాధారము, స్వాధిష్ఠానము, మణిపూరకము, అనాహతము, విశుద్ధి. వీటి పైన మనస్సు.

ప్రకృతిలో ఏమి జరిగినా కూడా కదిలేవి మొదటి ఐదే. ఆరోది కదలదు. అవి రెండు రకాలుగా కదుల్తాయి.

కర్మేంద్రియం ద్వారా అయినా కదలొచ్చు,
జ్ఞానేంద్రియం ద్వారా అయినా కదలొచ్చు.

✡ జ్ఞానేంద్రియం ద్వారా కదిలితే కర్మ పరిపాకం జరుగు తుంది. కర్మను మీరు పొగొట్టుకుంటారు.

-- కర్మేంద్రియం ద్వారా జరిగితే కర్మబద్ధులు అవుతారు.

✡ అంచేత, వాసన, రుచి, రంగు, స్పర్శ, శబ్దము, మీకు ఇవి ముక్తికి అయినా, లేకపోతే బంధనానికి అయినా కారణం అవుతాయి.

✲✧✲

✡ ఐదు ఇంద్రియాలు, ప్లస్ మనస్సు, ఈ ఆరింటిని ఉపయోగించుకోవటానికి ప్రకృతి మీకు ఐదు కోశాలను ఇచ్చింది. <u>కోశాలు అంటే ట్రెజర్స్</u>.

శ్రీ ఈ కోశాలు, ఈ ఇంద్రియాలూ రెండూ ఒకటి కాదు.

✡ మనలో పృథ్వీతత్వానికి సంబంధించిన ఒక <u>కేంద్రం</u> ఉంది. దాన్ని మూలాధారము అన్నాం. మనలో పృథ్వీ తత్వంతోనే నిర్మించబడిన <u>స్థూలశరీరం</u> ఉంది.

<u>సెంటర్</u> వేరు, <u>శరీరం</u> వేరు.

✡ అంచేత పృథ్వీతత్వంతో నిర్మించబడిన <u>శరీరాలలో</u> మార్పు తీసుకురావాలంటే, <u>మూలాధారాన్ని</u> పట్టాలి.

శ్రీ అంచేత <u>ఆరు చక్రాలు, ఐదు కోశాలు</u>. మీరు ఈ రెండిటికి తేడా అర్థం చేసుకోండి.

✲✧✲

✲✧✲

✡ <u>మనోమయకోశం</u> వేరు, <u>మనస్సు</u> వేరు.

-- మనోమయకోశము ఒక ఆవరణ.
మనస్సు దాన్ని ఉపయోగించుకునేది.

***ఇంకా మనము వేదాంత భాషలో చెప్పుకోవాలి అంటే,***

మనస్సు - పురుషుడు,
మనోమయకోశము - ప్రకృతి.
ప్రకృతిని పురుషుడు ఉపయోగించుకుంటాడు.

***ఆ రెండిటికీ తేడా అర్థం చేసుకోండి,***

ఒకటి పదార్థము, ఇంకొకటి చేతనత్వము.
మనోమయకోశము పదార్థమే, జడమైన పదార్థము.
ఈ ఇల్లు ఎలాంటిదో మనోమయకోశం కూడా అలాంటిదే.

✲✧✲

పదార్థం అంటే పృథ్వే అనుకోకండి, జలము, అగ్ని, వాయువు, ఆఖరికి శబ్దము కూడా పదార్థమే.

✡ అంచేత ఈ పదార్థమయమైన ఐదు కోశాల విజ్ఞానము, చేతనత్వానికి సంబంధించిన ఆరు చక్రాల విజ్ఞానము,

-- వీటి రెండిటికి మధ్య <u>3 రకాలైన లింక్స్</u> ఏర్పడొచ్చు. అవి బ్రహ్మగ్రంథి, రుద్రగ్రంథి, విష్ణుగ్రంథి.

***మొత్తం ఎన్నయ్యాయి?***

6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంథులు.
మొత్తం మీద 14.

✡ దీనిని మించి ఆధ్యాత్మికత లేదు.
మీరు ఏది నేర్చుకున్నా కచ్చితంగా ఈ పద్నాలుగింట్లో ఏదో ఒకటి అయివుంటుంది.

-- చేతనత్వం గురించి అయినా మీరు నేర్చుకుంటూ వుండుంటారు.

-- లేదా చేతనత్వం ద్వారా పదార్థాన్ని మీరు ఎలాగ కంట్రోల్ చేయాలో నేర్చుకుంటూవుండుంటారు.

-- లేకపోతే చేతనత్వానికి, పదార్థానికి మధ్య యోగవిద్యని అయినా మీరు నేర్చుకుంటూవుండుంటారు.

✲✧✲

❀✧❀

చక్రాలకి, కోశాలకి ఉన్న సంబంధం గ్రంథులు.

✡ జడంగా, గాఢనిద్రలో ఉన్నాం. అప్పుడు ఏ గ్రంథి పనిచేస్తోంది? రుద్రగ్రంథి పనిచేస్తోంది. మొత్తం సృష్టి లయం అయిపోయింది.

✡ నిద్రలేచాం మనం. సృష్టింపబడుతోంది. బ్రహ్మగ్రంథి.

✡ లేచాక, పరిపాలన, మనం యాక్టివిటీస్ చేసుకుంటున్నాం. విష్ణుగ్రంథి.

❀✧❀

✡ ఏదైనా ఒక అవగాహన వచ్చినవాడు ఎక్కడో అక్కడ దాన్ని కరెక్ట్‌గా ఉపయోగించుకోగలుగుతాడు.

-- ఒకసారి గీత విన్నవాడు గ్యారంటీగా జ్ఞాని అయిపోతాడు అని చెప్పేది అందుకే. జీవితంలో ఎక్కడో అక్కడ మిమ్మల్ని అది మళ్ళా తొలుస్తుంది.

శ్రీ అంత ఈజీగా ఒక అద్భుతమైనటువంటి వ్యక్తి యొక్క మాటలు వృథా కావు.

❀✧❀

ఎండి పోయిన పెద్ద కర్రల మోపు ఉంది. ఒక్క అగ్ని రవ్వ దాని మీద పడితే మొత్తం అది కాలిపోతుంది.

✡ అంచేత ఎన్ని కర్మలు మనల్ని చుట్టబెట్టినా, ఎన్ని బాధలు మనల్ని ఆవహించి ఉన్నా, ఈ జ్ఞానము అనే రవ్వ మనం తగలనిస్తే, ఒక్కసారి మన మనస్సుల్లో దాన్ని ఒక దావానలంలాగ విజృంభించనిస్తే చాలు.

ఏ క్షణంలో అయినా అది విజృంభించవచ్చు. ఎప్పుడు అంటుకుంటుందో మనకి తెలియదది.

❀✧❀

ఆ జ్ఞానం కోసం ఎవరి కాళ్ళ మీద పడాలి?

✡ ఎవరి కాళ్ళ మీదా మీరు పడక్కరలేదు. స్వయముగా ఈనాడు మన మనస్సులో పడినటువంటి జ్ఞానము మహావృక్షంగా మారి అనేక మందికి నీడనివ్వగలిగే స్థితికి మనల్ని పెంచుతుంది.

❀✧❀

అన్ని విత్తనాలూ ఒకేసారి వేస్తాం. కొన్ని విత్తనాలు ముందు, కొన్ని విత్తనాలు కొంచెం లేట్‌గా అంకురిస్తాయి. కానీ గ్యారంటీ ఏమిటి? విత్తనం గ్యారంటీగా అంకురిస్తుంది, అంకురించింది కచ్చితంగా పెరుగుతుంది.

✡ ఎందుకు? వేసింది ఎవరు? శ్రీకృష్ణుడు కనుక. ఎవడు వేశాడు ఆ విత్తనాన్ని? దాన్ని బట్టి ఆ గ్యారంటీ.

-- శ్రీకృష్ణుడు ద్వారా ఈనాడు మన శరీరంలోకి, మన మనస్సుల్లోకి నాటబడినవంటి విత్తనము, ఇంతకంటే పవిత్రమైనటువంటిది ఏమీ లేదు.

-- మన జీవితాలను చరితార్థము, పవిత్రము చేసేటటువంటి జ్ఞానం ఈనాడు మనం కనుక విన్నాము.

❀✧❀

✡ ప్రతీ వ్యక్తిలోనూ, ప్రతీ పదార్థములోనూ ప్రపంచంలో మనకి ఏది దృష్టిగతం అవుతోందో, వాటన్నిటిలోనూ కూడా ఈ పద్నాలుగూ ఎక్కడో అక్కడ మనకి కనిపిస్తాయి. 6 చక్రాలు, 5 కోశాలు, 3 గ్రంథులు.

-- ఈ జ్ఞానాన్ని ఉపయోగించుకుని మన జీవితంలో ప్రతీ అడుగునా ఏ చక్రము, ఏ కోశము, ఏ గ్రంథి ద్వారా పనిచేస్తోందో తెలుసుకోవటమే జ్ఞానము.

✡ ఈ జ్ఞానం ఎప్పుడైతే మీకు లభిస్తుందో, ఈ సంపూర్ణ చేతనత్వ పదార్థ జగత్తు మీద పరిపూర్ణమైనటువంటి అధిపత్యం వస్తుంది.

✧❀❀❀✧



# భగవద్గీత ఉపన్యాసాలు - 38

## జ్ఞానయోగము

1998, డిశంబరు 9 వ తారీఖున సుకృతవిల్లా, గుంటూరులో
మాస్టరుగారు భగవద్గీతపై ఇచ్చిన ఉపన్యాసము నుండి



- మన అనుభవంలో లేకపోయినా ఒప్పుకునేది శ్రద్ధ
- ఆధ్యాత్మికతలో శ్రద్ధ మాత్రమే ఉంచుకోగలం
- శ్రద్ధ ఉంటే ఆటోమాటిక్‌గా కంట్రోల్ వచ్చేస్తుంది
- శ్రద్ధ ఉన్న చోట ప్రశ్నలు రావు
- కర్మఫల త్యాగం - జ్ఞానయోగం
- సమర్పణ చేసుకుంటే మిమ్మల్ని సవ్యమైన మార్గం లో పెట్టే బాధ్యత ఆయనదే
- మన కులం యోగికులమే
- అదొక అద్భుతమైన ప్రేమ, గురు-శిష్య సంబంధం
- ముందు పని, తరవాత సాధన
- కుటుంబానికి, సమాజానికి మనం తోటమాలులం

---

శ్రద్ధ, అధీనంలో ఉన్న ఇంద్రియాలు, ఈ రెండు లక్షణాలు ఆధ్యాత్మిక జగత్తుకి రెండు చేతులవంటివి.

దాన్నే శిరిడీసాయి "సబూరి, నిష్ఠా" అన్నాడు.

గురువుగారు దీన్నే "ప్రజ్ఞా, శ్రద్ధ" అన్నారు.

శ్రద్ధ, విశ్వాసం మధ్య ఉన్న చిన్న తేడా ఏమిటంటే,

"విశ్వాసం" మన అనుభవంలో ఉండి చేసేది.

"శ్రద్ధ" మన అనుభవంలో లేకపోయినా ఒప్పుకునేది.

"మంత్రజపం చేస్తేనే నాకు మత్తు వస్తోంది మాస్టారు!"

ఉన్న మత్తుని ఆపుకుని సినిమా చూస్తారు. మరి నిద్ర ఆపుకుని సాధనలు ఎందుకు చేయలేం?

మీకు ఇంట్రస్ట్ లేదు.

ఇంట్రస్ట్ లేకుండా, నాకు ఇంట్రస్ట్ ఉంది అనటమే మనల్ని మనం మోసం చేసుకోవటం.

మీకు దాని మీద శ్రద్ధ, నమ్మకం ఉంటే, నేను ఆ స్థితికి వెళ్ళాలి అనుకుంటే, సంయతేన్ద్రియః, ఆటోమాటిక్‌గా మీ ఇంద్రియాలు కంట్రోల్‌లోకి వచ్చేస్తాయి.

ఆధ్యాత్మిక జగత్తులో డౌట్ అనవసరం అంటాడు.

శ్రీ మీరు ఏ మార్గాన్ని అయినా పట్టేసుకోండి, గుడ్డిగా వెళ్ళిపోండి. ఏం పర్వాలేదు!

శ్రద్ధ ఉన్నచోట ప్రశ్నలు రావు.

శ్రీ ప్రశ్న వచ్చింది అంటే, ఆ పని చెయ్యకండి. ఆగండి అక్కడ. ప్రశ్న వచ్చింది అంటే, మీరు ఆ క్షణంలో రాంగ్ ట్రాక్‌లో పడిపోయారు. మళ్ళీ మిమ్మల్ని మీరు పుంజుకోండి, మిమ్మల్ని మీరు అవగాహన చేసుకోండి.

ఆయన శక్తిని నువ్వు డౌట్ చెయ్యొద్దు. ఆయన యొక్క సామర్థ్యాన్ని మనం అనుమానించక్కరలేదు.

***మరి తప్పు ఎక్కడ జరుగుతోంది?***

మనం తలుపులు తెరుచుకోలేకపోతున్నాం.
మన విశ్వాసాన్ని సుదృఢం చేసుకోలేకపోతున్నాం.
మన ప్రవర్తనలో ఇంకా ఏదో లోపం ఉంది.

ప్రపంచంలో ఉన్న అనేక రకాల సాధనలు ఈ రెండు రకాల సాధనల మీదే ఆధారపడివున్నాయి.

① కర్మఫలత్యాగం.

② జ్ఞానయోగం.

మిగతావన్నీ వీటి మీదే ఆధారపడివుంటాయి.

"ఏం చేయాలో, ఏం చేయకూడదో నాకు తెలియదు. ఈ శాస్త్రాలు చదవలేను. చదివినా అర్థం కావు. అర్థమయినా ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టలేను."

వాళ్ళకి శ్రీకృష్ణుడు అందించిన అతి సులభమైన మార్గం ఏమిటి అంటే, "నీ ఇష్టం వచ్చిన పని నువ్వు చేసుకో. నువ్వు ఏదైనా చేసుకో. అది మంచిదా, చెడా అని నువ్వు ఆలోచించక్కరలేదు. కానీ ఆ ఫలితం నాకు కావాలి అని అడక్కు." కర్మఫల త్యాగము!

"ఎలా సరెండర్ చేయటం మాస్టారు?"

కాలేజీలో ఫీజు కట్టేసేక ఆ పరీక్షకి కావలసిన ట్రెనింగ్ ఇచ్చే బాధ్యత ఎవరిది? మామూలు కాలేజెస్‌లోనే.

మరి సర్వశక్తివంతుడైనటువంటి భగవంతుడికి కనుక మీరు సమర్పణ చేసేసుకుంటే, మిమ్మల్ని సవ్యమైన మార్గంలో పెట్టే బాధ్యత ఎవరిదవుతుంది?

ఆ కాన్ఫిడెన్స్!

కానీ కాలేజీకి ఫీజు కట్టి కాలేజీకి వెళ్ళటం మానేస్తే? అలాగే మీరు ఈ సమర్పణ వదిలేసుకుంటే? ఈ భావన.

భావనే యోగం అంటే. అంతకంటే ఇంకేం లేదు.

**కర్మఫల త్యాగము సంభవమౌతుందా?**

అవుతుంది. ప్రాక్టీస్ మీద అవుతుంది.

కూరల్లో వాటిల్లో ఉప్పు కొలిచి వేయంకదా! ఆ రిజల్ట్ ఏం చేశాం? భగవంతుడికి అప్పజెప్పాం. ఆ రోజు తినే వాళ్ళ అదృష్టం. సాధారణంగా ఆ రోజు తినే వాళ్ళ అదృష్టం బాగానే ఉంటుంది. కర్మఫల త్యాగంలోనూ అంతే.

ఇంక అక్కడ జ్ఞానం అదీ ఏం లేదు. వాడు చేయాల్సింది ఏదో చేసేశాడు. మిగతాది భగవంతుడ్ని చూసుకోమన్నాడు. అది ఒక పద్ధతి, ఈజీ పద్ధతది.

రెండవది జ్ఞానయోగం.

కానీ ఈనాడు వస్తోన్న గురువులు అందరూ ఈ జ్ఞానయోగానికి సంబంధించినటువంటి గురువులు.

అష్టావక్ర గీతలో అష్టావక్రుడు "మీరు చేస్తోన్న సాధనే మీకు బంధమైపోతుందేమో జాగ్రత్త!" అంటాడు.

☺ "అందుకోసమేకదా మాస్టారు, మేము అసలు సాధనలు చేయటం లేదు."

ఇప్పుడు కాదు, అప్పుడు సంగతి చెప్తున్నాడు. అది ముందు ఒక బంధంగా ఏర్పడనివ్వండి.

◇

యోగులు, ఋషులు ఈ 2000 లోపల కచ్చితంగా పరిస్థితులు మారి నవయుగం వస్తుంది అంటున్నారు.

***నవయుగం అంటే మనం ఏం అనుకుంటున్నాం,***

అందరికీ బంగారపు ఇళ్ళు ఉంటాయి, అందరికీ రోల్స్‌రాయిస్ కార్లు ఉంటాయి అని.

- గ్యారంటీగా ఉండవు. అలాంటి నవయుగం గురించి మాట్లాడటం లేదు.
- -- మానవ జీవితం యొక్క అసలైన లక్ష్యం ఏమిటో తెలుసుకున్న వ్యక్తుల సముదాయం ఏర్పడబోతోంది.

ఏర్పడబోతోంది అనేదానికి ప్రూఫ్ ఇదే.

ప్రతీరోజూ సాయంత్రము ఒక రెండు గంటలపాటు ఈ విషయం గురించి మాట్లాడుకోగలుగుతున్నాం అంటే, మన కులం ఏంటన్నమాట? <u>యోగికులమే.</u>

◇

- ఏ పనైనా మీకు అప్పజెప్పబడితే,
  <u>ముందు పని,</u>
  <u>తరవాత సాధన.</u>
  అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.

చాలా మంది నాతో, "మాకు పూజలు చేయటానికి, సాధనలు చేయటానికి టైమ్ సరిపోవటం లేదు" అంటారు.

- వద్దు. మీరు చేసే పనే సాధన. మీకు ఇవ్వబడిన బాధ్యత చాలా ఇంపార్టెన్ట్ ప్రకృతిలో.

◇

- మనము మన కుటుంబాలకి, మన చుట్టూరా ఉన్న వాళ్ళకి, మన స్నేహితులకి మనము తోటమాలి లాంటి వాళ్ళము. అది మర్చిపోకండి.

భగవంతుడు రాళ్ళల్లో కంటే వ్యక్తుల్లో ఎక్కువ ఉన్నాడు.

- రాళ్ళల్లో భగవంతుడ్ని మనం చూడగలుగుతున్నాం. మన చుట్టూ ఉన్న సమాజంలో, మన కుటుంబ సభ్యుల్లో మనం భగవంతుడ్ని చూడలేకపోతున్నాం.

◇

◇

నిత్యజీవితంలో కర్మఫల త్యాగము.
మానసికస్థితి, జ్ఞానయోగస్థితి.

ఒకటి ఆచరణాత్మకమైనటువంటిది,
ఇంకొకటి మానసికస్థితిని తెలిపేది.

***ఆచరణ ఏమిటి?***

- "నేను ఏ పని చేసినా మనస్ఫూర్తిగా, చేయగలిగినంత 100% చేస్తాను. <u>ఇంతకంటే బాగా ఇంకొకడు ఈ పని చేయగలడు అనే మాట రానివ్వకుండా ట్రై చేస్తాను.</u> రిజల్ట్ అయామ్ నాట్ వర్రీడ్." ఇది కర్మఫల త్యాగం.

***మానసికస్థితి ఏమిటి?***

- "నిరంతరము ఈ ప్రకృతిలో జరిగే మార్పులు ఆ ఆత్మ యొక్క శక్తి వల్లే జరుగుతున్నాయి. ఆ ఆత్మను నేను అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తాను"

అంచేత ఇవాళ ఇవి రెండే మనం చదువుకున్నాం. ఆచరణలో <u>కర్మఫల త్యాగము</u>. మానసికస్థితి <u>యోగస్థితి.</u>

- ఈ రెండు రకాలైన జోళ్ళు, లేకపోతే గుర్రాలు, ఇవి మీ సొంతం చేసేసుకోగలిగితే, ఈ జ్ఞానయోగము చదివినందుకు మన జీవితాలు ధన్యమైపోతాయి.
- కానీ ఎంత అద్భుతమైనటువంటి పుషప్ మీకు రాబోతోందో మీకు తెలియటం లేదు.
- -- ఆ అద్భుతమైన పుషప్‌ని ఉపయోగించుకోవటానికి కావలసిన ఈ రెండు లక్షణాలూ ఉంచుకోండి.

◇



mission
SSS-Hyderabad.
Phone: 233344/4



# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 2. | స్వర్ణయుగము మాసపత్రిక పాత సంచికలు | 100.00 |
| 3. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 1 | 75.00 |
| 4. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 2 | 90.00 |
| 5. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 6. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 7. | భగవద్గీత ఉపన్యాసాలు - 1 | 160.00 |
| 8. | భగవద్గీత ఉపన్యాసాలు - 2 | 160.00 |
| 9. | భగవద్గీత ఉపన్యాసాలు - 3 | 160.00 |
| 10. | భగవద్గీత ఉపన్యాసాలు - 4 | 160.00 |
| 11. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 | 120.00 |
| 12. | ఆణిముత్యాలు - 1 | 150.00 |

ప్రతులకు :

పి. సీతారాముడు, ఇంద్ర సర్వీసెస్, 7-7-4/1, కుముదవల్లి రోడ్,
రైల్వే గేటు దగ్గర, భీమవరం - 534 203 ఫోన్ నెం. : 08816 - 309719